OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 R16R

Accession No. T300

Author రామభద్రుడు..

Title రామాభ్యుదయము

This book should be returned on or before the date last marked below.

శ్రీ ర స్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

రామాభ్యుదయము.

అయ్యలరాజు. రామభద్రకవిప్రణీతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1917.

All Rights Reserved.

PRINTED BY
V RAMASWAMY SASTRULU & SONS
AT THE AUDI SARASWATY NILAYA PRESS,
69, Malayaperumall Street, Madras —1916.

విషయసూచిక.

విషయము.	పుట.
పీఠిక.	
షష్ఠ్యంతములు ...	15
ప్రథమాశ్వాసము.	
కథాప్రారంభము ...	16
అయోధ్యాపురవర్ణనము ...	,,
పుష్పలావికాదివర్ణనము ...	19
అయోధ్యాధిపదశరథవర్ణనము ...	21
వసంతర్తువర్ణనము ...	,,
దశరథుఁడు భార్యలతో వనవిహారము సల్పుట ...	23
పుష్పాపచయకేళీవర్ణనము ...	25
జలక్రీడావర్ణనము ...	26
ద్వితీయాశ్వాసము.	
దశరథుకడకుఁ జెంచు లేతెంచుట	28
దశరథుని మృగయావిహారము ...	29
దశరథుఁడు గజభ్రాంతిచే ఋషిపుత్త్రుం గూల్చుట ...	31
దశరథునిశాపప్రాప్తి ...	33
దశరథుఁడు సంతానములేమిం జింతిల్లుట	34
దశరథుఁడు ఋష్యశృంగుఁ దోడ్తేర వేశ్యలం బంపుట ...	35
వేశ్యావనవిహారవర్ణనము ...	37
వేశ్యలునిజచాతుర్యంబున ఋష్యశృంగుని వశపఱచుకొనుట ...	38
తృతీయాశ్వాసము.	
వేశ్యలు ఋష్యశృంగు నయోధ్యకుఁ దోడ్తెచ్చుట ...	43
దశరథుఁడు శాంతాయుతుఁడగు ఋష్యశృంగుఁ బూజించుట. ...	44
పుత్త్రకామేష్టి ...	,,
సురలు వైకుంఠమున కేగుట ...	45
సురలు శ్రీమన్నారాయణు సేవించి స్తుతించుట ...	47
శ్రీమన్నారాయణుఁడు ప్రసన్నుఁడై రావణుఁ జంపెద ననుట ...	49
దశరథునకు దివ్యపురుషుఁడు పాయసపాత్ర మిచ్చుట ...	,,
దశరథుఁడు పత్నులకుఁ బాయస మొసంగుట ...	50
కౌసల్యాదులు గర్భిణు లగుట ...	,,
శ్రీరామావతారము ...	52
భరతలక్ష్మణశత్రుఘ్నావతారము	,,
దశరథుఁడు రామాదులకు జాతకర్మాది సంస్కారము లొనర్చుట ...	53
రామాదులు శాస్త్రాభ్యాసముసేయుట	55
చతుర్థాశ్వాసము.	
దశరథునికడకు విశ్వామిత్రుఁడే తెంచుట	57
శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రులవెంట నేగుట ...	58
తాటకాసంహారము ...	59
సుబాహుమారీచనిరాసము ...	61
అహల్యాశాపవిమోచనము ...	,,
మిథిలాప్రవేశము ...	62
జనకాతిథ్యము ...	63
హరధనుర్భంగము ...	64
యువతులు శ్రీరాముఁ బెండ్లికొడుకుం జేయుట ...	66
వధూవరులకల్యాణమంటపప్రవేశము	68
సీతాకల్యాణము ...	,,
భరతలక్ష్మణశత్రుఘ్నకల్యాణము	69
పరశురామవిజయము ...	,,
పంచమాశ్వాసము.	
శ్రీసీతారామలక్ష్మణుల యరణ్యగమనము	74
దశరథవిలాపము ...	75
శ్రీరాముఁడు పౌరుల నపిల్చి గంగాతీరముం జేరుట ...	,,

విషయము. పుట.

శ్రీరాముఁడు గుహాశ్రమమున వల్కలాదులఁ దాల్చుట ... 76
రాములు వనవాసకష్టములఁజెప్పి వందురుట 77
భరద్వాజాశ్రమ ప్రవేశము ... 78
రామాదులు చిత్రకూటమునుం జేరుట 79
పర్ణశాలానిర్మాణము ... 80
కాకాసురరక్షణము ... ,,
సుమంతుఁ డయోధ్యఁ జేరుట ... ,,
దశరథ మరణము ... 81
భరతుఁడు గిరివ్రజమునుండి యయోధ్య కేతెంచుట ... ,,
భరతుడు దశరథునకగ్ని కార్యములదీర్చుట 82
చిత్రకూటప్రయాణము ... 83
రామాదులు దశరథుమృతివిని శోకించుట ,,
పాదుకాపట్టాభిషేకము ... ,,
రామాదుల దండకారణ్య ప్రవేశము ,,
విరాధవధ ... 85
శరభంగదర్శనము ... ,,
అగస్త్యదర్శనము ... ,,
పంచవటీప్రవేశము ... 87
హేమంతర్తువర్ణనము ... ,,
శూర్పణఖాకర్ణనాసచ్ఛేదనము ... ,,
ఖరాసురాదివధ ... 88
మారీచుఁడు రావణప్రేరితుఁడై బంగారులేడి యగుట ... 89
శ్రీరాముఁడు సీతపనుపున మాయలేడిం దేఁబోవుట ... 90
సీత రామునకడకు లక్ష్మణుం బంపుట 91
రావణుఁడు సన్యాసియై సీతకడకేగుట ,,
సీత రావణుం దూఱుట ... 92
రావణుండు సీత నెత్తుకొని పోవుట 93
రావణజటాయువుల ద్వంద్వయుద్ధము ,,
రావణుఁడులంక జేరి సీతనశోకవనినుంచుట 95
రామలక్ష్మణులు సీతఁగానక పలవించుట ,,
జటాయువు సీతావృత్తాంతమును జెప్పుట 99
రామాదులు పంపాసరోవరముఁజూచుట ,,
రామలక్ష్మణులఁజూచి సుగ్రీవుఁడు భీతిల్లుట 100

విషయము. పుట

హనుమంతుఁడు రామలక్ష్మణులఁజూచి మాటలాడుట ... 10
రామసుగ్రీవసల్లాపము ... ,,
రామసుగ్రీవసఖ్యము ... 10
రాముఁడు సుగ్రీవునితో వాలినిజంపెద నని ప్రతిజ్ఞ సేయుట ... 10
సుగ్రీవుఁడు రామునితో వాలిపరాక్రమ మెఱింగించుట ... ,,
రాముఁడుదుందుభిశరీరము నెత్తివేయుట ,,
సుగ్రీవాదులు కిష్కింధను జేరుట 10
వాలి సుగ్రీవ యుద్ధము ... ,,
వాలివధము ... 10
సుగ్రీవపట్టాభిషేకము ... 10

షష్ఠాశ్వాసము.

వర్షర్తువర్ణనము ... 10
రాముఁడు సీతావిరహార్తుఁ డగుట 11
చంద్రాద్యుపాలంభము ... ,,
శరదృతువర్ణనము ... 11
సుగ్రీవుడుసీతనువెదకనీలునకానతిచ్చుట ,,
రాముఁడు సుగ్రీవుప్రమత్తతకుఁ గోపించి లక్ష్మణుఁ గిష్కింధకంపుట 11
తార లక్ష్మణు ననునయించుట ... ,,
సుగ్రీవహనుమదాదులు శ్రీరాముపాలి కేతెంచుట ... 113
సుగ్రీవుడునలుదెసలకుగపివీరులనంపుట 114
రామసుగ్రీవులు దక్షిణదిక్కునకు హనుమదాదులం బంపుట ... ,,
వానరవీరు లెల్లెడల సీతను వెదకుట 115
హనుమదాదు లుదధితీరముం జేరుట 116
జాంబవంతుడుహనుమంతు నుగ్గడించుట 117
హనుమంతుఁడు సముద్రము దాఁట మహేంద్రగిరి నెక్కుట ... 117
సముద్రలంఘనము ... ,,
హనుమంతుఁడు త్రికూటశిఖరంబుఁ జేరి లంకం జూచుట ... 119

విషయము.	పుట.
హనుమంతుఁడు చంద్రోదయవేళ లంకఁ జొచ్చుట ...	119
రావణాంతఃపురప్రవేశము ...	120
హనుమంతుఁడు సీతం గానక చింతిల్లుట	,,
అశోకవనీప్రవేశము ...	121
హనుమంతు డశోకవనిలో సీతను వెదకుట	122
రాక్షసస్త్రీలు సీతతో దుర్వాక్యములాడుట	,,
హనుమంతుఁడు సీతం గాంచుట	123
రావణుఁడు సీతకడ కేతెంచి దురుక్తులాడుట	,,
సీతాదేవి రావణునకు నీతి బోధించుట	124
రావణుఁడు సీతం జంప నుంకించుట	125
త్రిజట సీతను బెదరించు రాక్షసస్త్రీల వారించుట ...	,,
సీత చింతించుట ...	,,
సీత హనుమంతుఁ గని సంశయించి ప్రశ్నించుట ...	128
అశోకవనికాభంజనము ...	,,
హనుమంతుఁ డనేక రాక్షసులఁ జంపుట	129
అక్షకుమారవధ ...	,,
ఇంద్రజిత్తు హనుమంతుని బ్రహ్మాస్త్రబద్ధుఁ జేయుట ...	130
హనుమద్రావణసంవాదము ...	131
రాక్షసు లాంజనేయునితోఁకఁ గాల్చి యూరేగించుట ...	132
లంకాదహనము ...	,,
సప్తమాశ్వాసము.	
హనుమంతుఁడు సీతయనుజ్ఞఁగొని వార్ధిఁ దాఁటి కపులం గలయుట ...	135
జాంబవదాదులు హనుమంతుం గొనియాడుట ...	136
హనుమదాదులు శ్రీరాముసన్నిధిం జేరుట	,,
హనుమంతుఁడు సీతావృత్తాంతముఁ జెప్పి శిరోమణి నిచ్చుట ...	,,
రాముఁడు సీతాశిరోమణిం జూచి దుఃఖించుట ...	137
సుగ్రీవుఁడు రామునకు వానరులం జూపి వారి పరాక్రమము దెల్పుట	,,
శ్రీరాముఁడు సుగ్రీవాదులతో యుద్ధమునకు వెడలుట ...	138
రామాదులు మహేంద్రపర్వతముఁ జేరుట	,,
సముద్రతీరప్రవేశము ...	,,
శ్రీరామునిసీతావియోగదుఃఖము	139
రావణుఁడు కపిసేనలఁ జూచి మంత్రులతో నాలోచించుట ...	140
కుంభకర్ణునివీరాలాపములు ...	141
విభీషణుఁడు నీతి నెఱింగించుట	,,
ఇంద్రజిదాదులు విభీషణుం దూఱుట	142
విభీషణుఁడు రావణునకు గర్తవ్యము దెల్పుట	,,
రావణుఁడు విభీషణుం దన్ని వెడలఁగొట్టుట	,,
విభీషణశరణాగతి ...	143
శ్రీరాముఁడు హనుమత్ప్రముఖకపిసమ్మతంబున విభీషణు రక్షించుట ...	,,
విభీషణుఁడు రామునకు రావణుపరాక్రమముఁ దెల్పుట ...	144
విభీషణునిలంకాపట్టాభిషేకము	,,
శ్రీరాముఁడు దర్భశయనుఁడై సముద్రుఁ బ్రార్థించుట ...	,,
రాముఁడు సముద్రుపైఁ గోపించి బ్రహ్మాస్త్ర మేయుట ...	145
సముద్రుఁడు శ్రీరామునిశరణంబు వేడుట	146
నలుఁడు సముద్రముపై సేతువుఁ గట్టుట	147
శ్రీరామాదులు లంకకుఁ బయనమగుట	148
హనుమంతుఁడు రామునకు రావణు విహారస్థలంబులఁ దెల్పుట ...	151
శ్రీరాముఁడు వ్యూహముం బన్నుట	,,
శుకుఁడు రావణునకు రామవృత్తాంతము నెఱిఁగించుట ...	152
రాముఁడు సువేల మెక్కి లంకం జూచుట	153
రావణుఁడు వానరసైన్యము కడకు శుకసారణుల నంపుట ...	154
శుకసారణులు రామసేనావిశేషము దెల్పుట	,,
శుకసారణులు వానరపేరుల నేర్పఱించి తెల్పుట ...	155

విషయము.	పుట.
రావణుణానతి విద్యుజ్జిహ్వుఁడు రామ శిరము సీతకుఁ జూపుట ...	156
సీత రామశిరముఁ జూచి దుఃఖించుట	,,
సరమ రాక్షసమాయఁ దెలిపి సీతా దుఃఖముఁ దీర్చుట ...	157
మాల్యవంతుఁడు రావణునకు నీతిచెప్పుట	158
రావణుఁడు మాల్యవంతుఁ గోపించి వీడ్కొల్పుట ...	159
రావణుఁడు సౌధాగ్రమునఁ గొలువుదీరుట	,,
సుగ్రీవుఁ డెగసి రావణుకిరీటంబులు నేలఁ బడఁ దన్నుట ...	160
సుగ్రీవరావణ మల్ల యుద్ధము ...	,,
కపులు లంకను ముట్టడించుట ...	161
అంగదురాయబారము ...	,,
అంగదుఁడు రాక్షసుల నురు మాడుట	,,
రావణుఁడు సకలసేనల నాయత్తపఱిచి రణభేరి వేయించుట ...	162
రామరావణ సేనలు యుద్ధసన్నద్ధములగుట	,,

అష్టమాశ్వాసము.

విషయము.	పుట.
వానరరాక్షసుల ద్వంద్వయుద్ధము	165
ఇంద్రజిత్తు రామలక్ష్మణుల నాగపాశ బద్ధులఁ జేయుట ...	166
రాక్షస స్త్రీలు సీతకు దాశరథులఁ జూపుట	167
నాగపాశబద్ధులగు దాశరథులం జూచి సీత శోకించుట ...	168
హనుమంతుఁడు విజృంభించుట	,,
గరుడి వచ్చి నాగపాశముల వదల్చుట	169
దాశరథులు మూర్ఛఁ దేరుట ...	,,
ధూమ్రాక్షుఁ డంగదునిచే నీల్గుట	,,
అకంపనుఁ డాంజనేయునిచేఁ జచ్చుట	170
ప్రహస్తాదులు వానరవీరులతో ఘోరముగఁ బోరి డోరుట ...	,,
రావణుఁడు యుద్ధమునకు వెడలుట	171
రాముఁడు రావణుసైన్యముఁ గని యచ్చెరువడి విభీషణు నడుగుట	172
విభీషణుఁడు రామునకు రావణు సామర్థ్యం బెఱింగించుట ...	173
సుగ్రీవుఁడు రావణు నెదిర్చి మూర్ఛిల్లుట	174
రావణుఁడు గజాదివానరవీరులను మూర్ఛ నొందించుట ...	175
హనుమంతునిచే రావణుఁడు మూర్ఛిల్లుట	,,
నీలుఁడు రావణుతోఁ బోరుట ...	176
రావణుశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట	177
రామరావణయుద్ధము ...	,,
రాముఁడు యుద్ధశ్రాంతుఁడగు రావణుని లంకకు బుచ్చుట ...	178
లక్ష్మణుఁడు మూర్ఛదేరుట ...	,,
రాక్షసులు కుంభకర్ణుని నిద్రలేపుట	179
కుంభకర్ణుఁడు రావణానుజ్ఞాతుఁడై యుద్ధమునకు వెడలుట ...	,,
కుంభకర్ణయుద్ధము ...	180
రాముఁడు కుంభకర్ణుఁ జంపుట ...	181
రావణుఁడు కుంభకర్ణమరణమునకు శోకించుట ...	182
మహోదరాదులు హనుమదాదులచే జచ్చుట ...	183
లక్ష్మణుఁ డతికాయుం జంపుట ...	,,
ఇంద్రజిత్తుమాయాయుద్ధమున వానరవీరులు మూర్ఛిల్లుట ...	184
హనుమంతుడు సంజీవకరణిచే బ్రతికించుట	,,
సుగ్రీవహనుమంతులచేఁ గుంభనికుంభులు చచ్చుట ...	185
ఇంద్రజిత్తునికుంభిలాహోమము సేయుట	,,
లక్ష్మణుఁ డింద్రజిత్తు వధించుట ...	186
రావణుఁడు మరల యుద్ధమునకేతెంచుట	,,
రామ రావణ యుద్ధము ...	188
శ్రీరాముఁడు రావణుం ద్రుంచుట	190
మందోదరీవిలాపము ...	191
విభీషణులంకాపట్టాభిషేకము ...	,,
సీతారాములు పుష్పకారూఢులై యనుజతో నయోధ్యకేతెంచుట	,,
శ్రీరామపట్టాభిషేకము ...	192

శ్రీరస్తు.

రామాభ్యుదయము.

పీఠిక.

శ్రీరామాకుచహారనాయకమణిశ్రీఁ జేయుసాకారశృం
గారంబై తగుమచ్చపక్షమున భూకాంతాస్థితిన్ దెల్పసౌ
ఖ్యాయాబ్ధిన్విలసిల్లువేంకటనగాధ్యక్షుండు రక్షించు గొ
బ్బూరితిమ్మనృపాలసింహునరసింహోర్వీశచూడామణిన్. 1

చ. పలుకువెలంది యే యువిదపజ్జలఁ గోడటికంబు సేయు నే
కలికి కనుంగుటూడిగపుఁగత్తియపిండు శచీముఖామరీ
కుల మగజాత యేచెలువకుం జెలి యయ్యలమేలుమంగ భా
సిలుసిరు లుంచు గొబ్బురినృసింహనృపాలునిమందిరంబునన్. 2

ఉ. ఆయతధర్మబోధము నిరంతరశాస్త్రవివేకమున్ జగ
ద్గేయపటుప్రతాపమునుఁ గీర్తియు నూర్జితబాహుశక్తియున్
బాయక యుండఁ జేసి నిరపాయముగాఁ గరుణించి విష్ణుపం
చాయుధి యేలుఁ గావుత మహామహు గొబ్బురినారసింహునిన్. 3

చ. అలరులపాన్పు పచ్చడము నైనవరత్నమయాతపత్రమై
కొలువు హజారమై యలఘుకుందునియిచ్చకు వచ్చినట్లనే
యలరుననంతకుండలి సహస్రముఖంబుల నాకు సూక్తిమం
డలి కృప చేసి ప్రోచుఁ గృతినాయకుఁ గొబ్బురినారసింహునిన్. 4

చ. పసిఁడిమెఱుంగుఱెక్క లిరుఁబక్కియలన్ సురటుల్ వలెన్ సము
ల్లసదసమానిలాంకురములం బొరియించుచు సేద దేర్ప రా
క్షసుల జయింప నేగునెడ శార్ఙ్గికి వాహనమై భజించి సొం
పెసఁగెడుపుల్గురాయఁడు జయోన్నతు లిచ్చు నృసింహశౌరికిన్. 5

శా. లంకారిన్ జలరాశిలంఘనజవాలంకారజంఘున్ నిరా
తంకు న్నిశ్చలు నిర్భయు న్నిపుణు సీతాశోకలుంటాకని
శ్శంక ప్రాభవు రామచంద్రచరణాబ్జాతద్వయీసర్వదా
కైంకర్యప్రియు నాంజనేయు నగదంకారప్రభుం గొల్చెదన్. 6

చ. విమసికదేవర న్నలువ వేల్పుల ముప్పదిమూఁడుకోటులం
బనిఁగొని ముజ్జగంబు మనుపం గలవీరుఁడు వేత్రపాణి వె
న్నునిదళవాయి సూత్రవతి నోములపంట కనుంగొనుం జయం
బని మొనలన్ ఘటించుచు దయామతి గొబ్బురినారసింహునిన్. 7

ఉ. పాలును నీరు నేరుపఱు పం గలమావుల వేదవీథి వా
హ్యాళి యొనర్చు నేయలికులాలక తా సితవర్ణ యయ్యు నే
బాల సువర్ణరూపమున భాసిలు నానలుమోము వేల్పుప్రో
యాలు ప్రవీణ మామకమహాకృతినాథుఁ గృతార్థుఁ జేయుతన్. 8

గీ. వ్యాసవల్మీకభవకాళిదాసభాస, చోరభవభూతిబాణమయూరదండి
మాఘభారవిబిల్హణమల్హణాది, పూర్వవిద్వత్కవివ్రాతముల భజించి. 9

గీ. శబ్దశాసనసుకవి కంజలి యొనర్చి, యుభయకవిమిత్రునకు హస్తయుగళి మోడ్చి
శంభుదాసుని సోము భాస్కరుఁ దలంచి, యాంధ్రవాగ్భాగవతకర్త నభినుతించి. 10

క. పరవస్తువంశరత్నా, కరకౌస్తుభమణి ప్రభావఖని యయి నాకుం
బరమగురు వయినమున్మడి, వరదాచార్యాంఘ్రివనజసందారుఁడ నై. 11

వ. ఇట్లభీష్టదేవతాగురునమస్కరణంబును బురాతనాద్యతనసుకవిస్మరణంబును గావించి యే నొక్కమహాప్రబంధనిర్మాణంబునకుం బ్రారంభించి యున్నసమయంబున నతులవితరణగుణప్రథావిధూతమందారుండును, సరస్వతీమనోభండారచోరుండును, ప్రతిపక్షభూపాలహృచ్ఛల్యభల్లుండును, నప్రతికమల్లుండును, ధవళకీర్తిచ్ఛవిచ్ఛటాచ్ఛాదితబ్రహ్మాండుండును, హత్తుమువ్వరగండుండును, జిరత్ననూత్నరాజరత్నగాథాధగకరణనిపుణచారిత్రుండును, గార్గ్యపగోత్రపవిత్రుండును, నిఖిలగుణరత్నరత్నాకరుండును, నష్టదిగ్రాజభీకరుండును, నిరంతరారాధితేందిరానేతృకుండును, గొబ్బూరికులజలధిజైవాతృకుండును, సరసభాజనకృతసభాజనభోజనపల్లినారాయణాచార్యకైంకర్యపరాయణుండును, దాటకానారాయణుండును, నవక్రవిక్రమజితసింహుండును నగు గొబ్బూరినారసింహుం డొక్కనాఁడు వైదికతార్కికశాబ్దికాలంకారికలాక్షణికజ్యౌతిషికపౌరాణికసామాజికసకలభాషాప్రగల్భవిద్వత్కవిరంజితంబును, వందివైతాళికవైణికగాయకనర్తకాగ్రామ్యపరిహాసకవిలాసినీభాసితంబును నగుసభాభవనంబునఁ జతురుపాయచతురస్వతంత్రు లగుమంత్రులును, సుగుణసింధువు లగుబంధువులును, నవార్య

శౌర్యకృతకృత్యు లగుభృత్యులును గొలువంగొలువు చెంగలువకొలనుంబోలి కలకల నగుచుఁ జెలువు మిగులం బేరోలగం బుండి సాహిత్యగోష్ఠిగరిష్ఠుం డై కృపారసశీతల కటాక్షంబుల నన్నుం గనుంగొని యిట్లనియె. 12

చ. క్షితిపతి యెవ్వఁ డైన నగుఁ గీర్తియ సొమ్ము నృపాలకోటికిం
గృతిపతి యైనవాఁడె కృతకృత్యుఁడు గాన నొనర్పు సప్తసం
తతులకు నెక్కుడం ద్రు కృతి దాశరథీద్ధకథాసుధావను
త్కృతకృతి రామభద్ర చెవికిం జవి గొల్పు భవత్కవిత్వముల్. 13

వ. అని బహూకరించి కర్పూరతాంబూలపురస్సరంబుగా సగ్రహార ప్రత్యగ్రహారాభరణ సమీచీనాంబరంబు లొసంగి గారవించిన నేనును మహాప్రసాదం బని యంగీకరించి మదీయకృతికన్యకాహారవల్లికి సఫలంబుగా ననుగుణనాయకరత్నంబు గొబ్బూరినార సింహనృపాలుండు గలిగె నని హర్షించి రచియింపం బూనితిఁ దదీయవంశావతారం బెట్టి దనిన. 14

క. మిత్రబ్రహ్మము వొల్పు జ, గత్త్రియనయనమ్ముఁ జిత్ప్రకాశకమును మూ
ర్తిత్రితయాన్వితమును సమ, యత్రయకారణమహామహత్త్వము నగుచున్. 15

క. హాళిం గొనియాడం దగు, హేళిఁ బ్రసన్నోదయుం ద్రయీమధుపాళీ
కేళీసంకీలితకం, కేళికులుచ్ఛ్వసనరూప ఘృణిరింఖోళిన్. 16

గీ. పలుకుటిల్లాలి నెమ్మోముబాపనయ్య, పాదమునెల నయ్యు సంపత్తి పువ్వుఁబోఁడి
కాటపట్టయ్యు నేవేల్పుమేటిచేత, నలరు నెత్తమ్మి యాకాఁక వెలుఁగు చెలఁగు. 17

చ. సమధికభక్తపోషణనశంకరశంకరమూర్తిభేద మే
యములునిరూప మెవ్వఁ డమృతాంబుధితుంగతరంగరంగదా
శ్రమున కఘౌఘశిక్షణ విచక్షణదక్షిణవీక్షణస్వరూ
పమునఁ దనర్చు నాభువనబాంధవు నెన్నెద సప్తసైంధవున్. 18

శా. ఆనాళీకవనావనప్రవణుఁ డార్యస్తోత్రపాత్రుండు సం
జ్ఞానామాంగనయందుఁ గాంచె మనువు న్సౌజన్యధన్య స్వధా
ధీను న్వర్ణవిభేదనిర్ణయవిధాధిష్ఠానభూయిష్ఠని
ష్ఠానిర్నిద్ర పితామరద్రు నఘశిక్షాదక్షదీక్షానిధిన్. 19

క. ఆవైవస్వతసుతుఁడు మ, హీవరకులసార్వభౌముఁ డిక్ష్వాకుఁడు త
త్పావనవంశమున సుధాం, ధోవిభువిభవుండు దశరథుం డుదయించెన్. 20

క. ఆదశరథునకుఁ గౌస, ల్యాదేవికి రాముఁ డుదయ మై మించె నవా
ర్యౌదార్యశౌర్యధైర్యన, యాదరణగుణాభిరాముఁ డై జగ మెన్నన్. 21

క. ఆరఘుపతివంశసుధా, నీరధిఁ గలికాలచోళనృపచంద్రుఁడు దు
ర్వారరణభిన్నవిమతా, కారుఁ డుదారుఁడు జనించెఁ గలియుగవేళన్. 22

ఉ. ఆకలికాలచోళవసుధాధిపువంశమునందు నార్తర
క్షాకుశలుండు బంధుజనకల్పకశాఖి జనించె రంగరా
జాకరుణాధురంధరున కాత్మజుఁ డై పొగడొందెఁ దిమ్మరా
జాఖ్యలభర్తకుం దనయుఁ డయ్యెను గొండనృపాలుఁ డున్నతిన్. 23

శా. ఆరాజన్యునియందు నేగు రుదయం బైరి ద్ధసత్యవ్రతో
దారు ల్తిమ్మవిభుండు వెంగళధరాధారాగ్రగణ్యుండు గొ
బ్బూరిక్ష్మావరచంద్రుఁడుం దిరుమలాఖ్యుం డౌబళుండు మం
దారక్ష్మారుహపంచకంబు కలశోదన్వంతునందుంబలెన్. 24

వ. తత్కుమారపంచకంబునందుఁ దిమ్మరాజానుజుండు. 25

ఉ. బెబ్బులితోలుపచ్చడముఁ బెద్ద నిసీ యని నవ్వ కయ్యపుం
బబ్బము లాచరించుమనిఁ బాఱఁగఁ బట్టి పడంకుగుబ్బపే
రు బ్బపఁగించి పాల్కడలి నోర్చి హసించు హళాహళిం దగన్
గొబ్బురివెంగళక్షితిపకుంజరుమంజులకీర్తిమంజరుల్. 26

చ. అలయనఘుండు వెంగళధరాధిపచంద్రుఁ డుదాత్తధీరతా
కులగిరి రామరాజు పెదకొండనృపాలునికన్యకామణిం
గులసతిఁగా వరించెఁ దగ గోపమదేవిని దత్కుమారుఁడు
జ్జ్వలజయశాలి చిన్ననరసక్షితిపాలకమౌళి రాజిలున్. 27

సీ. కంఠీరవాకుంఠకటుపరాక్రమభిన్న, పరసామజుఁడు పిన్ననరసరాజు
బంధుసాధుసుహృద్వసుంధరాసురరాజ, సరసాదరుఁడు పిన్ననరసరాజు
క్రౌంచభిద్భర్గభార్గవవిక్రమాదిత్య, నరసాహసుఁడు పిన్ననరసరాజు
పృథుతరైశ్వర్యగాంభీర్యరేఖాజిత, హరిసాగరుఁడు పిన్ననరసరాజు
గీ. స్మరసదృశవిగ్రహుఁడు పిన్ననరసరాజు, సరసబాహార్గళుఁడు పిన్ననరసరాజు
సురసరిద్గురుమతి పిన్ననరసరాజు, ధరసమున్నతధృతి పిన్ననరసరాజు. 28

క. వెంగళవిభుసంతతి యీ, భంగిన్ భాసిల్లె నానృపతితమ్ముఁడు భ
వ్యాంగుఁడు గొబ్బూరయ్య ప,తంగకులోత్తంస మతనిఁ దరమే పొగడన్. 29

గీ. పాదములు గల్గి నడక చొప్పడక యుండుఁ, గదల లేవు విపక్షముల్ కఠినభావ
ముడుగ వేల సురాద్రులగోడవ యనుచుఁ, బుడమిగొబ్బూరిరాజుమాపున వసించె.

ఉ. భావుకకీర్తి గొబ్బురినృపాలకుమారులు ధన్యు లామర
గ్రామణిభుండుఁ గొండపధరావరశేఖరుఁడు న్సముల్లస

ద్ధీవిజితాహితనాయకుఁడు తిమ్మమహీపతి పిన్నరంగప్ర
ధ్వీవరుఁడో బపార్థివుడు వేంకటరాజును దిమ్మధీరుఁడున్. 31

గీ. ధరణి గొబ్బూరిరాజు సంతాన మిట్లు, చిగురుఁ గొమ్మయుఁ జేసనై చెలఁగె నతని
యనుజమణియైన తిరుమల మనుజవిభుని, శుభచరిత్రంబు పొగడ శేషునకుఁ దరమె.

చ. గురుతరబాహువిక్రముఁడు గొబ్బురివంశవరుండు నైనయా
తిరుమలరాజు రాజిలు నుదీర్ణవిరోధినరాధిపశిర
స్సరసిజవాటికాసమద సామజమై బహుదిగ్విలాసినీ
తరుణనఖక్షతద్యుతివిధాయి నిజాశ్వఖురాంకకోటియై. 33

గీ. ధీరుఁడామేటిగొబ్బూరితిరుమలయ్య, రమణఁ గోనేటిపినకొండరాజుతనయ
రంగమాంబ వరించె వారాశికన్య, నబ్జనాభుండుబలె హర్షమానహిల్ల. 34

క. ఆరంగాంబకుఁ దిరుమల, శౌరికి సుతు లైరి కొండ జనపతి రంగ
క్ష్మారమణగ్రామణిక, స్తూరీరంగక్షితీశ చూడామణియున్. 35

వ. అం దగ్రజుండు. 36

క. కొండమనుజాధినాథుఁడ, ఖండపరాక్రముఁడు పుణ్య ఖనిసకలకలా
కుండలి విభుఁ డసిధారా, దండితరిపున్నృపతి యతనిఁ దరమే పొగడన్. 37

క. ఇది గొబ్బూరితిరుమల, త్రిదశాధీశ్వరుని సంతతి సమున్నతసం
పదఁ దామరతంపర యై, పొదలెం దిశదిశలఁ గీర్తి పూర్వముపర్వన్. 38

వ. తదనుజుండు. 39

మ. కలనం గవ్వడి నైనఁ గా దను భుజాగర్వాతిదుర్వారతన్
బలభిత్పుత్త్రసంతకంతులఁ దృణప్రాయంబుగాఁ జూచు మం
జులసౌందర్యకళావిశేషమున రాజు ల్లేరు గొబ్బూరియా
బళిరాజన్యునిఁబోలువారు హిమవత్పర్యంతభూమండలిన్. 40

ఉ. కోనేటిచిన్నతిమ్మనృపకుంజరునాత్మజ వెంగళాంబఁ జం
ద్రాననఁ బెండ్లియై కనియె నాబళిభూవిభుఁ డాబళేశ్వరున్
ధీనిధిఁ గొండభూమివిభుఁ దిమ్మనృపు న్నరసేంద్రు ఖడ్గధా
రానిహతాహితప్రకర రామధరావరు లక్ష్మణాధిపున్. 41

వ. ఏతత్కుమారాగ్రజుండు. 42

ఉ. అల్లుఁడు రామరాజునకుఁగు టల్లుఁడు గొబ్బురి యాబళేశుఁడా
హల్లకహారిఁ గన్నఘనునల్లుఁడు పోషణబుద్ధి గట్టురా
జల్లుఁడు వింటినేర్పున సమంచితరూపమునందుఁ జందమా
మల్లుఁడు దేవకీరమణియల్లుఁడు శత్రుసమిజ్జయంబునన్. 43

క. ఈరీతి నౌబళేశను, హీరమణునివంశ మమరె నీయిందఱిలో
ధీరుఁడు సర్వజ్ఞోత్తముఁ డు, దారుఁడు గొబ్బూరితిమ్మధరణిపుఁ డలరున్. 44

ఉ. గొబ్బురితిమ్మభూవిభునిఘోరతరాసిని ద్రవ్వి వైరులా
గుబ్బుగ నేగి వేల్పువెల గుబ్బెతలం గని గూడి పైఁ బయిం
జొబ్బునఁ జాలి లాడుటకుఁ జొత్తురు తన్మధురాధరామృతం
బబ్బక పొంచి యజ్వజను లవ్వల నువ్విళు లూరుచుండఁగన్. 45

చ. కపటము లేదు సంగరముఖంబున నోం హతిక్కి యెట్టిదో
గృపణవిధంబు నాస్తి నహి కిల్బిషవర్తనమిల్ల కల్లయె
ల్లపుడును సున్న శిన్నత యహంకరణం బెఱుఁగంటిరో కదా
కుపితవిరోధిహర్త యగు గొబ్బురితిమ్మనృపాలమౌళికిన్. 46

సీ. పలుకుటింతికిఁ గ్రొత్త తెలివమ్మిగద్దియ, యలవిరించికి వింత యంచతేరు
భవునకు నుండ రండవ వెండిగుబ్బలి, పద్మాక్షునకు మాఱు పాపపాన్పు
మిగులఁ గుప్పసము పన్నగలోకభర్తకు, వేవొక్కవెలిమావు వేల్పుదొరకుఁ
గుముదినీవిభున కెక్కుడుఁ జుక్కత్రొక్కుడు, నిలకు నొండొక్కరేయెండపిండు
గీ. నగుచు జగములవారి కాయాయియుచితి, యేపమునఁదాల్చితనప్రాపుఁ జూపనేర్చి
మించి యఖిలద్యుతుల నాక్రమించి భళిర, వెలయుఁ గొబ్బూరితిమ్మభూవిభునికీర్తి. 47

క. ఆతిమ్మవిభునకుం బ్ర, ఖ్యాతశ్రీ యోబమాంబ యాత్మేశ్వరియై
సీతాశాతోదరికిం, బాతివ్రత్యప్రసిద్ధిఁ బ్రతియై మించెన్. 48

వ. తన్మందగమనామందారవల్లీజననంబునకు రత్నాకరస్థానం బగుసోమవంశంబునను మేటి యగు నార్వీటిబుక్కభూపాలసుత్రామరామరాజన్యమూర్ధన్య శ్రీరంగరాజరాజత్ప్రాభవం బెట్టి దనిన. 49

సీ. దుర్వారతరగర్వపూర్వహాపింతఘోర, సంగరార్జునుఁడు శ్రీరంగరాజు
సకలవిద్యావేదశాస్త్రోక్తిగుంభనా, భంగురసభుఁడు శ్రీరంగవిభుఁడు
ధనురస్త్రశస్త్రవిద్యాసారసాహిత్య, సంగీతహరి శ్రీరంగశౌరి
గురువృద్ధబుధబంధుశరణాగతారాంత, రంగికకృపుఁడు శ్రీరంగనృపుఁడు
గీ. ప్రతిభఁ బన్నగరాజు శ్రీరంగరాజు, ప్రకటతరకాంతిరాజు శ్రీరంగరాజు
ప్రౌఢి నవభోజరాజు శ్రీరంగరాజు, ప్రథితధనరాజరాజు శ్రీరంగరాజు. 50

క. శ్రీరంగరాజసుతులు ధ, రారంగత్కీర్తు లలియ రామాధిపుఁడున్
ధీరుఁడు తిరుమలవిభుఁడు ను, దారుఁడు శ్రీవేంకటాద్రిధరణీధవుఁడున్. 51

గీ. అతిపవిత్రత మూర్తిత్రయం బనంగ, నతులతరదీప్తివహ్నిత్రయం బనంగ
రామరాజును దిరుమల రాజువేంక, టాద్రిరాజును మనిరి విఖ్యాతమహిమ. 52

వ. అందు. 53

ఉత్సాహ. రామరాజనూనభోగరమ్యమానభూతిసు
త్రామరాజరాజభీకరప్రతీపభూపసం
గ్రామరాజమౌళినమ్రరాజరాజిమిత్రగో
త్రామరాజహృత్కృపాసమగ్రచిత్తుఁ డెత్తజెన్. 54

ఉ. ఆపటుకీర్తి రామవసుధాధిపచంద్రుఁడు కృష్ణరాయధా
త్రీపతిసార్వభౌమదుహితృప్రియుఁ డై వితతప్రతాపసం
తాపితశత్రుఁడై యలసదాశివరాయనిరంతరాయవి
ద్యాపురరాజ్యలక్ష్మికి నిదానము దా నయి మించె నెంతయున్. 55

శా. రామక్షోణివిభుండు కృష్ణమనుజేంద్రగ్రామణిన్ భీమసం
గ్రామేంద్రాత్మజుఁ బెద్దతిమ్మవిభుని న్రాచూరితిమ్మాధిపున్
శ్రీమంతుం బినకొండభూవరవరున్ శ్రీరంగరాజన్యసు
త్రాముం గాంచెఁ గుమారరత్నముల మందారోపమోదారులన్. 56

వ. అందు. 57

సీ. జనియించె నేరాజు జైవాతృకాన్వయాం, భోరాశినవకల్పభూజ మనఁగఁ
గప్పము ల్గొనియె నేఘనుఁడు కేరళచోళ, పాండ్యలాటాంగభూపతులచేత
దిక్కరికమఠాహిధిక్కారియై లీల, నేలె నేవిభుఁడు మహీపురంధ్రిఁ
దనియించె నేనృపోత్తముఁడు భూదేవసం, తతుల సంతతమహాదానగరిమ
తే. నతఁ డభయదానసంరక్షితాజిరంగ, భీతభూతలనేత వాగ్ధూతధాత
యసమసమరోగ్రచండబాహార్గళుండు, రమ్యగుణశాలి పెదతిమ్మరాజమౌళి. 58

మ. అరరే యయ్యౌళి రామరాజు పెదతిమ్మాధీశుబాహాభయం
కరకౌక్షేయకధార బోరనఁ గడంకం ద్రెవ్వవీరారిమ
ల్లురకు న్మట్టి యగుం దదీయబలధూళుల్ సంగడాలై వియ
చ్చరకాంతాననపాళి విస్గరడి కాశ్చర్యంబు చర్చింపఁగన్. 59

వ. తదనుజుండు. 60

క. రాచూరితిమ్మవిభునిక, రాచూరిం దెగి నిరంతరము నమరమృగీ
లోచనల మదనశాస్త్రా, లోచనలం దవిలి వర్తిలుదు రభియాతుల్. 61

మ. పినకొండక్షితినాథు నెన్నఁ దగుగాంభీర్యాంబురాశిం గరా
సినికృత్తప్రతివీరబాహుజవరున్ శీతాంశుబింబాననా
జనపుండ్రేక్షుశరాసనున్ యవనపాంచాలాంగనేపాళభూ
పనికాయార్పితదర్పితద్విపమదాంభఃపంకిలప్రాంగణున్. 62

క. పరిపంథినృపాలకసం, హరుఁ డగుపినకొండవిభున కైశ్వర్యమునన్
సరి గా రెవ్వరు గౌరీ, శ్వరుఁడును నరదెగినపౌరుషమువాఁడె సుమీ. 63

క. శ్రీరంగరాజురాము, క్ష్మారమణుసిరంగరాజు మహి రహి కెక్కన్
ధారాధరఖేచరమం, దారాధఃకారిదానధారానిధి యై. 64

వ ఏతాదృశకుమారజనకుం డయి రామరాజశేఖరుం డలరుఁ దదనుజుండు. 65

క. ఘృణిదినమణి గుణి యాదిమ, ఫణి ధరణీధరణసరణి ప్రతిభటగజతా
సృణి వితరణజితచింతా, మణి తిరుమలభూమిపాలమణి వినుతింపన్. 66

క. కృపణావనుఁ డాతిరుమల, నృపుఁ డలరఘునాథరాణ్మణిన్ శ్రీరంగా
ధిపురామధరణిపు రిపు, ద్విపకేసరి వేంకటాఖ్యవిభునిం గనియెన్. 67

వ. అందు. 68

చ. స్థిరయశుఁడున్ సువర్ణనగధీరుఁడు నౌరఘునాథరాజశే
ఖరుకరకాండకుండలితకార్ముకకుండలి చండి మ్రోగ ని
ర్భరరిపుమండలేశ్వరులప్రాణసమీరమె క్రోలు సంగరాం
తరమున జాతిధర్మమె కదా యది యంచు జగంబు లెంచఁగన్. 69

మ. కదనోగ్రారిచమూరజోవ్రజతమఃఖద్యోతకీటాయితా
రిదురంతాసిలతాస్ఫులింగుఁ డయి ధాత్రీరక్షణోదారసా
రదయారంగదపాంగవీక్షణుఁడు శ్రీరంగక్షమాజాని స
ర్వదిశావారణకర్ణచామరితభాస్వత్కీర్తి యై వర్తిలున్. 70

చ. సరసుఁడు శుద్ధసాత్త్వికుఁడు సత్యవచోనిపుణుండు ధర్మత
త్పరుఁడు సమిద్ధసంజయుఁడు బంధునిధానము మానకౌరవే
శ్వరుఁడు సమగ్రభోగజితవాసవుఁ డాశ్రితకల్పశాఖి యా
తిరుమలరాజురామజగతీపతిచంద్రుఁడు రాజమాత్రుఁడే. 71

చ. పరమదయాగుణంబు ప్రజపట్టును గుట్టును నోర్పు నేర్పు కా
తరశరణాగతోద్ధరణధైర్యము శౌర్యము నీతి యీతి త
స్కరపరిహారమున్ శుభవిచారము గల్గినధన్యుఁ డంచు నా
తిరుమలరాజువేంకటపతి న్నుతియింపఁ దగుం జగంబులన్. 72

వ. ఇట్టిపుత్త్రసంతానంబు గాంచి తిరుమలరాజు రాజిలుఁ దదవరజుండు. 73

మ. తనదుర్వారతరప్రతాపశిఖిచేతం బుట్టుపీనాహితా
వనిరాట్పట్టణభస్మపాళి గొని తేవన్ వన్నె గావించు నా
ర నిజశ్రీకరకీర్తిదర్పణము శ్రీరంగక్షమానాథనం
దనరత్నం బగువేంకటాద్రి జయపద్మాదర్శనార్థం బనన్. 74

క. ఆవేంకటాద్రివిభునకు, గ్రావాధిపధైర్యనిధికిఁ గలిగిరి రంగ
క్ష్మావరమణియును దురితతతి, మోవిభుఁ డగురామరాజు మొదలగుతనయుల్. 75

వ. అందు. 76

సీ. అరిపురంధ్రీమందహాసచంద్రిక కిన, చ్ఛాయ యెవ్వానితేజఃప్రశస్తి
నవజయశ్రీనటీనటనలీలకు నీల,మణియష్టి యెవ్వానిమహితహేతి
యహితవీరప్రతాపారుణాస్తమయసూ,చకతమం బెవ్వానిసైన్యరజము
దిగ్వధూకుంతలదేశంబులకు ముత్తి,యపుసేస లెవ్వానివిపులకీర్తు

గీ. లతఁడు లోభినృపాలవేశ్యాభుజంగుఁ, డతులకారుణ్యరసపూరితాంతరంగుఁ
డంగనామోహనాంగుఁ డుదగ్రరుచిప, తంగుఁ డవ్వేంకటాద్రీంద్రురంగవిభుఁడు. 77

క. రంగావనీశ్వరుండు తు,రంగారోహణపటుత్వరవిసూనుఁడు సా
రంగాక్షీమదనుఁడు చతు, రంగాధికరాజ్యలక్షణాఢ్యుం డలరున్. 78

వ. ఏతాదృశతనూజరత్నంబులం గాంచి వేంకటాద్రిరాజన్యుండు మించుసంతతి. 79

క. ఆరామరాజు తిరుమల, శౌరియు శ్రీవేంకటాద్రిజనపతి ముగురున్
గారాపుందోఁబుట్టువు,లై రాజిల సాధ్వి యోబమాంబ దనర్చున్. 80

మ. ప్రభురత్నం బగుతిమ్మభూవిభుతపఃప్రారబ్ధపుణ్యోదయం
బభిరామాకృతి నొందె నొక్కొ యనఁగా నాయోబమాజ్ఞాననా
శుభగర్భాబ్ధి జనించి రాసరసరాజుల్ జగ్గభూధర్తకా
స్తుభచింతామణులుంబలెన్ సహజతేజోదానధౌరేయులై. 81

చ. ఇరవుగ వేంకటాద్రిమనుజేంద్రుభుజంబుల ప్రాపుదాపునన్
నరసనసుంధరావలయనాథుఁడు జగ్గనృపాలచంద్రుఁడున్
హరి కిరుఁగేలుదామరలయందును జక్రము పాంచజన్యమున్
దొరయుగతిం బ్రతాపపరదుర్జయకీర్తులు గాంచి రున్నతిన్. 82

వ. అం దనుజుం డగుజగ్గధాత్రీకళత్రునిచరిత్రం బెట్టి దనిన. 83

ఉ. గుబ్బలిఁ బోనిఁ దాలిమి నగు న్నిజభూరివిభూతిసంపదన్
గిబ్బనయాళిజోదు నడఁకించు మురాంతకునంతవాఁడె పో
నిబ్బరపుంగ్రుప న్మతి ఫణిప్రభుఁ గేల్వఁగ నోపు బాపురే
గొబ్బురిజగ్గభూపతి యకుంఠపరాక్రమశక్రజుం డిలన్. 84

మ. నిజధాటీతురగీఖురాంకితము లై నిత్యంబు నెవ్వానిది
గ్విజయక్రీడభయద్రుతారుల కెటింగించుం గులక్ష్మాధర
వ్రజముల్ సాతులువోలె నట్టిరణదుర్వారప్రతాపాధికుం
డు జగత్పూజ్యుఁడు జగ్గరాజు కృతిపుణ్యుం డెన్న సామాన్యుఁడే. 85

ఉ. జగ్గనృపాలశేఖరుఁడు శాత్రవజైత్రచరిత్రుఁ డుల్లస
ద్వాగ్గరిమాభిభూతఫణివల్లభుఁ డాత్మపటుప్రభాజిత
ప్రాగ్గిరికూటభాగహిమభానుఁడు భూసురపోషణైకస
మ్యగ్గుణశాలి బంధుభరణాభరణుండు దగు న్నుతింపఁగన్. 86

చ. సురకిరీటి జగ్గనృపచంద్రుఁడు సాంద్రతరప్రభావమం
జిమఁ దగు నోరుగంటినరసింగనృపాలవరేణ్యపుత్త్రి నో
బమను వరించి యందుఁ గులపావనులన్ గిరియప్పబాపభూ
రమణునిఁ గాంచెఁ బుత్త్రుల నిరంతరకీర్తిరమాకళత్త్రులన్. 87

చ. తరుణతనూవిలాససముదగ్రకళాపరిభూతశంబరా
సురహరుఁ డర్థిరక్షణయశోధనపుంగవుఁ డష్టదిగ్ధరా
వరపటలీభయంకరుఁ డవారితశౌర్యుఁడు ధైర్యశాలి గో
బ్బురిగిరియప్పరాజతనిఁ బోల నృపాలురు గల్గనేర్తురే. 88

క. సరి యప్పతి గంభీరత, హరి యప్పతి యతులకరుణ సతిధృతి దివిష
ద్గిరి యప్పావని శూరత, గిరి యప్పావనిపుఁ డలరుఁ గీర్తిస్ఫూర్తిన్. 89

క. ధర బాపిరాజు రిపుభీ, కరమూర్తి లసత్కృపాపగాభర్త కవీ
శ్వరదైన్యపాపసంహర, నిరుపమదాతృత్వశాలి నృపమాత్రుండే. 90

వ. అజ్జగ్గరాజాగ్రజుండును గృతినాయకుండును నోబమాంబాగర్భశుక్తిముక్తాఫలంబును
దిమ్మరాజతపఃఫలంబును నగుగొబ్బూరినారసింహరాజసింహుని ప్రభావం బెట్టి దనిన.

మ. దయకుం గందువ దానకేలి కిర వంతశ్శుద్ధికిన్ జన్మభూ
మి యుదారత్వమురచ్చపట్టు జయలక్ష్మీలీలకుం బట్టుఁగొ
మ్మయి విస్ఫూర్తికి నాస్పదం బఖిలవిద్యాతారతమ్యజ్ఞతా
శ్రయ మీగొబ్బురినారసింహమనుజేంద్రస్వామి సామాన్యుఁడే. 92

ఉ. కోనెటితిమ్మభూవిభునికూఁతురు రంగమఁ బుణ్య గొబ్బురి
శ్రీనరసింహుఁ డాహరి సిరిం బలెఁ బ్రేమ వరించి కాంచె స
త్సూనులఁ బెద్దతిమ్మవిభు శూరమణిం బినతిమ్మరాజు సం
ధానిధిఁ గృష్ణు ధీరు రఘునాథునిఁ బాపనృపాలు రంగపన్. 93

సీ. అప్రతీపప్రతాపాటోపనైపుణీ, దిననాయకుఁడు పెద్దతిమ్మవిభుఁడు
వైరివీరవిహారదూరకృద్దుర్వార, ధీరతానిధి చిన్నతిమ్మఘనుఁడు
విష్ణుపాదాబ్జసద్ధిష్ణుభక్తివ్యక్తి, జిష్ణుకుమారుండు కృష్ణశౌరి
శరణాగతహితార్థిభరణాదరణకరు, దాసనాథుఁడు రఘునాథనృపుఁడు
గీ. రూపనిర్జితరతిరాజు పాపరాజు, రత్నసానుస్థిరాకృతి రంగనృపతి

మనిరి గొబ్బూరినరసేంద్రుననుఁగుఁదనయు, లతిపవిత్రత ధరణి వేదాంతసరణి. 94

చ. పలుకు శిలాక్షరంబు నయపాలనరూపము లానిరూపముల్
నిలువు దయామయంబు మహనీయము లానడక ల్తలంపఁగాఁ
దలఁపు మురారినిర్మలపదప్రసనం బితరు ల్సమానులే
యలనరసక్షితీంద్రతనయాగ్రణికిం బెదతిమ్మశౌరికిన్?. 95

ఉ. ఆపెదతిమ్మభూవరకులాగ్రణి కందినవోలిభర్త సం
తాపితశాత్రవుఁడు తనతమ్ముఁడు ధర్మసుతుండు కొండవీ
టీపురదుర్గరక్షణపటిష్ఠమతిం జినతిమ్మశౌరి యా
జ్ఞాపరిపాలనప్రథిత సంధిల రాజ్యము చేయ రంజిలున్. 96

ఉ. మూపు వసుంధరాభరణముద్రకుఁ బ్రాపు సిరు ల్గడింపఁగా
నోపు మెఱుంగుఁజూపు వినయోదయమాధురి గుల్కఁ బల్కు ల
క్ష్మీపరిణామవైఖరికి మే లగునవ్వుల మోమహో! ధరి
త్రీపతు లెవ్వ రీడు జగతిం జినతిమ్మనృపాలశౌరికిన్?. 97

సీ. ఘోటీపరంపరాధాటీపలాయిత, వైరివర్గమునకు నెనద మగుమఁ
గదనరంగంబున నెదిరించుపగతుర, సతులకన్నులకును జలద మగుమ
శరణాగతాహితధరణీతలాధీశ, వరులకు నిత్యజీవనద మగుమ
హితులకు ముక్తికన్యాదాన మిచ్చునో, నలరి ధారాధరం బగుమ మించు

గీ. బహువిధఘనాకృతులు చూపి గిరి వహించు, శాత్రవలలాటపట్టికాంచత్కురంగ
నాభికలితాంఘ్రినరసఘనాఘుపట్టి, చిన్నతిమ్మనృపాలుకౌక్షేయకంబు. 98

సీ. చోటీతనుస్నిగ్ధపాటీరచర్చామ, చర్చికాహరణప్రశస్తి నలరి
కోసలీపేశలహాసలీలాసము, ల్లాసావనయజయశ్లాఘ మెఱసి
యాంధ్రీవినీలసిరంధ్రీభవత్కేశ, పాళప్రసవకాంతిఁ బరిభవించి
చోళీపయోధరపాళీమనోహర, హారప్రభాస్ఫూర్తి నపహరించి

గీ. పరఁగెఁ జెలు వొంది గొబ్బూరి నరసరాజ, కృతతపఃఫలరూప మై యతిశయిల్లు
కృష్ణపాదాబ్జభజనరోచిష్ణుమూర్తి. కృష్ణవిభుదోఃప్రతాపవర్ధిష్ణుకీర్తి. 99

ఉ. ఆదర మొప్ప నిత్యమహిమాధ్యతఁ జక్రము పంపు చేయ స
త్యోదితహర్ష కేళివిజయోత్సుకబుద్ధిఁ జెలంగుమజ్ బుధా
హ్లాదకరప్రసన్నహృదయాంబుజుఁడై పొగ డొందు సంతత
శ్రీదయకొత్తుగొబ్బురినృసింహుని కృష్ణుఁడు కృష్ణుఁడే కదా!. 100

చ. నరసనృపాలచంద్రురఘునాథుఁడు తారఘునాథుఁడే యగుజ్
భరతశుభాగమోత్సుకత బంధురభూతనయాదరంబునం

దరు దొసరించునీలలలితాంగదశోభితబాహువిక్రమ
స్ఫురణను మిత్రవంశపరిపోషణశక్తిని సామ్య మొందుటన్. 101

ఉ. కోపము చూపినం బగఱకుం దల చూపఁగ రాదు సుప్రసా
దోపగతిం గనుంగొనిన నొందు సిరు ల్శరణార్థికోటికిన్
గోపమునుం బ్రసాదము నకుంఠితముల్ నృపు లీడు వత్తురే
పాపనృపాలచంద్రునకుఁ బాపవిమారునికిం గళాధృతిన్. 102

క. ఆపన్నగనాథుఁడు మతి, నాపన్నగణాదరమున హరికిం బ్రతియై
పాప న్నగపతిధృతి యా, పాపన్నగరప్పకీర్తిఁ బ్రబలున్ జగతిన్. 103

ఉ. రం గననవ్య మై సుధ తెలుం గన శోభిలి వన్గొలంకుచే
రం గసదిందుదీప్తి నెదురం గనకోదరుకంబుకంఠిదూ
ఱంగ ననంగుజాతిపగలం గనలం గమికించి శివి మీ
ఱంగ నటించుగొబ్బురిపురప్రభురంగనకీర్తి రంజిలున్. 104

క. ఇట్టికుమారులఁ గని చేపట్టి జయేందిర నృసింహపార్థివుఁ డాజి
న్మట్టించె వైరిశిరములు, ఘోట్టాణకఠోరఘోరఖురపుటపటలిన్. 105

మ. తనచేయించుననంతయాగములచేతం దేవతల్ దృప్తులై
వనజాతాహితుత్రోవఁ బోవమిఁ గృతత్వం బేది యా రాజు వ
ర్ధన మొందం గని దానవార్ధి యభివృద్ధిం బై నిజాత్మీణదా
సనిధానాంబు నగున్ వితీర్ణిఁ దగు నెన్న న్నారసింహాధిపున్. 106

సీ. ఉప్పుతోఁ దొమ్మిదియును బెట్టి కృపణరక్షణము గావించు నేగుణసముద్రుఁ
డడుగుమాత్రనె పెక్కుపడుగుల కిచ్చికీర్తనఁ బొందు నేపుణ్యజనవిభుండు
నెలకట్టడలు చేసి నిఖిలబుధత్రాణ, మొనరించు నేపురుషోత్తముండు
వర్షాశనంబు లవ్వారిగా నొసఁగు యో,గ్యద్విజశ్రేణి కేఘనుఁడు కరుణ

గీ. నరుణకిరణప్రతాపుఁ డేధరణివిభుఁడు, సనయవినయప్రభావుఁ డేయనఘమూర్తి
యతఁడు గొబ్బూరితిమ్మరాజాగ్రసుతుఁడు, సరసగుణహారి గొబ్బూరినరసశౌరి. 107

సీ. మరలఁ దేనీ వజ్రమాతంగహయములఁ, గలయనీ పదియాఱుకళలకొడుకు
నూర్మిక చకచకద్యుతుల మిన్నందనీ, చెలఁగనీ గంగతో గలసిమెలసి
సవ ధరింపంగనీ శంఖసంఘంబుల, మురియనీ మౌక్తికంబులు ధరించి
మగుడంగ నీననీ తెగుదారి మ్రాఁకుల, బ్రబలనీ వెన్నునిపాన్పుచెలిమిఁ

గీ. బ్రతిఘటింపంగఁజాలునే పాలకడలి, శూరమణి యైనగొబ్బూరినారసింహ
రాజసింహభుజాబలప్రభవ మైన, కీర్తిరోచిఃప్రవాహవిస్ఫూర్తితోడ. 108

ఉ. సంగరభూమి శత్రునృపసంఘము గెల్చి ధృతిం దదీయస

ప్తాంగములన్ హరించి సరసాగ్రణి యై నరసక్ష్మాధిపుం
డంగమనోజ్ఞకుంతలసమంచితమంజులలాటభూమియో
షం గదియించెఁ దా భుజభుజంగనిరంతరభోగకేళికిన్. 109

సీ. ఒకనిపై నొక్కఁ డోర్వక చాడి చెప్పిన, మనవిగాఁ దలఁపోసి మనుప నేర్చు
నన్యనిందాధృతి యాత్మగుణస్తుతి, కలనైనఁ గలుగుట కానివావి
పలికినచో బొంకు పగతురయ్యెడఁ గొంకు, మఱచియుఁ దనయందుఁ బొరయనీయఁ
డనుచితోక్తియు నితరాంగనాసక్తియు,నాచరింపఁడు నవ్వులాటకైనఁ

గీ. బుత్రకులఁ గాంచె నిధులుంచె బుధులయిండ్లు, నిలిపె నల్లిండ్లు దేవళంబులు నమర్చెఁ
గాన్యపతియయ్యె వనతటాకము లొనర్చె, ననయె గొబ్బూరినారసింహనృపులు!.

ఉ. శ్రీమణీయగొబ్బురినృసింహనిశత్రులశోణితంబుఁ ద
ద్భూరినిరూఢదానజలమున్ దదరిప్రమదాంజనాశ్రులున్
నీరధిసంగసౌఖ్యమున నిచ్చలు నర్తిలు శోణజహ్నుక
న్యారవిజానదీమిషమునం జని యౌర ! విచిత్ర మయ్యెడన్. 111

క. పోరను గొబ్బురినరపని, ధారాకృూర నగు నేకతరివారి యరి
స్త్రీరాజి నేత్రములకును,ధారాక్రియ నిడు ననేకతరవారి యహో!. 112

మ. హరికిం బ్రీతి ఘటిల్ల గొబ్బురినృసింహక్ష్మాతలాధీశుఁ డా
దర మొప్పం దనచేయుసంతతమహాదానాంబుధారల్ నిరం
తరవృత్తిం బ్రవహించి పెన్నదులచందం బొంది వర్ధిల్లఁ గూ
ర్చి రసజ్ఞస్థితి నిచ్చఁ బెండ్లికొడుకుం జేయుం గదా వారిధిన్. 113

పంచచామరము. హరిన్ హరిత్తురంగులన్ దయామహస్సమృద్ధిఁ గే
సరిన్ సరిత్కళత్రు శౌర్యచారిమన్ గభీరిమన్
మరున్ మరుద్గురుం దనూరమ స్మతిం జయించి గొ
బ్బురీపురీనృసింహశౌరి పొల్చు శౌర్యహారి యై. 114

షష్ఠ్యంతములు.

క. ఏతాదృశగుణమణికిన్, శాతాసినివారితారిజనవరఘృణికిన్
సీతాపతిసేవాకృతి, కాతతనయవినయశుభగుణాలంకృతికిన్. 115

క. లాటీకుచహారత్కఁ, ర్ణాటీవక్షోజచంద్రనత్కరహాటీ
చోటీకబరీభరహరి, పాటీసుమదసమకీర్తిపరిణాహునకున్. 116

క. ఓబాంబాపుత్త్రునకు భు,జాబలవిధ్వస్తసకలశత్రునకు న్నా
నాబంధుసింధుశరధికి, నాబుధగురుభాస్కరాయురయజయనిధికిన్. 117

రామాభ్యుదయము

ప్రథమాశ్వాసము.

కథాప్రారంభము.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనినరామాభ్యుదయప్రబంధంబునకుం గథాక్రమం బెట్టి దనిన. 118

అయోధ్యాపురవర్ణనము.

క. మనుకులమురాచవారల, మనుకుల కిర వగుచుం గలిమిమగువను నెలవై
తనరు నయోధ్యానగరము, తనరుచిరశ్రీ రసజ్ఞతతి నుతియింపన్. 119

క. ఘనజాలంబును మించిన, ఘనసాలము మణులఘృణులు కమలాప్తునకున్
దినమును నప్పురి మధ్యం, దినమునఁ బరివేషలక్ష్మిఁ దిరముగఁ జేయున్. 120

క. పురిపరిఘాసాలము లం, బురుహభవాండములు గడిచి పోవఁగఁ జాలున్
దెసవునఁ బామడ్డంబును, నొరయిక గా నెదురుచుక్కయును గాకున్నన్. 121

సీ. ఖరకరహరిఖురాగతసింధుపంకంబు, గంగాతరంగశీకరము లుడుపఁ
గరికర్ణపుటమరుద్గతి వీఁక విసువాఁక, పూవుపుప్పొడిధూళిఁ బోవఁ ద్రోయ
డగ్గతి పెం పెక్కునగ్గలపుంజుక్క, నిగ్గులు ముత్యాలముగ్గు గాఁగ
వాలుగాఁ గైవ్రాలువేలుపుపూఁబంతి, చాలు మేలైనవాసనలు గుప్ప
గీ. నెపుడుఁ జేయనిశృంగార మెనయు చుండఁ, గోమరు మీఱినరత్నశృంగములయొప్పు
నెట్టుకొని మించుజాళువాగట్టుతోడి, జోడుకోడియ లవ్వీటిమేడగములు. 122

ఉ. సోరనగండ్లకన్నములు సొచ్చి లతాంగులకన్నుఁ బ్రామి బం
గారమువంటియంగలతికాతతికాంతులు దొంగిలించె నాఁ
గారుమెఱుంగురంగు లెసఁగన్ దమిఁ జోరులతీరునం జనున్
వారిదముల్ నిజోగ్రతరవారి నెదిర్చినవారి నొంచుచున్. 123

సీ. శిలతాతిచాలునిగ్గులలోనిమిన్నేటి, రాయంచగముల నార్భటులవలన
హీరకాంతులలోనియింద్రకరీంద్రంబుఁ, బ్రకటదానాంబుసౌరభమువలనఁ
బచ్చనిడాలులోపలిప్రొద్దుబాబాల, రత్నకింకిణులయారవమువలన
ముత్యాలముగ్గులో మొనయుసప్తర్షులఁ, దమయంగసంగసౌఖ్యములవలన

గీ. నమరు లాధోరణుఁడు నూతుఁ డల్లతపసి, యింతులను నేర్పుమై నేర్పరింతు రన్న
నన్నగరి నున్నమేడల యున్నతత్వ, మచట నూఱులున్నతత్త్వంబుఁ నడుగ నేల? 124

క. పురిసౌధరాజి లోఱయఁ, శరదంబు లమిత్రస్ఫూర్తి సంధిలఁ బటిదు
త్కరకోపాగ్నిఁ గణంబులఁ, బురికొని గర్జిల్లుఁ జాపములు గైకొనుచున్. 125

మ. అనిశంబుఁ బురిహాలికుల్ పయిరు సేయం గొంద్ర వేల్పంపునా
తనధాన్యంబులు రాశి కెక్కి తనుఁ జెంగం గందబృందంబు దా
రొక్కని యూరొప్పులకుప్పలం గని చెలంగు న్నింగి ముట్టన్ ఘనుల్
మును దార్ వెంచినవారివంగడముపై మోహంబు వాటింపరే ? 126

క. చెఱ కొకటి గలుగఁ గా మరు, చెఱకున్ లో నైతి మనుచుఁ జెఱకులగమి సే
తఱిఁ గన గానుఁగు లాడుదు, రెఱిఁగి ప్రజల్ సుగుణు లన్నరేంద్రునిపీటన్. 127

మ. పొలు పొందం బురి సింహమధ్యలు ధనుర్భ్రూవిభ్రమల్ మీననే
త్రలు కుంభస్తనపాళికల్ మకరచిత్రశ్రీలసద్గండభా
గలు నైమించినవారకన్యలు త్రిలోకఖ్యాతసౌభాగ్యరా
సులు దారై యతులాకృతి న్నెఱయుటల్ చోద్యంబు గాదే మహిన్ ? 128

క. లతకూనలకౌనులసం, గతి గైకొని రోమరాజి ఖడ్గలతల్ పాం
థతతి గెలువ మీనాంకుని, కత యప్పురి నప్రయోజకతఁ జూపట్టెన్. 129

మ. ప్రకటేందిందిరవేణి వెన్నుబలమై భాసిల్లు క్రొవ్వాడివా
లికచూపుల్ విరిదూపు లై బొమలు కేళీశార్ఙ్గరీతిన్ దగన్
మకరాంకస్థితిఁ జెక్కుటద్దముల విన్నాణంబు గాఁ జూపి పాం
థకులస్వాంతముఁ గుందఁ జేయుదురు కాంతల్ వీట నశ్రాంతమున్. 130

మ. అలతారాపతి తారకాసతుల నిత్యం బందఱం బొందులన్
గలయం గానమిఁ గుంది కుంది బహుశోకారంబుల న్వారి ని
చ్చలు నవ్వారిగఁ గూడె నాఁగ నవనాసామౌక్తికాసక్తిచే
నలు వొప్పన్ బురి రమ్యహర్మ్యవిహరన్నారీముఖాంభోజముల్. 131

క. నిలఱాలయిండ్లఁ బురి వె, న్నెలరేలం గరఁగి తొరఁగు నీరలవంబుల్
చలదేతత్కేతుపటాం, చలచాలిత మైనమక్క చాలనఁ జాలున్. 132

క. కరికలభంబులు నిర్ఝర, సరిదంబులు పీల్చి చిమ్మి శ్రమ మఱఁ జేయం
గ రథంబు నిలిపి యప్పురి, తెరువున నడిప్రొద్దు ప్రొద్దు తిరమై నిలుచున్. 133

క. పరిఘాతరంగడోలలఁ, బరఁగఁగ సమకట్టుపట్టుపగ్గము లన న
ప్పురవరణమణీకిరణో, త్కరములు ఫణిరాజకన్యకల నలరించున్. 134

చ. మొలఁతలు మిన్నుఁ దన్నుతెలి మేడలఁ గ్రీడలు సల్పుచుండి క్రొ

న్నెల విలుగా నమర్చి హరి నీలపుఁ బేరున నారి గూర్చి రం
జిలుచెవినల్లగల్వవిరి చేకొని తూపుఁగ దాల్చి కూర్చు నె
చ్చెలులకుఁ గంతుపువ్వువిలుచెల్వముఁ దెల్పెదు రప్పురంబునన్. 135

మ. జిలుఁగుంజీఁకటి నీలకుట్టిమరుచిశ్రీ దొట్టి రెట్టింప జా
రలతాంగు ల్కుహనారతిం బతుల నిద్ర ల్పుచ్చి పాలింతు రా
వలరా జాత్మసహాయుఁడుగ్ జరణము ల్వాల్గన్నులుగ్ రాగ ము
జ్జ్వలదీపంబును రేయి నెచ్చెలియుఁ గా సంకేతభూభాగముల్. 136

చ. అలహరియాననాంబుజమునందు జనించుటఁ జేసి మేము ము
ఖ్యులము తదీయనాభికమలోద్భవుఁ డావిధి మాకు నెవ్విధిగ్
దెలిసిన నీడుగాఁ గలఁడె దిగ్గుడుమా కని శ్రేణి సేయుచుం
బొలుతురు విప్రపుంగవులు ప్రోలున వేదరహస్యవేదు లై. 137

క. అనయము నిజప్రచారం, బనయము గా కుండ నచట నతిశౌర్యమునన్
మనసరియే కేసరి యని, మనసరి రాకొమరుమూఁక మను మనురీతిన్. 138

సీ. అరయ రాజానుగ్రహము గల్గుఁ గా కేమి, కలువలదళముల గెలువ నోపు
మిత్రబలంబునమ్మిక గల్గుఁ గాకేమి, తమ్మితావు లెదిర్చి క్రమ్మ నోపు
ఘనపరిగ్రహసమగ్రత గల్గుఁ గాకేమి, యలకలాపికలావు లడఁప నోపుఁ
దనవారిప్రాపు దాపును గల్గుఁ గా కేమి, యంచలగతి మాన్చి మించ నోపు
గీ. నక్షిముఖగంధకచబంధయానవిభవ, గరిమ లౌరౌర! యని విటాగ్రణులు సారెఁ
బొగడఁ బొగడొందు నెందు నప్పురమునందు, నంగజునిదండు నావెలయాండ్రపిండు.

క. అన్నగరి న్వెలనవలా, చన్నుఁగవల్ సన్నృశవస్తుసంఘము లిలలో
నెన్నిక గల వెన్ని చూడఁగ, నన్నిటికిని మేలిబంతు లై చూపట్టున్. 140

చ. ధను లగుకోడెకాండ్రనును దంగెటిజన్నులు కోరి నిండుజ
వ్వనమునఁ జేరుపేదతెరువర్లకు నందనిమ్రానిపండ్లు గా
సినగతి దక్కి యేరికిని జిక్కనిచక్కనిమాయలేళ్లు మో
హనమధురాధర స్తనదృగంచలభాసిను లవ్విలాసినుల్. 141

క. దళపత్త్రంబులు గలవని, యలరుచుఁ దమకన్నఁ బెద్ద లాయున్నలక
న్నులనక పగ లూనెం ద, మ్ములయో! కడపటఁ బ్రదోషములఁ గుంద వొకో! 142

ఆ. విరహిణీజనంబు వీఁడె పో నొప్పించు, పసులమూట యిట్టివానిఁ బట్టి
పగలు తీర్త మంచుఁ దొగ కేలిఁ బొంతురు, నగరిసౌధశృంగనలినముఖులు. 143

గీ. నారదాకృతిఁ గుంభజచారిమంబు, నాశుకప్రౌఢిమముఁ దాల్చి యతిశయిల్లి
యతులగతిఁ బొల్చు నప్పురి నబ్జముఖుల, కచకుచాభోగములు సూక్తికలకలములు.

గీ. తటి యొటిఁగి యన్యవాహినీతతులఁ గ్రమ్మి, దేవమణిజన్మభూము లై తేజరిల్లి

భువనవిదితఘనావర్తములఁ దనర్చి, సైంధవాకృతిఁ దెల్పు నా సైంధవములు. 145

క. ఆకర్షింతురు నారుల, నాకుంచితధర్మ లనుచు నసమశరశ్రీ
డాకాళలం బెలర్పఁగ●, బ్రాకటముగ వీటిమేటిభటులుఁ విటులున్. 146

పుష్పలావికాదివర్ణనము.

సీ. బాల! నీమోమున వ్రేలక యున్నె యీ, పద్మముల్ దునిమినపాతకంబు?
కలకంఠి! నీకన్నుఁగవఁ గప్పకున్నె యీ, కువలయసంతతి కోయునఘము?
కొమ్మ! నీమెడఁ జుట్టుకొనకున్నె యీపోక, పూఁబొత్తి చిదిమిన భూరికలుషము
మెలనాగ నిపదంబులఁ బెన్గకున్నె యీ, పల్లవంబులు గిల్లుపాప మొకట
గీ. యని విటాలి నిజాంగమోహనత లెంచి, మరులుకొని త్రస్తరులు వల్కి విరులుకొనఁగ
మొలకనవ్వులతెలుపులు దొలఁకఁ గలిగి, పుష్పలావిక లప్పురిఁ బొల్తు రెపుడు. 147

సీ. గోప్యంబుగా నేను గోరంట వలె నన్ను, జాతులే పచరింపఁ జను నెనాతి?
మరువమ్ము నొందించుమా నన్నుఁ జేపట్టి, నట్టివే రేటికి వనరుహాక్షి?
పొగడ వలతు నన్నుఁ బోరచి సేయకే, కుముదంబు చూపి యో కోమలాంగి!
దండఁ గోరితి నింతె దయసేయు మిప్పుడీ, ననవద్దు నాకుఁ గన్యాలలామ!
గీ. యనుచు నీగతి నర్మోక్తు లాడ వినుచు, హావభావవిలాసంబు లలరఁ గనుచు
నాత్మవిటకోటిఁ దేలింప నగుచు నగుచు, నలరు లమ్ముదు రవ్వీట నలరుఁబోండ్లు. 148

ఉ. ఈయెలదోఁటకెంజిగురు లీయెలయుంపులచిల్కబోద లీ
కోయిలపిండు లీతలుకుఁ గ్రొవ్విరు లీయెలదేఁటిమూఁక ము
న్నాయుగురుంగటారిదొర కబ్బినఁ దాఁ గను విచ్చి చూడఁగా
నాయలికాక్షుఁ డోపఁ గలఁడా? యనఁగాఁ దగి యొప్పు నప్పురిన్. 149

సీ. సరసులా యివి కవి జాలంబుఁ బోషింప, సరసులు గాక యో సరసిజాక్షి?
మల్లులా యివి చైత్ర మహిభర్త యేలిన, మల్లులు గాక యో మందగమన?
చిగురులా యివి వనశ్రీహస్తమణిమరీ, చిగురులు గాక యో యిగురుఁబోఁడి!
మంజరులా యివి మధుపగీతము లైన, మంజరుల్ గాక యో మంజులాంగి?
గీ. యనుచుఁ గుచములు లికుచములను జయింపఁ
గచము లోడింప నలికాబక చయములను
లతలఁ దనుకోమలతలు గెల్వఁగ వినోద
వనుల మింతురు వీటిజవ్వనులు మెఱసి. 150

చ. వలపులవింటివానిదళవాయి వసంతునిజోడుకోడె పా
టులఁ బడ కుండఁ గుండలికుటుంబమునాఁకలిఁ దీర్చుచందనా
చలగృహమేధి యొప్పు వడ చల్లనిచల్లనిగాడ్పు వీటఁ జె

ల్వాలరతితాంతకాంతులయలంతలు మాన్చుచుఁ బ్రాణబంధుఁ డై. 151

చ. రుచిరవిలాసహాలికసరోజముఖీపరిపాలితంబు లై
ప్రచురతరప్రసూనరసపాండురసాలరసాపగాఝుర
ప్రచయముల న్మనోఽధము పండఁగఁ బండినపుష్పమంజరుల్
రుచి దళు కొత్త ముత్తెపుసరు ల్గనుపట్టు విచిత్రవైఖరిన్. 152

వ. మఱియు నప్పురంబు కప్పురంబులప్పు లుప్పతిలు తెలియిసుకతిప్పలును నిస్తంద్రచంద్ర
కాంతకృతసౌధసోపానమార్గచ్ఛవిచ్ఛటలు తరంగమాలికాచకచకలును వివిధవిహర
ణోద్భటవీరభటహస్తవిన్యస్తఖేటకఖడ్గసందోహంబులు జరఠకమఠపాఠీనగ్రాహంబులు
నై విజయలక్ష్మీసన్నివాసంబును విస్ఫురద్వాహినీవిలాసంబును నగుచు సముద్రంబు
ననుకరించి యసమానసుధాసుధాళినానవరతాచరితాధ్వరహవిర్భాగావిర్భవద్ధూమసము
దయంబు ఘనాఘనోదయంబును దివ్యదేవాలయవిచిత్రవాదిత్రోర్జితారవంబులు
గర్జితారవంబులును విపణివిరచితాబ్జరాగమణిగణంబు లింద్రగోపకలాపంబులును
విహరమాణహరిణలోచనాకటాక్షవీక్షావిలాసంబులు తళుకారుతొలుకాఱు మెఱుపుల
యొఱపులును నగుచు నచ్చో నృపసమానకదానధారావృష్టికి ననుగుణం బగుటకుం బలె
రంజిల్లునత్తెఱంగునం గాక శోకబంధుసైంధవంబులు లాయంబులకుం బాసిన నవియు
ను వెన్నుఁ డెక్కుటెక్కపక్కెరయెక్కుడింత పెద్దవయ సనియును హేషామిషం
బునం గ్రేణించు పవనవీర్యదచ్ఛఫేనచ్ఛలంబున నెలవిఁ బొఱి నవ్వి నటియించు శత్రు
జిత్వరాపరాభూతమాతరిశ్వంబు లగునశ్వంబులవలనను గ్రీడాలంపటత్వంబున నితాంత
దీర్ఘశుండాదండంబులు సాఁచి సాఁచి తుహినరోచికి ననేకరాహుశంకాతంకంబు
నంకురింపం జేయుచున్నతోద్దండవేదండంబులవలనను బంధురగంధసింధురగండమండలీ
నిరర్గళగళద్దానధారాబహుపరిచయంబున నరుచి వొడమి వింతవింతవలపు గొలుపు
పొలుపు గలకళావతీవిమలవదనకమలంబులఁ జేరం జని తదీయనాసాచంపకప్రసూన
వాసనానిలంబు లొయ్యనం బొరయ వెఱచి యసమకుసుమరసవిసరంబులు వెస
మెసవి విసవిస నగుచుఁ బ్రసవసాయకధనుష్టంకారశంకాకారిసాహంకారఝంకా
రంబులఁ బాంథహృదయంబులవిఱిచి మించుదర్పాంధపుష్పంధయంబులకు భవనంబు
లగునుపవనంబులవలనను వరిణశిఖరసరణిపరిణద్ధనానామణికిరణజాలంబులు శక్రధను
వనియు గోపురాగ్రసముదగ్రరుచిజాగ్రన్నీలమణిఘృణిప్రచారంబు కాలమేఘమా
లికావిభవం బనియుఁ బ్రమోదస్ఫూర్తి నర్తించుక్రీడామయూరంబులవిహారంబులం
బ్రకాశించుకుట్టిమప్రదేశంబుల వలనను నితాంతసురతాంతతాంతకృతాంతశుద్ధాంత
కాంతాకాంతస్తనాంతస్వేదసలిలార్ద్రమృగమదామోదసారంబులు చూఱగొని పటీర
కోటరకుటీరతటీరమ్యభోగినీవితానానుభూతంబు లగుచు నారామతటులతాలతాంగు
లకు నట్టువునిచందంబున నర్తనంబులు గఱపుచు సజ్జనువిధంబున సుమనస్సంగంబునం

బరాగంబులు సహించి యుల్లసిల్లి యెల్లతావులం దావులు వెదచల్లుశీతవాతపోతం
బులవలనను మిగిలి యనవరతబుధప్రకాశం బయ్యును సుభిక్షాకారణం బయి
సంపూర్ణరాజమండలం బయ్యును బ్రకటపద్మాకరం బయి సౌభాగ్యంబులకు యో
గ్యధామంబును సౌఖ్యంబులకు ముఖ్యస్థలంబును సకలవిద్యావిలాసంబులకు జన్మా
వాసంబును బుణ్యంబులకు శరణ్యంబును బుధులకు నవనిధులదాఁపురంబును విపుల
విజయలక్ష్మికిఁ గాపురంబును సుదగ్రగోపురశ్రీచుంబితగోపురంబును ధరాపురంధ్రీ
రత్ననూపురంబును నగు నాపురంబున కధీశ్వరుండు. 153

అయోధ్యాధిపదశరథవర్ణనము.

సీ. తనయాజ్ఞ యాదిత్యతనయాగమాయాధి, ఖలశిక్ష సుజనరక్షయు నొసర్పఁ
దనవాసి నిజనిశాతనవాసిఁ గని గాసి, విపులదైన్యముఁ బొందు రిపుల మనుపఁ
దనమతి ధర్మచింతన మతిస్థైర్యచా, తుర్యధుర్యతకల్మి దూఁకొనంగఁ
దనభోగగతి పురాతనభోగధరతిల్వ, కల్పితానల్పసౌఖ్యములఁ బ్రబల
గీ. నీతి పారగ భూతినిరీతిరీతి, నేకహేళిని సామ్రాజ్య మేలు మేలు
పంక్తిరథుఁ డాత్మధాటికాపటుతురంగ, పటలఖురటంకదళితారిపంక్తిరథుఁడు. 154
మ. సుకృతుల్ దుష్టియు మంత్రపాలవిజయాశోకుల్ జయంతార్థసా
ధకసిద్ధార్థసుమంత్రు లాత్మసచివాగ్ర్యత్వుల్ నిజాంగంబుఁ బా
యక కొల్వం దగి యష్టమూర్తియుతుఁ డౌనాశంభుఁడో నాఁగ న
య్యకళాధుర్యుఁడు మించుఁ బంక్తిరథుఁడైశ్వర్యం బవార్యంబుగన్. 155
క. ఆలోకనిరస్తతమో, జాలుఁడు వసునందితార్యచక్రుఁడు నై భూ
పాలుఁడు ద్వాదశమండల, పాలనమున నాత్మవంశపతిగతి ననుఁ రెన్. 156
గీ. ఆలదశస్యందనుఁడు త్రిశక్తులను బోలెఁ, బరమసౌశీల్యఁ గౌసల్య భవ్యచరితఁ
గైకయీదేవి యువతిలోకైకమాన్యఁ, గులపవిత్ర సుమిత్రఁ జేకొనియెఁ బ్రేమ. 157
క. తరుణుల నకృత్రిమోక్తి, స్వరసరసపదక్రమప్రసన్నత గలము
వ్వురఁ గూడి త్రయీయుతబం, ధురధర్మములీల దశరథుఁడు రంజిల్లెన్. 158
క. దిక్ప్రియజయశీలుం డై, ప్రక్ప్రందనభోగయుతనిజశ్రీసుఖస
మ్యక్ప్రర్యనిట్టు లాభూ, భుక్చంద్రుఁడు ప్రాజ్యరాజ్యమునఁ బొల్చుతఱిన్. 159
వ. అంత. 160

వసంతర్తువర్ణనము.

మ. జనితాశేషవియోగినీనిచయనిశ్వాసంబు సంనూచితా
వనిజోదగ్రవిలాసమత్తమధుపవ్రాతఝుభాయాస మా
ర్తినితాంతాకులకీరకోకిలకులార్థిస్తోమసుగ్రాస మిం

పొనరించె న్మధుమాస మప్రకటసుబంధోల్లాస మై యయ్యెడన్. 161

గీ. కాలకంఠసమిద్ధసఖ్యంబు మెఱయ, నతులితరవైఖరి సువర్ణగతులు దొరయ
నలశుకాదుల కక్షయఫలదుఁ డగుచుఁ, జేరె మాధవుఁ డుపవనశ్రీ దలిర్ప. 162

గీ. మాధవవరప్రసాదసామగ్రివలన, యామ్యదిక్కాంత నికటవనాగజీర్ణ
పర్ణచిత్రపరిష్కారపటలిసడలి, యనిలడింభకగర్భిణి యగుట దెలిపె. 163

సీ. దక్షిణాశావధూతనయుఁడై వనలక్ష్మి, పెంపునఁ బోదరింపఁ బెరిగి పెరిగి
తేఁటిబోటులజోలపాటలఁ బాటిల్లి, తీఁగెయుయ్యాలలఁ దూఁగి తూఁగి
కమలాకరంబులకమ్మపూఁదేనియ, యానుచుఁ జల్లుపోరాడి యాడి
కమలధూళీపాళికాకేళికలఁ బొల్చి, మందసుందవిహార మొంది యొంది
గీ. యాగమస్థితి యెఱిఁగి బాల్యంబుతీఱని, మల్లులఁ బెనంగి పాంథులమర్మ మెఱిఁగి
సాము చేయుచు మాధవస్వామియాజ్ఞ, గంధుజోడై మెలంగు లేగాడ్పుఁగుఱ్ఱ. 164

క. బలుమంచుమించుదొర వో, నలయరుణాంశువులు పర్వనాకృతితోఁ జెౕ
జలితతచనుతతిఁ దరువులఁ, దలిరులజొంపములకెంపు దగధగ లెసఁగన్. 165

చ. అలరె వనీవధూటి మధుఁ డఙ్పతిఁ జేరి తుషారబాష్పధా
ర లుడిపి పద్మరాగహరిరత్నవిభూషణముల్ ధరించుచా
గొలయగఁ బల్లవాళికులయోగమునం గడు నల్లసిల్లును
త్కళికల మించె హర్షపులకంబులు దాల్చనభాతి నంతటన్. 166

క. పసగలరాగాంకురములు, ససిగొన మాధవగృహీతసాధ్వివనశ్రీ
యసమాశుగశిశుగర్భిణి, ప్రసవావసరంబు గానఁబడఁగా నమరెన్. 167

సీ. భూరికాంతారకేదారముల్ సమకట్టి, కోడెగాడ్పులజంట గూడఁ గట్టి
పెలుచఁ గా తావుబెల్లులు పెల్లగిల దున్ని, తలిరాకుడాలునీ రలవరించి
కలికాంకురంబులమొలకదారులు నాటి, వెలిగ జాదులసొంపుకలుపు తిగిచి
కాపుగా సుకుమారకలకంఠి నియమించి, యాయాతిరులఁ బ్రోది సేయనేర్చి
గీ. నమ్మిక వసంతుఁ డనుపేరికమ్మతీఁడు, నెఱయ నిల్లెడ వలరాజుకఱవు దీఱ
నౌర! యామని వచ్చె నాహా! యటంచు, జగముతనియంగఁబుష్పమంజరులు పండె.

గీ. అలవసంతధరాకాంతుఁ డరుగుదేర, రాచిలుకచాలుపచ్చతోరణము లమర
సాంద్రగతిఁ గట్టుమేల్కట్టుచంద్రకావి, యంశుకంబులు నాఁబూచెఁ గింశుకములు.

క. తలఁప నుదాహరణాకృతిఁ, గళికల రంజిల్లి సరసకవికావ్యమునుం
బలె నెడల మత్తకోకిల, కలన న్మధువేళ వనని కాయుం బలరెన్. 170

క. తరుణీమానమదాంధ, ద్విరదమణీఘృణులు విరహిదేహస్రవహా
స్మరదైత్యదంష్ట్రిలోయన, నరుణాంశుకకింశుకంబు లామని నమరెన్. 171

ఉ. అక్రమమొప్పఁజైత్రుఁడు మదాళిమదావళిపంక్తి మీఱి హే

తక్క్రియ నూత్నపల్లవతతిన్ ధరియించి యుదగ్రవైఖరిన్
విక్రమశాలులై నతరుపీరులపౌజులు దీర్చి పాంథజై
త్రక్రమయాత్ర పూని వలరాయనికిం దళవాయిచందమై. 172

సీ. కేళికామణిసౌధజాలయాతాయాత, వాతపోతములుమై వ్రాలఁ గోరి
యలరారు నెలతాల నెలవుల నెత్తావి, సావిపూఁబొన్నలచక్కిఁ జేరి
రణితముహుర్ముహుర్మణితసంగతబంధ, సాతత్యవైయాత్యసరణి మీఱి
తలిరాకుఁగొలుకుపుల్గులతీవి కెమ్మోవి, పలు సోఁకు గోతుకుఁ బల్కులను దేఁటి

గీ. ప్రమదజలరాశిఁ దేలి పుంభావకేళి
మగల డాసి కళామర్మ మగలఁ జేసి
రాహిమాత్యయమందుఁ జోద్యంబు గాఁగఁ
బ్రియలు బహుకంపపులకసీత్కృతులఁ బిగిలి. 173

దశరథుఁడు భార్యలతో వనవిహారము సల్పుట.

వ. ఇట్టియఖిలాశాదేశప్రకాశకరవాసనావిలాసము ఘం బగువసంతసమయంబునం బ్రచుర
రుచిరరేఖాకళావిదగ్ధముగ్ధమోహనాళీసహస్రసహితజాయాత్రయసమన్వితంబుగా దశ
రథావనీపతిలకంబు నీపతిలకాశోకామ్రసరళామ్రాతకవకుళవంజులఖర్జూరభూర్జముఖసిఖి
లోర్వీరాజరాజరాజివిరాజితంబును బింజరీభూతమంజరీపుంజగుంజాకుంజగుంజదళినీసం
జాతమంజులానూనగానమాధురీసుధారంజితాశాంగనాజనంబును నిజసరోవరారవిందకం
దళస్యందిమకరందధారాసందోహసంవర్ధితాపారకేదారంబును నభ్రంలిహోదభ్రతరసాల
బాలరసాలశాఖిశాఖోపరిపరిభ్రమద్భ్రమరజాలనవాభ్రవిభ్రమాయత్తసమ్మదోద్దాత్త
చిత్తమయూరశాబవృత్తంబును సరసకిసలయచయఫలాదికాస్వాదిక్రమకలకంఠకీరశారీ
సుధామాధురీవికస్వరస్వరాలాపలీలాకోలాహలాకులంబును నగుచుం బ్రత్యక్షసురభి
ప్రభావంబుకలిమి నానాగమారూఢద్విజవ్రజంబులకునభీష్టఫలాహారంబులం దుష్టిగావిం
పుచు నిలింపతరువితానంబు నిజావనీజసంతానంబు గావున సంతానంబు లయ్యెనని శకుం
తరవక్షైతవంబున గ్రేణింపుచుఁ బ్రశస్తవస్తునిరస్తచైత్రరథంబును నామోదరసమోది
తాఖిలజనమనోరథంబును నయి దర్పాంధపాంథజిగీషాధురీణమన్మథరథంబులచందంబున
విక్రమంబులతీవులు గలమావులును బ్రకటబాణాసనశిలీముఖంబులును మొదలగుతదనుగు
ణపరికరంబులం బొదలుచుఁ గోటులసంఖ్యలగు తేటితెరువరులతృష్ణ వాపం బానీయశా
లిక లగునిక్షుద్రసలసద్ద్రాక్షాఫలగుళుచ్ఛమాలికలం బ్రబలి సంతతాధిష్ఠితమలయపవ
నం బగునుపవనంబు చొచ్చి నెచ్చెలులను విచ్చలవిడిఁ బుష్పాపచయవినోదంబు పొంది
నొందింపుచుఁ దత్తద్విశేషంబు లాత్మయోషామణులకుం దెలుపుచు విహరింపం
దొడంగె నవ్విధంబున. 174

క. ప్రియ యిందు ధూమగతిఁ జెం,దు యథావిధిఁ దేంట్లు యత్ర ధూమ స్తత్రా
గ్నియన న్వినుటకు నిచ్చో,నె యగంబుల ననలయుములు నిగిడెం గంటే!. 175

క. ఇనుఁడు ప్రతిబింబమిషమున, వనితా! తనుఁ గొలఁకుమేడ వాడం గూడన్
వనజిని యామోదస్థితి, ననుదినమును నలరుఁ జూడ నది సరవి గదా!. 176

క. ఈచంచరీక మిందుము,ఖీ! చూచితె తమ్మికంటికిని అప్పవలెన్
గాచుకొని యున్న యది లీ, లాచలనీలగరుదంచలక్షేపమునన్. 177

గీ. హరిణచరణాహతిప్రవరుణకిరణ, లవము లభ్రంకషామ్రపల్లవమునందు
జాఱిపడి వచ్చి చంపకచ్ఛటల నీల్గు, నళుల జీవింపఁ జేయు లతాంగి! కంటె?. 178

మ. కమలం బొక్కటి ద్రిప్పుఁ గేలఁ గొని శృంగారార్థమై నాదువ
క్రమునుం బోలు నని యంచ వే బడిసి పోఁగా వైచుభాతి న్నిజా
గ్రమునం దత్తటి నోర్తు కంట రజ మొల్కం గిన్కఁ బల్కం బరా
గము సైఁపం దగుఁ బద్మనేత్ర యను నాక్రాల్గంటి కన్నూఁదుచున్. 179

మ. స్మరదంతావళరీతి బృంహితగతిన్ ఝుంకారము ల్మీఱ నీ
సరసీవాటి విశృంఖలక్రమము మించం జొచ్చి తేఁటు ల్వారిం
బొరిఁ గ్రీడాగతిఁ బుష్కరంబులరసంబుల్ చల్లుఁ బోరాడుఁ బ
ల్మరు నాకంఠము గాఁగఁ గ్రోలు మధురాలాపా! విలోకించితే.! 180

చ. సలిపిరి డోలికావిహృతి సాటికి బోటికి నింతు లిద్ద ఱం
దుల నొకక న్నె తన్నె నొకతొయ్యలియుయ్యెలతీఁగపగ్గ మ
వ్వలఁదియుఁ దన్నె న న్నెలఁత వేనలిఁ జూడక త్రాడు దన్నువా
రలతలఁ దన్ను వారలదిరా మదిరాక్షి చెలంగి రత్తఱిన్. 181

గీ. కాన మున్నెందు నిప్పుడీకాననయందు, సకియ! కనుఁగొంటె యీమహాశ్చర్యచర్య?
తావిగ్రమ్మించు నీయెలమావి యొక్క, కలికిచే నంటఁ దానును గలికి యయ్యె.

క. వనితామణి! యొకచోద్యము, కనుఁగొంటే షట్పదములు గలమంజరు లిం
దు నవీనాగమరూఢిన్, ఘనపద్యాన్వితము లగుచుఁ గానంబడియెన్. 183

మ. వనితా! చూచితె కొన్ని భూరుహము లీవామేక్షణ ల్వింతఁ గాఁ
గనిన న్నవ్వినఁ దన్నఁ బై నుమిసినన్ గద్దించినం గూర్చి పా
డిన మూర్కొన్నను ముట్టిన న్సరసగోష్ఠిం బల్కినన్ గౌఁగిలిం
చిన నంతంతఁ దలిర్చుఁ గేవలతపస్విశ్రేణిచందంబునన్. 184

చ. అలయెలదోఁట చేరి విభుఁ డందలిచంద్రశిలావిశాలశా
లల వలిగాడ్పుకందునకొలంకుకెలంకుల సావిమావి క్రే
వల వలమానగుంజదళివారనితాంతలతాంతకుంజశీ
తలసమభూతలంబుల ముదం బొదవ న్విహరించుమించుగన్. 185

వ. ఇత్తెఱంగున. 186

క. క్రీడావతులుం దాను, గ్రీడాగతి నిట్లు పని(జరించెడు సమ్రా
ట్చూడామణికడ(దగి యీ, జాడం జెడెలు విహారసరసత్వమునన్. 187

పుష్పాపచయకేళీవర్ణనము.

సీ. సుదతి ! మొల్లలు దెచ్చి సూడిదె యిచ్చిన(, బలుదెఱంగుల నవ్వ(బాడి యగునె
కొమ్మ ! సంపఁగిమొగ్గ గొమ్ము ర మ్మని పిల్చి, న్యాయంబె యిది నాకు నాస(జూప(
బూ(బోడి ! యిపుడు నాపూబంతు లింక నీ, పాలింటి వనుచు డాపంగ(దగునె
కమల మొక్కటి నేను గానుక(గా నిచ్చిన(, గనుసన్న గ్రేణింప(జనునె సకియ !
గీ. (యనుచు విభుమ్రోల మేలంబు లాడుకొనుచు, నంగిసౌందర్యసంసూచనాభిరామ
చాటువాచాచమత్క్రియాసరణి మీఱ, గిల్లి రప్పుడు సతులు రాగిల్లి విరులు. 188
క. మనసిజునితూపు లయి మన, మనములు నొగిలించు(గాన మాటికి నివి గో
మనగోళ్లు దాఁకె విరులకు, నని పువ్వులు కోయ(దొడఁగి రలరుంబోఁడుల్. 189
మ. వనిత ల్నవ్వఁగ(గౌ(గిలింప(గన నిశ్వాసింప గానం బొన
ర్ప నదల్పం బలుక న్ముఖాసవము గూర్పం దన్న నంట న్ననల్
మెనపుం బొన్న కురంటకంబు తిలకంబు న్సిందువారంబు ప్రేం
కణము న్సంపఁగి గోఁగును న్వకుళముం గంకేళియు న్మావియున్. 190
ఉ. క్రొవ్విరి లేనిలేఁబొగడకొమ్మ యొకర్తొకకొమ్మకేలిచేఁ
జివ్వున వంచి యందు రుచి చిందఁగ నవ్వుచు సూనశాఖయో
జవ్వని యన్న డాయఁ జని చాయకు బొంకితి వీవు నీ కిటన్
బువ్వక పూచెనంట తగుఁ బొమ్మని యెక్కటె వల్కె నల్కతోన్. 191
క. వనితా ! నమేరునగము,య్యెను సుమనశ్శ్రేణి గలిగి యుజ్జ్వలరుచులన్
దనరఁగ సారెకు నవ్వఁగఁ, జనునే ? యిటువంటిదివ్యసాలము కంటే ?. 192
క. వకుళము రాగిల్లఁగఁ బ్రస, వకులం బొసఁగె న్ముఖాసవం బీయ నొక
ర్తెక నిట్లని విని యొక, న్యక ! యిది పుక్కిటిపురాణ మయి తోఁచెఁ జుమీ. 193
గీ. పొగడకయి నిక్కితమి నొర్తు పూలు గోయఁ, బోకముడి వీడఁ గని నెపంబున నెబోటి
యడుగువిడిముడి గలదాన వనుచు విరులు, తెలిసి తా నీవి గల దౌట తెలిపె నదియు.
గీ. ప్రబలె నీపాదపంబు నీపాదమాన, సాంద్రసుమనఃప్రసాదంబు సంఘటిల్లఁ
దన్నెఱుంగుచు యోగిచందంబు దాల్చె, నిది యశోకంబె యగు నిందు నిందువదన.
క. అలరువిలుకానితోఁ డిపు, డెలము న్నాపొగడదండ యిమ్మా వైతే
వలరాజునాన మీఱిన, వెలఁదీ ! నినుఁ బొగడ దండ వేయింతుఁ జుమీ !. 196
ఉ. కూయిడఁ జొచ్చె మన్మథునకుం గలగంఠమదాళిదంపతుల్
కో యని కోయుమం డిగురు క్రొన్నన లాఁకటిపంటవాని కా

కాయజుసాధనంబు లటు గాక విరుల్తలమీఁద నున్న వీ
చాయఁ జరింప వద్దు పద చాలు ననుం జెలియోర్తు బోటితోన్. 197

వ. ఇట్లు పుష్పాపచయవిహారంబు చాలించి తదనంతరంబున. 198

జలక్రీడావర్ణనము.

లయగ్రాహి.—
స్థూలకటిమండలుల కీలువిడు క్రొమ్ముడులు, వ్రేలఁ దనువల్లికలు సోల నునుఁగౌనుల్
తూలఁగ శ్రమాంబువులుఫాలములనూల్కొనిక,పోలములమీఱఁగుచచేలములుజాఱన్
బాల లపుడొండొరులకేలు నెఱయూఁతఁగొని, మ్రోల నలరాచనవలాలఁగదియంగా
లీలఁ జని క్రొవ్విరులు చాలఁ గయికానుకలు, మేలిమిగ నిచ్చిరి యవేలతరభక్తిన్.

క. తదనంతరంబ రొయ్యనఁ, దదనుజ్ఞ వహించి సమ్మదసమన్వితలై
మదనశరాకృతులై శశివదనలు చని రంబుకేళివాంఛాపరతన్. 200

వ. చనిచని తత్కాంతారంబున. 201

క. అలినీగరుదంచలరుచి, మలినీభవదమలకమలమండలనీలో
త్పలినీశంకాకరనవ, నలినీవనిఁ గాంచి రపుడు నారీజనముల్. 202

సీ. మలయానిలోత్తాలకలహంసపక్షవి,క్షేపముల్ చామర శ్రీలు గాఁగ
నీరశీకరసిక్తనిర్మలనీరేజ,పత్రముల్ ముక్తాతపత్రములుగ
భృంగీపరంపరాభంగురారావంబు, బహుగాత్రసంగీతభంగి గాఁగ
నికటవనీజాతశుకపికాలాపముల్, కంచుకిహుంక్రియాకలన గాఁగ

గీ. సతతభువనైకనుతరాజసప్రశస్తి, చెలఁగఁ గొలు వున్న నిత్తమ్మికొలఁకు లచ్చిఁ
జేరి రిచ్చ దలిర్ప నెచ్చెలులువోలె, నబ్జలోచన లామోద మతిశయిల్ల. 203

క. ఇంతులు ప్రసవప్రాప్తియ,నంతరమునఁ గొలను సొచ్చి రామోదముమై
నింతులు ప్రసవప్రాప్తియ,నంతరమునఁ గొలను సొచ్చు టర్హముకాదే ?. 204

ఉ. లాలస మంద మందగతులన్ ఘలుఘల్లని మ్రోయ నందియల్
వ్రేలునొయారిక్రొమ్ముడులు వెన్నుకెలంకుల వే ముహుర్ముహు
ర్లీల నటింపఁ గౌనులు చలింపఁగ ఘర్మకణాలకాలిక
శ్రీ లలరింప నక్కొలను చేరిరి రాజమరాళగామినుల్. 205

ఉ. కూడిరి యొండొరుల్ దొరసి కుంతలకాంతు లొసంగి వీడుజొ
డాడిరి క్రేళ్లు దాఁటెడుమదాళులతోఁ దెలిదమ్మిధూళి గో
రాడిరి కంతుదంతు లన హస్తపుటంబుల వారిచల్లుఁబో
రాడిరి యోలలాడిరి లతాంగులు రాగరసైకమగ్నలై. 206

ఉ. కోమలి యోర్తు వేఱొకతె గుబ్బచనుంగవమిట్టలందుఁ గే

ద్దామర వాసరోవరజలంబులు చల్లఁ దదంబుశీకర
స్తోమనిపాత మమ్ముగుద చూచి నిజోజ్జ్వలహారముక్తము
క్తామణిశంక నొంది సెమకం దమకించు సఖీమణు ల్నగన్. 207

క. పద్మిను లగుతమముందటఁ, బద్మిని వేఱొకటి కానఁ బడు నె ట్లని రౌరా !
పద్మిను లవుటనో ! నదువులఁ, బద్మినుల నలంచి రపుడు పద్మదళాక్షుల్. 208

ఆ. సలిలసేకశైత్యపులకితకుచపాళు, లనుపమాంబువర్షిఘనకచాళు
లగుచు నంగకాంతు లంతంత వెలిఁ జిమ్మఁ, గొలను వెడలి రపుడు నలినముఖులు. 209

మ. కొలఁకుం జెంత మెఱుంగుముత్తియపుఁదళ్కుల్ గుల్క మైఁదీఁగె లిం
పొలయన్ హారిపయోధరద్వయ లహీనోద్దామవేణీకలా
పలు రత్నాకరమేఖలాంచితనితంబల్ చిత్రశోభాకపో
లలు నై రింతు లలంకరించుకొని యుల్లాసంబు సంధిల్లఁగన్. 210

క. కాంతలు సలిలక్రీడా, నంతరమున వస్త్రభూషణాన్వితలై రా
నంతట భూకాంతుఁడు శు,ద్ధాంతము ప్రాపించె వాసరాంతం బగుటన్. 211

ఆస్వాశాంతము.

మ. నరశౌర్యోన్నత ! నాగజిజ్జవననానాదానపారీణ ! నా
గరికోక్తిప్రియ ! నవ్యభోగనయమార్గప్రౌఢ ! నారాయణ
స్మరణైకాగ్రమనస్క ! నందితసుధీసందోహ ! నమ్రావనా
దర ! నారీస్మర ! నామసంశ్రవణమాత్రధ్వస్తవీరాహితా !. 212

మ. విధుకల్పద్రుమకల్ప ! దానముదితోర్వీదేవతాచక్ర ! చ
క్రధరారాధనదక్ష ! దక్షరిపువీక్షాపావకాక్షేపకా
భ్యధికౌజః పరిపాక ! పాకదమనస్పర్ధాలుసౌభాగ్య ! భా
గ్యధురాబంధుర ! బంధురక్షణతితిక్షాజాగరూకేక్షణా. 213

మ. మనువంశోత్తమ ! మత్తవారణఘటామాద్యద్భటానీకని
స్వనహేరాబధిరీకృతాఖిలదిశాస్తంబేరమోదీర్ణక
ర్ణ ! నయజ్ఞా ! చినకొట్లధర్మవరనానారాజ్యధౌరేయ ! కం
దనవోలీముఖదుర్గరక్షణచణోదగ్రప్రభావోదయా !. 214

గద్యము. ఇది శ్రీమదొంటిమెట్టరఘువీరశతకనిర్మాణకర్మఠజగదేకఖ్యాతిధుర్యాయ్యలరాజు
తిప్పయమనీషిపర్వతాభిధానపౌత్రాక్కయార్యపుత్ర పరిశీలిత సమిద్ధరామానుజమత
సిద్ధాంతమర్మ ముమ్మడివరదచార్యకటాక్షవీక్షాపాత్ర హృదయపద్మాధిష్ఠితశ్రీరామ
భద్ర రామభద్రకవిప్రణీతం బయిన రామాభ్యుదయమహాప్రబంధంబునందుఁ బ్రథమా
శ్వాసము.

శ్రీరస్తు

రామాభ్యుదయము

ద్వితీయాశ్వాసము.

శ్రీరమ్యసదన! మదనా
కార! మహోదార! నిర్వికార! రిపుక్ష్మా
దారకిరీటాంకితపుం
జీరా! గొబ్బూరి నారసింహనృపాలా!. 1

వ. అవధరింపుము తదనంతరకథావిధానం బెట్టిదనిన. 2

దశరథుకడకుఁ జెంచు లేతెంచుట.

క. ఆరాత్రి గడపి విభుఁడు ది,నారంభక్రియలఁ దీర్చి యానతరిపుకో
టీరస్థగితఘృణీమణి, నీరాజితరాజితాంఘ్రినీరేజుండై. 3

మ. ఒకచక్కిన్ నిరవద్యహృద్యకవితాసూక్తిప్రసంగంబు లొం
డొకచోఁ దార్కికతర్కశాస్త్రబహుధాయుక్త్యుక్తివాదంబు లొ
క్కకడన్ వైణికపాణికంజముఖరైకశ్రావ్యవీణారవం
బొకటన్ ఘూర్ణిల దీవి నాదశరథుం డొడ్డోలగం బుండఁగన్. 4

మ. పులిగోరుల్ పెరతేనె కస్తురిమెకంబుల్ పున్గుజవ్వాజిపి
ల్లులు గోరోచనమిఠ్ఠులున్ బికిలిపూలున్ జల్లులున్ మావిపం
డులుఁ గుందేళ్లును జాఱుపప్పు సెలవిండ్లున్ బారవాతంప క
ట్టులుఁ గైకానుక లిచ్చి బోయదొరబిడ్డల్ గాంచి రాభూవిభున్. 5

తే. కాంచి సాగిలఁబడి మ్రొక్కి కడనుజంకఁ, జేతులిడి నిల్చి రందఱు చెంచుజోదు
లందుఁ జానడిసంచు గన్నట్టిదిట్ట, మాటనేర్పరి యిట్లను మనుజపతికి. 6

క. మ్రొక్కెదము సామి! నీదయ, నెక్కడనుం బ్రొద్దుపొడుచు టెఱుఁగక నీవే
దిక్కని యుందుము దాయలు, గ్రక్కతిలన్ గడుపుచల్ల గదలక యుండన్. 7

క. పడుచులు పైదలు మేమున్, బడేవాయక వేఁటతోఁటపనులను మీవెం
బడిఁ దిరుగుచు గీముల నే, యిడుమలు లేకుండ నుందు మేరొడలందున్. 8

క. అవసర మక్కఱలం గై, దువుకర్జములందు వేఁటతోఁటలయందున్
దవు లైనపాతలెంకల, మపుటకు మముఁజూఁడు మోపినపు డేవు డైనన్. 9

తే. కాన వేడుక మాతువు గాని దేవ!, వేఁట వెడలంగరాదె మామాటమీఁదఁ ?
జెలగి మావింటి నేర్పును జేతిసూటి, నీవు చూచినఁ జాలు నన్నింటిఫలము. 10

క. అదిగాక దేవ! వేఁటకు, నదనుం బద నైన దిప్పు డడవులఁ బందుల్
కదుపులుకదుపులు గొని చనుఁ, బొద లీఁగుచుఁ జొప్పుఁ దెలిసి పొరిగొనవచ్చున్. 11

క. దేవర! దయ్యాలకు నై, కావించినతోఁటదొడ్లు కలఁచుంబందుల్
రేవగలుచేలచెట్లన్, గావలిపజఁ దొడరి పులులు కసివెస మెసవున్. 12

తే. పసిగొనుచు మేయవచ్చిన, పసిఁ గొనుచుం గోలుపులులు బలిసెన్ నృప! నీ
యసి యాడునేని యచ్చట, నసియాడం దఱచు వెఱచు నఱచుం బఱచున్. 13

వ. మఱియును. 14

చ. కల దొకకాన దేవ! సరి గానఁ దదుగ్రమహావరాహకో
టులకును దల్లతాగ్రహకుడుంగములన్ దలుకొత్తుతేటిడాఁ
టులకుఁ దదీయచందనపటోలతమాలరసాలవృక్షవా
టులకుఁ దదంతరస్థసకుటుంబవనాటుల కెల్లచోటులన్. 15

క. ఓడక చిఱుపులిమొత్తము, నేడికపాట్లేళ్లరీతి నెదిరినిరూఢిన్
గ్రీడింతు రెక్కి యాడుచుఁ, జూడం గలయచటిచెంచుచుంచుంగోమరుల్. 16

ఉ. హాళిఁ గురంగపాళి శరభాళి నడల్చి కదల్చి కేసరి
శ్రీలఁ దృణీకరించి చమరిం బులి నమ్ముల నొత్తి మత్తశుం
డాల ఘటోపకారకలనం దగి యందుఁ జరింతు రెంతయుం
జాలరు వీరవిభ్రమరసంబు లెసంగు మిటారిబోయతల్. 17

ఉ. నావుడు వానివాక్యరచనల్ విని ధర్మమ యుగ్రజంతుశి
క్షావిధి యంచు వేఁటఁ జన గాంక్ష మెయిన్ ధనురస్త్రశస్త్రలీ
లావిధివేత్తలన్ మృగయులన్ జనుదేరఁగఁ జాటఁ బంచి ధా
త్రీవిభుఁ డానిశీథి నిదురించి నిశాంతమునందు వెల్వడన్. 18

దశరథుని మృగయావిహారము.

చ. సమధికహర్షమెచ్చ నొకసాహిణి దెచ్చె జయానహప్రశ
స్తిమదనిలత్వరాతిశయజిత్వరగత్వరతాలఘుత్వరాం
గము సముదీర్ణసన్నహనకమ్రతరాంగము చిత్రచారుచం
క్రమణవిధావధీరితకురంగము నొక్కతురంగమున్ వెసన్. 19

ఉ. చక్కని మోముముట్టు మణిశాలిఖలీనము మేలుజాలువా
పక్కెరపీలికుచ్చు లిరుప్రక్కల నెక్కుడి చేర్చుసింగిణుల్
చొక్కపుడాలుఁ గైదువయు శోభిలునొక్కహయంబు నెక్కి రా
జొక్కట నేఁగెఁ గొల్చి మృగయుల్ చన హీంకృతి సల్పఁ గంచుకుల్. 20

మ. బిగుపట్టె ళ్ళమరించి వేఁటకు భటుల్ వేర్వేఱ నంకించి ము
ద్దుగఁ బిల్వన్ మురియున్ బయల్ పసిగొనున్ దూఁటున్ దెస ల్నిక్కి నీ
లిగి కాల్ద్రివ్వ నెలుంగిడున్ జెవికవల్ ఱిక్కించు మైవ్రాఁకుఁబో
ల్పగడలొక్కల్పచుఁ బోవు దిస్సమొలవేల్పుం దత్తడుల్ మొత్తమై. 21

మ. వలలుం బోనులు చిక్కము ల్చలుదులుం వాకట్టుమందుల్ తెరల్
సెలగట్టెల్ తడవిండ్లు నమ్ములపొదుల్ చేకత్తులుం బల్లియం
బులు పందీటెలు నీలిదట్లు పిడియంబు ల్పూవని లీలన్ విశృం
ఖలవృత్తిన్ దెరవేఁటకాండ్రు గొలువంగా వచ్చె రా జున్నతిన్. 22

తే. భైరవున కశ్వరూఢి చొప్పడినఁ దమకు, నశ్వశబ్దాదివర్ణహైన్యంబు చనునె
యనుచు హయముల నూటికి నాక్రమించుఁ, గనకపాశాన్వితోన్నతశునకతతులు. 23

సీ. పులిపులిగాఁగఁ బెబ్బులిపిందు నొకనాఁడు, చెదరఁగా నూఁటె నాచేతియీటె
జముదాడిగెల్చె నాజముదాడియల్పమే, సింగపుమిత్తి నాచేతికత్తి
యసిఁబోవు టెట్లు నాయసి బోవు మెకముల, జించు నాయమ్ము నాచిలుకుటమ్ము
గులగులల్ గా నేనుఁగులఁ గలంగఁగఁ జేసి, చిక్కించుకొంకి నాచేతివంకి

తే. యనుచు వీరానులాపంబులాడ వినుచు
ననుచు మదిఁ బత్త్రిరథుఁ డొయ్యఁ జనుచుఁ గాంచె
నినుము చల్లిన రాలని బిసరుహాప్త
కరనితాంతదురంతభీకరవనంబు. 24

సీ. సింహనఖాంకురచ్ఛిన్నవారణకుంభ, జనితముక్తాఫలశర్కరిలము
సమదసూకరపరస్పరభీకరాఘాత, శిథిలదంష్ట్రాచూర్ణసికతిలంబు
గంధసింధురఘటాకటకటాహస్రవ, ద్బంధురదానాంబుపంకిలంబు
దవగంధవహబంధుదహ్యమానానేక, కాళికాగురుధూపగంధిలంబు

తే. పృథులషడ్జస్వరోద్గీతభిల్లపల్ల, వాధరాగీతికాకర్ణనాతిభీతి
పరవశాత్మపటీరకోటరకుటీర, లీనఫణి యగు నక్కాన కాన నయ్యె. 25

క. ఆకాంతారముఁ జేరె ధ, రాకాంతుఁడు నిజభుజాపరాక్రమసంప
ద్భీకరసేనాహళహళి, కాకోలాహలరవంబు కడలుకొనంగన్. 26

మ. క్షితిపాలాగ్రణి చేర ఘూర్ణిలఁగఁ జొచ్చెం గాననంబెల్ల బం
కృతిమచ్చాపకిరాతజాతిము లతాగేహాంతరభ్రాంతఘీం
కృతిమత్కోలకులంబు హుంకృతిమదుద్దీప్రోగ్రసింహంబు ఘాం
కృతిమత్క్రూరతరక్షుకంబు నగుచున్ ఖేలచ్చమూత్క్షుబ్ధమై. 27

వ. అయ్యవసరంబున నారాచమేటి తాను నాఖేటసమయసముచితసన్నాహసంపన్నుం డగుచు నచ్చట. 28

సీ. ఓదముల్ ద్రవ్వించి యురులొడ్డ నియమించి, యివ్వలవ్వలవలఁ లిడఁగఁబంచి
యడుగులెత్తించి చొప్పడ జాడ వేయించి, యాయాయి టెంకిప ట్లరయఁ బంచి
పోఁగువారించి గొబ్బున బోఁపు వెట్టించి, కొండలేఁజిగురాకుగూండ్ల నించి
యక్కడక్కడఁ ద్రోవ లరికట్టఁ జెప్పించి, వాకట్టు గట్టించి వైపు లెంచి
తే. యెచ్చరిక మించి తెరవేఁట యొద్దువేఁట, గంటవేఁటయు మొదలుగాఁ గలుగువేఁట
లెన్నిగలవన్నియుఘటించి యన్నరేంద్రుఁ, డుగ్రమృగభంజనక్రియోద్యుక్తుఁడయ్యె.

క. తా రాజచంద్రుఁ డగుటను, సారంగముఁ బట్టఁ గదియుశార్దూలంబున్
గారించి రాజశేఖరుఁ, డై రూఢి వహించెఁ గాన నవ్విభుఁ డచటన్. 30

క. నృపవరుఁడు నిజగజాంఘ్రి, వ్యపగతమృగతతులఁ గాంచి 'యలసర్వం హ
స్తిపదే మగ్నం' బనుపలు, కిపుడు వనిన్ సార్థమయ్యె నని హర్షించెన్. 31

ఉ. భల్లతరక్షుసింహమృగపఙ్క్తులఁ ద్రుంపఁగఁ గొంద ఱాత్మ పెం
పుల్లసిలంగఁ బాల్పడిరి యొక్కొక రంతట నొక్కవంచకం
బల్లన పొంచిపోఁ గదిమి రం దొకకొందఱు నక్కఁ గన్నవాఁ
డెల్లను వేఁటకాఁ డనుట యిట్టిద యంచు నగె న్నరేంద్రుఁడున్. 32

క. ఇలఁ దనుకే సరి కేసరి, యలఘుపరాక్రమనిరూఢి నని యుద్భటులై
యెలుఁగుల బోవఁగ నీయక, యలుఁగుల పాలాడి రప్పు డవ్వీరభటుల్. 33

చ. నరవరచాపముక్త మయి నాటక కాచె సమీపవర్తియౌ
హరిణముఁ గూడి యున్నప్రణయంబున దవ్వులపుండరీకమున్
బొరిగొనెఁ బక్షపాతగతిఁ బొంది తదుత్పలరాగయోగవై
ఖరి దగ నర్ధచంద్రవిశిఖంబు సమస్తజనాద్భుతంబుగన్. 34

క. కాసరికేసరికిరికరి, శాసనచణుఁ డగుచు శిశుపశంపదఘాస
గ్రాసోన్ముఖబహుముఖహరి, ణీసంతానంబుఁ గాచె నృపుఁ డతికృపుఁడై. 35

దశరథుఁడు గజభ్రాంతిచే ఋషిపుత్త్రుం గూల్చుట.

ఉ. ఆసమయంబునందుఁ దమసాపగఁ దాపసపుత్త్రుఁ డాత్మవి
ద్యాసముదగ్రులైనతలిదండ్రుల దూపిలియుండ వారలన్

గాసిలకుండఁ గుండ నుదకంబుల ముంపఁగ నాథరాజరా
గ్రేసరుఁ డేసె నాధ్వని కరిధ్వని యంచు విచారశూన్యుఁడై. 36

క. కుంభధ్వని విని యేసెన్, గుంభిధ్వని యని విభుండు గురుభక్తు నరయో !
యంభములు ముంపఁగొనెఁ జో, కుంభజశబ్దము వివేకగుణవిధ్యంబున్. 37

క. ఆర్తి నాకర్ణించెఁ బు, రాతనవిభువిభుఁడు పఙ్క్తిరథుఁడు నిజాస్త్రా
ఘాతముఁ గనుమునికొమరుని, హా! తాతా! యన్న యున్నతార్తరవంబున్. 38

క. విని యనివారితరయమునఁ, జని జనితనితాంతనిశితశరవేదను న
మ్మునితనయచంద్రముని గని, కనికరమునఁ బాపభయము గనికొన మదిలోన్. 39

చ. ప్రమద మెలర్ప నుగ్రమృగబాధ హరింపఁగ వేఁటమై నర
న్యమునకు రానఘం బొనవె నక్కట! ధర్మము చాలఁ గుక్కఁ బ
ట్టు మనుట యెంచి విల్లటు తటుక్కున ధారుణి వైచి సారమే
యముల మరల్పఁ బంచె మృగయాక్రియ మాని విభుండు ఖిన్నుఁడై. 40

ఉ. అన్న! మునీంద్రపుత్ర! మృగయాక్రియ యింతకుఁ దెచ్చె నన్ను ము
న్నెన్నిట నోమి కాంచిరో సమిద్ధతపఃఫలసార మైన యా
ద్యన్నయశీలు నిన్నుఁ దలిదండ్రులు వా రెట నున్నవారో యా
కన్నడ చూడఁ బాలయితిఁగా విధి నేవిధి దూఱ నేరుతున్. 41

తే. ఎచట నున్నారు తలిదండ్రు? లెవ్వ? రీవు, వచ్చి తిట కేల యిప్పు డీవారి వారి
దప్పిఁ దప్పింప నొక్కొ? నాతప్పు సైఁచి, మాపు మొకత్రోవ పాపనిష్ఠునకు నాకు.

క. నావుడు జననీజనకుల, యావాసము తజ్జరాభరాయాసపిపా
సావస్థ వారికొఱకై, తావచ్చుట యాత్మవర్ణధర్మముఁ దెలిపెన్. 43

వ. తెలిపి మఱియును. 44

క. కృతపుణ్యపాపఫలములు, వితథములై చనునె యనుభవింపక? యేలా
మతి నాకు వగవ? మును ను, త్పితృజనులపిపాస మాన్పు పృథుపరకీర్తిన్. 45

చ. అనుమునిసూతిసూక్తి విని యాత్మఁ గలంగి దురంతచింత నా
తనిఁ గొనిపోయి వానితలిదండ్రులసూరెల నిల్పి యజ్ఞతన్
దనరొనరించునేరమివిధంబును నీటఁ దదీయదాహ మా
ర్చినతుదఁ దెల్పి బాలునెదఁ జిక్కినతూఁపు వెకల్చె నెవ్వఁగన్. 46

క. ఆశుగము వెంటఁ దత్ప్రా, ణాశుగముల్ బోయెఁ బోయి కర్హాం బగుచా
వీశుం డీఁదగునె దయా, లేశము లేకనుచుఁ జింతిలిరి తలిదండ్రుల్. 47

వ. అప్పుడు విభుండు వారిం గనుంగొని. 48

ఉ. నే నపరాధి నీచుఁడను నింద్యుఁడ నీతివివేకశూన్యతా
దీనమనస్కుఁడన్ జడమతిన్ గలుషాత్ముఁడ నిగ్రహార్హుఁడన్
గాని యనుగ్రహార్హుఁడను గాను దపోధన! యాజ్ఞ పెట్టుకో
మ్మా నను క్రూరకర్ము నని మానిపదంబుల వ్రాలి పల్కినన్. 49

క. అట విని మునిదంపతు లని, గటవినిఁ బర్ణాంబుభోక్త లగుతాపసులన్
గటకట! నొంతురె నృపు? లు, త్కటకటకాధిపులు లేరె గర్వాఖర్వుల్?. 50

దశరథునిశాపప్రాప్తి.

క. సూనుఁ దెగటార్చి మమ్మున, సూనులఁ జేసితివి యిట్టిసూక్తులు చాలున్
వీనులకు ములుకు లయినవి, బో నీవున్ బుత్రశోకమున మారీతిన్. 51

ఉ. భానులసత్ప్రసూతులు కృపాపరులంట యవధ్యహింసనున్
బూననిపుణ్యులంట గుణభూషణులంట యథాపరాధ దం
డానుపమానశౌర్యనిధులంట మునిప్రియులంట నేఁ డయో!
కానక కన్న మానుతుఁ బొకారిచి యిన్నియు మిథ్యచేసితే?. 52

మ. మునిజీవాతువు లబ్జబంధుకులసంభూతుల్ నయోపేతు ల
త్యనుకంపాపరు లంచు నమ్మితిమిగా కయ్యో! జిఘాసన్ గిరా
తునిచందంబున నొంచి తీ వనపరాధున్ సాధుమత్పుత్రుఁ బం
డెనె కోర్కుల్? ఫలియించెనే విశిఖపాండిత్యంబు నీ కింతటన్?. 53

వ. అని పలవరించి విరించి గుఱించి దూఱిదూఱి యామ్రేడితోదీరితనిజకుమారగుణ
కథనం బగుమానిమిథునంబు పంచత్వంబునొందినం గనుంగొని మూర్ఛిల్లి లేచి యు
ల్లంబు దల్లడిల్లఁ బెల్లువగల వగచి యథావిధిఁ దదీయాగ్నిసంస్కారవిధులు నిర్వ
ర్తించి పుత్రసంతానకారణం బగుతాపసశాపం బమోఘం బని యంతరంగంబున
శోకంబు లెక్కింపక పరమసంతోషభరమగ్నుం డయి మరలి పోవుచు నలరి మఱియు
వేఁటాడుచుం జనియె నివ్విధంబున. 54

తే. నాయెదుట మీకు భూమిభృన్నామ మూనఁ, జెల్లునే యనిపండ్లు దుల్చెనో యనంగ
గిరిగుహాముఖచండకేసరులు వెడలఁ, జెండెఁ గడికండలుగ నృపాఖండలుండు. 55

తే. పంచముఖసంజ్ఞ పార్వతీపతికిఁ గాక, హరి యనుశుభాహ్వయంబు శ్రీహరికిఁ గాక
యిట్టితెఱనోరి మెకముల కేల యనుచుఁ, గనలి యుగ్రము లైనసింగములఁ గెడపె. 56

క. ఉరుసింహనాదకదళీ, కరిగంధర్వాచ్ఛభల్లఖడ్గోద్ధురమై
దురముక్రియ దొరయ నానృప,వరుఁడు మహాఖేటకరుఁడు వనము గలంచెన్. 57

సీ. కల్వపూనెచ్చెలికానియంకస్థితి, రంజిల్లుశశకిశోరంబుదక్కఁ
జలిమలచూలిచూపులమరుల్ గొని చూచు, శివుచేతిముద్దులజింకదక్క
లేవెలుంగులతాల్పుదేవేరి యగుదుర్గ, కెకిరింతయై మించుమెకముదక్క

దనవంగడంపుఁ బెద్దకనుంగుఁబట్టియౌ, జమునిలులాయరాజంబుదక్క

తే. నితరదృగ్గోచరమృగంబు లెన్నిగలిగె, నన్నిమృగములఁ బరిమార్చి యన్నరేంద్రుఁ
డాత్మధనురస్త్రపాండిత్య మతిశయిల్లఁ, బ్రబలె మృగయులు పొగడ దోర్బలముకలిమి.

మ. సరసైకద్విరదక్షతాంకధరయుక్ సంకీర్ణభృంగాలకో
త్కరయుక్ విశ్లథపత్రవల్లికుచఁ గనత్కక్షార్ధచంద్రప్రసూ
నరసస్వేదయునై వనావనిరతాంతక్లాంతకాంతాకృతిన్
దరమై బిత్తరమై దలర్చె మృగయాంతంబందు నందంబుగన్. 59

వ. అంత. 60

క. మృగయాక్రియ మాని నడిన్, మగిడి యయోధ్యాపురి క్షమారాజ్యరమా
నుగుణమహిమ నానృపమణి, విగతాఘుఁడు విభుఁడు పెక్కువేలేం డ్లుండెన్. 61

దశరథుఁడు సంతానములేమిం జింతిల్లుట.

వ. ఇవ్విధంబున దశరథుండు ప్రాజ్యసామ్రాజ్యభోగానుభవవిభవయుక్తుం డయ్యు నాత్మ
గతంబున. 62

క. నిస్తులరాజ్యశ్రీలం, భూస్తుతిఁ గన నేమిఫల? 'మపుత్రస్య గతి
ర్నాస్తి' యని పలుకుఁ గాదె స,మస్తాగమచయము నను మదిఁ దలపోయున్. 63

క. చింతితఫలదాయకము ని,రంతరసుమనోమనోహరము నగు నాహా!
యెంతటివారికి నాత్మజ, సంతానము సన్నిధానసంతానముగా. 64

క. ధాత్రిన్ బున్నామ్నోనర, కాత్త్రాయతఇతి యనంగఁ గలిగిన తాదృ
క్పుత్త్రుని గాంచుటయ కదా, గాత్రిం బూనుటకు ఫలము గణుతింపంగన్ ?. 65

ఉ. ఎందుఁ గొఱంత సంతతివిహీనునిజన్మము నమ్మగాఁ దలం
పందగు సజ్జనంబుపుమపత్యము ముక్తినిధానలబ్ధికిన్
గందళి వంశవల్లికి నఖర్వజరాభరవేళ యూఁతగా
నం దనయు న్నితాంతనయు నా కిఁక నెన్నడు గాంచఁగల్గునో ?. 66

ఉ. నీరవిమండలం బయిననింగికరీ దక్షిణలేనియాగ మం
భోరుహశూన్యమైనజలముక్ ధ్వనిచాలనికావ్యముక్ సదా
చారముఁ బాయుబ్రాహ్మ్యము నశాంతితపంబు నపత్యదూరసం
సారము నొక్కటీ రని విచారము సేయువిభుండు వేమఱున్. 67

క. నే నేల నేల చాలఁగ, నీనేల తనూజరహిత హిత సామ్రాజ్యం
బీనేలా యీలాగునఁ, దా నాలక్ష్మీధవుండు దయఁదలఁపఁడొకో !. 68

క. అని తలఁచి తలఁచి వెనుకటి, మునిశాపము తప్పు లే దమోఘం బది రాయై
నను దలకూడ దొకో యని, జనవరుఁడు దురంతచింత సంధిలఁ బొగులున్. 69

వ. ఇవ్విధంబున నాదశరథుండు తనయసంతానచింతానవధివ్యథాడోలాయమానమానసుం

డై యుండ నొకనాఁడు వసిష్ఠవామదేవాదివాచంయమసముదయం బేతెంచి భూకళ
త్రునకుం బుత్త్రికామక్రమచికీర్షాప్రకర్షంబు వొడమ ని ట్లనిరి. 70

చ. పులులకు బుద్ధి చెప్పుకొని పూరియు గీరియు మేటిలేటిలేఁ
బిలుకల వెంటఁ ద్రిప్పుకొని పెంచుచుఁ గానల సంచరించునా
కలయికలంటి మాయపుమృగంబులఁ దా నొకమానవుండునై
మెలఁగుట గానరా దతని మెచ్చఁగ నేర్తుమె ఋశ్యశృంగునిన్ ?. 71

క. పుట్టినదిమొదలు మెకముల, చుట్టటికం బెఱుఁగుఁగాని సుదతులు సుతులున్
జొట్టలు నని యీవెతలన్, గిట్టుపడి యెఱుంగఁ డతఁ డొకఁడు ధాత్రీశా !. 72

క. ఆయాసపడక రాఁడు మ,హాయత్నము సేయవలయు నని కాని నిజం
బాయన వచ్చినయప్పుడ, యారెన యాసవనకర్మ మవనీనాథా !. 73

క. నావుడు నంతటివారట, రేవారిని యటు నమస్కరించినవాఁడై
కోవిదుఁ డుత్తరకోసల, దేవేంద్రుఁడు వలికె మంత్రి దిక్కుమొగంబై. 74

ఉత్సాహ. వీర లానతిచ్చినట్టివింత వింటివేకదా ?
యూరుగీరుఁ జేరఁ డంట యుండునంట కానలోఁ
బేరు ఋశ్యశృంగుఁ డంట పిల్వఁ బంపు పంపఁగా
నాఋషీశ్వరుండు వచ్చెనా ఫలించుఁ గర్జముల్. 75

ఉత్సాహ. కానలో మృగంబు లోలగంబు సేయ నుండున
మ్మానిమండలేశ్వరుండు మనలఁ గూడుజాడ లే
దైన నొక్కత్రోవ ద్రొక్క కతనిమానరాదుగా
పూని చూడు మెవ్వఁ డెఱుఁగుఁబుణ్య మున్న నయ్యెడున్. 76

క. రాజింపు మనుచుఁ జెప్పిన, హాజారంబునకు వచ్చి యమ్మంత్రివరుం
డేజాడఁ బ్రియ మొనర్చెద, రాజున కని తలఁచు నవసరంబునకుఁ దగన్. 77

దశరథుఁడు ఋష్యశృంగుఁ దోడ్తేర వేశ్యలఁ బంపుట.

సీ. నీలంపుజడలకుఁ బిలిజల్లులు గావె, నిగుడునిగ్గులలోనిసహాగరుఁ బెగలు ?
చిలుకఁజూపులకు మెచ్చులసివిరుల్ గావె, సొలపుఁద్రిప్పులలోనితెలుకుఁగురులు ?
పలుకుఁదియ్యములకు వెలిగొడుగులు గావె, నయగారములలోనినగవుపసలు ?
కలికిచెయ్యులకు బంగరుటెక్కెములు గావె, మేమెఱుంగులలోనిమిసిమితేట ?

తే. లిట్టిబిరుదులు గలిగియుఁ బెట్టుబిరుదు, లాసపడి రంచుఁ దముఁ బ్రోడలాడ వీణ
మలహరులు మ్రోయ నాందోళికలన వచ్చి, డిగ్గి పొడగన్న నెలయాండ్రఁ దివిఁ జూచి.

క. వెరవరు లీహారువుల కీ, గురుకుచ లని తలఁచి రాజు కొలువై యున్నాఁ
డరుదెం డని తామందర, నరిగి యెఱింగించియుండె నతఁ డధిపతికిన్. 79

మ. అరవిందానన లెల్ల నల్ల నవు డయ్యాస్థానముం జేరి బం

గరుబెత్తంబులవారు పేరుబడి ఎక్కాణించి చూపం దమక్
దారక్రీఁగంటఁ గనుంగొనంగ నొకసందోహంబుగా వచ్చి మ్రొ
క్కిరి పయ్యెంటచెఱంగు ముంగొనలతోఁ గెంగేలుతో డెత్తుచున్. 80

క. అత్తఱి నత్తెఱవలతో, నుత్తమరాశిసమాగమనలీలలతో
వృత్తస్తనభారలతో, నుత్తరకోసలునిమంత్రి యొకమా టనియెన్. 81

ఉ. కానల బుఱ్ఱయొఱ్ఱంగుఁ దనఁగా నొకమానిసిమారుఁ డున్నవాఁ
డే నన నేటికిన్ మునిమృగేశరకృత్య మెఱుంగఁ డిందుబిం
బాననలార నేఁ డెఱుఁగ నయ్యెడు మీపసలెల్ల రాజుగా
రానతి యిచ్చినారు కలరా చని యిమ్మునిఁ దోడితేరఁగన్?. 82

క. ఉన్నారు మంచియేర్చిన, మిన్నల వలె రాజుపంపు మేకొన కిఁక మీ
రెన్నటికి మీవిలాసము, లిన్నియు నెప్పటికిఁ జెప్పరే చెలులారా!. 83

క. కన్నార మీకుచంబులు, కన్నారతి మరునితోడఁ గళవళపడునా
పన్నారు దొంతు లిలఁ గై, కొన్నారో యీపసిండికుండ లటంచున్. 84

క. అనిన నొకపల్లవాధర, తనుమధ్యలమ్రోల నిలిచి తనవిలసనముల్
చనుఁగవపై మొనయింపుచు, వినయాంజలి మీఱ విఱ్ఱవీఁగుచుఁ బలికెన్. 85

క. ఎన్నిదినంబులు మితి? యే, కన్నియఁ బంచెదరు మానికడ? కనవలెనా?
మన్నించిమీరునడపఁగ, నున్నారమె యుండఁ గలసమున్నతి నెల్లన్. 86

చ. పొలఁతుక లెందుఁ గొప్పులనుఁ బువ్వులు వైతురు గాని వాఁడిమా
పులకును గల్కిపల్కులనుఁ బువ్వులు వైచినవార మేమపో
ఝళుకులలోని వెన్నెలలపేర మెఱుంగులలోనినవ్వులే
మొలకలపేర దేవర మముం గొనియాడుదు రెల్ల ప్రోడలున్. 87

చ. ములుచినఁ జాలుఁగాక మగమానిసిరూపులు తాలకైనఁ జె
క్కులు పులకింపఁజేసి యదిగో యలపింతు మనన్ వినఁ గనం
గల మగరూపు మాయెదురుకట్లకు వచ్చిన నింతిగాదు ప్రే
ముల వలరాచమో మెఱుక మానిసిఁ జేసిటఁ దెత్తు మమ్మునిన్. 88

చ. అన విని మెచ్చి రాజు వివిధాభరణార్ద్రికురంగనాభిచం
దనములుఁ దానటంటినఁ బ్రధానుఁ డొసంగినఁ బట్టి భామ ల
య్యనుమతి గాంచి దండియ లుపాంగము మద్దెల తాళ మావజం
బునుఁ గొని మేళమై మునితపోవనికిం జని నిల్చి రొక్కెడన్. 89

వ. అయ్యెడ. 90

తే. కలువచెలి దొంగరాయిడి గలుగు నింక, ననుచు మునుమున్న పద్మిని దనవికాస

ధన మునిచి నీటనిడురాగి తార్పవోలెఁ, బడిమోఁ బడమటికడలిలోఁ బద్మహితుఁడు.

క. తొట్టుకొని సంజ కెంపు, ప్పట్టున రవిఁ బాసి సితగభస్తి నెదురుకో
నట్టి సిరివచ్చుటను నై, పట్టినకెంబట్టుదిడ్డిపాలకిఁ బోలెన్. 92

క. కలయిక లెడసిన జక్కవ, చెలువలకన్నీటిపదనుచే నిల్లెడలన్
మొలచె ననఁగ నలుఁగడలన్, బలిసి తమోలతలు బయలుపందిరి ప్రాఁకెన్. 93

చ. అలమురునాజ్ఞ శీతకరు నవ్వల రమ్మని చెప్పి గుంపులై
యలిబలముల్ వియోగిహృదయంబులు చూడఁగఁ దెచ్చినట్టివె
న్నెలకొలికంబులో యనఁగ నిండినచీఁకటిమీఁద నింగిఁజు
క్కలు గనుపట్టె వచ్చి పొడకట్టె శశాంకుఁడు నంతఁ దూర్పునన్. 94

చ. చలువవెలుంగు రేముఁడు జక్కవనిచ్చెలిజోడుకోడె ము
క్కలజనరాండ్రలో ననుపుకాఁడు జగంబులమొండ్కివిందు చెం
గలువలకోరిదారి విలుకానికిఁ గూర్చినమామ పండువె
న్నెల గని చందమామ కడు నింగిఁ జెలంగి వెలింగె నంతయున్. 95

వేశ్యావనవిహారవర్ణనము.

వ. అప్పు డవ్వారచకోరలోచనలు లోచనగ్లానిమోచనంబు లగునమృతమరీచిరోచిర్వీచికా
సేచనంబులకు నోచి పూచిన పొదరిండ్లముంగిళ్ల నభంగురస్వాదురసావలంబంబు లగు
ఫలంబులుం బ్రాసవంబు లగునాసవంబులుం గూర్చి కూర్చుండి యొండొరులు పంచి
యుపయోగించునవసరంబున. 96

చ. జరత యొకర్తు కుంజగృహచంద్రశిలం గనుకూర్కుచుండఁ గ్రొ
వ్విరికలు ద్రావ లేవనటవే మదిచిల్కలకొల్కి! యంచుఁ జె
చ్చెర నొకకల్కి పోయి పొద చించినఁ బాన్పుఁ గరంచె వెన్నెలల్
చొరఁబడి నిద్ర నీ రగుట చోద్యమె దానికి నట్టిపట్టునన్?. 97

క. నవ్వుచుఁ బసిండిగిన్నెలఁ, గ్రొవ్విరితేనియలు చెలులు గ్రోలిరి రావో!
యువ్విళ్లూరక తుమ్మెద, జవ్వని! నీవును నొకింత చవిగొను దనుచున్. 98

చ. తెలి నును సోఁగవెన్నెలలఁ దేజికొనం దననీడఁ జూచి ము
త్తిలి మధువాని చొక్కు సుదతీమణి యొక్కతె నీవు నింత నె
చ్చెలి చవి చూడవే యనినఁ జేకొనమిం గని యాసవమ్ముపైఁ
జెలియరో! యాస వమ్మగుట చిత్రము నీ కని పల్కె నల్కతోన్. 99

సీ. గుజ్జుమామిడిబావ! గోరొత్తె నీవుగా?, యని చేతఁ జెనకె గయాళి యొకతె
లేఁబొన్నమనమండ! లెస్స గానగ నేర్తుఁ, జూడుమా యని నవ్వెఁ బ్రోడ యొకతె
గోరంటమఱఁది! యక్కునఁ జేర్తు నిన్నంచుఁ, గులుకుగుబ్బల నొత్తెఁ గలికి యొకతె
కంకేళితాత! నీకాలు ద్రొక్కెదనంచు, బాదంబుపైఁ బెట్టె బాల యొకతె

తే. యాఱ మధుమద మమరెఁ బుష్పాసవంబు, గ్రోలిన సుమాళి మపుడు తత్కాలికలకుఁ
జాతపున్నాగకురవకాశోకతరులు, నవ్వె నవ్వులు పువ్వులై నివ్వటిల్ల. 100

క. వెండియు బహువిధవిహరణ, పాండిత్యము నెఱపి నెఱపి బడలిక నవలా
పిండు తలిరాకుఁబానుపుఁ, దండంబున నిదురసలుపుతఱి నవసరమునన్. 101

క. ఇనరథతురంగహేషలు, వినవచ్చెనఁ గెరలి గగనవీథికి లంఘిం
చెనొ పొడుపుఁగొండకేసరి, యనవేఁగుఁజుక్క తోఁచె నంతం బ్రాచిన్. 102

క. ఇక్కువగతిపతిపాలికి, జక్కవ జవరాలు చేర సంకేతరవం
బొక్కటి యొసంగెనో యనఁ, గుక్కుటములు పక్కణములఁ గోంకృతి సలిపెన్ 103

ఉ. భాంకృతి దేవతానిలయపంక్తిగతత్పటహాదికంబుచేఁ
గోంకృతి పట్టణాంగణనికుంజకుటీకృకవాకురాజిచే
ఝుంకృతి నిర్దళత్కమలషండమదాళులచేఁ గలారవ
క్రేంకృతి శారికాపికశుకీవిహగాదులచే వినం బడెన్. 104

క. చపలఁ దొలుసంజకెంపులు, పొదలెం బ్రాభాతవాతపోతంబులచే
నుదయాచలవకుళవనీ, మృదులపరాగములు నెఱసి మెఱసినభంగిన్. 105

సీ. కని ప్రాచి గొడ్డు వీఁగంగ రత్నమువంటి, పుత్త్రిసంతానంబు పుట్టె ననఁగ
బలభేది యర్చింప బ్రహ్మదేవునివంటి, యతిథియభ్యాగతుం డయ్యె ననఁగ
నుదయాద్రి తలమీఁద నుంచుకో మేరువు, వంటిచుట్టము చేర వచ్చె ననఁగ
మందేహజయలక్ష్మి మనుపొంద బంగారు, కుండవంటివరుండు గూడె ననఁగఁ
తే. గోమలారుణకిరణముల్ కుదురుకొనుట, సులభమై యెల్లరకుఁ దేఱి చూడవచ్చు
ననఁగ సుకుమారమండలం బనఁ దనర్చు, భువననయనంబు లోకబాంధవుఁడు మించె.

ఉ. ఎల్లరు నంత మేలుకొని యిందుముఖుల్ ముఖమజ్జనాదికం
బల్లనఁ దీర్చి కైపుగఁ దులాంబరముల్ మణిభూషణావళుల్
మల్లెసరంబులున్ బరిమళంబులు దాలిచి ఋశ్యశృంగునిన్
దల్లముగాఁగఁ జూచి చనుదెమ్మని దూతిక నంపి రంపినన్. 107

చ. అది చని చూచివచ్చి వినుఁ డమ్మునితండ్రి విభాండకాఖ్యుఁ డ
మ్ముదుసలిబాపనయ్య ఫలమూలకుశాహరణార్థ మేఁగినాఁ
డుదయము గాకయుండ నిపు డొంటిగఁ జిక్కెఁ జనుండు నాఁగ న
మ్మదనుఁ దలంచి కేల్మోగిచి మందరయానలు పోయి డవ్వులన్. 108

వేశ్యలు దమచాతుర్యంబున ఋష్యశృంగునివశపఱుచుకొనుట.

వ. పర్ణశాలాప్రాంగణంబున నున్నఋశ్యశృంగునిం జూచి తమలోన. 109

సీ. ఎంతగడ్డం బైన వింతతే దొసపరి, తీరుగా బవిరి దిద్దింపవచ్చు
నొసలిచేలిమిబొట్టు మసిమీఁద మృగనాభి, తిలకంబు బటువుగాఁ దీర్పవచ్చు
ధవళంబు లైనదంతములపై వీడెంపుఁ, గెంపుపెందళుకు గల్పింపవచ్చుఁ
బులితోలు విడిపించి జిలుఁగుదుప్పటపురిం, గులవల్లెవాటు మేకొలుపవచ్చుఁ
తే. గోఁచిసిగ వేయుచోటనే కొప్పుపుట్టి, చెఱచినదిగాని యెంతైనఁ జేయవచ్చుఁ
గడపట భుజంగవేషంబు వడసినప్పు, డుండుఁ బో గందుమీఱి యిమ్మిండతపసి. 110

క. అని నగుచుఁ జనఁగ ముని కని, యనుసరదేశీమృగాదనార్భకుఁ డై మో
ద్దీనకేలుఁ దాను రాఁగా, మనల న్మను లనుచుఁ దలఁచె మది నితఁ డనుచున్. 111

వ. అవ్విలాసినులు వెఱఁగంది. 112

క. మగువలు మత లని యెఱుఁగఁడు, మృగముల కోరసిలఁ డేమి మిడిమేల? మితం
డగపడు నని తలఁచితి మే, నుఁగుఁగంబంబునకుఁ దివిఱ నుసిలితిమి సుమీ!. 113

తే. ఐన నగుఁగాక విడుతుమే పూనినట్టి, కెలస మున్నాఁడుగా మీనకేతనుండు
మదనుఁ డని చేరి ఘృతపక్వమరిచశకల, శర్కరాదికమిళితభక్ష్యములు కొన్ని. 114

మ. ఇడి రమ్మాని మహాయనంబులు మనోభీష్టంబుగాఁ బూరియల్
వడలుంజక్కెర కజ్జికాయలును లాడ్వా లుక్కెరల్ పూర్ణపుం
గుడుముల్ గారెలు బెల్లమండెగలు నౌఁగుల్ కమ్మచాఁపట్లు నూ
టిడులున్ దోసెలు నప్పముల్ సుకియలున్ పేరాళమై కన్పడన్. 115

క. ఫలములు జిహ్వాగ్రతపగ, ఫలములు కొని వచ్చి సరసభాషాప్రౌఢిన్
బలికిరి చిలుకలకొలుకులు, పలుకులఁ గప్రంపుఁదళుకుపలుకులు గులుకన్. 116

ఉ. చాయలుదేరుమంజులకుచంబులు హృద్యము లిందుముఖ్యముల్
పాయనిసౌఖ్యమీఁగలుగుపాటిరుచుల్ దళుకొత్తుమోవిపం
డ్లేయెడ లేనిద్రవ్యము లభీష్టము లైనవి యిందు నందుకో
మ్మోయి మునీంద్రచంద్ర! యని యుత్పలగంధు లొసంగి రయ్యెడన్. 117

క. ఇచ్చిన నవి మదిఁ గైకొని, మెచ్చి తదీయామృతోపమేయోక్తులకున్
మచ్చికసేయుచు డగ్గఱి, వచ్చి లతాంగులకు మౌనివరుఁ డిట్లనియెన్. 118

క. ఏమునిపుత్రులు మీశుభ, నామము లెయ్యవియొ మీవనము లెచ్చటనో
మీమేనులసౌభాగ్యము, లేమని వర్ణింతు నెవ్వ రిందఱుఁ జెపుఁడా!. 119

వ. అని మఱియును. 120

సీ. స్ఫటికాక్షమాలికల్ చక్కని వివి యంచు, హారలతాపంక్తు లంటి చూచు
హృద్యముల్ చోద్యంబు లీకమండలు లంచుఁ, దమిఁ బయోధరములు నిమిరి చూచు
భసితాంగరాగసంపద బాపురే! యంచు, నొడలిగంధపుఁబూఁత తడవి చూచు

నివి యపూర్వంబు లై నవి వల్కలము లంచుఁ, బట్టుఁబుట్టంబులు ముట్టిచూచు
తే. మణితము ల్విని యాశ్చర్యమగ్నబుద్ధిఁ, గాయసిద్ధిప్రభావంబు గాంచు దివ్య
తాపసులు వీరు వీరిమంత్రములు నేర్వ, వలయు నని చేరి ప్రార్థించిపలుకఁ జూచు.
తే. వెలఁది నవ్వులు మించు క్రొవ్విరు లటంచు, నలకపంక్తులు షట్పదకుల మటంచు
హారికుచములు లికుచము లంచు నెంచి, సతులు వనదేవత లటంచు మతిఁదలంచు. 122
సీ. బెళుకుఁజూపులమించుకలికికన్నులు గాంచి, యొదుటుజింక లటంచు మదిదలంచుఁ
దిన్ననిసన్నంపు నెన్నడుములు చూచి, కొదమసింగము లంచు మదిఁదలంచు
చికురబంధాభోగచకచకల్ వీక్షించి, మదవచ్చమరు లంచు మదిఁదలంచు
మందయానంబులయంద మాలోకించి, మాతంగఘట లంచు మదిఁదలంచుఁ
తే. గాని యప్సానిరూపరేఖానితాంత, కాంతకాంతానువచింత యింత యైనఁ
బూనఁ డాజన్మమృగచయానూనపరిచ,యక్రియాధీనమానసుం డగుటఁ జేసి. 123
వ. ఇత్తెఱంగునం గురంగనయనాస్వరూపం బెఱుంగక మెలఁగుసహజముగ్ధస్నిగ్ధహృద
యుం డగునత్తపోధనుని ధైర్యంబుఁ గనుంగొని. 124
సీ. మగలు మాభ్రూవిభ్రమముఁ గాంచినపుడెల్ల, మరుఁడు సింగిణివి ల్లమర్చి యార్చుఁ
జూపఱు మాయారుసోబగు గన్నపుడెల్ల, మారుఁడెక్కిడుఁ దేఁటినారి మీఱి
రసికులు మామూపు పస గాంచినపుడెల్ల, దర్పకుం డరిఁ గూర్చుఁ దళుకుఁదూపు
సుగుణులు మామోముజిగి గనునపుడెల్ల, వలరాజు జళిపించుఁ దలిరువాలు
తే. మున్ను మాకు సహాయుఁడై యున్నినాళ్లు,మించుమదనుండు నేఁడాక్రమించ వెఱచు
నితఁడు మముఁజూడఁ డాల్మిపేఁడెత్తఁ డీతఁ, డెంతవాఁ డని చింతిల్లి రింతు లాత్మ.
సీ. శ్రుతియోగ్యశబ్దసంహతు లుచ్చరింతుము, మారసంజ్ఞామూఢి ధీర! చూడు
మతనుశాస్త్రాగమాసగతి యెఱింగింతుము, మముఁ గటాక్షించు సంయమివరేణ్య!
యనురక్తి గూడుమా యష్టాంగయోగవై,ఖరిగాఢముగఁ జూపఁగలము ధన్య!
ప్రౌఢిఁ బరీక్షించు పంచాంగుళిన్యాస, రచనావిధానమో యచలహృదయ!
తే. చదివితిమి పెక్కువిటయోగచర్య లెల్లఁ, దెలియుమిమా మాఘునాగమకళలయందుఁ
గలుగుభేదంబు లెన్నైనఁ దెలుపఁగలము,మీరహస్యంబు లెఱిఁగింపుమీ మునీంద్ర!.
మ. ఆసనబంధబంధురసమాధియు నింద్రియనిగ్రహైకవి
ద్యాసుముఖత్వముఙ్ బవనధారణశక్తియు మాకు నేర్పరా!
దాసకలంబు మీ రతిరతిహస్యముగా భవదంఘ్రిసేవ ని
చ్చాభసముదగ్రతం బరమసౌఖ్యము గాంచెద మోతపోధనా!. 127
క. అని పాడి రపుడు నృత్య, ధ్వనికేకి ఫణీంద్రముఙ్ ద్రవత్పాషాణం
బును నిశ్చేష్టమురంగం,బును మూకీకృతపతంగమును గా నచటన్.

మ. అకళంకేందుముఖీశిఖామణి యొకర్తాలాపముల్ చేసెఁ గా
నకళాదేవతవోలెఁ బల్లవితవీణాదండకాండంబుఁ గో
రకితస్థాణువు గాఁ జగత్త్రితయమున్ రాగాబ్ధి నోలాడఁ గా
యకవేళాదిసమస్తదోషపరిహారాసంతకంఠధ్వనిన్. 129

ఉత్సాహ. భామ లిట్లు పాడ నాతపస్వి యమ్మునీశ్వరుల్
సామవేదపాఠగాథచాతురీధురీణు లౌ
రా! మహాత్ము లంచు వీరిరమ్యవిద్య నేర్చెదం
బ్రేమ నంచు సఖ్య మాచరించ నెంచు నంతటన్. 130

చ. అణునిభమధ్య లాక్రియలు నాపరిభాషలు నొప్పఁ జిందు జ
క్కిణికొరవంజిమేళములఁ జిలిక సల్పిరి దేవతానటీ
మణులకుఁ బొమ్మవెట్టుక్రియ మర్దళతాళనినాదపద్ధతిన్
రణదురురత్ననూపురఘుణంఘుణముల్ మెఱయం బదాహతిన్. 131

క. ఆకమలాస్యల లాస్యల, లాకలనావేశకౌశలవిలాసములా
లోకించి యాతపోధన, లోకాగ్రణి యిట్టు లాత్మలోనం దలఁచెన్. 132

శా. బాలోన్మత్తపిశాచలీలలఁ బరబ్రహ్మానుసంధానవి
ద్యాలబ్ధిన్ హరిభక్తు లౌమును లమందానందనిర్మగ్నులై
హేలావర్తనగీతులన్ మెలగుచుం ద్రీలాగునన్ వారె కాఁ
బోలున్ వీ రని యమ్మహామహుఁడు సమ్మోదంబు నొందెన్ మదిన్. 133

వ. అని తలంచునమ్మునిముఖ్యునకు నాత్మసఖ్యాభిముఖ్యంబు కలుగుట గనుంగొని లతాంగు లిట్లనిరి. 134

క. మాయాశ్రమమ్ము లంగజ, మాయాశ్రమముల్ హరించుమా బడిరమ్మా
మాయూరు లింతడాసినఁ, బాయక యుండెదవు నీతపం బీడేఱున్. 135

క. విందారగింప విచ్చే,యం దగు మాగేములందు నని మునిజనకుం
డందులకు రాకమునుపే, యిందుముఖుల్ మౌనిఁ గొంచు నేఁగిరి వేగన్. 136

క. చని రోమపాదురాజ్యం,బునకు ననావృష్టిదోషముఁ దొలంగఁ గరం
బనుకూలవర్షమొదవం,గ నొనర్చెన్ మార్గవశముగ న్నిల్చి యటన్. 137

తే. ఇట్లనావృష్టి మాన్పమౌనీంద్రు రాక, రోమపాదధరిత్రీశ్వరుండు మెచ్చి
తనతనయ శాంత పేరికాంతాలలామఁ, బరిణయ మొనర్చె నాలోకపావనునకు. 138

ఆశ్వాసాంతము.

మ. క్షణదాధ్యక్షసుపర్వవృక్షబలిశిక్షాదక్షదానాఢ్య! దా
రుణదర్పప్రతిపక్షభూభృదటవీరూక్షాతిఘోరాశుశు

క్షణి! భూరక్షణదక్షిణస్ఫుటకటాక్షా! నిత్యసత్యక్షమా
గుణ! హార్యక్షసదృక్షశౌర్యసురక్షోదక్షము ప్రాభవా!. 139

క. పూర్వాదిపుణ్యరాజా, ఖర్వకథాగతివిబోధకవిహారసగ
ర్వార్వఖురటంకచూర్ణిత, సర్వాహితవీరముకుటచయఘటితమణీ!. 140

మాలిని. తరణిసదృశతేజా! ధాతృతారాజరాజా, గురుబుధసురభూజా! కుంభినీరాజరాజా!
సరసగుణసమాజా! శాత్రవాంభోజరాజా!, నరవరవినుతౌజా! నైపుణీభోజరాజా!.

గద్యము. ఇది శ్రీమదొంటిమెట్టరఘువీరశతకనిర్మాణకర్తృజగదేకఖ్యాతిధుర్యాయ్యలరాజు తిప్పయమనీషిపర్వతాభిధానపౌత్త్రాక్కయార్యపుత్త్ర పరిశీలితసమిద్ధరామానుజమతసిద్ధాంతమర్మ ముమ్మిడివరదాచార్యకటాక్షవీక్షాపాత్త్ర హృదయపద్మాధిష్ఠిత శ్రీరామభద్ర రామభద్రకవిప్రణీతం బైనరామాభ్యుదయమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

రామాభ్యుదయము

తృతీయాశ్వాసము.

రఘునాయకచరణాం
భోరుహరసపరవశైకపుష్పంధయ ! గం
భీరగుణోదధి ! విజయ
శ్రీరత ! గొబ్బూరి నారసింహనృపాలా !. 1

వ. అవధరింపుము తదనంతరకథావిధం బెట్టి దనిన. 2

వేశ్యలు ఋష్యశృంగు నయోధ్యకుఁ దోడ్తెచ్చుట.

మ. రమణుల్ సంభ్రమ మూని మానిఁ గొనితేరం గాంచి రేతెంచి చూ
పుమెఱుంగుల్ కచమేఘముల్ దడబడం భ్రూమండలీశక్రచా
పము లేకాకృతి మీఱ హారకరకాపాతం బురోజాద్రిపా
ర్శ్వములన్ సామ్యము నొంద నప్పటికి వర్షాలక్ష్మితోఁ బుట్టువై. 3

చ. ఇతఁడు తపస్వివేషదివిజేంద్రుఁడ తప్పదు గాక యున్న నాఁ
డితఁ డరుదేరఁ దోరణము లెల్లెడలందు నమర్చి పేర్చిన
ట్లతులసుపర్వకార్ముకచయప్రభ నింగి నలంకరించునో?
యితనిప్రయాణభేరులయి యెంతయు మ్రోయునో మేఘమాలికల్? 4

మ. అని పైపైఁ బ్రమదంబునన్ బురము వా రాబాలగోపాలమున్
గనుఁగో నమ్మునిలోకచంద్రముని దృక్పర్వంబు సంధిల్లఁ జే
యు నజేయున్ నిఖిలాఘమోఘకరణోద్యుక్తప్రభావాధికుం
జనపాలాగ్రణి తెచ్చె నచ్చెరువుగా శాంతాసమేతంబుగన్. 5

మ. జలబిందుచ్యుతికల్మి జల్లెడలయోజన్ బొల్చుక్రొక్కాఱుమొగుల్
బలుగమ్మచ్చుల సాఁగఁగాఁ దిగిచి కాలస్వర్ణకారుండు వె
గ్గలమై యంబరలక్ష్మి కాభరణము ల్గావించెనో! నా నిర
ర్గళదీప్తిన్ గనుపట్టె నమ్మెఱుఁగుఁదీఁగెల్ కంకణవ్రాతముల్. 6

క. ఈపగిదిన్ భీకరకర, కాపాదస్తనితవిద్యుదాటోపమరు
చ్చాపలతాశ్రీకరమై, యాపుణ్యఘనాగమము ఘనాగమ మయ్యెన్. 7

దశరథుఁడు శాంతాయుతుఁడగు ఋశ్యశృంగుఁ బూజించుట.

క. ఆదంపతులం గొనిచని, పూజించెన్ వినయపూర్వముగ మగువలతో
రా జిల్లుఁ జేర్చి దీప్తిన్, రాజిల్లుమణీమయాసనం బిడి కూర్మిన్. 8

క. సుతజనికారణ మగున, య్యతి యతిథ్యాగతిం బ్రహర్షోత్కర్షా
న్వితలైరి దశరథక్షితి, పతికులశేఖరుని ధర్మపత్నులు కోర్కిన్. 9

గీ. మునిచంద్రునియకలంకా, భినవద్యుతి మీఁద మీఁదఁ బ్రేమం బ్రోలెన్
దనివి సన కపుడు నృపము, ఖ్యునికులపాలికల దృక్చకోరశ్రేణుల్. 10

క. పరమతపోనిధి నమ్ముని, నరపతి యీగతి పునఃపునఃపూజాసం
స్ఫురణంబుల నతిసంతో,షరసాంబుధిఁ దేల్చి సూక్తిచాతురిఁ బలికెన్. 11

క. ఈశుద్ధసత్త్వరీతి మ,హాశార్ఙ్గశ్రీవిభూతి నాశౌరివి గా
కోశాంతాధిప! పరమద,యాశాలీ! ఋశ్యశృంగ! యతిమాత్రుఁడవే? 12

పుత్త్రకామేష్టి.

చ. అని కొనియాడి యాత్మనిలయంబున నొక్కెడ మౌని నుంచి మం
తనమునఁ బుత్త్రికామసవనక్రియకున్ దగుయత్నము ల్విధా
నున కటఁ దెల్పి యమ్మునియనుజ్ఞ నయజ్ఞుఁడు యజ్ఞకర్మక
ల్పనమతి నమ్మహీపతిలలాముఁడు పొల్చె మహోత్సవంబునన్. 13

క. ముష్టింపచచరితామృత, వృష్టిన్ నిజదారసస్యవిసరంబునకున్
బుష్టి ఘటియించె నతిసం,తుష్టమనోరథుఁడు దశరథుఁడు భూవిభుఁడై. 14

మ. అలఘుశ్రీనిధి విశ్వభూతలవరుం డాఋశ్యశృంగర్షి ము
ఖ్యుల ఋత్విక్కుల నప్పు డేర్పఱిచి యాగోద్యోగరాగాంకురం
బులు సందీక మదిన్ బెనంగ సుచితంబుల్ ద్రవ్యముల్ తోరహ
త్తులుగాఁ గూర్చి నిజాంగనాజనసమేతుం డై ప్రమోదంబునన్. 15

క. హారిసరయూసరిజ్జల, పూరంబులఁ గ్రుంకి యాగభూస్థలి చేరెన్
బ్రారంభించిరి నిగమా, కారులు యాజకులు పుత్త్రికామాధ్వరమున్. 16

చ. అలనృపయాగభాగఫల మాన దివిన్ బలభేదియాదిగాఁ
గలసుర లేగుదెంచి కుతుకంబున నుండఁగ హారి వారిజా
క్షులతుదవాఁడికో డెవలిగుబ్బల జొబ్బిలునమ్మృగీమదో
జ్జ్వలతరగంధసారము లసారము లయ్యె నిరర్థకస్థితిన్. 17

క. ఆవర్తధూమచికురధు, రావహమున్ శ్రుతిమనోహరస్వరము శుభాం
గావిష్కృతంబు నై భా,మావేషము దాల్చె నపుడు మఖవాటి తగన్. 18

క. చుట్టు నపరంజిబంగరు, టిట్టికపనిహోమకుండ మింపొందఁ గటిన్
గట్టినపీతాంబరమై, తొట్టినపాగచాలు లచ్చిదొరమైడాలౌ. 19

తే. వ్యంజనవిభక్తిచాతురి నంద మొంది, కర్మకారకగుణవృద్ధి గరిమ నొంది
యుక్తిమాగమపురుషాగమాత్త మగుచుఁ, గ్రతుభుజక్రియ ముంచె వ్యాకరణసరణి.

క. పాకవిధానం చిత్రం, శాకరుచిం కిం వదామి సమతా నాస్త్య
స్తోకదధిఘృతానాం నా,నాకల్పితఫలరసాయనానా మనుచున్. 21

క. పలుమాఱు మెచ్చి పరికర,ములఁ గుల్కెడుభక్ష్యలేహ్యములఁ బానీయం
బులఁ జోష్యములఁ జతుర్విధ, కలితాహారములఁ దృప్తి గాంచిరి విప్రుల్. 22

క. అమృతముకంటెను మధురము, నమలము నతిరుచియు శుచియు నని యమ్మఖహ
వ్యము చవులఁ దవిలికా క,య్యమరులు దివినుండి నేల కరుదే నేలా?. 23

తే. తాను బశుపతి యయ్యు సంతసము నొందె, ఖండపరశుఁడు పశుబంధకర్మమునకు
సోమభూషణుఁ డయ్యును బ్రేమఁ జెందె, సోమశోషణవిధి కిది చోద్య మెందు. 24

క. ఘనధూమోదయ మంబర,మునఁ బార్కొని శ్రుతిమనోజ్ఞభూరినినాదం
బున గర్జిల్లఁగ దాండవ, మొనరించెన్ సవనశిఖి సముత్సాహమునన్. 25

తే. ఆత్తసోమంబు నజహస్త్యగాజినంబుఁ, బరిచితశ్రుతిపదముఁ గపాలయుతము
హవ్యవాహనధరము నై హరునివిగ్ర, హంబుఁ దలపించె నయ్యధ్వరాలయంబు. 26

తే. విమలశిఖిహూయమానహవిర్వితతులు, గీయమానశ్రుతిధ్వనుల్ లీయమాన
మధురపరమాన్నములు సూయమానసోమ,లతలు నై యా క్రతుక్రియాగతులు మించె.

క. కీలాకరములఁ గ్రతుభు,గ్జాలములకు హవ్య మియ్యఁ జనులీల. సము
ద్వేలప్రవర్గ్యవేళా, లోలహుతాశనుఁడు వర్తిలు మహోన్నతుఁడై. 28

క. పావనహవిర్వికస్వర, పావకు లన సత్తమునులు భాసిల్లిరి నా
నావిధమణిభూషణవ,స్త్రావళులం బూని యుజ్జ్వలాకారములన్. 29

సురలు వైకుంఠమున కేగుట.

క. ఈగతిఁ గతాఘయోగము, యాగము వర్తిల్ల రావణార్దితమతులై
వాగీశ్వరానుమతులై, సాగరవరశయనుఁ గానఁ జనిరి సుపర్వుల్. 30

ఉ. అప్పుడ యప్పయోనిధిశయానుఁడు మేల్కనె గర్భయుక్తమై
యొప్పు జగత్త్రయంబు తినయొప్పమిగానఁ బరస్పరవ్యథన్
నెప్పరి పద్మపత్త్రయుతనీరగతిం జలనంబు నొంద నా
చప్పుడులోన నెచ్చరిక సల్పఁ బ్రబోధము నొందెనో యనన్. 31

తే. నివ్వదరువరి చల్లనినీడమ్రాఁకు, రోగివెజ్జునుఁ బోలె మరుద్గణంబు
కోరి తాపత్రయవిదూరకారి శౌరి, నాద్యు ఘనరోగివైద్యు డాయంగఁ జనిరి. 32

వ. చనిచని. 33

క. ఆలోకించిరి వేల్పులు, వేలావేలానిరోధవిచలద్వీచీ
డోలాలీలాలోలము, రాశశ్రీకరము దుగ్ధరత్నాకరమున్. 34

క. హారికిమణిపేటి గౌరీ, శ్వరునకు నవతంసపుష్పవాటియు నగు నా
శరనిధులమేటిఁ గని నా, తురత మరుత్కోటి భూవధూటీశాటిన్. 35

క. అని కలశజలధి నివ్విధి, ననిమిషులు నుతించి రపుడు యాతాయాతా
భినవాయతోర్మిఘుమఘుమ, నినదజిగీషోక్తిపటిమ నిహతశ్రములై. 36

క. నెత్తమ్మిబొమ్మరిండ్లన్, బుత్తడిబొమ్మవలె మెలఁగుపుత్త్రి న్హరి లో
కోత్తరవరుఁ డౌ టెఱిఁగియు, దాత్తమతిన్ ధారవోసి తలరి పయోధీ. 37

మ. సరయూజహ్నుసుతాసరస్వతులఁ గృష్ణా గౌతమీ సింధు భీ
మరథీ వేత్రవతీ కవేరతనయా మార్తాండజా గండకీ
వరుణా మేఖలకన్యలం గలసి రేవ న్నేరతో వారిఁ ద
త్వరయుక్తిన్ సముబుద్ధి నేలితి గదా పాథోనిధానాగ్రణీ!. 38

క. బంగారుమగువమగఁడీ, యంగజగురుఁ డల్లుఁ డఁట కృతార్థంబై యొ
ప్పం గద నీజీవనమో, గంగాముఖనిఖిలనిమ్నగాగృహమేధీ!. 39

క. పరమామృత మిడి చావున్, జర మానిపి మమ్ము మనుపఁ జాలినకరుణా
పర! మాదృశు లగువారికిఁ, దరమా నినుఁ బొగడఁగా సుధాసాగరమా!. 40

క. అల్లుఁడు నీ కాహరి నీ, వల్లుఁడ వై తతనికిన్ దదంఘ్రికుమారీ
వల్లభుఁడ వైతి చిత్రము, కల్లోలవతీకళత్ర! కల్మషజైత్రా!. 41

వ. అని పొగడి మగుడమగుడ నిచ్చ మెచ్చి యచ్చెరుపడి వియచ్చరుల కమృతాన్నదా
తయు నచ్చరులకుఁ దాతయు నగునానిగనిగరత్నంబులగనిం గని యంతరాంతరసహజ
ముక్తాఫలగుళుచ్ఛాచ్ఛాదితంబును విమలకమలరాగమఘవమణీరమణీయంబును నగుకలశ
పాథోధిసౌధప్రదేశంబులఁ బలువగలచలువగలకమ్మతెమ్మెరల శ్రమభరమ్ము దీఱ నరు
దేర మఱుంగులం గలిమిచెలువం గలసి మెలసి యలసి యోగనిద్రం గూరితేరి కొలువు
దీఱం దల్లదీవి భువనేశ్వరంబుగా నచ్చటం బలుకుచిలుకలకొలికిసంగడీఁడును జడల
నొడల నిలంతిలన్నిలువు వలపుబూదిపూఁతఱయొడయుండును రెండుగ్రేవలం జెంది వంది
వైఖరులశ్రుతిమనోహరవచనరచనాచమత్కారంబులఁ గైవారంబుల దొరయ గరుడ
గంధర్వకిన్నరకింపురుషయక్షగానంబు లనూనంబు లై బెరయ నిర్యత్ననిర్యన్నారా
యణేతిమధురనాదానువాదకరాగ్రజాగ్రన్మహితమహతీవికస్వరస్వరంబులు మొఱ
య కెలయం బ్రమదంబు మీఱ శౌరి పేరోలగం బున్నయవసరంబున. 42

క. ఇచ్చిరి సురలు సుమాంజలు, లిచ్చిరి హరి యున్న నెలవు నింపగు చెలువుల్
మెచ్చిరి యాశౌరికిఁ గృపఁ, దెచ్చిరి పాడఁగాంచి తమకు దెస గన్నంతన్. 43

సురలు శ్రీమన్నారాయణు సేవించి స్తుతించుట.

ఉ. తెల్లనిదీవితిమ్మి నెలదేఁటివలెన్ దగునొక్క బాగరిన్
నల్లనివాని లచ్చి రతనంబును మచ్చ యెదం దలిర్ప రం
జిల్లెడువానిఁ జుట్టలుగుఁజెంగము నందినవానిఁ బెంపు సొం
పెల్లెడఁ గల్గు సాల్కడలియిల్లటపల్లునిఁ గాంచి రయ్యెడన్. 44

సీ. తొనతమ్మివిందుఁగన్దోయి మించినవాఁడు, జాళువామిసిమిపచ్చడము వాఁడు
కన్నువీనులసెజ్జనున్న యన్నియవాఁడు, తపసిడెందపుటింట్లఁ దనరువాఁడు
కలిమిచేడియఁ బంటవలఁతి నేలినవాఁడు, పుడమివేల్పులకుఁ జేపడినవాఁడు
తొంటిజేజేమూఁకఁ దూలింపఁ గలవాఁడు, ముజ్జగంబులచాలుబొడ్డువాఁడు
తే. సొగసి నవ్వక నవ్వు నెమ్మొగమువాఁడు, కలుము లీనెడుతలుపుఁ గ్రేగంటివాఁడు
పేదసాదల బ్రదికించు పెంపువాఁడు, పాలమున్నీటిలోనఁ జూపట్టె నపుడు. 45

ఉ. నిస్తులబాహుమధ్యమున నీరధిముద్దులపట్టి యింటిలోఁ
గౌస్తుభరత్నదీపకలికానవకజ్జలరేఖవోలె రో
చిస్సనసీయనీలతులసీదళశీతలదామ మొప్ప గ
ర్భస్తిమితత్రిలోకుఁ డలపన్నగశాయి దలిర్పు నచ్చటన్. 46

క. నీలమణివిద్రుమోల్బణ, లోలోర్ములఁ దెగడు నావిలోచనరోచి
ర్మాలికలు త్రివిధవర్ణ, శ్రీలం దనుకొత్త నుల్లసిలు హరి యచటన్. 47

చ. కడు నపరంజిచాయ లొలుకం గలపొక్కిటితమ్మికమ్మ పు
ప్పొడిసుడిగాలిఁ జుట్టుకొనఁ బోలు ననన్ మొలఁ గ్రొంబసిండిప
చ్చడము దలిర్ప నాజలధిజాపదయావకబిందులీల యే
ర్పడి యెదఁ గౌస్తుభం బమర రంజిలుఁ గంజనాభుఁ డయ్యెడన్. 48

తే. నాభిపద్మాంతరావర్తనద్విరేఫ, మాలికాకృతనిజభుజామధ్యసీమ
వ్రేలువనమాలిక దలిర్పఁ బాలకడలి, నాత్రిలోకీకృపాస్పదుఁ డొప్పారు శౌరి. 49

తే. కైరవాబ్జసుహృత్తులై కాంతిమహిమ, నలరునీరెండురెండుగన్ను లని తెల్పు
కరణిఁ గరముల శంఖచక్రములు దాల్చి, పెల్లురాగిల్లు మున్నీటియల్లుఁ డచట. 50

తే. చామనపుమేనిమొగులుపై సంజకెంపు, లోఁతుపొక్కిటితమ్మికి లేఁతయెండ
దొరయఁ జేయు ప్రశస్తకౌస్తుభగభస్తి, నలరు హరి ధాతుమయకజ్జలాద్రివోలె. 51

క. చుక్కలరా జొక్కఁడె కాఁ, డక్కఁట వెలుంగు హృదయమందు జనించెన్
నిక్క మని తెల్పక్రియ నెదఁ, జక్కన్ గౌస్తుభముఁ దాల్చి శౌరి దలిర్చున్. 52

క. డెందంపుమానికంపుం, గందావని క్రేవఁ దేఁటిక్రియ సిరి బిగిచం
టం దార్వ నంటుకస్తురి, చందంబున మచ్చ మీఱ శౌరి దలిర్చున్. 53

శా. చుట్టుంగ్రైదువజోదు ప్రామినుసుటంచుల్ మెట్టుపెన్ బ్రోడ పొం
బుట్టం బూనినవన్నెవేల్పు దొరవేల్పుం జెట్టరాకాసులన్
జట్టల్ చీకొడిదిట్ట పంటవలఁతిన్ జాబిల్లితోఁబుట్టుఁ జే
పట్టం గల్గినభాగ్యశాలి యటులుం బాటిల్ల జేజేగముల్. 54

క. చేరి భువనత్రయీసం,సారి నృశంసారి శౌరి సముదీర్ణకృపా
పారిం దాపసహృదయవి, హారిన్ గొనియాడి రీక్రియన్ మధువైరిన్. 55

క. హరయే జితమునురయే, తరయే భవవారిధేశ్చ ధన్యజనానాం
సురతరవే స్మగురవే, స్థిరవేదమయాయ దేవదేవాయ నమః. 56

స్రగ్ధర. శ్రీమన్నేత్రాంచలాయ శ్రితభరణ! నమస్సింధుకన్యావరాయ
క్షేమారామాయ మాయాకితవనితిభవక్లేశకృత్ప్రాభవాయ
శ్యామాయ క్ష్మాపతే! తే జటిహృదయగృహస్థ! ప్రసీద ప్రసీద
స్వామి! త్వాం పాహి పాహీశ్వర! వరద! హరే! శార్ఙ్గపాణే! కృపాంభో!. 57

వ. అని మఱియును. 58

క. అనుపమ మజేయ మాద్యం, బనవద్య మమేయ మవ్యయం బనపాయం
బనవధి నీచరితం బో, వననిధిపర్యంక! పొగడ వశమా నిన్నున్?. 59

క. ఓడవు సురాసురాదుల, కోడవు భవజలధి గడవ నొం డెవ్వఁడు నీ
జోడుజగంబుల మాకున్, జోడు భవత్కరుణ మనుపఁ జూడు మహాత్మా!. 60

క. విడఁ గంటిమి భవబంధము, పొడగంటిమి కోర్కిఁ సఫలముగ నిన్నిట నీ
కడకంటిమిసిమి పొలయుం, గడగంటిమి నేఁడు విపదగాధాంబుధికిన్. 61

ఉ. ఆర్తుల నీవ నేర్తు వరయంగఁ ద్రిమూర్తివిలాసవర్తిపెన్
గర్తవు భర్తవుం దలఁపఁగాఁ బరిహర్తవు నీవ నీవ చి
న్మూర్తివి నీవ పోషణచణుండవు కర్తు మకర్తు మన్యథా
కర్తు ముదారశక్తియు జగంబుల నీవ కదా గదాధరా!. 62

చ. అణునిభమధ్య నీగృహిణి యార్తశరణ్య త్రిలోకమాత నీ
క్షణములు తద్దివాకరనిశాకరమూర్తులు పద్మగర్భగ
ర్భిణి నతనాభి యామరసరిజ్జనయిత్రి భవత్పదాంగుళీ
మణి తగు నీకు నిట్టియసమానమహత్త్వము కైటభాంతకా!. 63

తే. నీవ గణనాకృతి వహించు నిర్గుణుండ, వీవ జననీజనకరీతి నిజ్జగంబు

మనుప దుష్టాసురకులంబుమదము లడఁప, సగుణధర్మంబు చేకొన్న శార్ఙ్గి వీవ. 64

తే. క్రొవ్వికయజ్ఞంబునకుఁ గాలు ద్రవ్వు నొక్క, పసితలలనొక్కసునిచేతఁ బడనిపాట్లఁ
బడితి మార్తశరణ్య! నీ ప్రాపు గలిగి, యుండఁగా నిట్టికొదవ మా కొదవ నేల?. 65

ఉ. ఏమని విన్నవింతు మఖిలేశ్వర! రావణబాధ? బ్రహ్మరు
ద్రాసురయక్షరాక్షసుల కద్దనుజేంద్రుఁ డజేయవర్తనుం
డై మెఱయన్ విశిష్టమునియజ్ఞతపోజపనిత్యకృత్యని
ష్ఠామహనీయధర్మములు సాఁగఁగ నీఁడు మహోగ్రకర్ముఁడై. 66

క. మాయాపదఁ బాపుము వా, లాయము మశక్తులము 'దుర్బలస్యబలంరా
జా' యని యజేయుఁ ద్రిజగ,న్నాయకుఁ జక్రధరు నిన్ను నమ్మితిమి హరీ!. 67

క. కింకరత నన్యభజనా, తకంబులఁ బడక నిన్నె తలఁతుము 'నదై
వం కేశవాత్పరం' బని, పంకేరుహనాభ! దనుజభయ ముడుపఁగదే. 68

క. జలచరయుగకిటినరమృగ, బలిభిద్భృగురామలీలఁ బాటిలి సురవై
రులఁ జెండాడితి వికనొక, విలసద్వేషమునఁ దునుమవే దశకంఠున్. 69

శ్రీమన్నారాయణుఁడు ప్రసన్నుఁడై రావణుఁ ద్రుంతు ననుట.

క. నావుడుఁ గృపతో నాసుమ,నోవర్గముఁ జూచి యిట్లనున్ వెఱవకుఁడీ
దైవతములార! త్రిజగ, ద్రావణు రావణుని దాశరథినై త్రుంతున్. 70

చ. సురవరులార! నా ప్రతిన చూడుఁడు నేఁ డుడుగుండు సాధ్వసం
బరమర లేక వింటి భవదాపదవస్థలు నాశిలీముఖో
త్కరముల కెంతయున్ దనివిగా నతిమాంసలపఙ్క్తికంఠని
ర్భరతరకంఠనాళనవరక్తమరందము విందు చేసెదన్. 71

క. వసుమతి జనించి దశరథ, వసుధాధిపసూతినై యవశ్యము నిపుడ
య్యసురహితుఁ బఙ్క్తికంధరు, నసురహితున్ జేయుదున్ భయంపడ నేలా?. 72

క. అని యనునయించి వేల్పుల, ననిచి రమారమణుఁ డపుడ యంతర్ధానం
బొనరించెఁ బఙ్క్తికంధర, దనుజవధార్థము నృపావతారం బొందన్. 73

క. సురలు నిజాంశంబుల శ్రీ, ధరునిన్ దశరథసుతావతారోద్యుక్తున్
హరి నాద్యు ననుసరించిరి, ఝురలహరులచేత గిరులు జలధిం బోలెన్. 74

దశరథునకు దివ్యపురుషుఁడు పాయసపాత్ర మిచ్చుట.

తే. అంత యాగాంతముననను హోమాగ్నినుండి, దివ్యపూరుషుఁ డొకరుఁడేతెంచి నిలిచి
చారుచరుపూర్ణకనకభాజనముఁ దెచ్చి, సదయుఁడై యిచ్చె నాదశస్యందనునకు. 75

తే. శ్రుతులు తలమోచి తెచ్చిన యతులరుచిర, చరుమయామేయవిష్ణుతేజంబు విభుఁడు
జలజరాగైకకరముల సంగ్రహించె, రవిసుధాకరకిరణసారంబుపోలె. 76

దశరథుఁడు పత్నులకుఁ బాయస మొసంగుట.

తే. చరువు గైకొని నృపతి యచ్చెరువు నొంది, యిది మదీయతపఃఫలం బిది యఖర్వ
పూర్వజన్మకృతాగణ్యపుణ్యసార, మార నేఁ డిట్లు గోచరం బయ్యె ననుచు. 77

క. అలకోసలకేకయతన, యల కిడియెన్ బంచి పాయసాన్నము నీలో
త్పలినీకుముద్వతీక, న్యల కన్నెల కరసుధాంశు మందిమ్మగతిన్. 78

క. ఇచ్చినఁ గని యిరువురుఁ బోర, పొచ్చెము లే కపుడు సవతిపాలఁతి సుమిత్రన్
మచ్చికఁ బిలిచి కృపామతి, నిచ్చిరి చెఱుపగము తమకు నిడినందులలోన్. 79

క. తమతమభాగము లుత్తమ, తమచారిత్రలు తటిల్లతానేత్రలు భూ
రమణురమణుల్ భుజించిరి, క్రమమున ధరియించి రలఘుగర్భోదయముల్. 80

కౌసల్యాదులు గర్భిణు లగుట.

క. వారలలోఁ గౌసల్యా, నారీమణి యఖిలపావనశ్రీమద్గ
ర్భారూఢలక్షణంబులఁ, గారాబముఁ జెందె విభుఁడు కడు రంజిల్లన్. 81

ఉ. వారిదఖండముల్ తుదల వ్రాలె ననన్ మొదలంటఁ గప్పు చే
కూరఁగ నొప్పు రెండు చనుఁగొండలనుండి జనించి పొల్చుశృం
గాగరసప్రవాహ మనఁగాఁ గనుపట్టి మెఱుంగుబోఁడి నూఁ
గారు దలిర్చు నాభివివరాగతకృష్ణభుజంగమాకృతిన్. 82

ఉ. బాలకురంగలోచనకుఁ బాటిలు మోహననాభిమండలా
వాలమునన్ జనించి పరునంబున మీఁదికిఁ బ్రాఁకు రోమరా
జీలత నుద్భవిల్లి విలసిల్లుకుచస్తబకద్వయంబునన్
వ్రాలినగండుఁదేఁటు లన వర్తిలుఁ జూచుకమేచకప్రభల్. 83

క ప్రతిబింబించెనొ గర్భ, స్థితుఁ డగునానీలవర్ణుదేహద్యుతి నా
సతిరోమరాజిరాజిలు, నతులతరశ్లాఘ నీలిమాయతరేఖన్. 84

క. వేణీభరకుచకుంభ, శ్రోణీభారములఁ గౌను సుడివడఁగ గదా
పాణిఁ గరుణించి పల్లవపాణికి గర్భంబునందుఁ బ్రాపై నిలిచెన్. 85

క. హరిమధ్య యనుట పరమం, ధరగామినులందు వర్ణనామాత్ర మగున్
బరమార్థము కౌసల్యాం, బురుహాక్షికి విష్ణుఁ గర్భకునఁ బూనుటచేన్. 86

క. భూమానిని యాభూవర, భామామణియాశయంబుఁ బ్రాపించెను మృ
త్స్నామయరీతి భవిష్య, జ్జామాతృవిలోకనప్రసక్తయుఁ బోలెన్. 87

క. తామరసకుట్మలాగ్రశి, లీముఖమేచకము లయ్యె లికుచకుచాచూ
డామణిచూచుకము లతి, శ్యామలకోమలకుమారజనిసూచకముల్. 88

క. వలమసల మెఱసె నానృప, కులసతి లేఁగౌను మిన్ను కుచకోకముఖం
బులు నల్లనయ్యెఁ గ్రమ్మర, నలఁతంబడె మందగతుల నడుగుందమ్ముల్. 89

తే. ఉదరగతపద్మనాభతల్పోరగేంద్ర, జనితపూత్కృతియలో నాఁగ నినుమడించె
నొడలియలసత నకనక లాదవఁ బొదలు, బెట్టునిట్టూర్పు లాచంద్రబింబముఖికి. 90

తే. నిగిడె పొక్కిలివిరినుండి నిగ్గమించు, నట్టిపట్టుదరేఖ దా నగుటఁ జేసి
యారుపేరెన్నికకు నెక్కె యతిశయిల్లుఁ, గప్పునునుఁజాయజిగికల్మిఁ గంజముఖికి. 91

క. మన్నించునుడిగ మోపక, యున్నం బతి సతిని దౌహృదోదయశుభసం
పన్నత వర్తిల్లెడు నెడ, మన్నించుట సిద్ధ మెందు మానినులందున్. 92

మ. బలిసెం గౌనఁ నడ ల్తడంబడియెఁ గన్పట్టెన్ దనుగ్లాని చె
క్కులఁ జన్ముక్కులఁ దెల్పు న ల్పొదవెఁ గూర్కుల్ గూర్కొసెం గంట వె
ల్వెలఁ బాఱెన్ ముఖచంద్రమండలము పాల్చెన్ నోరు మృద్గంధగం
ధిలమై కోసలకన్యకున్ నృపపురంధ్రీమాన్యకున్ ధన్యకున్. 93

చ. కులమణి యైన యన్నెలఁతకున్ మసలె న్నెల చీరచిక్కె మా
టలఁ దగె మ్రానుపా టెడ నెడన్ వెడగూర్కు జనించె మించె నూ
ర్పులు మనసయ్యె వెల్మిడికిఁ బుట్టెను జాల నరోచకంబు మై
నలఁతయుఁ దొట్టె నోరఁ దఱుచయ్యెను జిట్టుము లోకిరింతలున్. 94

క. సుదతి యాతిబోధనిధియై, యుదరస్థితచిన్మయాంబుజోదరతేజో
భ్యుదితరఘువీరగుణసం, పదఁ దెల్పెడుకరణి నిట్లు భావించె మదిన్. 95

చ. అనుపమగర్భభారమున నంగన చంక్రమకేళికిన్ సహిం
పనియలమందగామిని యభంగపతంగమతంగజోగ్రకా
ననసరసీసముద్రభువనంబులు దాఁటి చనంగఁ గోరు నే
మని కొనియాడవచ్చు నుదరార్భకజన్మధురీణవాసనల్. 96

ఉ. కోమలి ప్రోది రాచిలుకకున్ ఫల మర్మిలి నందియియ్య మే
నోమనిదయ్యె నయ్యెడఁ గృపోజ్జ్వలయై సకలాశ్రితార్థగో
త్రామరుఁడీప్సితార్థఫలదానమె సేయఁదలంచుఁ గంటక
స్తోమజిగీషమై హరికిశోరము గర్భమునందుఁ బూనుటన్. 97

క. కేళీసరోజదళఘుట, నాలసమతి యయ్యె నప్పు డాత్మఁ దలంచున్
బాలిక పరదళముల నమ, కూలప్రతికూలలీలఁ గూర్పన్ విప్పన్. 98

ఈ. పూనిక నాటలోఁటవలపు ల్గలకప్పుఁ గమ్మదూలిపూఁ
దేనియ యేటికాలువలు దీర్పఁగ నోపిక లేనిదౌహృద
శ్రీనిధి యాధరాధిపతిచేడియ సింధునిబంధనక్రియా
మానసవృత్తియల్ దలఁచు మల్లమునందు నహర్నిశంబులున్. 99

క. అతులజలకేలివేళన్, సతి సరసీజబిసము లూడ్వ సైఁపని దయ్యెన్
శతధా సహస్రధాగతిఁ, బ్రతిభటరిపుకంఠనాళభంగ మెతలఁచున్. 100

క. వివిధరిపుజైత్ర మతి మిం, చువిధ మెఱిఁగి సురలు గురియుసుమవర్షంబుల్
నవలా ధరింపఁ దలఁచెను, నవతంసశిరీషకోరకాసహ యయ్యెన్. 101

తే. అంతఁ గేకయరాజకన్యకయు నట్లు, విష్ణుతేజోవిలాసవర్ధిష్ణుగర్భ
గౌరవోదయభద్రలక్షణము దాల్చె, నంగలతఁ బూనుటకు ఫలం బదియ కాదె?. 102

క. శ్రీవైష్ణవాంశధూర్వహ, మై విభునకుఁ జూడ్కిపండు వగు గర్భావి
ర్భావద్విగుణితచిహ్న, శ్రీవిధము సుమిత్ర శుభచరిత్ర వహించెన్. 103

క. నవమాసావధిగా ని, ట్లవనీశప్రేయసీత్రయంబు సమస్త
స్తవనీయ గర్భభారము, లవలీల ధరించి మించి రసదృశమహిమన్. 104

వ. అయ్యవసరంబునం గ్రమంబున. 105

శ్రీరామావతారము.

క. అతిశుభవేళం గనియెన్, సతి కౌసలకన్య ధన్య సనయున్ దనయున్
గృతసుకృతి ప్రకృతి సత్త్వము, నతులతరప్రతిభ దుర్లభార్థము పోలెన్. 106

క. ముద్దియ మునిహృత్కమలము, లుద్దామశ్రీసమృద్ధి నొందం గనియెన్
బ్రొద్దులు నిండుటఁ జేసి ల, సద్దీప్తి సహస్రభానుశతకోటినిభున్. 107

క. ఆహరిదశ్వకులంబున, శ్రీహరి దైత్యారి యవతరించెన్ లీలా
బాహుజుఁడై కౌసల్యా, మోహనతరగర్భశుక్తిముక్తాఫలమై. 108

శా. ఉల్లాసాతిశయంబు నొందెఁ జదలే యుల్లోలకల్లోలమై
యుల్లోకంబులు నోలలాడెఁ బ్రమదాంభోధిన్ దిశల్ వొల్చె రా
జిల్లెన్ మానులజన్మముల్ జపతిపశ్శీలంబు లారాజయో
షిల్లోకాగ్రణి యప్పు డప్రతిహతశ్రీధాము రాముం గనన్. 109

క. సవనోపభుక్కులాధిప, భవనోపవనోపయుక్తపవనోపకృతా
ర్జవనోపమసుమవర్ష, చ్యవనోపాయనము లబ్బె నబ్బాలునకున్. 110

తే. నెలలు తొమ్మిది మోచి నిర్నిద్రధాము, రామచంద్రునిఁ గన్న యారామతోడ
నొక్క నెల మోచి పతిమేన నొరగుగౌరి, తారకారాతిజనయిత్రి ధాత్రి సరియె?. 111

వ. అంత. 112

భరతలక్ష్మణశత్రుఘ్నావతారము.

చ. వనధిపరీతభూమి యనవగ్రహసౌఖ్యము గాంచఁ గేకయీ
వనరుహపత్రనేత్రయు నవగ్రహముల్ సదనుగ్రహంబులై
గొనకొని యొక్కటం బదునొకొండవచోటిఫలంబు లియ్యఁగాఁ
గనియె ఘనున్ మనోజగురుకల్పు ననూనజయున్ దనూజునిన్. 113

ఉ. అంత సుమిత్రయుం గని ననంతవిలాసుల ధర్మశాస్త్రసి
ద్ధాంతరహస్యకోవిదుల నప్రతిమప్రతిభాప్రభావదు
ర్దాంతుల శ్రీనిశాంతుల నుదగ్రగభీరిమచాతురీసర
స్వంతుల నిర్వైరన్ విమతజైత్రులఁ బుత్త్రుల సచ్చరిత్రులన్. 114

తే. రాము నభిరాముఁ గోసలేంద్రజయు భరతు, నిర్ధనయలాభరతుఁ గేకయీపురంధ్రి
యతులబుధమైత్రి సౌమిత్రి ననఘునిఘ్నుఁ, డయినశత్రుఘ్ను నాసుమిత్రయునుఁగనిరి.

వ. అప్పుడు. 116

క. కురిసె విరిసోనవానలు, దొరసె సుధాంధోవధూమధురగానంబుల్
మొరసె దివిఁ దూర్యరవములు, విరిసెన్ మునిమానసారవిందము లంతన్. 117

క. ప్రతియాయజూకగృహసం,హతుల నటించెన్ బ్రదక్షిణాకృతుల శిఖా
తతు లతులగతుల మెఱయఁగ, హుతవహుఁడు శుభావహోదయోన్నిద్రుండై. 118

చ. అమరతరుప్రసూననిచయంబులవర్షము హర్షమగ్నసం
యములపునఃపునర్జయజయధ్వని కిన్నరసిద్ధసాధ్యగా
నములు వియచ్చరాంగనలనాట్యము మంగళతూర్యనాదముల్
సమసమయప్రయుక్తమయి సాగె రఘూత్తము లుద్భవించినన్. 119

తే. హరిచతుర్భుజపౌరుషవ్యక్తు లొక్కొ!, యలచతుర్విధపురుషార్థములు వహించు
పుంస్త్వములొ కాకయంగములొ? వనిపోలుచు, శ్రుతులొ యనవల్లురా రాజసుతులుదగిరి.

క. నలుగురుకొడుకుల ముగ్గురు, కులసతులున్ గన్నవార్తకున్ దశరథుఁ డు
జ్జ్వలమోదచిత్తుఁడై వి, ప్రులకున్ మది దనియ నిడెయోఁ బుత్త్రోత్సవముల్. 121

క. విశ్వప్రియులఁ గుమారుల, శాశ్వతులను నల్గురన్ బ్రసన్నులఁ గనియు
య్యాశ్వాసనికంటె ముమ్మడి, యైశ్వర్యము గాంచి దశరథాధిపుఁ డలరెన్. 122

ఉ. దైవతమానికార్యపరతంత్రులఁ బుత్త్రులఁ గాంచెఁ గాన నా
నావిధపుణ్యదానకలనన్ బితృతృప్తినిధాయియై జగ
త్పావనుఁడై ఋణత్రయముఁ బాపుకొనెన్ భళి! మేదినీసుధాం
ధోవిభుమూర్తి యాదశరథుండు మనోరథసిద్ధి సంధిలన్. 123

తే. పదిదినంబులు చన్న భూపాలసతికిఁ, బురుడు వెడలెఁ ద్రయీగణ్యుఁ బుణ్యు రాము
యతిమనగపద్మమదమధువ్రతముఁ గన్న, పువ్వుఁబోఁడికి జగములఁ బురుడు గలదె?.

వ. తదనంతరంబున. 125

దశరథుఁడు రామాదులకు జాతకర్మాదిసంస్కారములొనర్చుట.

క. అలఘుల నరుంధతీశా,దుల మానులఁ గూర్చి సుతచతుష్టయమునకున్
జెలఁగి యొనరించె నారా, జలలాముఁడు జాతకర్మసంస్కారణాదుల్. 126

క. లీలాసౌధాంతరమణి, డోలాతల్పముల నిడి కడుం దత్పరతన్
బాలికలు పెంచి రానర, పాలకబాలకుల ధర్మపరిపాలకులన్. 127

చ. దొరసి ప్రభాధురంధరుఁ జతుర్దశలోకధరున్ మహాత్ము నే
కరణిని గోసలేంద్రసుత గాంచె నొకో? యని నాభిపంకజాం
తరమునఁ బెక్కు బ్రహ్మలఁ గనం గలవేల్పున కెట్టు బొడ్డు గో
సిరగా? యని పల్కి రర్యమరుచిన్ రఘునందనుఁ జూచి చూపరుల్. 128

క. వేదాదుల నెడఁబాయఁడు, వేదాదుల మరగినాఁడు వీఁ డౌరా! కే
లీదశఁ బరవశుఁడై మే, లీదశరథరాజుభాగ్య మిందఱిలోనన్. 129

క. అని యీగతి నారఘునం,దను సన్నిధి నున్నమహిమఁ దమ మెడలి పురీ
జను లతులజ్ఞానశ్రీ, ఘనులై వచియించి రుక్తికౌశల మొప్పన్. 130

ఉ. ఆదట నీవు నాఁడు కలశాంబుధితుంగతరంగజాలడో
లాదరకేళికావిహరణాభిగతిం గుతుకంబు గాంచు న
య్యాదిభుజంగశాయివి ధరాధిపునింటఁ బసిండితొట్లలోఁ
దాదృశసౌఖ్యమందితిగదా కితవాగ్రక! యంచు నవ్వుచున్. 131

ఉ. పట్టిఁ బసిండితొట్ల నిడి పట్టికి లోచనగోచరంబుగాఁ
గట్టిరి రత్నకందుకము కస్తురిఁ బెట్టిరి చుక్కబొట్టు జో
కొట్టిరి జోలవాడి రెడఁ గూర్కినఁ గంటికి రెప్పలీల జ
ట్టిట్టెడగాక కాచిరి మహీవరమందిరమందగామినుల్. 132

క. పాలింపు మిజ్జగంబులఁ, బాలింపుగ ద్రావి చలము వాటింపకు మా
పాలింటివాఁడవై రే, పా లింటికి నచ్చినప్పు డగయుము మమ్మున్. 133

వ. అని బహువిధంబుల నుపలాలించి. 134

క. కడుపునకుఁ బెట్టియొడయక, యొడనెడఁ జన్నిచ్చి పాడి యేడ్పుడిపి యొడల్
గడిగి తెలిమడుఁగుఁ బొన్పన, నిడి యీగతి రఘుకుమారు నేదిరి దాదుల్. 135

శా. జోజో వారిజబాంధవాన్వయమణీ! జోజో కుమారాగ్రణీ!
జోజో దాశరథీ!దయాశరధి! జోజో కోటికందర్పలీ
లాజైత్రాంగ! శుభాంతరంగ! యని జోల ల్వాడి రింతుల్ త్రయీ
రాజీవాంతరటన్మధువ్రతకిశోరంబైనరాచూలికిన్. 136

సీ. మీనంబు నయినాఁడ నేనని సూచించు, తెఱఁగున ననిమిష దృష్టిఁ జూచుఁ
గమఠరూపము నేన కైకొంటి ననెడు వై, ఖరి బోరగిలు వీఁపు గానరాఁగఁ
బోత్రివేషము నేన పూని మించితి నంచు, నెఱిఁగింపక్రియ ధాత్రి యొత్తమరుఁగు
నృహరిభావంబును నేన తాల్చితి నన్న, వీకఁ బ్రహ్లాదాభివృద్ధి నలరు

తే. నడుగువైపులు గని చూపు వడుగుబాగు, కరము గొడ్డలి నెఱపి భార్గవతఁ దెలుపు
దాశరథవంశశరధిసుధాకరుండు, కేశవవిలాసభాగాత్మశైశవమున. 137

సీ. అథవుఁ డిమ్మేదినీవిభుపురంధ్రీగర్భ, శుక్తిముక్తాఫలవ్యక్తిఁ బొడమె
నలశేషశాయి యీయవనిపాలకు నింటి, పకెఁడితూఁగుందొట్లఁ బవ్వళించె
వేదాంతవేద్యుఁ డీవిశ్వంభరాధీశు, శుద్ధాంతకాంతల జోలఁ జొక్కె
నఖిలపోషకుఁ డీనృపారోధము చక్కి, సొంపుమై దాదులు పెంపఁ బెరిగె

తే. నితనిపుణ్యం బగణ్యమిం కితనితోడ, వాసవుఁడు గాఁడు ప్రతివాని గీసవెలితి
తమ్ముఁ డతనికి శార్ఙ్గి యీతనికిఁ దనయుఁ, డగుట దశరథుఁడన్యుడే యనిరి బుధులు.

క. రాకొమరునిమాత్రంబె యయ, లౌకికకమనీయతరకళానిధి యని యా
లోకించిరి పైపైఁ బ్రజ, లాకౌసల్యాస్తనంధయమణిన్ బ్రేమన్. 139

వ. అంత నక్కుమారుండు. 140

క. తానును రజోగుణాత్ముఁడ, డైన తెఱంగెఱుకపఱచున ట్లాత్రిజగ
న్మానితశుభశైశవల, క్ష్మీనిధి వర్తిల్లుఁ బాంసుకేళీపరతన్. 141

క. కూర్చుండ నేర్చె నయ్యఖి, లార్చ్యార్చ్యుఁడు రఘుకుమారుఁ డరివర్గముఁ బో
కార్చి తపోరతినియతిన్, గూర్చుండఁగఁ గలిగె మునులకున్ సుఖవసతిన్. 142

తే. ఇట్లు దశరథవసుధాతలేంద్రసూతి, భీతి పగఱకు నాత్మలోఁ బెరుగఁ బెరిగెఁ
దొంగి యాడంగ నేర్చె దైత్యులు కృశించి, తొంటిమద మేది మేదినిఁ గుంటువడఁగ.

తే. అలనృపాలకబాలకుఁ డల్లనల్ల, నడుగుపెట్టఁ గడంగిన నడుగునట్టి
రఖిలదైత్యులు నాఁడె యయ్యాదిదేవు, నడుగు నట్టినఁ గలదె నేఁ డకట సేఁగి.?144

తే. దశరథకుమార ! నీ విడుతప్పటడుగు, లల్లమున నమ్మఁ గాఁ జాల మొందు రెండు
తప్పటడుగుల మును జగత్త్రయముఁ గొంటి,బలిఁ గికురువెట్టి యని బుధుల్ పలికి రపుడు.

శా. అప్పా లంచును బారచాఁచి చనుదేరా యన్వయాకల్ప ! మా
యప్పా! యుప్పులకుప్ప ! యానతకకుప్పా ! యన్నఁ గప్పుం గురుల్
గప్పన్ మోమునఁ జిన్నినవ్వొలయ బంగారందియల్ మ్రోయఁగా
నప్పాపం డరుదెంచుఁ దల్లి తను నూఁరార్పం దగన్ ముందటన్. 146

క. ఈరీతి మనిరి క్రమమున, నారఘుకులతిలకు లనుదినాభ్యుదయుతనూ
చారిమఁ గూఁకటిప్రాయము, వారై గురుమాతృభక్తివశమానసు లై. 147

క. ఆమహనీయులలోపల, రాముఁడు లోకత్రయాభిరాముఁడు సుగుణా
రాముఁడు నిఖిలాఘౌఘవి, రాముఁడు చూపఱఁ గరంబు రంజిలఁ జేయున్. 148

రామాదులు శాస్త్రాభ్యాసముసేయుట.

క. వేదాదివిద్య లెఱిఁగెన్, వేదండవిరోధిచండవిక్రముఁడు బుధుల్
సాదనశాత్రవు లెల్ల హ, సాదనజెగజెట్లఁ దొడరి సాదనసేయన్. 149

క. నిసువుందనపుందటి నా,పసువులు రాసుతులు సకలశాస్త్రకలాపా
భ్యసనవ్యసనాభిముఖో,ల్లసనక్రీశాలు లైరి లలితప్రతిభన్. 150

క. సర్వజ్ఞశిఖామణులై, యుర్వర నాబాలచంద్రు లుత్తుంగశ్రీ
ధూర్వహులై కనుపట్టి ర, పూర్వోదయరేఖఁ బ్రబలి బుధపూజితులై. 151

క. రాఘవులు మించి రతిశర,లాఘవులై పటుధనుష్కశాపాండిత్య
శ్లాఘారేఖామోఘా, వ్యాఘాతభుజావిజృంభణారంభగతిన్. 152

క. పలుమరుల సొబగుచందము, పలుమఱు నగుసంగపటిమఁ బాటిల్లుదురా
నలుగు రరాసుతు లుగ్రా, నలుగురు లతులప్రతాపనైపుణికల్మిన్. 153

తే. ఇరువు రిరువురు కవఁగూడి దొరసి మెఱసి, యేకమై యలదశరథాధీశసుతులు
ప్రణుతి గాంచిరి రామలక్ష్మణు లనంగ, భరతశత్రుఘ్ను లన ననపాయమైత్రి. 154

క. ఎడ యెఱిఁగియుఁ దమలోపల, నెడ యెఱుఁగక ధర్మపథసమేతస్థితికిన్
నడిమింటివారలై రా, నడిమింటిరవిన్ హసించునవ్యప్రభలన్. 155

క. తనయుల నలువురచే న, జ్జనపతి వక్త్రముల విధి భుజంబులహరియున్
వనధుల వరుణుండును బ్రా, మినుకుల జన్నమును బోలు మిగులం బొలిచెన్. 156

వ. ఇవ్విధంబునం గుమారజనకుం డై కుమారజనకుండునుంబోలె శాశ్వతైశ్వర్యపోషి
తాశేషమిత్త్రుం డై మిత్త్రుండునుంబోలె నప్రతీపప్రతాపాటోపప్రభావభావుకాప
ఘనుం డై ఘనుండునుంబోలె నతులవితరణనైపుణ్యుండును నగణ్యపుణ్యుండునునసమ
రాజన్యుండును నసంభవాన్యరాజన్యజన్యుండును నగుచు ఫలితమనోరథుం డై దశర
థుండు సుఖంబుండె నయ్యవసరంబున. 157

ఆశ్వాసాంతము.

శా. ధాటీసంభ్రమదభ్రముంబికరటిద్రాఘిష్ఠశుండాముఖ
త్రోటీకల్పితరాహుసంశయభయోద్భూతక్షపానాథక
ర్ణాటాధీశసభాసరోరుహవనాంతారాజహంసన్నిరా
ఘాటోదారయశస్కలాపప్రతిభాకద్రూసుమారాగ్రణీ. 158

క. వైర్యక్షీకుముదసూర్యా, సూర్యభయప్రదదయాభిశోభితశౌర్యా
శౌర్యంఘ్రికమలకలితస, పర్యా పర్యటదపారపటుకీర్తినిధీ. 159

గద్యము. ఇది శ్రీమదొంటిమెట్టరఘువీరశతకనిర్మాణకర్మఠజగదేకఖ్యాతినుర్యాయ్యలరాజు
తిప్పయమనీషిపర్వతాభిధానపౌత్రాక్కయార్యపుత్త్ర పరిశీలితసమిద్ధరామానుజమత
సిద్ధాంతమర్మ ముమ్మిడివరదాచార్యకటాక్షవీక్షాపాత్ర హృదయపద్మాధిష్ఠిత శ్రీరామ
భద్ర రామభద్రకవిప్రణీతం బైనరామాభ్యుదయమహాప్రబంధంబునందుఁ దృతీయా
శ్వాసము.

రామాభ్యుదయము

చతుర్థాశ్వాసము.

శ్రీద్రాఘిష్ఠకటాక్ష స
ముద్రమరుద్ద్రుమ జయాభిముఖవితరణసం
పద్రమణీయనళా! ని
ర్నిద్రా! గోబ్బూరి నరసనృపవంశమణీ!. 1

వ. అవధరింపుము తదనంతరకథావిధం బెట్టిదనిన. 2

దశరథునికడకు విశ్వామిత్రుఁ డేతెంచుట.

క. కదలిమొలనూలినవలా, యొడయనిఁ బదితేరులయ్యు నొయ్యన చేరెన్
జడదారిమేటి రావం, గడపుంబాలుండు కోరికలు చేకూఱన్. 3

క. వచ్చినవు దర్ఘ్యపాద్యము, లిచ్చి సువర్ణైకపీఠ మిడి మునివర! మీ
రిచ్చోటికి బడలికమై, విచ్చేయుట యేమి తెలుపవే పనివిందున్ ?.

క. నా విని విను నానావని, దేవతపోధనజనాతిథేయాగము నిన్
నే విశ్వసించి యాగము, గావింపఁ దలంచితిన్ జగన్నుతచరితా !. 5

క. అఘమూరు నీకుమారున్, రఘువీరు నుదారు నుగ్రరణశూరుని ని
మ్మఘటనఘటకుని మన్మఖ, విఘటనకరదనుజహరణవిహరణవిధికిన్. 6

వ. అని మునీంద్రుండు రాకుమారునిం దోడ్కొని చన వేఁడుకొనువార్త పురజనంబులు
విని యిట్లనిరి. 7

క. అసురుల మాయోపాయులఁ, గసిమసఁగఁగ నట మఖంబు గావఁగ నఁట తా
పసుఁ డొకఁడఁట సినువుల క్రొ, న్నసువుల నడిగెనఁట మునులు నిర్మోహులుగా. 8

ఉ. అక్కట! కోసలక్షితివరాత్మజ కానక కన్నముద్దులేఁ
జక్కనిచుంచురాకొమరుఁ జందురు లెక్కడ? యధ్వరావనం
బెక్కడ? దైత్యసంహరణ మెక్కడ? ఘోరవనాంతరాశ్రమం
బెక్కడ? యొట్టు లంపు మనియెన్? మునినో రెటు లాడె నింతకున్?. 9

వ. అనిపలికి రంత నిక్కడ మునీంద్రుండు మఱియుఁ బఙ్క్తిరథున కిట్లనియె. 10

క. విను క్రతుకర్తయు భోక్తయు, వనజోదరమూర్తి యగుభవత్తనయుఁడ పో
జనవ! రకర్తా భోక్తా, జనార్దన యటంచు శ్రుతులు చాటఁగ వినవే?. 11

క. నలువ గల లోఁతుపొక్కిలి, నలువగల భుజంబులుం దనర సిరి నంటుఁగ
గలిమిదొర నీకుమారుఁడు, కలిమిహికామిహిరమూర్తిగా కన్యుండే?. 12

చ. మునివరువెంట నీపరమముగ్ధుల బాలుర నంపవచ్చునే?
యని మదిసంశయింపకు నృపాగ్రణి! మానవమాత్రులే భవ
త్తనయు? లమోఘవిక్రము లుదారులు కారణజన్ములార్యవం
దనపరు లమ్మహామహుల ధార్మికులఁగ దృఢబుద్ధి నంపవే?. 13

క. అనఁ దనయు రామచంద్రుని, మునిపరమేశ్వరుని కిచ్చె మోహముతో న
జ్జననాథుఁడు జాబిల్లిఁగ, వననిధి యెలిగట్టు నల్లువానికి బోలెన్. 14

క. బాలుర గతదుష్కృతిజం, బాలుర మునిలోకహృదయపంకజనికరుం
బాలుల నక్కునఁ జేర్చి నృపాలుఁడు దీవించె నతికృపాలుం డంతన్. 15

శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రువెంట నేగుట.

చ. నరవరసూను లంతఁ జరణంబుల వ్రాలిన వారిమీఁద ని
ర్భరతరబాష్పబిందువులు రాల్చెఁ గరంబనురక్తిఁ గుంభినీ
శ్వర కులసార్వభౌముఁ డతిసత్త్వధురంధరమూర్తి యర్మిలిం
గరి కరశీకరంబులఁ దగం గలభంబులఁ దోఁచుకైవడిన్. 16

క. గురునాజ్ఞ నంత రాఘవు, లరిభీకరు లనుసరించి రాసంయమిశే
ఖరు శమదమములు యోగము, నిరుపమవిజయోదయములు నీతిం బోలెన్. 17

వ. అప్పుడు. 18

క. పదపద రాఘవ నిలునిలు, మదనవపడవలదు దశరథాధిప! నీకుఁగ
ముదమొందవఁ దెత్తు మఖరిపు, మదవదసురవధ యొనర్చి మగుడఁగ సుతులన్. 19

వ. అనిన దశరథుం డిట్లనియె. 20

చ. గురుతరపుణ్య! యీకుసుమకోమలమూర్తుల నీకుమారశే
ఖరులఁగుఱించి మీ రడుగఁగా నిపు డంపక మానరాదు భీ
కరకఠినాశ్మమార్గములఁ గానలఁ ద్రిమ్మర నేతదంఘ్రిపం
కరుహయుగంబు లింకఁ గసుగందక కుందక యున్నె? నావుడుఁగ. 21

క. విను మును బలివంచనవేళ నృపాగ్రణి! యబ్ధిమేఖలావలయుం బీ
తని కేకపదమ్ము గాదా?, కనుఁగొని నడుచు నని వగవఁ గాఁ బని యేమీ?. 22

ఉ. భూవర! పోయివత్తుమె? తపోధన! కంటికి ఱెప్పచందమై
కావవలెం జుమీ! యటులు కాక మఱేమి? యఘంబులంట వి
ప్రావను నీవె చూచెదవు పల్కులు వేయును నేటికిన్? గ్రియా
కేవల ముత్తరం బని యకిల్బిషుఁ డమ్ముని యేఁగె నవ్వలన్. 23

క. ముని వెనుకొని నృపు వీడ్కొని, చనిరి రఘూత్తములు సవనసన్నాహనిరూ
ఢనిగాఢగమనవేగం,బున శరధిశరాసశరసముత్కరధరులై. 24

చ. కలనినదంబుచేత విహగంబుల నుష్ణతరాతపంబుచే
జలరుహమిత్రమున్ వలపు చల్లెదుక్రొవ్విరివానచే ఘనం
బులు గరుడాంకుఁడున్ స్వకులపూజ్యుఁ డుపేంద్రుఁడు గాన విక్రమో
జ్జ్వలునిఁ బ్రభానిధిన్ భువనవల్లభు రాము భజించెఁ ద్రోవలోన్. 25

క. గాధేయోక్తపురాతన, గాథానిరవద్యపద్యగద్యగ్రహణా
సాధారణానివారణ, మేధానిధు లగుచుఁ జనిరి మిత్రకులేంద్రుల్. 20

క. శీతలతాన్వితలతా, జాతలతాంతాతిసురభిజంబీరజపా
చూతలవలీలవంగవ, నీతలముల సేద దేర్చి నృపసూనులకున్. 27

ఉ. గాసిలనీక రాసుతులఁ గౌశికుఁ డాఁకలి నీరుపట్టు నా
యాసము లేనిమంత్రము రణాభయవృత్తియమోఘబాణబా
ణాసనసాధనంబులు సురాసురదుర్జయశౌర్యమున్ జయ
శ్రీసహితోదయంబుఁ గృపచేసి కృతార్థులఁ జేసె నెంతయున్. 28

క. అంతటఁ గారుణ్యరస, స్వాంతుఁడు గాధేయుఁ డఖిలజటిజలరుహభా
స్వంతుం డపు డటు చని యొక, కాంతారము చేరి వారిఁ గని యిట్లనియెన్. 29

తాటకాసంహారము.

ఉత్సాహ. హాటకాచలేంద్ర! ధీరతాభిరామ! రామ! యి
ప్పోటఁ గాండకాండ మధ్యశూన్య మివ్వనిన్ నిరా
ఘాటకాలకాయకాంతికల్పితాంధకారయై
తాటకానిశాటకాంత దర్ప మొప్పఁ ద్రిమ్మరున్. 30

క. కనిమసఁగుము వెస నీర,క్కసి నిపు డిటఁ బ్రథమభిక్ష గావించెద నీ
యసమశితవిశిఖయోగికి, నసురాంతక! రఘుకుమార! యన నుత్సుకుఁడై. 31

క. మానవుల మెసవుజాడలు, మానవుమునిపుంగవాశ్రమస్థలములనుం
దానవు నిర్భయవృత్తిన్, దానవురాలవు వధింపఁ దగు నిన్ననుచున్. 32

తే. అపుడు విల్లెక్కు వెట్టి వాలారుఁదూపు, నారిఁ గూర్చి నిశాచరనారిఁ గూర్చి
కాఁడ నేసెఁ దదీయవక్షస్స్థలంబు, రాఘవుఁ డమోఘతరశరలాఘవుండు. 33

తే. అసురజయలక్ష్మి రాఁ ద్రోవ యనువుపడఁగఁ, దాటకాభీలవక్షఃకవాటదళన
మాచరించినకుంచికయై వెలింగె, రామబాణంబు దోషనిర్వాపణంబు. 34

తే. అసురశోణిత మపవిత్ర మంటఁ జెల్ల,దనుచు నోకో! తాటకాహృదయంబు గ్రుచ్చి
యవ్వలికిఁ బాఱె రఘువీరు నాశుగంబు, ధర్మపరిచితి కది ఫలోదయము గాదె?. 35

క. ఖలుఁ డైనరావణాసురు, నలఘుతరాన్వయతటాక మలుగులపాలై
పలువగలఁ బొగిలె నని, వ్వల రక్కసి హృదయరక్తవాహిని వెడలెన్. 36

చ. ఉరువడిఁ జాపముక్తమయి యొక్కఁశరం బెద నాట దిర్దిరన్
దిరిగెడుతాటకాంగనయుదీర్ణతరారుణఘూర్ణితాక్షితా
మరసమరీచిపంక్తు లసమానజయేందిర నొందు రాఘవే
శ్వరునకు నాచరించిననివాళియుఁబోలెఁ దలిర్చె నయ్యెడన్. 37

శా. ఆనక్తంచరి నొక్కకోలఁ బడనేయన్ గాంచి యక్కౌశికుం
డానందాతిశయంబునన్ రఘుకుమారా! రమ్ము! నీయంతవి
ల్కానిం గానము దైత్యకాంత యొకలక్ష్యంబే భవద్బాణసం
ధానప్రౌఢికి? నంచు నాశ్రమముచెంతం జేర్చి కీర్తింపుచున్. 38

క. తనయాశ్రమంబునకు నా,తనయాగచికీర్ష రాచతపసి మహోదా
త్తనయాలంకారుల నృప, తనయాగ్రణులం బటుప్రతాపులఁ దెచ్చెన్. 39

తే. ద్యుమణి కులమణి యగురఘూత్తముని మఘువ, మణివిడంబితనుప్రభామంజిమంబు
చూచి పరవశు లైరి యాచ్చోటిమునులు, క్రతుతపోవ్రతిజపవిధుల్ గట్టిపెట్టి. 40

వ. అంత గాధేయుండు దాశరథిం గనుఁగొని యిట్లనియె. 41

ఉ. రా చిరపుణ్యధామ! రఘురామ! వహింతు నె యజ్ఞదీక్ష? మా
నాచరణంబె కాని యిఁక నర్మము కాదు వచింప నేగతిన్
గాచెదవో కదా మఖ మఖండపరాక్రమధూర్వహోగ్రమా
రీచసుబాహుమాయలు తరించి! భవద్భుజశక్తి చూచెదన్. 42

క. వినుమప్రమత్తమతివై, పనివడి యధ్వరసమాప్తిపర్యంతంబున్
గనుగలిగి ధైర్యసంపద, నొనరం గాపాడుమీ యహోరాత్రంబుల్. 43

మ. అని యట దీక్ష పూని ముని యధ్వరకర్మ ముపక్రమించె న
ద్దినకరవంశచంద్రులు నధిజ్యశరాసను లౌచు సింహని
స్వనముఖయుద్ధసన్నహనసంభ్రమమోహనమూర్తు లై తపో
ధనజనరంజనస్థితులు దాల్చిరి నిల్చిరి యజ్ఞరక్షకున్. 44

ఉ. లోకశరణ్యుఁ డౌరఘుకులుం డఁట కాఁ పఖిలాస్త్రశస్త్రవి
ద్యాకుశలత్వదాయి కుశికాత్మభవుం డఁట రాచపొల్లు తే

దేకద యిట్టివానికి నుదీర్ణ మధాంధమరుద్విపక్షశి
క్షాకరణంబు శిష్టమునిసంఘముఖోద్ధరణంబుఁ జోద్యమే ?. 45

వ. అని మునులు పలుకుసమయంబున. 46

సుబాహుమారీచనిరాసము.

మ. చతురశ్రవ్యసమగ్రసామనిగమస్వాహాకృతుల్ మ్రోయ ను
న్నతహోమాగ్నిసముద్భవంబు లగుమంటల్ మింట నంటంగ నా
యతమై జన్నము సాఁగు బా గెఱిఁగి మాద్యద్దైత్యసైన్యంబు శో
ణితధారల్ గురిసెన్ మఖాలయమునన్ విన్వీథిఁ బెట్టార్చుచున్. 47

చ. అలదనుజేంద్రసైనికకృతాధ్వరవిఘ్ననిదానదుష్టచే
ష్టలు గని యారఘూద్వహుఁ డొడంబడఁ డయ్యెఁ దదీయశిక్ష య
బ్బలముల నేలునేలికలఁ బైకొననే తివురున్ మదావళం
బులఁ గబళించుఁగాక హరిపోతము గోరునె లేడిపిల్లలన్ ?. 48

క. మారీచసుబాహుమరు, ద్వైరిధనుర్ముక్తవిశిఖతతముల్ ముంచన్
వారించెన్ రఘువీరో, దారాశుగఖరకరాంశుధారలు వానిన్. 49

క. ఒకతూఁపున రఘువీరుఁడు, మకరాకరమధ్యసీమ మారీచసురాం
తకుఁ బడఁ గెడపి సుబాహున్, బ్రకటశిలీముఖముఖాగ్నిభస్మము చేసెన్. 50

చ. అమలచరిత్రుఁ డారఘుకులాగ్రణి యిట్లు మహోగ్రదైత్యయు
గ్మముఁ బొలియించినన్ మఖసమాప్తిఁ గృతార్థమనస్కుఁ డై యతి
ప్రమదరసైకమగ్నమతిఁ బాణితలంబున నక్కుమారుమై
నిమిరి శిరంబు మూర్కొని మునిప్రభుఁ డక్కునఁ జేర్చి యిట్లనున్. 51

క. క్రతువు సమాప్తం బయ్యెను, బ్రతిభటరాక్షసబలంబుఁ బరమార్చితి విం
కితరులు నీసరియే? నీ, కతనన్ సుఖవసతి మాకుఁ గలిగెఁ గుమారా !. 52

క. అనుసమయంబున జనకా, వనికాంతుఁడు క్రతు వొనర్చువాఁడై పిలువన్
బనిచినఁ గాని మ్మనుచున్, మునిచంద్రుఁడు గదలె మదిఁ బ్రమోదం బొదవన్. 53

అహల్యాశాపవిమోచనము.

క. జనపాలసుతులఁ దోడ్కొని, జనపదరంజనపదప్రచారుం డై పా
వనవనభూములు గనుఁగొని, చని యక్షపదాశ్రమంబుచక్కి న్నిలిచెన్. 54

తే. రఘుకులేంద్రప్రసూతి యానఘవిభూతి, రాక్షసారాతిచరణనీరజము రజము
రాతి రుచిరాతిరూపవిభ్రమగుణోత్క, రాతిరోహితవిఖ్యాతి నాతిఁ జేసె. 55

క. రాచందము గలరాముఁడు, రాచందము మాన్పెఁ దపసిరాచానను నా
రా ! చతురాస్యోపాస్య, శ్రీచతురపదాంబుజాణురేణువ్యాప్తిన్. 56

తే. శిలఁ జిగురుఁబోఁడియై యుల్లసిల నొనర్చి, యొత్తిపోయినగౌతమునిల్లు నిలిపె
నడుగుఁగెందమ్మికమ్మపుప్పొడిన యింక, నేమని నుతింపవచ్చు శ్రీరామమహిమ ?. 57

మిథిలాప్రవేశము.

ఉ. ఆనళినాప్తవంశమణి యచ్చట గౌతమసంయమీంద్రస
న్మానము గాంచి యమ్మునిజనప్రభు వీడ్కొని పోయి గాధిపు
త్రానుగుఁడై నదీనదనగాదులు దాఁటి జయేందిరావళా
లానముఁ జేరవచ్చె మిథిలానగరంబుఁ గరంబు వేడుకన్. 58

వ. వచ్చి నికటప్రదేశంబునఁ గొంత ప్రొద్దు నిలిచి కౌశికమునీంద్రుం డమ్మిథిల కధినాయకుం డగుజనకభూమండలేశ్వరునివంశాభిజాత్యసత్యసౌజన్యశమదమాదిగుణకలాపంబు రామచంద్రునకుం బ్రసంగవశంబున నెఱిఁగింపుచు మఱియు ని ట్లనియె. 59

క. జనకుఁడు శశిమౌళిశరా, సన మెక్కిడినట్టిసత్త్వసంపన్నునకున్
దనుజాత సీత నిచ్చెద, ననియెన్ గొనియాడఁ బరమె యాలలితాంగిన్. 60

క. కావున నీయందలిశౌ, ర్యావిర్భావంబు మెఱయ నఖిలము పొగడన్
శైవశరాసన మెక్కిడి, యావెలఁదిన్ బెండ్లియాడుమా రఘురామా! 61

క. ఓరామ నీకె తగుఁ దగు, నారామ సమస్తయోషిదభిరామవిలా
సారామసీమ యభినవ, తారుణ్యోద్దామ నీవె తగు దాయమకున్. 62

తే. గుణము గలిగినచో రూపు కొదవ యొందు, గుణము రూపులు గలిగినఁ గులము కొదవ
కులము గుణమును రూపును గలుగుధన్య, జనకకన్యయ సుమ్ము రాజన్యమాన్య!. 63

సీ. కళవెచ్చఁబోనినిర్మలచంద్రబింబంబు, పరభృతం బంటనిసరసకిసల
మినకరవ్యాప్తి వాడనికమ్మపూఁదీవ, మరుఁ డేర్చి దాఁచినమార్గణంబు
లంటి చూడనిమించుటద్దంపుఁబలకలు, కొదమరాయంచ మూర్కొననితూండ్లు
వలరాచయాఁకఁ బాటిలుమావిక్రొంబండ్లు, కాసంగరానిశృంగారసరసి
తే. యనఁ బుడమి ముద్దరాలి నెయ్యంపుఁజాలి, ముద్దునెమ్మోము మించుకెమ్మోవి మేను
కలికిచూపులుఁ దళుకుఁజెక్కులు భుజంబు, లుదుటుఁజనుగవయును నాభియును దనర్చు.

క. ఎలదీవబోఁడి జానకి, కలభాషిణి యలరురూపు కలిమిం గడు రం
జిలు శరధివెడలి వెలిఁగెడు, వలచక్కరవింటివానియమ్మో! యనఁగన్. 65

ఉ. తుమ్మెదకంటు పూవొగడతోఁ దులదూఁగులతాంగిముక్కు నె
త్తమ్మికి జాతిదాయ వనితాజనతామణిమోము కంతుక్రొ
త్తమ్ములతమ్ము లిందు కళికాలికవాలికచూపుఁగోపు ల
క్కొమ్మకు సాటిమావిసెలగొమ్మకు సాటియె జోటు లెయ్యెడన్?. 66

క. కమలంబు మోము కన్నులు, కమలంబులు కేలుఁగవయుఁ గమలము లడుగుల్
కమలంబులు నిలువెల్లను, గవలాకృతి మించెఁ బుడమికన్నియ బళిరే!. 67

ఉ. ఆకరియానవేనలి యనంతవిలాసము మాధవోదయం
బాకమలాయతాక్షి మధురాధరసీమ హరిప్రకార మా

కోకిలవాణిమధ్యమునఁ గూడిన డింతియు కాదు తాను రా
మాకృతి దాల్చె నీచెలువ మంతయు నాయమయందుఁ జొప్పడున్. 68

తే. చొక్కపుఁబసిండినక్కులఁ జెక్కుఁ జెక్కు
లక్కలికికొప్పు నీలాంబుముక్కు ముక్కు
కనకగంధఫలీసారకంబు కంబు
కలితరేఖావిలాసమంగళము గళము. 69

తే. కొఱలె మంజులలాటాంగకుంతలాది, సౌష్ఠవంబున భూతనూజాత సీత
యఖిలదేశప్రసిద్ధభాగ్యంబుకలిమి, తల్లిఁ బోలిన దదియుపో ధన్యకన్య. 70

క. సాముద్రికశుభలక్షణ, సామగ్రిన్ జనకతనయ సాక్షాద్రమయో
నా మించె మత్స్యకూర్మ, శ్రీమంజిమ యంగముల ధరించుటకతనన్. 71

తే. అరయ భూజాకృతిఁ దలిర్చునక్కుమారి, కొమ్మమాత్రంబు గాదు కాకుత్స్థతిలక!
మోవియును నిత్యపల్లవశ్రీ నహించె, నద్భుతంబె మధూదయం బందుఁ గలదు. 72

తే. పంటపూఁబోడి గాఁపుఁబట్టికొను, మాయ యామానవతిసూక్తి మధుర యవ్వె
లందికటిసీమ కాంచీస్థలంబు గాన, సార్థ మయ్యెను బురసంజ్ఞ యంగలతకు. 73

క. కలితనవశ్రీరూఢిన్, బొలుపొందుట శ్రుతులు చాటు భూపుత్త్రికతోఁ
గలకంఠకంఠి యొక్కతె, గలుగునె సరిసేయ వినుము కమలాప్తకులా!. 74

క. అలికంబు మించుఁ గ్రొన్నెల, నలికంబు శ్రీల నేలు నలకగళంబుల్
వలనమ్ములమరునడిదపు, వలనమ్ముల గెలుచు మానవతివీక్షణముల్. 75

ఆ. అతివరోమరాజిలత యారుమాత్రంబె, యరయ లక్ష సేయు నది యటుండెఁ
జానకానుదీఁగ కేనెందు సరిగాన, విష్ణుపదమె సాక్షి విను కుమార!. 76

వ. అని మునీంద్రుఁ డిట్లభీష్టాలాపంబుల రఘునందనున కమందమందాక్షసహితానంద
కందళంబు డెందంబునం బాదుకొలుపుచు నచటనుండి కదలి పురప్రవేశంబు సేయు
నెడ. 77

జనకాతిథ్యము.

క. వారిశుభాగమనము పరి, చారులవలన విని యలరి జనకుఁడు మునిచూ
డారత్నమ్ము నెదుర్కొని, యారఘునందనులతోఁ బ్రియంబునఁ దెచ్చెన్. 78

వ. ఇట్లమ్మునివరుం దోడ్కొని వచ్చి సవనంబు సాంగంబుగా నొనర్చి మంగళస్నాతుం
డై వచ్చి నతి యొనర్చి యతికృపావిధేయ! గాధేయ! భవదాగమన కారణంబున మదీయ
మఖంబు నిర్విఘ్నంబై సమాప్తం బయ్యెఁ గృతకృత్యుండ నైతి నని రఘుకుమార
మనోహరాకారప్రకారంబులు గనుంగొని యిట్లనియె. 79

ఉ. ఈసుకుమారు లీయనఘు లీజగదేకమనోహరప్రభా
భాసురమూర్తు లీధరణిపాలకబాలకు లెవ్వ! రిక్షుబా

ణాపసుఁ గన్నతండ్రి చెలువంతయు వీరిక యొప్పఁ దాపసా
గ్రేసర! పేరు పెంపు నెఱిఁగింపుము సొంపు జనింప నావుడున్. 80

ఉ. ఈక్షితిపాలుఁ డాదశరథేంద్రకుమారుఁ డితండు తాటకా
వక్షము నొక్కకోలనె గవాక్షము సేసి నిశాచరాగ్రణీ
శిక్షయు యజ్ఞరక్షయును జేసి శిలన్ గలకంఠిఁ జేసి దో
షక్షయకృత్పదాంబుజరజంబున వచ్చె మిముం గనుంగొనన్. 81

చ. ఇతఁడు ధనుష్కళావిదుఁ డహీనకృపానిధి రాముఁ డీతఁ డ
ప్రతిహతదీప్తి లక్ష్మణుఁడు పావను లీనృపనందనుల్ హరి
ప్రతినిధు లన్య లెక్కుడఁగ రానిపురాంతకువిల్లు గాంచి స
న్మతుఁ గ్రతుకర్మఠున్ నినుఁ గనుంగొను వేడుక వచ్చి రియ్యెడన్. 82

వ. అని పలికియున్నసమయంబునఁ గౌశికుం గనుంగొని. 83

క. హరువిల్లు చూమతమి ని, ర్భరహర్షం బొదవ దాశరథి ధర్మస్య
త్వరితా గతి యన్నాఁ డవ, సరమిది యన నవ్వి మౌని జనకున కనియెన్. 84

క. కనుఁగొనిరి విన్న ధన్యున్, గనుపండువ యొదవఁ గా నిఁకను వీవిలు గ
న్గొనఁ దివిరెదు నీరఘువరుఁ, డనఘా! తెప్పింపు మనుడు నమ్ముని కనియెన్. 85

శా. జీవంజీవనువ్యాత్కశాధరుఁడు లక్ష్మీభర్తయుం దక్కన
య్యా! వాచంయమవర్య! యిష్మోలకప్రాయంపున్నరుల్ నేర్తురే
యావి ల్లెక్కిడ! నావుడున్ నగి యతం డైనం గనం గాక నేఁ
డీవీరాగ్రణి యొక్కఁ డన్న నెద రాజేంద్రుండు హర్షంబునన్. 86

తే. సకలనృపబాహుదర్పామిషంబు మెసవి, యన్నమైఁ జొక్కి నిద్రించునహియపోలె
నున్నహరువిల్లుపెక్కండ్రుయోధజనులఁ, బంపి తెప్పించె జనకభూపాలుఁడపుడు.

హరధనుర్భంగము.

ఉ. చూచి రఘూద్వహుండు నెఱజోదులు వేలకొలంది యెత్తలే
రేచి బలాఢ్యు లయ్యు నిపు డీనసివి ల్లొక పెద్దకొండగాఁ
జూచెద రెల్లవారు వది శూలికిఁ గా కిట వాను లక్ష్యమే?
రాచతెవంపుఁ బెంపు నగరా యిఁక నెక్కిడలేక తక్కినన్?. 88

వ. అని తలంచి నిజభుజాపటుత్వసంపర్శనాసన్నసకలదిగ్దేశరాజసందోహంబు గనుంగొన
నప్పుడు. 89

చ. చివచివ డాసి విల్లు రఘుశేఖరుఁ డంతఁ గదల్చి పాఁతుగా
భువి నిడి చూడలేనినృపపుత్త్రులచర్మము లెత్తుబాగునన్

గవిసిన యయూడ్చి పాంసువు నణంచె రజోగుణదూరుఁ డౌటఁగన్
జవబలయుక్తి నెక్కుడియె సత్త్వమె చూపుచు శార్ఙ్గి గావునన్. 90

క. ఆనృపసూనుఁడు సుగుణాం, భోనిధి గుణఘటన మెఱయ మొరయించెఁ బటు
జ్యానాదము సానంద, జ్యానాదం బయ్యె దశదిశాక్రాంతంబై. 91

క. ఆరమణీయధనుష్టం, కారము సీతాకుమారికాకల్యాణ
ప్రారంభవాద్యనిరవ, ద్యారవమై యొసఁగె సకలహర్షప్రదమై. 92

క. ఆవీరుఁడు తెగ నిండం, గావడి విల్లిగిచి లస్తకము దృఢముష్టిన్
లావొప్పఁ బట్టి గొబ్బునఁ, జే వదలిన భగ్నమయ్యె శింజిని తోడన్. 93

క. బ్రహ్మకు బ్రహ్మాయునుఁ బర, బ్రహ్మముఁ దానైన దాశరథి విలువిఱువన్
బ్రహ్మాండచయము నాద, బ్రహ్మమయం బయ్యె మునివరప్రియకరమై. 94

క. కురిసె విరిసోనవానలు, దొరసెసుధాంధోవధూమధురగానంబుల్
నెరసె దివిఁ దూర్యరవములు, విరిసెన్ మునిమానసారవిందము లంతన్. 95

చ. జనకుఁడు గాధిసూతిఁ గని శంభుశరాసన మెక్కువెట్ట నే
ర్చునె నరమాత్రుఁ డీతఁ? డనుచున్ బరికించితిఁ గాఁడు కేవలుం
డినకులపావనుం డితని కిచ్చెద సీతను గూర్మి నిత్తునీ
తనియనుజత్రయంబునకుఁ దక్కినకూఁతుల నన్ భవత్కృపన్. 96

క. అన్వేషించితి నిట్టిగు, ణాన్వితు రాకొమరుఁ గాన నగుఁ దగుఁ గాకీ
ధన్వికిఁ దన్వికి నుభయకు, లాన్వయముల్ మెఱయఁ బరిణయం బొనరింతున్. 97

క. పిలిపింపు మితనితలిదం, డ్రులఁ దమ్ముల నన మునీశ్వరుఁడు నట్లన వా
రల రాఁబనిచెన్ బురిజన, మలరఁగ నట లగ్ననిశ్చయము గావించెన్. 98

వ. అంత జనకభూకాంతుండు నింతాతసంతోషమయహృదయుం డగుచు మిథిలానగరగోపురప్రాసాదవివిధరాజమార్గంబులగణితమణిమయస్ఫారతోరణస్తంభసారసౌరభోల్లసదసమకుసుమమాలికావిచిత్రచిత్రపటవితానవిమలముక్తాఫలరంగవల్లీవితానానూనభాసమానరత్నదీపధూపవాసనాసమస్తవస్తువిస్తీర్ణవిపణివీథిశృంగారరచనావిశేషంబుల నలంకరింప నియమించె నచ్చట దశరథుండును దత్కల్యాణవార్తాకర్ణనంబునఁ బ్రహర్షరసమగ్నమానసుండై భరతశత్రుఘ్నసుకుమారనూరినుకవివందిమాగధసుహృద్బంధుసామంతహితపురోహితామాత్యభృత్యమాతంగతురంగశతాంగభటరథినీపరివృతుం డగుచు భూరిభేరీశంఖనిస్సాణకాహళఢక్కాహుడుక్కారవంబులు బెరయఁ గులపాలికాత్రయీసమన్వితుండయి త్రయీతనుండునుంబోలెఁ దేజరిల్లుచు నేతేర యథోచితంబుగా నెదురుకొని జనకుండు నిజనగరంబునకుం దోడ్కొని చనియె నయ్యెడఁ గౌశికుండు రామలక్ష్మణుల దశరథునిపాలికిం దెచ్చి యిచ్చినఁ గ్రక్కున నక్కునం జేర్చి శిరంబులు

కరంబు మూర్కొని యమ్మునీంద్రు బహువిధంబులఁ బూజించి యిట్లనియె. 99

ఉ. ఆయతపుణ్య! నీకృప మదాత్మజు లీరఘురామలక్ష్మణుల్
ధీయుతులై శరాసనవిధిజ్ఞు లమోఘశర ప్రయోగది
వ్యాయుధతత్త్వకోవిదులు నానావకర్మఠదైత్యనిర్జయో
పాయులు నై వహించిరి శుభంబుఁ గృతార్థుఁడ నైతి నావుడున్. 100

ఉ. ఘోరనఁ జేతి కిచ్చితివి పుత్త్రిలజన్మము గాచి దైత్యసం
హారము చేసి సంయమినరాంగనశాపము మాన్చి పుష్పధ
న్వారిశరాసనం బొకతృణాకృతిఁ ద్రుంచి జయంబుమైనినున్
జేరిరి నేఁడు నాప్రతిన చెల్లఁగఁ దెచ్చితిఁ గంటె భూవరా?. 101

వ. అని పలుకుసమయంబున. 102

మ. జనకక్ష్మాపతి వచ్చి నీకతన విశ్వామిత్రమౌనీంద్ర యీ
యినవంశాగ్రణి యైనభూవిభునితో నీసత్యసౌభాగ్యవ
ర్ధనుతో నియ్యెడ వియ్యమందఁ గలిగెన్ ధన్యుండ నైతిన్ వివా
హనిమిత్తోచితకృత్యముల్ సలుపరాదా యింక జాగేటికిన్?. 103

క. అని పలుకుజనకుపలుకుల, కును దశరథవిభుఁడు కౌశికుఁడు డెందమునం
దనురాగ మొందఁ బూనిరి, గొనకొని రఘురాముఁ బెండ్లికొడుకున్ జేయన్. 104

యువతులు శ్రీరాముఁ బెండ్లికొడుకుం జేయుట.

వ. ఆయ్యెడ వసిష్ఠాదిమును లనుగ్రహించి యాశీర్వదింపం బుణ్యాంగనాజనమధురగానం
బులు బహువిధానవద్యహృద్యవాద్యఘోషంబును విలోకనోత్సవాగతసకలదేవతాజయ
జయశబ్దనృత్తగీతవాద్యకోలాహలంబును రోచిష్ణుహరంబునం బొడల వివాహవేదికా
మధ్యరత్నపీఠిం గూర్చుండ నియమించి దశస్యందనుండు రఘునందనునిముఖారవింద
మందహాసోల్లాసంబు గనుంగొని యుత్సాంగుసమయంబున. 105

మ. శిర సంటెన్ గలకంఠి యోర్తు కరరాజీవాంతరస్యందితై
లరసాస్వాదివినీలకేశసుదరోలంబంబు లుడ్డీనవై
ఖరులన్ గాంచనకాచకంకణఝుణత్కారారవచ్ఛద్మఝం
కరణంబుల్ సలుపన్ రఘూత్తమునకున్ గళ్యాణసంధాయికిన్. 106

సీ. కలికి యొక్కతె వెట్టె గందంపుటటకలి, జలకం బమర్చెఁ గోమలి యొకర్తు
తడియొత్తె నొక్కలతాతన్వి గొబ్బున, ధౌతవస్త్రం బిచ్చె నాతి యొకతె
గద్దియ యిడె నొక్కముద్దియ గూర్చుండ, శిరసార్చె నొక్కయోషిల్లలామ
వనిత యొక్కతె ధూపవాసన యొనగూర్చె, నొకకొమ్మ విరిదండ సికనుఁ జుట్టె

తే. మకరకుండలమాణిక్యమండనంబు, లొఱపు వాటిల్లఁ గీలించె నొక్కయువిద
రత్ననీరాజనం బొక్కరమణి యిచ్చె, సకలసేవ్యున కారఘుస్వామి కపుడు. 107

తే. ఆలమరుం డూర్ధ్వలోకంబు గెలువఁ దలఁచి, తార్చె శింజిని నర్ధచంద్రం బనంగ
నాభినామంబు గంభీరనాభి యొకతె, దీర్చెఁ గనుబొమ్మనడుమ నాథీగమణికి. 108

తే. భువనపావని యగుగంగ పుట్టినిల్లు, తపసియిల్లాలి ప్రాణదాతయును నైన
యారఘూత్తమునమలతరాంఘ్రి నొకప, డంతిబిరుదంపుగండపెండార మిడియె. 109

క. నక్షత్రకంఠమాలిక, చక్షుఃపర్వముగ రామచంద్రునకుం బ్ర
త్యక్షామృతకరునకుఁ బ, ద్మాక్షీమణి యొకతె యిడియె ననుగుణలీలన్. 110

ఉ. చందనగంధి యొర్తు రఘుచంద్రునకున్ నెఱపూఁతలాగునన్
గంద మలంది బాసికము గట్టి మణీమకుటం బమర్చి చ
క్కందన మొప్ప నెన్నుదుటఁ గస్తురిబొట్టిడి చూచువారి క
య్యిందుకళాకిరీటుఁ డితఁడే యనుటల్ దలపించె నయ్యెడన్. 111

వ. ఇట్లఖిలమణిభూషణవిశేషాంబరాలంకృతజగన్మోహనాకారుండై నరఘువీరుండు కౌశికవసిష్ఠవిద్వన్మునీంద్రపుణ్యాంగనాకృతాశీర్వాదలాజాక్షతదూర్వాంకురప్రసూనాంగీకారుండై సమావర్తనహోమాదిశుభనిమిత్తక్రియాకలాపంబులు నిర్వర్తించి తదనంతరంబున. 112

శా. గారా మొప్ప విభుండు సభ్యజనులం గర్పూరతాంబూలక
స్తూరీకుంకుమగంధసారముల సంతోషంబు నొందించి శృం
గారాధీశ్వరు నీశ్వరప్రముఖలేఖస్తుత్యచారిత్రు సా
కారశ్రీధరు రాముఁ బెండ్లికొడుకున్ గావించి యున్నంతటన్. 113

తే. దగ్గఱె ముహూర్తవేళ యోదశరథేంద్ర, యేల యాలస్య? మని మౌను లెచ్చరింప
మహితమణిహేమవస్తుసామగ్రి మెఱయఁ, గ్రంతనడిపించి తామును గదలి రపుడు.

తే. అసమసౌభాగ్యభోగభాగ్యముల మెఱసి, పసిఁడిపక్కెరతేజిసాంబ్రాణి నెక్కి
కదలునపుడు వివాహలక్షణము లెన్ని, యన్నియును రామచంద్రునియందె యలరె.

వ. కదలి యచ్ఛపద్మరాగరత్నదీపమాలికాజ్వాలికానిర్ధూతతిమిరనర్గంబగు రాజమార్గంబతిక్రమించి వందివైతాళికాపారగద్యపద్యగీతికాచాతుర్యంబును విలోకనాసక్తమత్తకాశినీజనకలకలంబును వినుచు నతివిచిత్రవర్తనప్రకారంబులఁ గనుచు వృద్ధవాచావశంవదుండును లజ్జావనతవదనుండును నై యాజనకరాజసదనంబుఁ బ్రవేశించి కక్ష్యాంతరంబులు గడచి కన్యావలోకనానురాగంబు తమకంబుఁ గయికొల్పఁ గల్యాణాగారంబు చేర నరిగె నంతట. 116

వధూవరుల కల్యాణమంటప ప్రవేశము.

శా. బంగారంపుఁబడంతితోడ సవతై భాసిల్లుపద్మాక్షియో!
యంగశ్రీధరచంచలాలతియొ! యుద్యజ్జీవరత్నంబొ! త
న్వంగీరూపముఁదాల్చుక్రొన్నెలయొ! నా నాజానకిన్ బెండ్లికూఁ
తుం గావించి వివాహవేదికపై కింతుల్ దెచ్చి రుత్కంఠతోన్. 117

వ. అప్పుడు రాజకుమారమణి మణిమయాసనంబున సమాసీనుండై వసిష్ఠాదిబుధజనోపదిష్ట మార్గంబున జనకరాజన్యమూర్ధన్యుండు యథావిధిం దనకు నొసంగుమధుపర్కశోభనో పచారంబు లంగీకరించి సమగ్రహర్షంబునఁ గన్యాదానోదకధారాపరిగ్రహణంబు జేసి తెరవాలుంగున వెలుంగుఁబోడిన్ గదియ వచ్చె నప్పు డొండొరులం గనుంగొనుకోరిక లీరికలు గొనఁగీరవాణులు గల్యాణంబులుపాడఁ గుతూహలంబున వధూవరులు సిరులుం దళుకొత్తఁ గ్రొత్తచెలువంబునం బొలిచి రయ్యెడ. 118

ఉ. గాలవకణ్వగార్గ్యభృగుగౌతమకశ్యపశౌనకాత్రిజా
బాలివసిష్ఠగాధిసుతపర్వతనారదముఖ్యమునీశుం
డాలము లవ్వధూవరులదగ్గఱఁ జేరి ముహూర్త మియ్య ను
ద్వేలతరానురాగము మదిన్ బెరయన్ దెరయెత్తి రంతటన్. 119

సీతాకల్యాణము.

తే. ముత్తియంబులు దోయిళ్ళ ముంచిముంచి, కాంచువారల హర్షాబ్ధి ముంచిముంచి
మించి తనచేయిమీఁదు గావించి మించి, విభుఁడు తలఁబ్రాలు వోసె నవ్వెలఁదిమీఁద.

క. వరుఁ డిడుముత్తెపుఁదలఁబ్రా, ల్వెరసినయన్నడుమఁ బొలిచి నిలిచెన్ సీతా
తరుణి తెర గడచి రత్నా, కరమునఁ గనుపట్టు కలిమికన్నియపోలెన్. 121

చ. సరసిజగంధు లెచ్చరిక సల్పఁ గరంబుల దోయిలించి దా
శరథిశిరఃకిరీటమున జానకి ముత్తెపుసేసఁ జల్లె ని
ర్భరమతి గంగ మేరుశిఖరంబున శుభ్రతరంగశీకరో
త్కరములు నించుచందమునఁ గంకణనాదవినోద మొప్పఁగన్. 122

ఉ. హాటకగర్భదైవతమహర్షులు దీవన లియ్యఁగా నిరా
ఘాటమరుద్వధూమధురగానము నింగిఁ జెలంగ జానకీ
పాటలగంధికంధర శుభప్రదవేళ ఘటించె నాజగ
న్నాటకసూత్రధారి రఘునాథుఁడు మంగళసూత్ర మయ్యెడన్. 123

క. కనదమృతమయము బుధరం, జనమును నై మించురామచంద్రకరస్ప
ర్శన మొదవ వింతసిరిఁ నై, కొని యలరెన్ జానకీచకోరాక్షి దగన్. 124

వ. తదనంతరంబున బంధుగురుపురస్సరంబుగాఁ గల్యాణవేదికడకు వచ్చి యేకపీఠాసీనులై

యావద్వధూవరులు గలసి కూర్చుండ విధ్యుక్తాచారంబున శుభహోమకృత్యంబులు నిర్వర్తింపుచునప్పుడు. 125

చ. ఇరువురసిగ్గు లగ్గలపుచేపఁ గచాకచిఁ బైకొనన్ ముఖాం
బురుహయుగంబు వాంచి తలఁపుల్ మది నవ్వులుబూరఁ జూపు లొం
డొరులపదంబులం దొరయ నొండు నెపంబున మోము లెత్తి ప
ల్కులు మఱు వెట్టిమూఁడ నెడమం గుడి నేయఁ దొడంగెఁ గంతుఁడున్. 126

చ. చెలఁగి వివాహవైభవము చేకొని రాముఁడు సీతయున్ శిఖిన్
వలగొని వచ్చి సప్తమునివందనమున్ గురువృద్ధబంధుమం
డలయుగపత్ప్రణామము నొనర్చి పరస్పరలజ్జలాత్మ రం
జిలఁ దగువారితోడుత భుజించిరి బువ్వమునన్ వధూవరుల్. 127

వ. తత్ప్రకారంబున. 128

భరతలక్ష్మణశత్రుఘ్నకల్యాణము.

క. అనఘమతి ధారవోసెన్, జనకుఁడు సౌమిత్రిభరతశత్రుఘ్నులకున్
వనితారత్నము నూర్మిళ, వినయవతిం బుణ్య మాళవిని శ్రుతకీర్తిన్. 129

వ. ఇట్లు రఘుకుమారచతుష్టయంబునకు వివాహంబుఁ జేసి జనకుండు తదనంతరంబునం బరిణయోత్సవాభీష్టదానంబుల నిఖిలబుధవితానంబులకు సంతుష్టిఁ గావించి యుత్తుంగమదమదావళతురంగరథసహస్రముక్తాచ్ఛత్రరత్నశిబికానేకదాసదాసీజనసమస్తవస్తుప్రాజ్యధరణీరాజ్యంబును వివిధవర్ణస్వర్ణమణిమయాభరణంబులు నరణం బొసంగినం దదాదేశంబునం జననీజనకబంధుమిత్రకళత్రసహితంబుగా రాఘవేశ్వరులు మగిడి చనం దత్కలకలం బాలకించి. 130

పరశురామవిజయము.

క. ఆవేళ భార్గవుఁడు ప్రళ, యావసరార్కప్రతాపుఁడై యతికుటిల
భ్రూవికటనిటలతటుఁడై, త్రోవకు నడ్డంబుగా నెదుర్కొని పలికెన్. 131

ఉ. ఎవ్వఁడ వీవు నాయెదుట నిట్లు శరాసనబాణపాణివై
క్రొవ్వి భయంబు లేక యెటకుం జనువాఁడ? వనేకభూపతుల్
ద్రెవ్విరి మత్కుఠారనిహతిన్ భృగురాముని నన్నెఱుంగవే?
చివ్వకుఁ గాలుఁ ద్రువ్వెదు నజేయధనుర్ధరసార్వభౌమునిన్. 132

క. నావుడు సద్విప్రుఁడవు వ, యోవృద్ధుఁడ వింతె కాదు యోగివి నీతో
రావంగడం పురాముఁడ, నేవిధి రణ మాచరింతు? నెఱిఁగింపఁగదే. 133

వ. అనిన విని. 134

శా. ఏనా రాముఁడ నీవు రాముఁడవె? యోరీ! రాజపుత్త్రుండ వీ
వైనన్ సాధ్వస మేమిరా? వినవె ము న్నస్మత్కుఠారోగ్రధా
రానిర్భిన్నసమస్తభూవరతనూరక్తంబులన్ శాస్త్రవి
ద్యానీతిన్ బిత్రుతర్పణం బొసఁగితిన్ ధైర్యంబవార్యంబుగన్?. 135

తే. పూని గుబ్బలి రాచవిల్కానితోడఁ, గూడి విలువిద్య గావించినాఁడ నన్ను
నక్కుమారుండు గెల్వలేఁడయ్యె దోడరి, యొక్కనుసివిల్లువిఱిచి పెల్లుబ్బనేల?. 136

క. పురహరునివిల్లు విఱుచుట, యరుదే? చిరకాలజీర్ణ మది యిప్పుడు నా
కరకలితవిష్ణుచాపము, నిరుపమభుజశక్తినిధివి నీ వెక్కిడుమా!. 137

క. పోవిడువ నేర్తునే నిను, నావి ల్లెక్కిడినఁ గాక నా విని యేలా
యీవాచాలత? కను నా,లావుధనచ్చాప మేల లక్ష్యము నాకున్?. 138

మ. అని భుగ్నభ్రుకుటీకరాళవదనుం డై చండిమావార్యశౌ
ర్యనిరూఢిన్ భృగురాముకార్ముక మనాయాసంబుగా వంచి యా
గొనయం బెక్కిడి టంకృతుల్ సలిపి తూపుం దూపు సంధించి యి
ట్లని పల్కెన్ రఘురాముఁడయ్యెడఁ దదీయాహంక్రియాధిక్క్రియన్. 139

క. తొడిగితి నేసెద నిఁక నీ, యడుగులు దెగిపడ నమోఘ మస్మద్బాణం
బెడయ న్నేరదు నావుడు, వడవడ జమదగ్నిసూతి వడకెన్ భీతిన్. 140

తే. అపుడు దశరథరాముబాహాపటుత్వ, సత్త్వసంపదఁ గాంచి యాశ్చర్య మంది
సురగరుడసిద్ధసాధ్యకింపురుషవరులు, జయజయానినాదముఖరు లై సంతసిలిరి. 141

తే. భార్గవునియందుఁ గలకళాపటిమ దక్కె, నంత వైష్ణవధర్మంబు మంతు కెక్కె
నెరయ రఘురాముచేతనె నిల్చె నప్పు, డన్యులకు నంతపని సాధ్య మగునె తలఁప!.

వ. అంత భార్గవరాముండు రఘురాము నుతియించి యి ట్లనియె. 143

క. నీ వాచతుర్భుజుండవు, గావున నెక్కిడితి విట్టికార్ముక మింకన్
నీవిజయము నాయది శ్రీ, దేవునియంశమునఁ బుట్టితిమి మన మనఘా!. 144

క. ధర యెల్లను గశ్యపునకు, నరవర! మును ధారవోసినాఁడఁ జరింతున్
బోరిఁబోరి మహేంద్రశిఖరిన్, జరణము వేయకుము సుకృతశాలివి తలఁపన్. 145

తే. కడఁగి మత్పుణ్యలోకమార్గంబు వేయు, మస్త్రియుగ్మంబు మన్నింపు మసమశౌర్య
యనిన నట్లన చేసె దయాంకురంబు, డెందమునఁ బొదుకొన రఘునందనుండు. 146

వ. అంత నప్పరశురాముం డవక్రవిక్రమాభిరాముం డగురామునకుఁ బ్రదక్షిణం బాచ
రించి వినుతించి మహేంద్రపర్వతంబునకుం జనియె నయ్యెడ దశరథుండు భార్గవు
గెల్చినప్రతిహతప్రతాపంబునకు మెచ్చి యచ్చెరువు నొంది యానందించి యక్కు

నుపలాలించి సకలసేనాసమేతుం డై యభంగమంగళవాద్యకోలాహలంబు భూనభోం
తరాళగోళంబునం బ్రబలఁ జని యయోధ్యానగరంబు సొచ్చి రాజమార్గంబునం బోవు
నెడ సౌధోపరిపురంధ్రీజనంబులం గనుంగొనె నివ్విధంబున. 147

చ. కలికి యొకర్తు రామునిజగత్త్రియమోహనదివ్యరూపముం
గళపటువిగ్రహంబు పసఁగాంచు తమిన్ కటిఁ బూని మేఖలా
వలయము గీలుకొల్ప మఱువన్ దిగజాఱినయప్వు డవ్వధూ
కులమణి కోమలాంగలతకున్ గుదురుంబలె నొప్పెఁ జొట్టునన్. 148

తే. ఒకతె ముంగరముత్తె మిానొక్కయతివ, యందుకొని కేలి కెంజాయ నరుణ మైనఁ
గాంచి దాడిమబీజశంకను గరాగ్ర, కేలికాకీరముఖమునఁ గీలుకొల్పె. 149

తే. మేడపై నెక్కి రఘురాముఁ జూడఁ దివిరి, హారలత మల్లికాదాను నుని యొకర్తు
కప్పుగొప్పున నిడ నది యప్పు డొప్పెఁ, దారకాపంక్తిగర్భితాబ్దంబుపోలె. 150

వ. ఇట్లుపౌరవధూజనంబు లపారపారవశ్యంబు నొంద నగరు ప్రవేశంబు చేసి వృద్ధగురు
బాంధవప్రేరణంబున నొక్క నాఁడు శుభలగ్నంబున యామినీసమయంబున రామచం
ద్రుండు నవచకోరలోచనాసక్తికలితానురాగరసతరంగితాంతరంగుం డై. 151

చ. పరసకశావదానవిశారదపంజరశారికాశుకో
త్కరమును రత్నదీపకళికారుచిరంబును ధూపవాసనా
పరిచితముక్ మధువ్రతతతిపగఫలదాయకపుష్పమాలికా
సురభియు నై వితానముల శోభిలుకేళిగృహాంతరంబునన్. 152

తే. అధిపుఁడు మనోజ్ఞశయ్య నున్నంతఁ సఖులు, సమయసముచితసకలభూషావిశేష
రంజితాకారఁ జేసి సంభ్రమ మెలర్ప, నత్తుకొని వచ్చి రొయ్యన నతివ నపుడు. 153

తే. సిగ్గువెనుకకుఁ దివియంగ నగ్గలంపు, రాగరజ్జువు ముందుకు సాఁగఁదివియ
నందులకుఁ దోడుతోఁ దోపులాడఁ జెలులు, నడుమఁ బిరఁబీకులయ్యెనప్పడతికపుడు.

తే. మగువ లజ్జాభరంబున మాఱుకొనుచుఁ, జెలులవాగంకుశంబుల చేతిభీతిఁ
గాంతునిభుజాంతరపుఁగట్టుకంబమునకు, మదనమదనాగమో నాగఁ గదలి వచ్చె. 155

వ. ఇట్లు సఖీజనసాహాయ్యంబున వచ్చి శయ్యాసమీాపమణిమయస్తంభంబుచాటున నడుగు
గదలక వనోభవజయస్తంభంబన నున్నకన్నియ మొఱంగి యచ్చెలులు విభునకుం గను
గిరపి యొండొరు లొక్కొక నెపంబున నొయ్యనొయ్యనం జని రయ్యెడ. 156

తే. తలఁచి లజ్జపెంపునఁ, జెలువ పదాంగుళుల నేలఁ జిమ్ముక్ ఐతిముం
గల నిలిచి పల్లవాయుధ, కలహమునకుఁ గాలు ద్రవ్వుగతిఁ జిత్రగతిన్. 157

తే. స్తంభగతరత్నపుత్త్రిక తనదుబోటి, యని విలోకించి తోడ మాటాడకునికి
నలుగడలఁ జూచి తెలిసి యచ్చెలువబేరి, వెఠలనూహింపఁజేదమ్మియొడిసిపట్టె. 158

తే. దశరథమహానరేంద్రనందనునిచేత, నతనువిక్రమధరునిచే మతిఁ దలంకి
యామహీనాథరాజకన్యాలలామ, తగులువడె నప్పు డేమిచోద్యంబు తలఁప?. 159

చ. నెలయగుఁ దక్షిణంబ రమణీముఖ మెత్తఁగఁ జూచుకోర్కియు
గ్మలిజిగియూరునంటుతమకంబునఁ బాటిలు దీర్ఘకాలమై
కలయిక నుబ్బు పెంజెమటఁ గన్గొనుకూరిమిఁ బెక్కువర్షముల్
మలయుట దోఁచు నప్పతికి మానినిఁ బైకొనుతత్తరంబునన్. 160

క. శయ్యనుఁ దార్చి యనంగుని, సయ్యాటపుఁజిట్టకంపుఁజదురుల కపుడా
యయ్య దొరఁకొని ప్రియోక్తుల, నయ్యువతిన్ గలముతహాతహం బ్రార్థించెన్. 161

ఉ. అంగన! నాకుఁ గొంగుముడియై తగు నీవిపు డిమ్ము నీవి త
న్వంగి! భవన్మనోజ్ఞమధురాధరకాంచనకాంచికాస్థలుల్
తంగెటిజున్ను ముంగిటినిధానము నౌనటు గానఁ బాయలే
నంగజునాన నాదుహృదయం బెఱుఁగున్ వల పంబుజాననా!. 162

తే. తరుణి! నినుఁ గన్నజనకుం డుదారగుణస, ముద్రుఁ డదిగాక సంపన ముదిత వీవు
చేవదల వేల కరుణ వీక్షించి యొక్క, విడె మిడఁగరాదె యీశోకముడి వదల్చి?.

చ. అని చతురోక్తి వేఁడుకొని యల్లననంకతలంబు సేర్చి పే
ర్చినతమిచే వడంక నునుఁ జెక్కిలి నొక్కి కవుంగిలించినన్
దనువునఁ గంప మొంది తనుఁ దా సడలెన్ దృఢనీవిబంధమో
చన మగు టద్భుతంబె రఘుచంద్రునిప్రాపొకయింత గల్గినన్?. 164

క. వనిత! యపు డమితలజ్జా, వనతానన యగుచు నుండ నల్లభుఁ డటఁ గ
న్గొని సతికిఁ గూర్మిపొడమన్,బనిగొనియెనుఁగాక యొకయుపాయముకలిమిన్. 165

వ. అని తలంచి. 166

తే. కప్పురముగుల్కు కమ్మబాగాలు మడుపు, లతివచే నిడి తా నవి యందుకొనియెఁ
జిట్టకంపుఁదనాలకుఁ జేయిచాచి, విడెము పెట్టు ననంగ నవ్వేళ విభుఁడు. 167

తే. కొండలను సన్న లిడుభంగిఁ గోమలాంగి, పయ్యెద మొరంగి చనుదోయిపజ్జ దార్చి
నధిపుఁడు కరంబు చాఁచి నూఁగారు వల్ల, బాముఁ బట్టంగఁ జనులీలఁ బట్టఁబూనె.

క. రతిపతిహాశాపాళిం దన, యతిధైర్యధనంబు కొల్లలాడె నటంచున్
గతమిచ్చుకరణి నిచ్చున్, బతి యొకతెలనాకుమడుపు ప్రాణేశ్వరికిన్. 169

తే. కచకుచాభోగగండభాగంబు లంటి, యారు నిఁక నొక్కటియును నీ వంటనీవు.
లలన! మది నేఁడుగడగాఁ దలంచు నన్ను, నేలుకొనుమంచు వేఁడె నవ్వేళ విభుఁడు.

తే. కుంతలంబుల వాలాయగోళ్లదువ్వి, యాభిముఖ్యంబునకుఁ దెచ్చి యానఁగి పెనఁగి
విడెము చవిగొల్ప నపు డహో విషమశరుఁడు, విభువనూఢైగ్యపరిపాటి వీటిఁ బుచ్చె.

వ. ఆత్తఱిం దత్తఱంబున. 172

చ. అలనృపసూతి శాతనఖరాంకుశభీతి యొకింత నూపి వ
ర్తులనవకుంకుమారుణగురుస్తనకుంభము లప్పళింపఁ బా
టిలుతమి మేలుపట్టుఁగటిం జిఱుగంటలఁ బొల్చుదానిఁ జి
వ్వలపలరాయనిం గెలుచువైపునకున్ సమకట్టె నేర్పునన్. 173

ఉ. చేకొనెఁ గక్ష్యసీమలు విచిత్రగతిం గుచశైలదుర్గముల్
చేకొనె మధ్యదేశమును జేకొనె నూరుయుగంబులోనుగాఁ
బైకొనె బాహుశక్తి సతిఁ బల్మఱు నాలమునన్ బెనంగి ర
త్నాకరమేఖలాస్థలము నవ్విభుఁ డంతయు జేకొనెం దుదిన్. 174

వ. ఇట్లు వివిధబంధవిశేషంబులఁ జొక్కి యక్కన్య కౌఁగిటం దక్కి యిట్లనియె. 175

ఉ. పంటవలంతికిం బొడమి భాసిలుసీతవు గానఁ జేలతో
నంటినఘర్మవారిఁ బదనై పులకోదయసస్యసంపదన్
గెంటక యున్కి నీక తగు నేఁడిట నావ్యవసాయ మేర్పడన్
గంటి నిరంతరానుభవగౌరవసౌఖ్యముఁ బండెఁ గోరికల్. 176

వ. అవ్విధంబున సుఖావహాభీష్టగోష్ఠీవిహారంబున నారాత్రి గడపి ప్రభాతకృత్యంబులు నిర్వర్తించి రఘునందనుండు నంత దినదినప్రవర్ధమానవిభవంబునం దేజరిల్లుచుండ నొక్కనాఁడు దశరథుండును నిఖిలధరణీరాజ్యభరణోదారుం డక్కుమారుండే యని యతులశుభలక్షణాభిరాముం డగు రఘురామునకుం బట్టాభిషేకంబు గావింప నుద్యోగించి కులగురుం డగు నరుంధతీమనోహరు ననుజ్ఞ సామాత్యభృత్యబంధువృద్ధసమ్మతంబుగఁ దదుచితప్రయత్నంబు లాచరించునంతట. 177

ఆశ్వాసాంతము.

క. అంగమగధాంధ్ర కుకుర కళింగమహీనాథమండలీకోటీరా
భంగమణిమహితపదయుగ!, రంగమనామాభిరామ రామారమణా!. 178

మాలిని. కదనజయకిరీటీ ! ఖండితారాతికోటీ !
మదనసదృశరూపా ! మంజుభాషాకలాపా !
సనయహృదయపద్మా ! సద్మసంసక్తపద్మా !
యుదధినిభగభీరా ! యోబమాంబాకుమారా !. 179

గద్యము. ఇది శ్రీమద్దొంటిమెట్టరఘువీరశతకనిర్మాణకర్మఠజగదేకఖ్యాతిధుర్యాయ్యలరాజు తిప్పయమనీషిపర్వతాభిధానపౌత్త్రాక్కయార్యపుత్త్ర పరిశీలితసమిద్ధరామానుజమతసిద్ధాంతమర్మ ముమ్మడివరదాచార్యకటాక్షవీక్షాపాత్త్రహృదయపద్మాధిష్ఠితశ్రీరామభద్ర రామభద్రకవిప్రణీతం బైన రామాభ్యుదయమహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు

రామాభ్యుదయము

పంచమాశ్వాసము.

శ్రీమన్మందిర ! వినత
క్ష్మామండలపతికులాబ్ధిసుందరసుధరా !
భీమభుజాజలదురితవి
రామా ! గొబ్బూరి నరసరాజలలామా !. 1

శ్రీసీతారామలక్ష్మణుల యరణ్యగమనము.

వ. అవధరింపుము తదనంతరకథావిధానం బెట్టిదనిన. 2

శా. రాముం బట్టముగట్టఁగాఁ దొడరువార్తల్ సుబ్బినం గైకయీ
నామస్త్రీ పతిపూర్వదత్తవర విఘ్నం బాచరింపన్ సతీ
సౌమిత్రుల్ దనుఁ గొల్వఁ గానలకుఁ గౌసల్యాదశస్యందనా
జ్ఞామాత్రంబు ధరించి యామిహిరవంశస్వామి యేఁగెన్ ధృతిన్. 3

వ. ఇట్లు దశరథుండును దురంతసంతాపచింతాపరాధీనమానసుం డయి సుమంత్రుం గనుం
గొని యిట్లనియె. 4

తే. అవనకాంక్షాపరుండు రాఘవుఁడు వాసి, నేఁడు వనకాంత నేఁగుచున్నాఁడు నీవు
రథము గొనితెమ్ము విపినమార్గముల సీత, యబల చనలేదు నావుడు నతఁడు వోయి. 5

చ. అరదముఁ దెచ్చి పంక్తిరథు నానతి వచ్చితిఁ జిత్తగించి దా
శరథి ! రథాధిరోహణము సల్పుము నావుడు జానకీతలో
దరియు సుమిత్రపట్టియును దానను నెక్కి పురంబు వెల్వడన్
నరుల మహార్తనాదము వినంబడియెం దలఁకెన్ ధరిత్రియున్. 6

వ. ఇత్తెఱంగున ధనుర్బాణతూణీరంబులు ధరించి వారిందినం బోక పురజనం బాబాల
గోపాలంబుగా వెనుచన నయోధ్యానగరంబు వెలువడ దశరథుండు కౌసల్యాసుమి
త్రాకరంబు లవలంబించి యంతఃపురంబు నిర్గమించి యొండొరులకుం దొరఁగునీరంధ్ర
బాష్పధారావర్షంబువలన రఘునందనస్యందనమార్గంబు గనుంగొనరామికి వగలంబొగు

లుచు మగువల మరల్చి రథంబుఁ గూడ నరిగెదంగాక యనుచు నొక్కొక్కవం గదల
వసిష్ఠుండు వారింప నిల్చి మఱియు నద్దెసం గనుంగొనుచుండె నయ్యెడ. 7

దశరథవిలాపము.

క. ఎదురఁ జనురథము గనుఁగొను, నది గానక తత్పరాగ మాలోకించుం
దుది నది గానక యడలున్, మదిలోనన్ రాముఁ గూర్చి మహీపతి మఱియున్. 8

క. కేకయతనయాదత్తవ, రాకృతి నంధమునిశాప మాహా! నేఁటం
జేకూఱెఁబోలుఁ జనునె పు, రాకృతకర్మంబు దుస్తరము పాపవిధిన్?. 9

ఉ. హా! యను గాధినందనమఖారినిశాటమదాపహారిబా
హా! యను గ్రావజీవదపదాంబురుహా! యను రాజలోకసిం
హా! యనుఁ బోషితార్యనివహా! యనుఁ గానల కేఁగితే నిరీ
హా! యను నిర్వహింపఁగలనా నినుఁబాసి రఘూద్వహా? యనున్. 10

ఉ. హా! సుకుమార హా! రఘుకులాంబుధిపూర్ణసుధామయూఖ! హా
భూసురపూజ్య యాఁడుచెడుబుద్ధులు విన్నఫలంబు నేఁడు నిన్
బాసితి నింద కోర్చి నిలువంబడెఁ బ్రాణము లట్టులేకదా!
యాసనవాంఛ వర్తిలుదు రాత్ముల కెందునుఁ గీర్తిగల్గునే?. 11

సీ. కానక కన్నసంతానంబు గావునఁ, గానక కన్నసంతాన మయ్యె
నరయ గోత్రనిధానమై తోఁచుఁ గావున, నరయ గోత్రనిధాన మయ్యె నేఁడు
ద్విజకులాదరణవర్ధిష్ణుఁడు గావున, ద్విజకులాదరణవర్ధిష్ణుఁ డయ్యె
వివిధాగమాంతసంవేద్యుండు గావున, వివిధాగమాంతసంవేద్యుఁ డయ్యెఁ
తే. గటకటా! దాశరథి సముత్కటకరీంద్ర, కటకలితదానధారార్ద్రకటకమార్గ
గామి యెట్లు చరించు నుత్కటకరీంద్ర, కటకలితదానధారార్ద్రకటకతటుల?. 12

వ. అని యిట్లు దశరథుండు వికలమనోరథుండయి కటకటం బడి పునఃపునర్మూర్ఛా
బోధదురవస్థలం బొరలుచుండె నంత నక్కడ రఘూద్వహుండు నల్లనల్లనం జనిచని.

శ్రీరాముఁడు పౌరుల మరల్చి గంగాతీరముం జేయుట.

క. తమసానది నసమాదిక, తమసారసహంసకులవతంసం గలిసం
తమసార్యమదీధితిను, త్తమసాత్త్వికమూర్తిఁ గదిసి తత్తటి నిలిచెన్. 14

తే. అచటఁ బౌరుల మరలఁగ ననిచి యందుఁ, గాల్యకరణీయములు దీర్చి కడచి పుణ్య
వనవిశేషంబు లాయాయిజనపదంబు, లవనికన్యకుఁ జూపుచు నరిగె నపుడు. 15

క. తరణికులాగ్రణికౌసల, కరుగు నెపం దోడ లక్ష్మణావనిసుత లి
ర్వురె కా రప్పుడయోధ్యా, పురజనులమానములుఁ దవిలిపోయెన్ వెంటన్. 16

వ. అంత. 17

గీ. సరయూవేత్రవతీముఖ, సరిదుత్తరణం బొనర్చి శౌర్యాకృతులై
యరిగిరి పవినిభు లిరువురు, నరిగిరి భాగీరథీతటావనిఁ జేరన్. 18

ఉ. క్రొన్నెలతాల్పునింగిసిగకుం గుసుగందనిపూలదండయున్
వెన్నునిమించుకాలిబొటవ్రేలికిఁ గూఁతురు వేల్పుటాటయున్
మిన్నుకొలంకు పంటచెలినిద్దపుఁబయ్యెద పాలవెల్లికిన్
మన్నన యన్నునై తపసి మంతనపుం దెర యైనతొయ్యలిన్. 19

క. ముజ్జగముల నెలవరి నిజ, మజ్జనసంశీలబుద్ధి మజ్జనసముదా
యోజ్జీవన జీవన యగు, నజ్జాహ్నవిఁ జేర దూరితాధ్వశ్రముఁడై. 20

లయగ్రాహి.—
చేరి కనియె న్నిఖిలసూరినిధి దాశరథి, కోరి సగరాన్వయమువారి కమృతం బ
వ్వారిగ నొసఁగుతెగుదారి నిజభూరితర, వారితిరవారిముఖదారితబుధాంత
ర్వైరిఁ జని జహ్నుముని కూరిమిఁ గనుంగొనుకు,మారి భువనత్రయవిహారభవన న్భా
గీరథి సమస్తముని గీరధిపగణ్య నవ,నీరధిక మౌళిమణి నీరధిపురంధ్రిన్. 21

ఉ. తోరపుజీవనంపుఁబసతో నిసుమంతయుఁ దూలిపోనిగం
భీరగుణానుకూలగతిఁ బెంపగుజాహ్నవిఁ జూచి మెచ్చి త
త్తీరనికుంజపుంజవసతి న్సతి కూరట సంఘటించి యా
చేరువ భూమిభృత్కులజసింహము నిల్చె గుహాశ్రమంబునన్. 22

⟶ శ్రీరాముఁడు గుహాశ్రమమున వల్కలాదులఁ దాల్చుట. ⟵

తే. రాజపరమేశ్వరుండు శ్రీరాఘవుండు, గుహునిచేత సపర్యఁ గైకొని ప్రియోక్తి
నన్నిషాదోత్తమునిసేమ మరసి తనదు, విపినసంచారవృత్తాంతవిధముఁ దెలిపి. 23

క. అచలేంద్రధీరుఁ డవ్విభుఁ, డచట జటావల్కలాజినాంబరధరుఁడై
రుచిరతపోధనవేష, ప్రచరశ్రీఁ దాల్చి నియమపరతం బొలిచెన్. 24

మ. అనఘుం డగ్గుహలాలనాపరతమై నంచజ్జటావల్కలా
జినముల్ గైకొని జాహ్నవీతటిని భాసిల్లె న్శిరోభాగమో
హనగంగానది డించి కాననవిహారాకాంక్ష వర్తింపుచు
న్ననగాధీశ్వరకన్యకారమణుఁడో నా భూతి శోభిల్లఁగన్. 25

వ. ఇట్లు తపోధనవేషంబు గైకొని. 26

చ. మునుకులసింహుఁ డప్పుడు సుమంతునిఁ బిల్చి రథంబు గ్రమ్మఱం
గొనిచని తల్లిదండ్రు లెదఁ గుందక యుండఁగ విన్నవింపు మా
యునికియు సేమముం దెలియ నుండుము సుఖంబున నీవు నావుడుం
గనుఁగవ బాష్పముల్ నిగుడఁగాఁ బురికి న్మగిడె న్రథస్థుఁడై. 27

తే. ఆలసుమంతుని వీడ్కొని యార్కవంశ, ఘనులు గంగాతరంగిణిఁ గడచి యపుడు
గుహుఁడు చూచిన త్రోవ గైకొనిరి చనిరి, యుగ్రకార్ముకధరులై యుదగ్రవృత్తి. 28

శా. ఆయోధాగ్రణు లిర్వురుం జనిరి యాయాపక్కణప్రక్రమం
బాయాభీతికురంగచంక్రమణ మాయాకుంజపుంజస్థలం
బాయాగ్రానదరీఝరీపరిసరం బాయాటవీవైభవం
బాయాఘోషవిశేషముల్ జనకకన్యాదేవికిం జూపుచున్. 29

క ఒకకొంతదవ్వు చనిచని, తెక తెక సెగ లెగయు నెండ తెరలం బొరల
న్నకనకల జనకకన్యక, నకటా! యడుగడుగు గందె మయ్యెం ద్రోవన్. 30

రామాదులు వనవాసకష్టములం జెప్పి వందురుట.

వ. ఇట్లు కొండొకదినంబునఁ జండాతపంబునం గుందుచు నొకమహాదురవగాహగహనోపకంఠంబునం బోవు నెడ. 31

లయవిభాతి.—

పొగ లెగయు దావశిఖి సెగలవగలన్ నొగిలి, నిగనిగనిపచ్చికల సొగసుగు బయళ్లన్
దిగితగ వసింపఁ జను దగ యెదగ నిల్వఁ దగ, గగనమణికాఁకతెగఁ దగిలి విధి దూఱున్
బొగిలిపొదదూఱుఁ దం తెగువ దెలుపుం గదిసి, మగని యడుగుం బొగరు చిగురులటు చూమున్
వగచు మది వేఁడుకొనుఁ దొగ నెలవులన్నిలువ, మృగములొలయన్ మగువ వెగడుపడు వంతన్.

వ. ఇట్లు వేఱొండు దివసంబున జనకతనయ పట్టపగలింటిమింటిమానికంపుఁ గాఁక తళుకు సోఁకులకు నులుకుచు బయలు నత్తిమ్ముల వసియింపఁ గనుంగొని సౌమిత్రి యిట్లనియె.

చ. తలకొని యెండలన్ మృదుపదంబులు గందినఁ జాలఁ గుంది యీ
స్థలనలినీవనాంతరపదంబున జానకి నిచ్చి సొంపు సం
ధిలఁ గమలాలయాసరణిఁ దెల్పుచు నున్నది పద్మినీసుహృ
త్కులతిలకంబ! రామ! కనుఁగొంటె కటాక్షనిరీక్షణంబునన్. 34

క. అన విని డాయం జని విభుఁ, డొనరన్ బూజానుసరణ మొనరించెను దో
డనె నీడ యగుచు నెందున్, వనితలకుం దోడు నీడ వల్లభుఁడె కదా!. 35

క. ఇటుల నొకకొంతసే ప, చ్చట నించుక సేదదేటి చనిచని యతిదు
ర్ఘటతరమార్గగ్లానిం, గటకట పతితోడఁ బలుకుఁ గటకటపడుచున్. 3

మ. మనయూ రెయ్యది? యెంతదవ్వు మన మీమార్గంబునం బోవుటల్?
మన మెప్పటికిఁ బోయి రావలయు? నేలా లేదు తేరిచ్చటన్?
మనతోఁటన్వలెఁ బువ్వుటోవరులు సమ్యక్చంద్రకాంతస్థలుల్
గనరా విప్ప డదేమి? నావిభుఁడు శోకిం బాత్మలో నాఁగుమన్. 37

తే. ఇంతి! గురునాజ్ఞఁ బదునాలు గేండ్లువనుల,నియతిఁజరియించు వ్రతము పూనితిమి నీవు
విపినసంచారమున కింత వెఱవవలవ, దడవి మునికన్య లాయాస ముడిగి మనర?. 38

క. అని సీత నమృతశీతల, కనదాలోకనము లోలయుఁ గరుణాపరుఁడై
కని మఱపించెన్ యాత్రా, జనితాయాసంబు దేహసంతాపంబున్. 39

వ. ఇట్లు రఘువీరుండు మార్గశ్రమంబును మఱపించుచు నక్కుసుమకోమలాంగి యల
మటనుఁ గటకటంబడుచుఁ బలువగల భావగర్భంబులుగాఁ గొన్ని సరసోక్తుల నిట్లనియె.

సీ. పలుకుతా లొల్లక తొలఁగివచ్చినఁగంటె?, పలుకుతాలివి గానఁబడియె నిందు
నందలంబులు మాని యరుదేర నివె కంటె, యందలంబులు చేర నయ్యె నిపుడు
పంజాజాడల నేఁగుపదవి రోసినఁ గల్గెఁ, బంజాజాడల నేఁగుపదవి యిచట
నాకులభోగ మందక వచ్చి యిదె చూడు, నాకులభోగ మందంగఁ గంటి

తే. రేవగలు నేఁడు గురుపాదసేవ గల్గెఁ, గంటి మజ్జనకృత్యముల్ గన్నవారి
నచట లేనిమహాసౌఖ్య మిచటఁ గంటి, మొల్లకుండినఁ బోవునే యోమ్యగాత్రి!. 41

వ. అని సీతతోడం బలుకుపలుకు లాకర్ణించి. 42

క. శ్రీరాముఁడు నీయలమట, లారసి పలువగలఁ బలుకునర్థగభీరో
దారోక్తి వింటె జనకకు, మారీ! యని లక్ష్మణుండు మది వగఁబొందున్. 43

తే. ఇట్లు సీతానుజులతో నరేంద్రుఁ డవల, నరిగి యధ్వశ్రమనివారణార్థ మొక్క
సముధికతమాలకాననచ్ఛాయ నిలిచి, విస్తృతతృణాసనస్థుఁడై విశ్రమించె. 44

వ. అప్పుడు. 45

ఉ. వాసి ననంతభోగముల వర్తిలు కోమలమోహనాంగ యా
హా! సుఖపీఠి నెల్లగన నయ్యెనె నీ కిపు? డంచు నాసుమి
త్రాసుతుఁ డన్న నన్న రఘురాముఁడు నల్కుసదాశరాసనా
భ్యాసము నంశసిద్ధముకదా విలుకాండ్రకు నంచు నవ్వెడన్. 46

మత్తకోకిల. ఎండమావులకాఁకఁ దమ్ముఁడ యెంతగుందితొ! యింక నా
యండమావులక్రేవలన్ నిలు మల్లనల్లనఁ జండమా
ర్తాండబింబము పండఁబాఱి కరం బపూర్వహరిద్గిరిన్
నిండుకుండవలెన్ దలంకక నిల్చునంతకు నావుడున్. 47

తే. అతుల భూజాన్వితుండవై నట్టినీవు, సర్వదా రామయుతకు నిజ్జనకసుతకు
నెఱుఁగరా దెండవడ దేవ! యిట్టిమాప, దాబ్జములనీడ నున్న నా కలఁత గలదె?. 48

వ. అని విశ్రమించి యచ్చట. 49

భరద్వాజాశ్రమ ప్రవేశము.

క. ఈరీతి నిలిచి యచ్చటఁ, గోరిక లలరం బతంగకులమణి చరమాం
భోరాశి కినుఁడు చేరన్, భారద్వాజాశ్రమంబు పజ్జ న్నిలిచెన్. 50

తే. గాలితేజీమెకంబులు క్రోలుపులులు, కోదమసింగముల్ రెంటఁ ద్రాగుడుమెకంబు
లలభరద్వాజమునిరాజనిలయమునకు, బలకరం బున్న జోదులపగిదిఁ బొలిచె. 51

క. మసలక మాపంతునిపస, యెసఁగం దెఱనోరిమెక మిభేంద్రత్రాణ
వ్యసనోల్లసనోన్నతి మనుఁ, బసిబిడ్డల నేదుదాదినలెఁ బులి యచటన్. 52

క. విలుదాల్పుం బ్రోపలు తోడ, చెలిజంటకొలంపురాచసింగపుఁగోదమల్
నిలిచి రటఁ బుడమిపుట్టగు, నెలఁతుకయుం దామఁ దపసి నెలవున నంతన్. 53

క. పొడగని మునిశార్దూలము, నడుగుంగవ కెరఁగినం దయానుతి వారిన్
గడు లాలించి సుఖాసన, మిడి యాబోధనిధి సీత నిల్లని పలికెన్. 54

క. మును వనమాలికకడ నీ, యునికి తగుం గాన నీవు నుండిన దగు ని
వ్వనమాలికకడ నిపు డో, వనితామణి! పూర్వజన్మవాసన గాదే?. 55

వ. అనిపలికి బహువిధంబుల నుపలాలించి. 56

చ. అలముని చిత్రకూటకుధరాధ్వముఁ జూపిన సంతసిల్లి యా
బ్బలువిలుకాండ్రు రాకొమరుబాగులజోదులు నేల మూచి యు
గ్మలికి ధనుర్గుణక్వణనగౌరవభీతకురంగచంక్రమా
కలనముఁ జూపుమం జనిరి కాంచిరి చెంతఁ గళిందకన్యకన్. 57

క. వెండియుఁ బడలిక దోఁపక, యుండ సరిద్దుర్గమార్గ ముజ్జ్వగ్రవిలా
సాండజలీలావిహరణ, పాండిత్యము చూపి రచటఁ బద్మేక్షణకున్. 58

క. కాళిందీజలశీకర, పాళిం దీరద్రుసౌరభగ్రహణకళా
కేళిం దీపించునవని, గాలిం దీవ్రాంశుకులుల గాసి దొలంగెన్. 59

రామాదులు చిత్రకూటముం జేరుట.

క. అలరాచకొమరు లర్యము, కులమణు లభ్రంకషద్రుకుసుమగుళుచ్ఛాం
చలమధుకరఝ్ఝునాఘన, కులముఁ గనుంగొనిరి చిత్రకూటాచలమున్. 60

సీ. శోభిలులాయంపుఁజోటులఁ బాటిల్లి, యెక్కుడుమావులఁ బెక్కు గాంచి
బలితంపుఖడ్గహస్తులయోలగముఁ జెందిఁ, బహురత్నకటకసౌభాగ్య మొంది
సింహాసనస్థలస్థితిఁ బొల్చి యెడనెడ, వలయు నెత్తమ్ముల వఱలఁ జాలి
కలకంఠులు భజింపఁగా విచిత్రాగార, యుక్తి సుఖవ్యాప్తి నుల్లసిల్లి
తే. చక్రిపాదసమాసక్తిసరణి గలిగి, చెలఁగి నీమామఁబోలె నీచిత్రకూట
భూమిభృత్సార్వభౌముండు పొలుచుఁ గంటె, సంచరద్దివ్యమణిపుత్త్రి! జనకపుత్త్రి!. 61

సీ. కల్లోలడోలాసముల్లోలలీలాస, రాళమరాళవాచాలఘురము
లుంగలవంగానుషంగిభృంగీజాత, సంగీతభంగీతరంగితంబు

వాతపోతోద్ధూతవాసనావళిలస, న్మల్లికావల్లికావేల్లనంబు
కిన్నరీఖేచరీపన్నగీజనగీతి, సుఖదనానాగానముఖరశిఖర

తే. మదె కనుంగొంటె రాకామృగాంకవదన, మదనవిశిఖాయమానానసమానకుసుమ
సముదయాపారసౌరభోచ్ఛ్వసితదళవి, లాచలం బగుచిత్రకూటాచలంబు?. 62

మ. అని చేరం జని శైలమెక్కి యపు డాయాయజ్ఞవాటోల్లస
న్మునిమూర్ధన్యనమస్క్రియార్చనవిధంబుల్ సల్పి తత్కన్యకా
జనసౌభాగ్య మజాతివైరమృగసంచారంబులున్ మేదిని
తనయాదేవికిం జూపుచున్ మెలంగి రాధానుష్క చూడామణుల్. 63

క. అందుల మునిజనభజనా, మందానందరసమగ్నమానసముల నం
దంద విహరించి నిలిచిరి, మందమరుత్పోతవీతమార్గశ్రములై. 64

పర్ణశాలానిర్మాణము.

తే. తపసిజాబిల్లిజవరాంద్రదండ నుండఁ, బుడమిపట్టికి మదిఁ గోర్కి పుట్టు టెఱిఁగి
వేడ్క నొకపర్ణశాలఁ గావించి యచటఁ, గొఱలె నారాచసింగంపుఁగొదమదోయి.

కాకాసురరక్షణము.

క. అంత నొకనాఁడు సీతా, కాంత మునిస్త్రీల పొందికలు మరగి నిజ
ప్రాంతమహీరుహసుమఫల, సంతతిఁ గొని విభుఁ డెలర్పఁ జనుదేరంగన్. 66

క. ఏకాకి నొండు దుర్మతి, యేకాకియొ తోలఁ దోల నేగక సీతన్
రాకన్ బోకన్ వెనుకొనఁ, గాకుత్స్థాన్వయవరుండు గని కుపితుండై. 67

తే. విసరి యొకయూఁచఁగొని వేయవెంటవెంట, నదియయొక్క మహాస్త్రమైకదియఁగాకి
లావుసెడివచ్చినను గావుకావు మనుచుఁ, బాదముల వ్రాలఁ బరమకృపాళుఁడగుచు

క. నాయాశుగం బమోఘము, నీయంగం బొకటి యిమ్ము నిప్రాణము నే
నీయెడఁ గాచితి నావుడు, నాయుంబకమునకు నొక్క యంబక మిచ్చెన్. 69

తే. అతనుదర్పాంధకార మంతంతఁ గవియఁ, గన్నుఁగానక సాధ్వి రాఘవునిదేవి
జనకకన్య జగన్మాన్యఁ జెనకవచ్చి, కన్నుఁ గానక చనెఁ బలుగాకి కాకి. 70

క. సీతాసీతామితఫల, జాతరసాస్వాదమోదజాతసుఖశ్రీ
చాతురిచేతన్ రఘుకుల, నేత తపోధనసమేత నియతిం బొలిచెన్. 71

సుమంతుఁ డయోధ్యఁ జేరుట.

తే. అంతనెక్కడ నయ్యయో! యయ్యయోధ్య, దాసి యాశూన్యరథమెట్లు దశరథేంద్రుఁ
డున్నయెడ నుంతు? నే మని విన్నవింతు?, నని సుమంతుండు నధిపుగేహంబు చేరి.

తే. చేరి యరదంబుఁ దద్గృహద్వారసీమ, దిగ్గి యరుదెంచి ప్రణమిల్లి దేవ! యిపుడు
నీకుమారుల సౌభాగ్యనిధులబుధుల, డించి వచ్చితి గంగాతటీవసతిని. 73

తే. నాట మఱునాట నటఁ జిత్రకూటశిఖరిఁ, జేరి యందలిసంయమిశ్రేణిఁ గొలిచి
నిలిచి వర్తింతు రింతకు వలపుగొలుపు, తరులనీడలజాడలఁ దరులఝరుల. 74

క. అనుచు సుమంతుఁడు దనతో, ననుపలుకులు మఱుసఁజిలుకులై ఘోరతరా
శని నొలుకుతలుకులై య, జ్జనపతి వీనులకు నులుకు సంపాదింపన్. 75

మ. విని మూర్ఛిల్లుఁ బొరింబొరిం దెలియు నుర్వీభర్త యోలక్ష్మణా!
యను నెళ్లేగితి రామరామ! రఘురామా! యంచుఁ జింతించుఁ గై
కనుఁ దిట్టుం దనబుద్ధి కాశ్మఁ బొగులుం గౌసల్యతోఁ గూడి హా
యను నవ్వుం దల యూఁచు లేచు నిఁక నె? ట్లంచుం దలంచు న్మదిన్. 76

సీ. కంటకాశ్మక్రూరకాంతారములు నీకుఁ, గేళీవనము లయ్యెనే లతాంగి!
దురవగాహగభీరతరతరంగిణులు నీ, కాటడిగ్గియ లయ్యెనా మృగాక్షి!
చిత్రకూటాదికగోత్రావళులు నీకుఁ, గృతకాద్రు లయ్యెనే కీరవాణి!
హరిణీపరంపరాంతరవిహారము నీకుఁ, జెలులపొందయ్యెనే చిగురుబోఁడి!
తే. నాకుఁ గోడలవై నీ వనేకవిధుల, నిడుమఁబడ నింత నోచితే యిపుడు తల్లి!
పుడమిఁ బుట్టునెయిఁక నినుఁబోలుసాధ్వి?,సనయదాక్షిణ్యవినయ!యోజనకతనయ!.

వ. అని మఱియు. 78

మ. ఘుటదీపాకృతి గాదె రాఘవవియోగప్రాప్తశోకార్తిం
పటుచిత్తంబునఁ గుందునా ప్రతిభ? పోల్పం గానచంద్రోదయం
బటు లొఁగాదె మహీసుతారమణశూన్యం బైనభాగ్యంబు? నేఁ
డటవీచంద్రిక గాదె రామరహితం బౌరాజ్యభోగం బిలన్?. 79

దశరథ మరణము.

వ. అని దశరథుండు పురపురం బొక్కి పెక్కుమాఱులు రామశబ్దం బుచ్చరించుచు ని
శ్చేష్టితుం డయి సంక్రందనసహాయుండు గావున ననిమిషత్వంబు నొందె నప్పుడు.

క. నందనవనవాసము తన, డెందముఁ గుందింపఁగాఁ దొడింబడఁ దానున్
నందనవనవాసము విభుఁ, డొందె రఘూత్తమునిఁబాసి యుండం గలఁడే?. 81

చ. సురవరమిత్రుఁ డిట్లు సుతశోకవిపద్దశ నంతరించినన్
గురుబుధవృద్ధబంధు లనఘుల్ పరమాప్తులఁ బిల్చి పొందు బం
ధురతరకీర్తిసారభరతున్ భరతుం గొని తెండు నావుడుం
ద్వరితగతిన్ గిరివ్రజనివాసునిఁ దెచ్చిరి యక్కుమారకున్. 82

భరతుడు గిరివ్రజమునుండి యయోధ్యకే తెంచుట.

చ. దొరసి యయోధ్యఁ జేరి భరతుం డనుజన్ముఁడుఁ దానుఁ గూడి య
ష్పురము తెఱంగు నంతిపురముం గని చింతిలి కైకకు న్నమ

స్ఫురణ మొనర్చి తొంటిసిరిఁ గానము పౌరులయందు నీముఖాం
బురుహము విన్నఁబోయినది పొల్పఱి యమ్మ! యిదేమి? నావుడున్. 83

చ. వరములు పూర్వదత్తములు వల్లభుముందటఁ దెల్పి వేఁడుటల్
గురునియనుజ్ఞ లక్ష్మణునిఁ గోమలిజానకిఁ గూడి రాఘవే
శ్వరుఁడు చతుర్దశాబ్దవనవాసము పూనుట యట్టిచింతఁ బ
ఙ్క్తిరథుఁడు మేనువాయుటయుఁ దెల్పిన మూర్ఛిలి లేచి యుగ్రుఁడై. 84

ఉ. కేకయభూతలాధిపతికిన్ జనియించియు నీచబోధముల్
గైకొని లోకనింద కొడిఁగట్టితి వారఘురాము రాజ్యల
క్ష్మీకరపంకజగ్రహణకేళికి విఘ్న మొనర్చి దుష్టమా
యాకృతివై చరించుపతిహంత్రివి తల్లివె నీవు రాక్షసీ!. 85

మ. అని తల్లిన్ నిరసించి తండ్రిని గతప్రాణున్ శవాకారుఁ గ
న్గొని శత్రుఘ్నుఁడుఁ దానుఁ జేరి రఘునూనుం బాపి నిన్నింతచే
సినయప్పాపసమేత మాత నిఁక నీక్షింపంగఁ బాడైతిమా!
యని వంతన్ భరతుండు గుంది మది హాహాకారఖిన్నాస్యుఁడై. 86

క. నను రామద్రోహపరుం, డనియో! మఱి కైకతనయుఁ డనియో! యేలా
కనుఁగొనవు? మగుడ రాముఁడు, వనుదెంచెన్ వీఁడె చూడు జననాథమణీ!. 87

క. అని పెక్కువగలఁ బొగులం, గని భరతకుమార! యగ్నికర్మము లిఁక నేఁ
డునుఁ జేయుకుండఁగా రా, దనుచు వసిష్ఠాదిమౌను లానతి యియ్యన్. 88

భరతుఁడు దశరథునగ్నికార్యములఁదీర్చుట.

తే. సాంగముగఁ దండ్రి కగ్నికార్యములు దీర్చి, వివిధభంగి యథావిధి విప్రవరుల
నిష్టనిఖిలార్థదానసంతుష్టిఁ దేల్చి, యడలు రఘువీరవనయాత్ర నాత్మఁ దలఁచి. 89

ఉ. ఇట్టితెఱంగునన్ భరతుఁ డెంతయుఁ గుంద వసిష్ఠుఁడున్ బుధుల్
పట్టన మీయెడం బగిలిపాఱె యరాజకమైన దింతటన్
బట్టము గట్టుకొమ్ము జనపాలనశీల నయాభిరమ్యతల్
నెట్టుకొనన్ సమస్తధరణీవలయాంకితబాహుశాలివై. 90

చ. అన విని దైవమానుషబలాఢ్యుఁడు రాముఁడు భాగ్యచాతురీ
ఖని యనివార్యశౌర్యుఁడు జగన్నుతుఁ డగ్రజుఁ డుండఁ బాడియే
నను నిట రాజ్యభారభరణంబునకుం బురికొల్పఁ? దెత్తు న
య్యినకులచంద్రు రాక చని నేనియు నేను వసింతుఁ గానలన్. 91

చిత్రకూటప్రయాణము.

తే. అని భరతుఁ డిట్లు ప్రతినమై నపు డయోధ్య, వెడల సరయూసరిద్దుర్గవిపినమార్గ
వితతులు తరించి చని జాహ్నవీప్రవంతి, తటి గుహాశ్రమవాసంబు దటియఁ జనియె.
క. అలగుహునిచేత భరతుం, డలఘుఁడు పూజఁ గొని రాముఁ డరిగినతెరు వ
క్కలిహరుఁడు చూప వరముని, కులముఖవాటంబు చిత్రకూటము గనియెన్. 93
క. కని డగ్గటి గిరిమీఁదికిఁ, జని యొక్కెడ రాముఁ బర్ణశాలాధాముక్
మునిజాలపూజ్యు ననుజ్ఞా, వనిజాన్వితు ధైర్యనిధి నవార్యుం గాంచెన్. 94
క. ఆమేటి యఘువిరాముని, రాముని గరుణాగుణాభిరాముఁ గని వినతుల్
ప్రేమ నొనరించి యవ్విభు, సేమ మరసి పఙ్క్తిరథుఁడు చెల్లుట చెప్పెన్. 95

రామాదులు దశరథుమృతి విని శోకించుట.

తే. తెలుప నత్తఱి మూర్ఛిల్లి తెలిసి విభుఁడు, ధన్య! ధశరథరాజమూర్ధన్య! మాన్య! [నంత.
చనితె మమ్ముల నెడఁ బాసి? యనుచు నడలి, తమ్ముఁడును దానుఁ గుంది రెంతయును
క. రామామణి వగచెం బర, భామాజనవిముఖ! సార్వభౌమా! భూసు
త్రామా! దివి కేఁగితివా, మామా! యోరాచచందమామా! యనుచున్. 97
వ. ఇట్లు బహుప్రకారంబుల వగచి సీతాలక్ష్మణసమేతంబుగా రఘునందనుండు దండ్రికి
విధ్యుక్తకార్యంబులు నిర్వర్తించి మునీంద్రగోష్ఠిం బ్రవర్తించుచున్నయెడ. 98
చ. భరతుఁడు రాజ్య మేలు మని ప్రార్థన చేసిన దాఁటవచ్చునే?
నరవరునాజ్ఞ నాకుఁ బదునాలుగువర్షము లోర్చి యంతఁ గ్ర
మ్మఱఁ జనుదెంచి పూనెద సమస్తమహీభర మన్నియేండ్లు భా
స్వరనయవృత్తిఁ జేయుము ప్రజాపరిపాలన మీవు నావుడున్. 99
తే. మిహిరకులదీప!రఘురామ!మిమ్ముఁ బాసి,యుండు నందాఁక నేలాగు బొందిఁ బొంది?
నిలువ దిఁకఁ బ్రాణ మెట్లైనఁ గొలిచి మనెద, నిమ్ము పాదుక లనివేఁడ నిచ్చెఁ గరుణ.

పాదుకాపట్టాభిషేకము.

మ. భరతుం డారఘురాముపాదుకలపై భక్తిం బ్రతిష్ఠించి ని
ర్భరభూచక్రము రామరాజ్యముగ మర్యాదానయౌదార్యసు
స్థిరశౌర్యంబుల నేలుచుండెఁ జని నందిగ్రామసంస్థాయియై
సరవిం దత్పునరాగమక్రమదిదృక్షాదత్తదీక్షాధృతిన్. 101

రామాదులదండకారణ్యప్రవేశము.

తే. అంత నిక్కడఁ జిత్రకూటాద్రి మన్న, మునుల వీడ్కొని సజ్యకార్ముకధరుండు

జనకకన్యానుజసహాయుఁ డనఘమూర్తి, రాముఁడట దండకాటవీసీమ కేఁగె. 102

క. ప్రతిపాదపమూలస్థితిఁ, బ్రతినిర్ఝరవివిధసలిలపానాభిరతిం
బ్రతిగిరిదరీనిరీక్షా, గతభీతిం దెరువు నడవఁ గడఁగెన్ సతియున్. 103

చ. అడుగులకున్ మెఱుంగుఁజిగురాకుమడుంగు లిడున్ విభుండు క్రొ
మ్ముడి విడఁ జక్కనొత్తుఁ బలుముల్గమిఁ ద్రోవఁ దొలంగఁ ద్రోఁగాఁ
గడఁగు బెడంగువింటికొనఁ గర్కశఘోరశిలావితానముల్
కడఁబడఁ జిమ్ముఁ గ్రొమ్మెఱుఁగుఁగాళ్ల లతాంగికి సేద దేర్చుచున్. 104

ఉ. చయ్యన నేఁగి డయ్యు నొకచక్కి రవిచ్ఛవిఁ జొక్కి వేనలిం
బయ్యెదకొంగుచాటుగొను భర్తకరం బవలంబయష్టిగా
నొయ్యనఁ జేరి యూఁతఁ గొని యూఁటఁ గాంచు గమించు నివ్విధిం
దొయ్యలి యవ్విధిం గనలి దూఱుచుఁ బూఁబొదరిండ్లు దూఱుమన్. 105

చ. అలజవరాలు జాలు విభుఁ డంఘ్రులఁ బోవఁగఁ ద్రోవఁ ద్రోవ బె
ట్టులికి సతీశతంబు లగునో యనుశంక మెఱంగి నాథ తా
నెలవుల నూఁద మెట్టకుము నీచరణాబ్జము కందు నావుడున్
వెలఁదితలం పెఱింగి రఘువీరుఁడు నవ్వుచు నేఁగె నవ్వలన్. 106

వ. ఇట్లు చనిచని దండకారణ్యంబు చేరి యచట నుండం గోరి సవిధవివిధవిలసనలసదసమ
కుసుమసముదయాలంకృతలతికానటీనటననైపుణోపదేశదేశికలక్షణాభినయమనోజ్ఞమా
రుతప్రేరితాక్షీణవేణూపాంగస్వరవిశేషానుగుణమత్తభృంగాంగనాసంగీతభంగీతరం
గితానంగనాట్యశీలాలీలావహంబు లగులతాగృహంబులును, సముద్దండచండశుండాదం
డముఖసముజ్ఝితనిర్ఝరాంబుకణకోరకతారకితవియత్తలోత్తాలాభీలమదవిజృంభికుంభి
కుంభప్రదేశచంక్రమణకేళీచంగంబు లగుకొదమసింగంబులును, ననల్పదర్పహేలా
లోలకాలకాయోద్వేలకోలకులకరాళదంష్ట్రాకుంతధారావిదారితాఖర్వపర్వజనితప
రితఃకీర్ణసముదీర్ణముక్తాఫలకలాపకల్పితదిక్పతిప్రతిగ్రహప్రాంగణరంగవల్లీవిచిత్రశృం
గారసంవిధానంబు లగుప్రాంశువంశవితానంబులును, యథోచితత్రయీమంత్రోచ్చ
యోచ్చారణోచ్చైర్ముఖరముఖోద్గాతృహోతృమునిజనప్రబుద్ధహుతవహోద్ధూతపూత
ప్రాజ్యాజ్యధారాగంధిలాఖండలప్రముఖనిఖిలమఖభుక్షగపరంపరావశీకరణవాగురా
మయశ్యామధూమరేఖావలయంబు లగుయజ్ఞనిలయంబులును, నక్షుద్రవృక్షవాటీవధూ
టీమధుకరచికురసీమంతసీమాంతర సుందరసిందూరరేఖావైఖరీశ్లాఘాకరంబు లగుసహ
జమధుమధురతరపచేళిమభిదేళిమప్రసవఫలగుచ్ఛగళితలలితమధురసప్రవాహనికరంబు
లును, నభ్రంకషాదభ్రశాఖాశిఖాఖాశిఖాలీలాడోలాసుఖవిహారవేళానిజసహజతరుణా
రుణచరణవిన్యాసహాసామృతరసకిసలయితప్రసవితస్థాణుకందంబు లగునిలింపశింపా

లతాంగీబృందంబులును, తరళతరవిలోకనవిశేషచాతుర్యానందకరకురంగశాబకముఖము
హుర్ముహుర్నవీనఘాసాంకురగ్రాసవిన్యాసాచరణక్షణక్షణప్రార్థనాత్వరాపరాయణో
ల్లాసభాజనంబగుధన్యమునికన్యకాజనంబును, ధరిత్రీపుత్త్రికిం జూపుచు నచటనచట
విహరించుచుఁ బ్రతిక్షితిరుహోదగ్రశాఖాంచలఫలాహరణలంఘనవిశృంఖలజంఘాల
ప్లవంగసంఘాతంబును సరసకిసలయాస్వాదనోత్కంఠాకుంఠకలకంఠకులకంఠకలకలా
రావసంకులంబును రసాలసాలతాలతమాలతిలకకదళీగంధసారకర్పూరభూరుహచ్ఛా
యాశీతలంబును నగునొక్కచక్కిం బరిశ్రమం బమర విశ్రమించె నివ్విధంబున. 107

విరాధవధ.

క. అంత విరాధుం డనుదే, వాంతకుఁ డేతెంచి సీత నయవిఖ్యాతం
గాంతామణిఁ గొని యరుగ దు, రంతపరాక్రముఁడు రాముఁ డపుడిట్లనియెన్. 108

క. నీలోత్పల బెగడొందకు, నీలోత్పలచికుర! వీని నేలం గూలం
దూలింతు నొక్కకోలన, రాళతరక్రోధు సాపరాధు విరాధున్. 109

శరభంగదర్శనము.

తే. అని నిరవరోధుని విరాధు నపుడు గూల్చి, యంత శరభంగదర్శనం బధిగమించెఁ
గాని శరభంగదర్శనం బూనఁ డెన్నఁ, డాహవంబున నమ్మహాబాహుబలుఁడు. 110

తే. స్మరభంగచరితు దురితో, త్కరభంగవిధాననిపుణకర్మ శరజ్ఞా
కరభంగయశోనిధి నా, శరభంగతపస్విఁ గాంచి సత్కృతుఁ డయ్యెన్. 111

అగస్త్యదర్శనము.

సీ. తాపసోత్తమదత్తదర్భచర్వణమత్త, కుంభత్కురంగికాడింభకంబు
వాచంయమేశ్వరాధ్వరనిరంతరహోమ, ధూమసంఛన్నపాథోదపథము
మౌనిచక్రేశకుమారచక్రానీత, ఫలమూలకుశసమిత్పల్లవంబు
సంయమికన్యకాజనకృతాఖిలభూజ, వల్లికాపరిణయవైభవంబు

తే. పర్ణశాలాతరుస్కంధబద్ధలోహ, పంజరారూఢకీరసంపఠ్యమాన
భాసురామ్నాయశాస్త్రేతిహాసరవము, కలశజాశ్రమపదము రాఘవులు గనిరి. 112

సీ. ఉచ్చరించు మయూర ముపనిషద్వాక్యంబు, పారావతంబు శబ్దంబు నొడువు
శారిక తర్కశాస్త్రంబు వక్కాణించుఁ, గలకంఠములు షడంగముల నెఱుఁగు
హంసంబు లుభయమీమాంసలు పరికించు, రాచిల్క శ్రౌతమార్గములు దెలుపు
నలఘుపురాణార్థములఁ జొక్కఁ గురంగి, సామగానము విను సామజంబు

తే. ఖంజరీటంబు వైశేషికము విధించుఁ, గ్రౌంచమిథునంబు యోగవైఖరి భజించు
దరమె కొనియాడ ఘటజన్మతాపసాగ్ర, గణ్యపుణ్యాతమాశ్రమారణ్యభూమి. 113

సీ. బలుఁద్రాఁచుఠాచకూనలుఁబోలె నిగనిగ, జడిగొన్న నిడుదకెంజడలు గదల
నెఱసంజకెంజాయ కెదురుమొగ్గరములై, కనుపట్టువల్కలాగ్రములు దూల
నిండారుపండు రేయెండతండముమాడ్కిఁ, దనువున భస్మగుంఠనము నిగుడఁ
గ్రొంబచ్చిపవడంపుఁగొనకెంపుగలవ్రేళ్ల, గర్భాంగుళీయసందర్భ మమర.

తే. దళుకు తళుకని మెఱయుకుందనపుఁబసిఁడి, డాలుచిందువాడు యోగదండము ధరించి
వింధ్యనగమర్దిబహుశిష్యవితతి గొలువ, నెదురుగా వచ్చె ముని రాఘవేంద్రులకును.

చ. బిసరుహసూతిసన్నిభుఁ గృపీటభవోపముఁ గుంభజన్మతా
పసుఁ గని యర్ఘ్యపాద్యమధుపర్కసపర్యలచేఁ దదీయమా
నస మలరింప మౌని రఘునందనునిం గుశభద్రపీఠియం
దసదృశభక్తి నుంచి వినయాదరపూర్వము గాఁగ నిట్లనున్. 115

మ. ఎనయన్ సంయమిపూజ్య! మీ రిటకు నేఁ డేతెంచుటం జేసి నా
పను లెల్లన్ సమకూఱె నాతపము సాఫల్యంబునం బొల్చె శో
భనకీర్తిం బొగడొందె మత్కులము నాభాగ్యంబు లీడేఱె నా
జననం బర్థిఁ గృతార్థతం బొరసె సంసారార్ణవౌర్వానలా!. 116

వ. అనిన రఘూద్వహుం డమ్మహామహుం బ్రశంసింపం దొడంగె నిత్తెఱంగున. 117

క. గణనాతీతసముజ్జ్వల, గుణమణి! మునిలోకసింహ! కుంభజ! శుభకా
రణపుణ్యదేహ! భువనాం, గణముల నీసవతు సేయఁ గలరే తపసుల్?. 118

ఉ. వింధ్య మధిత్యకాకటకవిస్ఫుటపాదపపుష్పగుచ్ఛసౌ
గంధ్యము హేమధాతుమయకల్పితసంధ్యము బద్ధమేరుసా
గంధ్యము చండకేసరినికాయనిరాకృతభద్రదంతిద
ర్పాంధ్యముఁ గ్రుంగఁ ద్రొక్కితి మహాగుణభూషణ! సత్యభాషణా!. 119

క. వననిధి భవత్కరాంబుజ, మున నవమకరందబిందుముద్ర వహింపన్
వనమాలి యపుడు తద్వా, సనఁ గ్రోలన్ వ్రాలుతేటిచందము నొందెన్. 120

సీ. ఏవారిరాశిలో నించువిల్తునితల్లి, కలుము లీనెడువాలుగంటి పుట్టె
వేల్పులవేలుపు వెన్నుఁ డేమున్నీటఁ, బడగవానుపుమీఁదఁ బవ్వళించె
లచ్చికన్నియ యాడునచ్చనగుండ్లు నాఁ, గొండ లేవార్ధిలో నుండు నొకట
వేఁడిమంటలచేఁదువి త్తేపయోధిలోఁ, బాడమి యీశ్వరుకంఠభూష యయ్యె

తే. నట్టియాచుక్కమగవానియయ్యనొయ్యఁ, గొంటి నాపోశనం బొక్క గ్రుక్కనీవు
నీప్రభావంబు లోకఁదు వర్ణింపఁ గలఁడె?, పరమపుణ్య! యగస్త్యతాపసవరేణ్య!.

వ. అని నుతించిన. 122

పంచవటీప్రవేశము.

చ. సమధికపుణ్యశాలి ఘటసంభవుఁ డక్షయబాణతూణయు
గ్మముఁ బరదుర్జయాయుధసమాజము వైష్ణవచాపమున్ సమం
త్రముగ నొసంగి పఙ్క్తిరథనందను రాము బహూకరించి య
య్యమలచరిత్రుఁ బంచవటియందు వసింపఁగఁ బంచె బంచినన్. 123

తే. ఆసమకిసలయకుట్మలప్రసవఫలక, లాపదీపితవివిధపలాశపఙ్క్తిఁ
బంచవటిఁ బర్ణశాలఁ గావించి యచట, నునికిఁ జేసిరి రఘువంశయోధవరులు. 124

హేమంతర్తువర్ణనము.

చ. మరువకగంధిలంబులును మందరవిద్యుతులుం దుషారధూ
సరములు సర్వవాంఛితహసంతికముల్ సముదగ్రసౌరభా
గరుపరిలిప్తభోగియువకంఠతలంబులు నై తలిర్చె వా
సరములు దంతిసీత్కృతిపశంవదముల్ తుహినాగమంబునన్. 125

క. హిమసమయాక్రమభీతిన్, ద్యుమణిని జోష్ణంబు కొంత యునిచెనో! కావు
న్న మహీస్థలి నెక్కడి దల, ప్రమదాకుచసీమ నుష్ణభావము దలఁపన్?. 126

చ. అరసి నిరుష్ణశంకరకరాగ్నిజపాకుసుమేచ్ఛ గౌరి ప
గ్గతి యవతంసయోగ్య మని కైకొనఁ బూనుమదిన్ సరోజమం
దిరము మురారికౌస్తుభమణిం గల కీల యటంచుఁ దద్భుజాం
తరమున నిల్చె దుస్తర ముదగ్రహిమాగమ మెట్టివారికిన్. 127

క. అతిదుస్సహతరశిశిరా, గతభీతిం బఱచి యున్న గా ననలుఁ డహో!
శితికంఠనయనగోళ, స్థితి నొందెం గాక లేదె దిక్కాతనికిన్? 128

తే. తరణి వేసవతఱి మరుద్బాంధవాంశుఁ, జెంది దివసావసానంబు నందు నతని
యందుఁ దానొందుఁ జెందొనవింపు శశియు, శివలలాటాగ్నికడ నిల్చె శీతభీతి. 129

వ. అట్టిహిమాగమసమయంబు నిర్వర్తించి యంత. 130

క. సీతాశీతాంశుముఖీ,స్ఫీతోష్ణకుచోపగూహశీలనరీతిన్
ధూతాభియాతి రఘుపతి, చేతఃప్రీతిం దరించె శిశిరాగమమున్. 131

వ. తదనంతరంబ. 132

శూర్పణఖా కర్ణనాసచ్ఛేదనము.

క. వచ్చె మునిధైర్యధనహా, టచ్చర శూర్పణఖ విధువిడంబకశాదీ
ప్యచ్ఛతురవదన మదనశ, రోచ్ఛయసంతప్తయై రఘూత్తముకడకున్. 133

వ. వచ్చి యచ్చటం బరిభ్రమించుచు నదభ్రహావభావవిభ్రమవిలాసంబుల మించుచు
నటత్తటిద్వల్లీమతల్లి యుంబోలె నుల్లసిల్లి యల్లిబిల్లిఁ దెచ్చికోలువలపు దెలుపుకలుపు
కోలుఁదనంబులు సలుపుచు ని ట్లనియె. 134

చ. నను వరియింపు మోయి! నృపనందన! నీయసమానరూపమో
హనతనుసంగమంబులఁ గృతార్థత నొందుదు నన్ను నన్యకా
మిని యని చూడఁ జెల్లదు సుమీ! భవదీయగుణైకపాశబం
ధనమున నేఁ దగుల్పడినదానఁ దలంపు ఫలింపఁ జేయుమా. 135

క. పొందికకుఁ దగినయువతిన్, సందియ మొక్కింతవలదు జనవర! స్త్రీర
త్నం దుష్కులాదపి యనన్, విందుము గద శాస్త్రవేదివి గదా తలఁపన్!. 136

వ. అని బహుప్రకారంబులఁ బరవధూపరాఙ్ముఖాచారనిర్వికారాకారుం డగు కాకుత్స్థ
వీరుని వీనులకు ములుకు లగుబలుకులం బలుకుచుం గదియ నరిగి. 137

క. దక్కినదింబలె మాయువు, మక్కువ శూర్పణఖ మించుముచ్చికలకు రా
నక్కఱకు జంతరక్కసి, ముక్కరకున్ నోఁచకుండ ముక్కఱఁ జేసెన్. 138

క. ఆవికృతి నొంది మది నా, నావిధముల వలచి వచ్చినను ముక్కు సెవుల్
వోవు నని పలుకుగాథకుఁ, దావలమై నిలిచితింగదా నేఁ డనుచున్. 139

క. తా నాసఁ దొలఁగి చనియెన్, దానవతరళాక్షి యేకదారవ్రతులన్
భానుకులీనుల దశరథ, సూనులఁ గామించి విగతసుముఖత్వమునన్. 140

తే. చని జనస్థానమున కేఁగి దనుజభామ, కర్ణశూలంబులై వాల ఖరుని మ్రోల
రాఘవులచేత నైనపరాభవంబు, దెలిపెఁ దెలిపినఁ గలిగి దైతేయవరుఁడు. 141

క. తరుణీ! నినుఁ గారించిన, పొరహొచ్చెపునరులఁ బోరఁ బొరిగొనకున్నన్
ఖరనామధేయ మొప్పునె, ఖరనామమెకాక నాకు గర్వాహ్వనకున్!. 142

—— ఖరాసురాదివధ. ——

చ. అని పదునాల్గువేలు భయదాసురవీరులు గొల్వఁగా ఖరుం
డునుఁ ద్రిశిరుండు దూషణుఁడు నూల్కొని మచ్చర మెచ్చరింపఁగా
నని మొన కేఁగుదెంచి కవాలా ప్తకులీనులఁ గాంచి నవ్వి యి
మ్మనుజులు మమ్ము మార్కొన సమర్థులె? యంచుఁ దలంచి రయ్యెడన్. 143

క. ఖరసేనానానావిధ, శరపఙ్క్తిగభీరగుణవిశారదము ద్రా
శరధులఁ దార్కొనియెన్ దా, శరధుల నక్షయమహాస్త్రశరధులఁ దోడ్తోన్. 144

తే. కాఁకమించుబ వినుమానికింపుజోదు, మంచుగమిఁ గంచుమించు గావించుకరణిఁ
దరణికులమాళి విశిఖజాతములఁ దుముల, ఖరచమూముక్తశరపరంపరల నణఁచె. 145

ఉ. ఓర్చి రణాంగణంబున నిజోగ్రనిశాచరవీరసేనఁ బే
ర్చినఁ గాంచి యాత్రిశిరుఁ డాఖరదూషణులౌ నితండు స

ప్తార్చిరుదగ్రతేజుఁ డని యద్భుత మందిది తలంచి మ్రుగ్గురం
గూర్చునె ముండదయ్య మని సుందిరి యందిరి కార్ముకాస్త్రముల్. 146

వ. ఇట్లు దుర్గతి యగ్గిరీంద్రధీయం డగురఘువీరున కిట్లనిరి. 147

క. తగవా మగవారికి నిటు, మగువయెడం దెగువఁ జూప ? మాదృశవీరుల్
జగతిం గలవా ? దొరవా ?, మగఁటిమి గలరాచచందమా యిది ? యిహిహీ !. 148

క. దాకొని ఖడ్గాఖడ్గినొ, కాక కచాకచినొ బాణకౌశలముననో
నీకెద్ది యిష్ట మనికిఁ, దీకొనుమా యొకట మెచ్చితిమి నృపతనయా !. 149

వ. అని పలికి కినుకం దమ్ముంబు మునుకొనఁ గొనకొని. 150

తే. ఖరుఁడు రణవీరదనుజ శేఖరుఁడు గడఁగి, యేపు చూపుచుఁ గ్రొవ్వాడితూఁపులేయ
రాఘవశరాసనోజ్ఝితామోఘశరము, రాహువునుబోలె ఖరకరగ్రాహి యయ్యె. 151

తే. త్రిశిరుశరవృష్టి నాశుగోద్వృత్తి నడఁచె, రోషభూషణమాషణభీషణాస్త్ర
తతులఁ బ్రత్యస్త్రములఁ ద్రుంచెఁ దాఁకనీక, ఢాకఁ గాకుత్స్థనంశసుధాకరుండు.

మ. శశిరోచిష్ణుకళాకలాపవదనాబ్జాతుండు రాజన్యలో
కశిరోరత్నము చాపనైపుణపరిష్కారుండు నానాసుధీ
వశిరోలంబశరణ్యపాదకమలద్వంద్వుండు మాద్యత్ఖర
త్రిశిరోదూషణకంఠలుంఠన మొనర్చెం జండకాండంబులన్. 153

వ. ఇట్లు దుర్దశం జతుర్దశసహస్రదనుజసేనాసమేతంబుగాఁ దద్దోషాచరవీరత్రితయంబు లయంబు నొందినం గనుంగొని కనుంగొనల నశ్రుధారావర్షంబు దొరఁగ విషాదవేదనాజనితరోదనారభటిం బఱచి బొబ్బ చఱచుకొనుచు రఘువరవిరూపితవిన్నతముఖ యగు శూర్పణఖ విముఖత్వంబునం జని రఘుకులప్రదీపప్రతీపప్రతాపాటోపం బెఱింగించిన నదరిపడి యేమేమి ? యెక్కడెక్కడ ? నెవ్వఁడెవ్వఁ డిట్లుగావించినాఁడు ? మనుజులు దనుజులం జెనకువారైరే ? మంసాహారకంబు దందశూకంబును కురంగంబు సింగంబును బరిభవించుచందం బయ్యె నకటకటా ! యని వికటామర్షకుటిలజటిలభ్రుకుటీప్రకటనిటలతటుం డగుచు మాయోపాయధురంధరుం డగుపంక్తికంధరుండు నృపకుమారవంచనాపరాయణుండై తదాశ్రమంబుం జేరి మారీచసాహాయ్యంబు నెయ్యంబునం గోరి. 154

మారీచుఁడు రావణప్రేరితుఁడై బంగారులేడి యగుట.

క. మారీచా ! శూర్పణఖా, నారీవైరూప్యకరుని నరుని ఖరుని
బోరి పొరిగొన్నయుగ్రా, కారునిఁ గారింతుఁ దోడుగా రమ్మనుడున్. 155

క. జలధిఁ బడఁ గడచె మును నను, వలదు నరభ్రాంతి నీకు వైరం బేలా ?
బలవంతునితోఁ గొఱవిం, దలఁ గోఁకికొనంగఁ దగునె దనుజాధీశా !. 156

క. నరుఁడా యతండు ? వైశ్వా, నరుఁ డఖిలప్రతాపనైపుణి నతిదు
స్తరమాయాఖని యని నీ, తరమా యతనిన్ జయింపఁ ? దాఁకఁగలమా ?. 157

క. అనవుడు మారీచోక్తులు, వినక విధిప్రేరణంబు వెనుకొనఁగ దశా
ననుఁడు గడువేఁడుకొనినం, గనకమృగం బయ్యెఁ దాటకాతనయుండున్. 158

వ. ఇట్లు మాయాకురంగం బయి పతంగకులపుంగవపర్ణశాలాప్రాంగణంబుచెంగటం దోఁచె
నిత్తెఱంగున. 159

లయవిభాతి. కలికితిరితీపుసిరి దొలఁకుమఘువన్మణుల
కలుసు లగుస్నిభసుతలుసుజిగిమాపుల్
నలుగడలఁ గల్వవిరిపొలుపుపొలుపుం దెలుప
నతి నలినరాగరుచికలితనిజశృంగం
బుల బయలఁ జిమ్ముచును బలువగలఁ జంక్రమణ
విలసనచమత్క్రియలఁ బొలయుచు నిలయించున్
సొలయు నలయు న్మలయుఁ గలయుఁ గసవు ల్మెసవుఁ
దొలకరిమెఱుంగుక్రియ మెలఁకువలఁ దోఁచున్. 160

వ. ఇత్తెఱంగునం గుహనాకురంగంబు మెలంగం దొడంగిన. 161

శ్రీరాముఁడు సీతపనుపున మాయలేడిం దేఁబోవుట.

క. జనకకుమారీమణి యా, కనకకురంగంబు నెదురఁ గనుఁగొని రఘువీ
రునిఁ జూచి దేవ ! దీనిం, గొని తె మ్మనవుడుఁ బ్రియుండు కుతుకం బలరన్. 162

శా. డాయం బోయినఁ జిమ్ముఁ గొమ్ములఁ బ్రచండస్ఫూర్తి లంఘించు నే
చాయం జూచినఁ దోఁచుఁ గ్రొమ్మెఱుఁగునోజ న్నచ్చిక న్నిచ్చరా
మేయుఁబచ్చిక మచ్చికం గదిసి నమ్మించుం దనుం బట్టఁ బోఁ
బాయున్ ఖిట్టలయించు దౌ దిగుచు నప్పాటన్ మృగం బీగతిన్. 163

తే. ఇట్లు వెన్నాడి యలసి కా దిది మృగంబు, మాయయో యేమొ యైన నేమాయెననుచుఁ
గనలి కనకమయోగ్రాశుగంబు నఱుప, లేటిరాకొమ్మునడుచక్కి నాటుకొనిన. 164

క. శృంగత్రయంబుఁ దాల్చిన, భంగిఁ గురంగంబు గానఁబడి యప్పుడు నే
లం గూలె నార్తి హా ! సీ,తాంగన ! హా ! లక్ష్మణా ! యటంచుం బెలుచన్. 165

తే. అచట మాయాకురంగదీనారవంబు, విన్నయంతటిమాత్రన విన్నఁబోయి
సీత మూర్ఛాసమేతయై సేవదేరి, కాంతునియవస్థ కడలు లక్ష్మణుఁడు వినఁగ, 166

మ. అనణుస్వర్ణమయాంగచిత్రరుచి నా కయ్యొ మెకం బేటికిం
గనుపట్టెం ? గనుపట్టెఁ బో ! వనకురంగభ్రాంతిమై నెప్పట

ట్లనె యే నుండక పట్టితే నధిపు నేలా వేఁడితిన్ ? వేఁడినం
తనె వెన్నాడి బడిం జనం జనునె ? హా ! నాబుద్ధి యి ట్లుండెఁగా. 167

సీత రాముకడకు లక్ష్మణుం బంపుట.

వ. అని పొగిలి పొగిలి భూపుత్త్రి సౌమిత్త్రి కి ట్లనియె. 168

క. మాయన్న ! సుమిత్త్రాసుత !, మీయన్న రఘూద్వహుండు మృగబాధల నే
మాయెనో ! డాయం జనుమా, హా ! యనుజా ! లక్ష్మణా ! యటంచుం బిలిచెన్ 169

వ. అనిన విని. 170

ఉ. మానవతీమతల్లి వినుమా యనుమానము నొంద నేటి ? క
మ్మానవసింహమున్ హరిణమాత్త్రము నొంప సమర్థమే ? మరు
ద్దానవసిద్ధసాధ్యుల కతం డనిలోన నసాధ్యుఁ డెయ్యెడన్
హాని యొకింత లే దతని కాత్మఁ జలింపక యూరకుండుమా. 171

క. అఱకాలముల్లుగొన కిటుఁ, దిరిగి రఘుస్వామి యేఁగుదెంచున్ మదిలోఁ
దరుణీ ! వెఱవకు విపినాం, తరమున నిను విడిచి పోవఁ దగ దిఁక నాకున్. 172

క. అని చనక యున్నఁ గనలెడు, జనకసుతా శ్రుతికటూక్తిసందర్భంబుల్
వినలేక లక్ష్మణుం డటు, చనఁ బర్ణోటముఖుండు తపసిచాడ్పున నిలిచెన్. 173

రావణుఁడు సన్యాసియై సీతకడ కేతెంచుట.

చ. జలదముఁ బాయు రోహిణిగఁ దనర్చుచాడ్పున నాయకరత్నశూన్యమై
యలవడుహారవల్లరి క్రియన్ హరిణాంకుఁడు లేనిరాత్రియుం
బలె రవిఁ బాసి గానిలెడుపద్మినికై వడి వంత నొంది వ
ర్తిలెడుపతివ్రతన్ వసుమతీసుతఁ గాంచి దశాస్యుఁ డి ట్లనున్. 174

క. సన్యాసిని వన్యాశిని, గన్యా ! సీమంతవీథికాసిందూరో
పన్యాసిమృదుపదాంబుజ, ధన్యా ! సితకీర్తి ! భిక్ష దయసేయఁగదే. 175

క. నీపేరు పెంపు నెయ్యది ?, యేపుణ్యునిముద్దుపట్టి ? వియ్యుడుముల కీ
వోపుద జవ్వని ? యెవ్వనిఁ, జేపడె నీరూపలక్ష్మి ? చెపుమా నాకున్. 176

క. ముల్లోకంబుల నేలుదు, బల్లిదుఁడను గింకరులు సుపర్వులు నాకుం
గిల్లాకుపంపు సేయం, బల్లవలవకృద్విలాసపదవదకమలా ?. 177

శా. వాక్కాంతాద్రిసుతారమేశులకు దుర్వారుండ నెందున్ హవి
ర్భుక్కంజాప్తసుధాకరుల్ పనులకుం బూనన్ మరుచ్చాలికా
ప్రక్కాంతాంఘ్రితలుండ ధన్యుఁడ మహాసౌభాగ్యభాగ్యోన్నతిన్
దిక్కాలంకపకీర్తి రావణుఁడ నాతీ ! లాఁతిఁగాఁ జూడకే. 178

తే. సురగరుడసిద్ధసాధ్యకింపురుషసతులఁ, దివిరి మోఱపెట్టి జెఱఁబట్టి తెచ్చినాఁడ
వారలయగణ్యరూపలావణ్యతతులు, బాల ! నీకాలిగోరునఁ బోల వరయ. 179

క. క్రొవ్విరిసిరి నగునీమే, నవ్విధి యెవ్విధి విధించె నాశ్చర్యం బీ
వెవ్వనియెలజవ్వని ? విపు, డివ్వని వాల్గంటి నొగుల నేలా యింటిన్ ?. 180

సీ. వనజలోచన ! ఘనాఘనము నేవర్ణంబు, గురియుఁ మన్నను గాని కురియ వెఱచు
నిందిందిరాలక ! యిందుఁడే వెన్నెల, గాయు మన్నను గాని కాయ వెఱచు
వెలఁది ! నెత్తమ్మిపూవిందు విస్ఫీది నే, వెలుఁగు మన్నను గాని వెలుఁగ వెఱచు
మదిరాక్షి ! వలిగాడ్పు కోదమనెత్తావి నేఁ, బొలయు మన్నను గాని పొలయ వెఱచు
తే. నతివ ! యరిగాపు లఖిలదిక్పతులు నాకు, నాకు లెల్లను గింకరుల్ నళినవదన !
పడఁతి నాపెట్టుచెట్లు కల్పద్రుమములు, పొలఁతి ! ముల్లోకముల కేన పో విభుండ.

ఉ. చాన ! తలంపురాచలునచట్లును వేలుపుఁ జెట్లు గమ్మపూఁ
దేనియకాల్వపట్లును మదీయనిశాంతమునన్ దనర్చు న
చ్చో నిను నిచ్చనిచ్చలును సొంపుల ముంపుదు రమ్ము వెంబడిన్
బూని భజింప నీయనుఁగుబోటులఁ జేయుదు నావధూటులన్. 182

వ. అని పలుక నలుక కన్గొనలకెలంకులం దొలంకఁ గన్నీరు మున్నీరై ప్రవహింపఁ
గంపితాంగి యై యి ట్లనియె. 183

సీత రావణుం దూఱుట.

చ. నను రఘువీరపత్నిఁ గులనాశక ! పట్టఁదలంచె దొంటిఁ గా
ననమున నుండఁగా ఫణిఫణామణిసింహనఖాగ్రలగ్నమో
హనతరమౌక్తికంబును సమర్థుఁడె కైకొన నెవ్వఁడేనియున్ ?
జను నె దురుక్తు లాడ ? నని సారెకు నాథుఁ దలంచి క్రమ్మఱన్. 184

క. ఆసమయంబున భూతన, యాసాధ్వి యసాధ్య యగుట కలిగి నిశాటా
గ్రేసరుఁడాత్మ్మసాహస, న్యాసిత్వం బుజ్జగించి యాభీలుండై. 185

క. ఆకాంతకుఁ గనుపట్టెన్, భీకరదంష్ట్రాకరాళవిటపెటరవరో
షాకల్పప్రియవాగ్జ, ల్పాకముఖుం డగుచు దైత్యపతి యుద్ధతుఁడై. 186

ఉ. అప్పుడు దానవాధముభయంకరరూపముఁ జూచి సాధ్వసం
బుప్పతిలన్ మహీతనయ యుర్విర వ్రాలె హరిత్కరీంద్రముల్
గొప్పటి కూలి తూలె రజనీచరభాస్కరబింబముల్ రుచుల్
దప్పె సమస్తతారకవితానము రాలె నరాళభంగులన్. 187

వ. ఆసమయంబున. 188

రావణుండు సీత నెత్తుకొని పోవుట.

క. కన్నియ తలమానిక మగు, నన్నాగటిచాలిఁ జేరియతివఁ జిరికిఁ
బెన్నుద్ది నెత్తుకొని చని, యన్నీచుఁడు రథముమీఁద నవు డిడుకొనియెన్. 189

క. నీవసుమతివై యేగతి, నోవసుమతి ! న న్సహించె? దోఖగవరులా
రా ! వీక్షింపుఁడు నాదెసఁ, గావుఁడు వనమృగములార ! కన్య ననాథన్. 190

రావణజటాయువుల ద్వంద్వయుద్ధము.

క. అని పలికెడుజానకిమొఱ, విని కెరలి జటాయు నభోవీథిం జను న
ద్దనుజాధమునిం గనుఁగొని, యనివారణఁ జనకు చనకు మని యిట్లనియెన్. 191

క. మాయమ్మ రాముసతి గొని, పోయెదు దుశ్శీల ! నిన్నుఁ బోరిగొనకున్నన్
నాయది లావె తలంపక ?, నాయది విక్రమమె ? కనుము నాక్రియ యనుచున్. 192

క. తల్లీ ! సాధ్వీవంశమ, తల్లీ ! మది తల్లడిల్లి తరిలకు పరయో
షిల్లోలు వీనిఁ ద్రుంతు మ, రుల్లోకవిరోధి ఫణి గరుత్మల్లీలన్. 193

వ. అన విని యద్దురాపపాపజాతి యగునిర్జరారాతి యిట్లనియె. 194

క. పులుఁగా ! నీకొలదితలం, పులుగా విని నాకు నాలమున నెదురు నిలిం
పులుగారు వలుప దియ్యాఱ, పులు గానిల నేల తొలఁగి పొమ్మా యనుడున్. 195

చ. బలియుఁడ ! నీయెడాటమునఁ బక్షినిగాఁ బ్రతిపక్షవృత్తి నీ
తల లవనీతలంబుదెసఁ దాళఫలాకృతి రాల లీలమై
జలజల డుల్లు నిల్లు ననిచక్కిఁ బతంగకులీనుభార్య ని
ర్మలతరచర్య డించి చనుమా మనుమా మనుజాశనాధమా !. 196

క. అని యలుగు పులుగు వెనుకొని, మునుకొని చనుఁ జనకు జనకుముద్దులతనయన్
సనయన్ విడు విడు విడు మను, ఘనతరధరశిఖరనఖరహతిఁ జింతించున్. 197

క. దంచున్ జరణాంచలములఁ, గించుఁదనం బంచు ముదలకించున్ ముంచున్
కొంచున్ విదళనచంచూ, దంచచ్చంచూపుటస్ఫుటాఘాతములన్. 198

వ. అప్పు డప్పతంగపుంగవుండు దనుజకుంజరంబు పింజపింజం గఱవన్ దొరఁగునిశితశర పంజరంబునన్ గొంతినడి గట్టునడి బెట్టునడి వెడలి యత్తూపుగములంచుత్తుమురుగాఁ గొట్టి మట్టాడి యట్టహాసంబు చేసి డాసి రేసి కినుకంజూచి యేచి లాచి ఖరమరీచి రోచిష్ణుప్రతాపాటోపంబున మించి చంచూపుటంబులు దీటుకొని దాటుకొని శితకోటిసఖసఖముఖతోటిపరిపాటిం దవంగంబు భంగంబు గావించి చించి చెండాడుమన్ జెండాడుచంచంబుఁ దెఱపుమఁ బ్రడీనోడ్డీనగతుల మెఱసి చండతర గురుగరుదురుమరుత్పరంపరం బెంపఱఁ గంపంబు నొందింపుచు జానకీమనోభయంబు వారింపుచుఁ దారింపుచు మెలంగం గనుంగొని యక్కించురక్కసిమొగం దుద్దండగతి

నార్చుచుం గవిసి విశిష్టద్విజవరముష్టిఁ గొమ్మని పొడిచి కడచి గదఁగొని యిది గదా బలారిభంగగదాకృతిం ద్వదీయరక్తమాంసంబులు పీల్చ నున్నది గదా యటంచు నొంచినం గినుక వెనుక తియ్యక డయ్యక యయ్యకల్మషుండు ఘనవిపక్షవిక్షోభక్రియావిచక్షణస్వపక్షవిక్షేపవాతనిర్ఘాతం బయి తూలి గాలిపటంబువిధంబున రథం బంతరిక్షంబునం దిరుగుచుండ నొనర్చుచు సమ్మదంబును మదంబును హెచ్చ మచ్చరం బిచ్చం బెచ్చుపెరుగం జెచ్చెరం జొచ్చి క్రచ్చి యొచ్చెంబు లేనియచ్చలంబుల నుచ్చలచ్చరణాంచలంబుల నొంచి విచ్చలవిడి యచ్చుపడ నిచ్చలం బగునచ్చలంబున హెచ్చరిక పిచ్చలింప ప్రచ్చుచు రఘువరుల సచ్చరితోచ్చయంబు లుచ్చరింపుచుఁ దొచ్చెంబుల ఱొచ్చుసేయుచు మెచ్చుచుం గయ్యంపుఁబచ్చం జొచ్చుఱకుపలుకు కొఱకంచు వెచ్చఁదనంబు లిచ్చుచు నచ్చెరుపడి వియచ్చరు ల్వచ్చి రచ్చగొని సూడ నూడు మిగుల నిట్లు పులుఁగు కలగుండువఱచి చఱచినం గనలి దనుజుండు గడిమిం బిడుగులు వడువడువునం దొడరి తడఁబడక వడిఁ గడలుకొన నెడనెడ వెడవెడ నార్చుచుఁ గడు గడుసుఁదన మడర బొమముడి సుడిగొన జడిగొనఁ బిడికిళ్ళఁ బొడిచి యడఁచినం గడల కెడయక యొడలిబడలికం దడయక బెడఁగుఁదనంబు నిగుడ నొడిచి నిశితనఖముఖంబుల ముఖంబుల జీరుచుఁ దారుచు నుక్కుఁగల యెక్కలం బ్రత్యగ్రజాగ్రదుగ్రోదగ్రబలసమగ్రతాగ్రహంబుల నిగ్రహించి విగ్రహంబు చివ్వుచుం గ్రొవ్వుచుం గాలకీలికీలాభీలకోపాటోపంబున మొత్తుచు నొత్తుచుం డత్తరంబునం దాఁకుచు నూకుచుఁ బేరెంబు వాఱుచుఁ దూఱుచుఁ బెనంగుచు నేగుచుఁ బొరలుచుం గెరలుచు నలయుచుఁ దెలియుచు విక్రమంబున నాక్రమించుచుఁ బొంగి నింగినుండి సురలు విరులు గురియ నొఱయు నసురవరుముక్కుఁ జెక్కు నక్కునుక్కు నెక్కునం బెక్కువగలం జించి జీకాకుపఱచి చఱచినం బెల్లు శోషిల్లి యుల్లంబునం దెలిసి మఱియు సంగరోన్ముఖుం డయి జటాయువున కిట్లనియె. 199

క. నీవు వయోవృద్ధుండవు, గావున మన్నించినాఁడఁ గా కెటులైనం
బోవిడుతునె నినుఁ ద్రిజగ, ద్రావణురావణుని నన్నుఁ దరమే గెలువన్?. 200

వ. అనిన విని పతంగపుంగవుం డిట్లనియె. 201

ఉ. రావణ! రావణా! గెలువ రా దనరా దజుఁ డిచ్చినాఁడొ యీ
కావర? మింత కావర మిఁకం దగ దూరక పొమ్ము జానకీ
దేవిఁ ద్రిలోకపావనిఁ బతివ్రత దీవ్రత దించి యాక్రియం
బోవక తక్కలేని నినుఁ బోర గరుద్ధతి నొంతు నుద్ధతిన్. 202

క. నావుడుఁ గల్పాంతఫణి, గ్రైవేయకజాగ్రదుగ్రగతిఁ గదిసి దశ
గ్రీవుఁ డసిఁ గసిమసంగిన, లావరి యగుపులుఁగు ఱేఁడు లావఱి వడియెన్. 203

రావణుఁడు లంకఁజేరి సీత నశోకవని నుంచుట.

మ. అపు డాపక్షిమగండు రక్కసులజియ్యం దాఁకి యబ్బంగి ను
గ్రపుఁగయ్యం బొనరించి మూర్ఛిల బలాత్కారంబునన్ వాఁడు లో
కపవిత్రన్ జనకక్షితీశతనయన్ గాకుత్స్థవీరాంఘ్రిప
ద్మపటుధ్యానపరాయణన్ రథముమీఁదన్ నిల్పికొంచున్ జనెన్. 204

తే. పోవు నెడఁ బ్రోన నప్పుడప్పుడమిపట్టి, యడుగుఁ గెందామరపసిండియందె వడియెఁ
దరణికులకర్త వచ్చెనో ధరణితనయ, వార్త రఘుభర్తకెఱిఁగింపవలసి యనఁగ. 205

క. తనయాపహరణవేదన, యొనఁగూడినరత్నగర్భ నూరార్చుటకుం
జనులీల రాలె సీతా, స్తనముక్తామణులు గుణములు తెగనవు లెందున్. 206

వ. ఇవ్విధంబున. 207

తే. కలమరాత్మీయవంశంబుఁ గాల్చికొనఁగఁ, బొగసి మండెడుకొఱవిఁ గొంపోవుకరణిఁ
గీర్ణచికురసువర్గ సువర్ణగాత్రి, జనకనృపపుత్రిఁ గొనిపోయె దనుజవిభుఁడు. 208

క. నరులార! కానరే కిన్నరులారా! యడ్డపడరె నానాధరణీ
సురులార! వేఁడికొనరే, సురలారా? దనుజుఁ దునుమఁ జూడరె కరుణన్. 209

ఉ. హా జనకక్షితీశ! దనుజాధము వీని హరించి పోవె రా
వే జనయిత్రి! ధాత్రి! వినరే వనదేవత లాలకించరే
భూజనులార! యాఁదు మొఱ ప్రోవగ సూర్యసుధాంశులార! ని
ర్వ్యాజకృపాభిరాముని రఘూరాముని భామినిఁ జూడరే దయన్. 210

క. అని యివ్విధమున వేఁడుచు, వనవననిధిగిరిసరిత్ప్రవాహప్రతతిం
దనుమధ్య గడచి చనియెన్, వినువీథి విలాపముఖరవిహ్వలముఖి యై. 211

తే. శీతలద్రుమసముదీర్ణభూతలములఁ, గలువనెలవుల చలువల నిలిచి నిలిచి
భయము నయమును జూపుచుఁ బత్తి కంతుఁ, దూఱడించుచుఁ జని సీత నూఱడించె.

క. పంకజలోచన సీత శ, శాంకముఖీమణి దశాననానూననిరా
తంకపరిపాలనాంకన్, లంకన్ దుష్కృత్రిమయకళంకన్ గనియెన్. 213

మ. కని భీతిం జనుదెంచుజానకి జగత్కళ్యాణి నాత్మీయర
త్ననిశాంతోపవనంబునం దునిచి యాదైత్యేంద్రుఁ డత్తన్వికిన్
దనరన్ నెయ్యము దియ్యముం గలవిదగ్ధస్నిగ్ధముగ్ధాసురాం
గనలన్ గావలికట్టడల్ జతనముల్ గా నుండఁ బంచెం దగన్. 214

రామలక్ష్మణులు సీతఁ గానక పలవించుట.

తే. అంత నక్కడ మాయామృగాపహరణ, మాచరించి భుజావిక్రమాభిరాముఁ
డగుచు రాముఁడు చనుచుండి మగిడితోప, నెదురుగాఁ దమ్ముఁడే తేరఁ గదిసి పలికె.

ఉత్సాహ. మేలువింటిజోద వాజ్ఞమీఱి భూకుమారి నా
వాలుగంటి నొంటి డించి వచ్చినాఁడ వేల? యీ
వేళ నిట్లు సేయ ధర్మమే? నిశాచరాధిపో
ద్వేలమాయ లీవెఱుంగవే? యహో! సహోదరా!. 216

క. నాయాన నడుచుసుకృతివి, నాయాన నతిక్రమించి నాగారాపుం
జాయ వని డించి యొక్కటిఁ, జేయం బెడఁబాయ నీవు సెల్లునె యనుజా!. 217

వ. అనిన విని లక్ష్మణుం డిట్లనియె. 218

చ. అపహృతజీవమై పడెడునప్పుడు లక్ష్మణ! హా! యటంచు న
క్కపటమృగంబు నీయెలుఁగు గాఁ బిలువన్ విని సీత భీతిన్
గృపణతఁ బిల్చి రాఘవున కేమియవస్థయొ చూచి రమ్ము నా
విపులతరార్తి మాన్పు మని వేఁడిన నేనిటు లంటి సాధ్వికిన్. 219

చ. విపదపహర్త యైనరఘువీరునకుం దురవస్థ రాదు నీ
విపుడు దలంకి యొండొకటి యెన్నక మిన్నక యుండు మమ్మ! యి
వ్విపినమునందు నొంటి నిను వీడ్కొనరా దని పల్క నల్కదో
షపువచనంబు లాడ నవి సైపక వచ్చితి దేవ! నావుడున్. 220

తే. ఎంత యైనను వని నొంటి నింతి డించి, తగదు చనుదేర నెఱుఁగవే దైత్యమాయ?
యైన వచ్చితి విఁక సైన నరుగవలయు, సుగ మునుకల్గఁ బద పర్ణశాలకడకు. 221

క. అని పర్ణశాల డగ్గఱఁ, జనుదెంచి యిదేమి నేఁడు జానకి మెలఁగం
గనరాదు చిన్నఁబోయిన, దని వంతం గాంచుఁ గాంత యడుగిడుజాడల్. 222

తే. తమిగమియుఁ గాంత గాంతుఁ డంతటను జూచుఁ, జూచి లక్ష్మణ! చాననిచ్చోటఁ గాన
మాయయో! సీతమనయాశ్రమంబు గాదొ!, కలయొ నిక్కమొ! యిది నాకుఁ దెలుపుమంచు.

ఉ. చెంగినతాల్మి కల్మి రఘుసింహము డెందమునందుఁ గుంది పే
రంగదఁ బర్ణశాల కలయంగను ముంగిటఁ జెంగటం గనున్
నింగిఁ గనున్ మహిం గను వనిం గనుఁ బల్మఱునుం గనున్ దశా
శాంగణభూము లేమి యనుజా? యను డాగితివే సతీ? యనున్.

ఉ. జాయను జూపవేమి? యనుజా! యను నవ్విధి యెంతఁ జేసె నా
రా! యను నాదుగుండె బలురా యనునాత్మపరాక్రమోన్నతుల్
రోయును గాననాంతరము రోయును దుష్టకురంగచేష్టను
మ్మా యను జానకీ! దనుజమాయను గ్రుంకితె పల్కుమా యనున్. 225

క. గిరులన్ దరులం బఱులన్, గురులన్ గురుతరుల మరల మరలన్ వెనుకన్
విరివిరిపొదలన్ రొదలన్, బొరిఁబొరిఁ గను విను వియుక్తిఁ బొరలున్ దొరలున్,

చ. తమిఁ గుచకుంభయుగ్మఘనత న్నిరసించుననుచు గంధనా
గము కబళించె నొక్కొ! గజగామిని గావున నొంచె నొక్కొ! సిం
గము హరిమధ్య గానఁ గినుకన్ శరభంబు వధించెనొక్కొ! య
క్కమలదళాక్షిఁ గాక పొడకట్టదె యింతకు నాకు లక్ష్మణా!. 227

క. పులినకటి మీనలోచన, సలిలభ్రమనాభి చక్రసముకుచ మాద్య
త్కలహంసగమన వికస, న్నలినాస్య వహితగంగ నదియై నదియో. 228

క. పద్వాలసికతిలపంకిల, శాద్వలశర్కరిలసీమ జనకజ నవలా
నుద్వధిపవదన వెదకుచున్, రాడ్వంశపయోధివిధుఁడు రఘుపతి నంతన్. 229

చ. నలినముఖిన్ లతాంగిఁ బులినప్రతిబింబనితంబబింబఁ గుం
దిలకుచ సింహమధ్య హరిణీనయనన్ నలినీవనీధునీ
స్థలగిరితుంగశృంగసముదాయములన్ బరికించు నించు శా
ద్వలముల పట్టుగాంచు రఘువల్లభుఁ డట్టితటిన్ బోరింబోరిన్. 230

సీ. మాతులుంగంబులఁ జూతలుంగంబుల, నీరంధ్ర మగుపట్ల నెమకి నెమకి
భిల్లపల్లులచెంత ఫుల్లమల్లులపొంత, నదనద యొదవంగ వెదకి వెదకి
కోలఁకులఁ బొదరింటికోలఁకుల దీపించు, నభిరామసీమల వగసి వగసి
బలుతేటి నెలవుల సెలయేటిచలువల, శోభిల్లుచోటులఁ జూచిచూచి
తే. పుడమిపట్టిని గానక పొక్కిపొక్కి, విరహదావాగ్నివేదన వేఁగివేఁగి
దుర్భరవిచారడోలలఁ దూఁగితూఁగి, తూలు విభుఁడిట్లు దైవంబు దూఱిదూఱి. 231

క. వనిత కుహనామృగధ్వని, విని నా హాహానినాదవేదన యని య
వ్వనవహ్నిఁ బ్రవేశించెనో, యని యెంతయు నంత నంతకంతకుఁ గుందున్. 232

వ. మఱియు వెదకుచుం జనిచని వియోగవేదనాకులమనస్కుండై యక్కాననంబున నొ
క్కయెడ నురుతరుసరిద్విశేషంబులు గనుంగొని యిట్లనియె 233

తే. మాట లెఱుఁగమిఁ దమి లేళ్లు మగునజాడ, తెలుపుమాడ్కిఁ దృణాస్వాదకలన మాని
మోములెత్తి కనుంగొన రామచంద్రుఁ, డమ్మెకంబులఁ గూర్చి యిట్లనుచుఁ బలికె. 234

తే. వారువంబులు గాదుప్పదేవరకు మీరు, మీకుఁ జోరరానిచోటులు లేకయుంట
యేనెఱుంగుదుఁ గానరే యిందువదన, హరిణలోచన సీత నో హరిణులార!. 235

చ. మిము మునువేఁటలాడి కడిమిన్ నొగిలించుమహాపరాధమున్
రమణినిశాతదీర్ఘతరరంగదపాంగములన్ జయించు నే
రమును సహించి చూపుఁడు కురంగములార! లతాంగిచన్నమా
ర్గము శశిమౌళిమస్తకకరంబులు మీకు విహారధామముల్. 236

మ. సొగసుంబల్కులఁ జిల్కలన్ బెళుకుమించుం జూపులన్ లేళ్ళ నం

చగమి న్నెన్నడఁ గప్పుకొప్పు మెఱుఁగుం జాయన్ మయూరంబులన్
బొగిలించెన్ నొగిలించె నొంచె గెలిచెన్ బూఁబోఁడి కీయంచలన్
బనా ంపగ యానుకూల్యవిధిమత్ప్రాణేశ్వరిం జూపవే. 237

క వనదేవత! కానవుగద, మనుపనుభూజాకృతిన్ లతాంగిని నీవై
నను రాజహంసగమనన్, గనవే కమలాభిరామ! కమలాకరమా!. 238

ఉత్సాహ. అంగనాలలామఁ గానవా లతాకురంగ! మా
తంగమా! భుజంగమా! పతంగమా! సురంగమా!
లుంగమా! లవంగ! మాతులుంగ! మాధవీపట
ద్భృంగమా! వనీరమా! కరీరమా! సమీరమా! 239

క. కుందములార! పలుకవగ, లం దన్వికి మీకునుం గలదు బాంధవ మా
యిందుముఖిఁ జూపుఁ డౌదల, నందెను నట్లయిన విరివి యగుమీ సొబగుల్ 240

సీ. అదె లతాతన్వి యొప్పునవీప్సకొప్పని, పటుకలాపికలాపభరముఁ జూచు
నవె తన్వితరళతరాపాంగరుచు లని, సారంగదృక్పకచ్ఛకలుచూచు
నవె జనరాలిమోహనపుఁ బాలిండ్లని, పరువడిఁ గుంభికుంభములు చూచు
నదె కోకిలాలాప యసి కూతలను నని, యేగుంగుపగర లేఁగొనుఁ జూచుఁ

తే. జూచుచుఁ దగ్గఱుఁ గమ్మ ఁజూచు మాలఁ, బొరఁ ఁ గెగలు విరోగాగ్నిఁ బొగులునొగులు
నిచటి కేగితె ప్రాణేశ్వరి! యటంచుఁ, జీరు వగఁదాను నారఘువీరుఁ డిటులు. 241

తే. తనరు నినుఁ బాసి యొకముహూర్తంబు బ్రహ్మ, కల్పమై మించఁగా రేవగళ్లు నేను
గడపుచున్నాఁడ నందుకుఁ గర్ణ నాక్షి. కఠినగుణమును నాకు లోఁ సరసిజాక్షి!. 242

చ. అవిరళకంటకోపలకులాకుల మిట్టిమఖుండ సండకా
టవిఁ జనువప్పు డక్కటకటా! గమణీమణీయపాదప
ల్లవయుగ మెట్టు లోర్చెనో యిలాధరఘోరదరీనిరీక్షణ
ప్రవణతె నెట్లు చెందెనో కో పాపనిధీ! సుచిత్త సుత్తతిన్ 243

తే పుడమిపుట్టువు ... పుష్పఁబోఁడి ... స్త సైగోఁ ను మీకు భూజమ్ములార!
నొం నీడయు గుమఁ గాపాడుఁ డరసి, యభిగాతైఁ ఫలావాప్తి యగు నిజంబు.

తే అనుచు నష్టత్రస్నాత్త్రి నట్లువిభ్రమించు, కలయఁ జూచుచు నాభిముఖ్యమునఁ జనుచు
విరహసంతాపవివశుఁ డైవిపినవీథి, వెలఁది క్రొవ్వెదరాలు క్రొవ్విరులు గనియె. 245

తే. జనకజాలకసహజవాసనలఁ దెలుపు, క్రొవ్విరులు గాంచి మతియును గొన్ని నెఱయు
విమలతరతారహారదామములు గాంచి, యందియును గాంచి మోదంబునం దెవిభుఁడు.

వ. అంతటం జని చని యగ్రభాగంబున ధాతుమయశైలశృంగసమరుధిరసిక్తకాయుం గంఠగతప్రాణవాయు జటాయుం గనుంగొనె నప్పుడు. 247

క. కని రాక్షసబుద్ధిం జని, యినకులసింహము జిఘాంస నెవ్వాఁడవురా?
యని నన్నుఁ జెనకవచ్చిన, దనుజుఁడవో? పలుకు మన నతం డిట్లనియెన్. 248

జటాయువు రామునకు సీతావృత్తాంతముఁ జెప్పుట.

చ. విను రఘువీర! నీ వెఱుఁగవే నన్నుఁ? జేరు జటాయు వండ్రు నీ
జనకుసఖుండ నజ్జనకజాత భవత్కులపాలికం దశా
ననుఁ డనువాఁడు గైకొని చనం గని వార్కొని యిట్లు సెప్పి నిన్
గనుఁగొనునంతకుం నిలుపఁ గల్గితి నంచుఁ దొలంగెఁ బ్రాణముల్. 249

చ. అతఁడు నిజాగ్రభాగమున నప్పుడు మేను దొలంగ ఖిన్నుఁడై
యతనికిఁ దండ్రికిన్ బలె నిరంతరభక్తియథావిధిన్ స్వధా
హుతివహసత్క్రియల్ సలిపి యొక్కటఁ బంచె శచీసహాయ మి
త్రత దళుకొత్తు నా దశరథక్షితిపాలునితోడి చెల్మికిన్. 250

వ. అంతట నచ్చోటు గడచి చని చని. 251

క. ధీజనవంద్యుఁడు సురముని, పూజనయోగ్యుండు నగువిభుండు వధించెన్
యోజనదీర్ఘభుజంగవి, భాజనచరితాత్రైకబంధుఁ గబంధున్. 252

వ. తదనంతరంబున నద్దనుజుండు ప్రాణప్రయాణసమయంబునం గొంత యుపకారంబు చేసెదంగాక యని రామలక్ష్మణులం బిలిచి యిట్లనియె. సూర్యసూనుండు సుగ్రీవుం డను వాఁడు వానరేశ్వరుండు పుణ్యుండు వాలిచేతఁ దిరస్కృతుం డయి కళత్రధాత్రీరాజ్య రహితుం డయి ఋశ్యమూకాచలంబున నుండు నక్కపివీరుండు మిమ్ము శరణంబు నొంది మీకు సాయంబు సేయు నందువలన మీతలంపులు ఫలించు నిలింపులిం పులం జరింపుదురు చనుం డని తెరువుఁ జూపి పంపఁ బంపఁ దఱియ నరిగి రప్పుడు. 253

రామలక్ష్మణులు పంపాసరోవరముఁ గాంచుట.

తే. తనరు వనదేవతారత్నదర్పణంబుఁ, బాశహస్తపరిస్ఫుటస్ఫటికగృహము
నై విరాజిల్లు పంపాసరోవరంబుఁ, గాంచె హంసకులస్వామి కౌతుకమున. 254

తే. మత్స్యకూర్మావతారసామగ్రిఁ గాంచి, యహీనకరివంశమునఁ బొల్చి యహరహంబు
లక్ష్మణాన్వితగతిఁ దనలాగు దొరయఁ, నట్టి పంపాసరోవరం బపుడు గాంచె. 255

ఉ. కద్రువికాస్వ వాచవులుగా విహరించి తిటీపటీరని
ర్ఝద్రులతాంతకాంతనవనీపవనీతితులం దెమల్చి హా
రిద్రులతావిహారిశబరీకబరీహతిఁ గుంది పంప న
త్యుద్రతరోర్మిఁ గ్రుంకి రఘుకుంజరుఁ జూడ్కిఁ గమ్మతెమ్మెరల్. 256

శా. ఆపంపాసరసీతటిం బ్రథితబాహావిక్రముల్ చాపవి
ద్యాపారీణులు రాజసుతుల్ నిలువఁగా నాఋశ్యమూకాద్రిసా
నూపాంతస్థలి నుండు సూర్యసుతుఁ డార్యోద్గీతచర్యుండు సం
తాపం బాత్మ జనింప మంత్రులకు నంతటన్ వంతతో ని ట్లనున్. 257

తే. వాలిపంపున నొక్కొ! యెవ్వారొ వీరు?, లదె యలౌకికతేజస్కు లమితబలులు
బాణబాణాసనకలాపపాణు లిటను, నేఁగుదెంచిరి కనుఁడు మంత్రీంద్రులార!. 258

రామలక్ష్మణులఁజూచి సుగ్రీవుఁడు భీతిల్లుట.

వ. అనిన సుగ్రీవునిమంత్రులుం దదీయనిఖిలవానరవీరులుం గూడి యకోటిసూర్యతే
జోవిరాజమానాకారుల రఘువీరులం గనుంగొని భయకంపితాంగు లయి కలంగి గిరిశిఖర
తరుశాఖాచంక్రమణంబులం బఱచి వెఱచి పలుదెసలకుం దొలంగిన వారలలోన ధీరో
దారవిచారుం డగుసమీరకుమారుం డి ట్లనియె. 259

తే. వాలిదొరయును వీర లవ్వాలిఁ గొలుచు, వారు నైపంప వచ్చినవారు గారు
వాలిఁ బరిమార్చి నిను రాజ్య మేలఁజేయ, వచ్చి పొడకట్టుధర్మదేవతులు గాని. 260

చ. అన విని సంతసిల్లి హరిదశ్వకుమారకుఁ డిట్లు పల్కెఁ ర
మ్మనిలతనూజ! నాకుఁ బరమాప్తుఁడ వీ వలధార్మికుల్ తపో
ధన నృపవీరవేషములు దాల్చుట యేమికతంబొ? యేటికి
వ్వనమున నిల్చిరో? యెచటివారలొ? వారి నెఱింగి రమ్మనన్. 261

హనుమంతుఁడు రామలక్ష్మణులఁజూచి మాటలాడుట.

తే. అట్లకాకని మునివేష మధిగమించి, పంపకడఁ దమ్మిదొరచూలి పంప వచ్చి
గాడ్పుకొమరుండు రామలక్ష్మణులఁ గాంచి, పలికె భయభక్తియుక్తు లేర్పడఁగ నిట్లు.

ఉ. ఎక్కడివారు మీరు జగదేకమనోహరు? లుగ్రకాననం
బిక్కడి కేలవచ్చితిరి? యీజటివేషము పూననేమి? యీ
యెక్కటిజోదుబాగులు వహించితి రేల? వెలుంగఁ జేయు న
ల్దిక్కులు మీశరీరపటుదీధితి చోద్యము దెల్పుఁ డిన్నియున్. 263

వ. అనిన విని మనవృత్తాంత మంతయుఁ దెలుపు మనిన లక్ష్మణుండు సవినయుం డగు వా
యుతనయునిం గూర్చి యి ట్లనియె. 264

రామసుగ్రీవసల్లాపము.

సీ. దశరథుం డనెడుభూధవసార్వభౌమున, కగ్రపుత్త్రుఁడు రాముఁ డమ్మహాత్ముఁ
డతనితమ్ముఁడ లక్ష్మణాభిధానుఁడ నేను, పితృవాక్యపాలనవ్రతము నెఱపి
రాజ్యంబు విడిచి ఘోరవనంబులకు రాఁగ, వారాముసతి సీత ననఘచరితఁ

కపటజటిత్వమార్గమున నొక్కఋషులుండు, మానవాధుఁడు మేము లేనివెనుకఁ
తే. బర్ణశాలాంతరంబున ఫలపలాశ, జలము లాహారముగ నిష్ఠ సలుపుచుండ
వచ్చి కొనిపోయె సతి పులివాతఁ జిక్కు, కొదమలేడియుంబలె వడంకుచును జనియె. 265
క. చనుచో వెదకుచు మార్గం, బున దైత్యుని యంగమచ్చములు గన్గొని యం
తనె పువ్వుఁబోఁడిజాడలు, గని వింటిమి పులుఁగుచెప్పఁగా నొకచోటన్. 266
తే. మఱియుఁ జని యొక్కవనదుర్గమార్గసీమఁ, బుణ్యుఁ డొక్కఁడు మేదినీపుత్త్రి వార్త
లర్కజుఁడు దెల్పు ఋశ్యమూకాద్రి కరుగుఁ, డనిన వచ్చితి మిచ్చోటి కనఘచరిత!.
క. నావుడు రంజిల నే సు, గ్రీవుని సచివుండ హితవరిన్ సుతుఁడ మరు
ద్దేవునకున్ హనుమంతుఁడఁ, గావింపుడు నతనిచెలిమి గలుగఁగ మీరున్. 268
మత్తకోకిల. వాలిచేత నిరస్తుఁడై బలువంతలం బడి భానుజుం
డాలి నేలనిజావనీవలయంబుఁ గోల్పడి సత్త్రిలున్
జాలి నెవ్వగఁ దూలి క్రమ్మఱఁ జాలువాని విరోధి న
వ్వాలిఁ ద్రుంచిన వానరుల్ గొలువంగ నమ్ము సహాయుఁడౌ. 269
తే. అతఁడు మీరు ననూనసఖ్యంబు చేసి, కడఁక సాధింపఁగలరు లోకంబు లెల్ల
మీకరుణ నేన దిక్చక్ర మాక్రమించి, సీతఁ దేఁగల దశకంఠుశిరముఁ దన్ని. 270
వ. అనిన విని ప్రేమ రామలక్ష్మణు లజ్జగజ్జీవనందనుఁ బుజ్జగించి సంశయంబు లుజ్జగించి
యట్ల సేయు మని పంపఁ బంపకడనుండి హనుమంతుడు సుగ్రీవుపాలికిం జని. 271
తే. వారివృత్తాంత విధులు సర్వమును దలిపి, వాలితల రెండుపిడుగులు వాలినట్లు
వచ్చి రిర్వు రఖర్వదుర్వారబలులు, సఖ్య మొనరింతు రమ్ము భాస్వత్కుమార!. 272
క. పితృవాక్యపరిపాలకుఁ డా, శ్రితవత్సలుఁ డతులసత్యశీలుఁడు సదయుం
డతిశూరుఁడు రఘువీరుఁడు, హతకల్మషుఁ డతని నమ్మ నగు ర మ్మధిపా!. 273
ఉ. అని సుగ్రీవునిఁ దోడితెచ్చి నయవిద్యాధామునిన్ రామునిన్
గనిపించె న్వినిపించె నేలిక గుణోత్కర్షంబు హర్షంబుతోఁ
బెనఁచెన్ వాలి వధింపఁ గా నభయ మిప్పించెన్ సఖిత్వంబు దా
ల్ప నొనర్చెన్ వనవహ్నిసాక్షిగ నొరుల్ సామీరికిన్ సాటియే?. 274
వ. ఇట్లగ్నిసాక్షిగాఁ బరస్పరంబు నమ్మికలు పుచ్చుకొని పొందు చేసి డెందంబునఁ గ్రం
దుకొనుమందానందంబునం దేజరిల్లుచు నొండొరులు చెలంగుచుండి రాఘవకుమారునకు
రవికుమారుం డిట్లనియె. 275

రామసుగ్రీవసఖ్యము.

తే. రవిసుతుండ నేను రవివంశమణి వీవు, నీజయంబె తలఁప నాజయంబు
నీపరాభవంబు నాపరాభవ మార్య, వగవవలదు మగువఁ దగువఁ దెత్తు. 276
సీ. నగములఁ బీడ్చి పన్నగములఁ దెల లూడ్చి, దివి దూల్చి రవి గాల్చి భువి పెకల్చి

నరుల నదల్చి కిన్నరులఁ దెరల్చి కే, సరులలోఁ గరులలో దొరసి యరసి
గవులలో మౌనిపుంగవులలోఁ బరికించి, హ్రదనదీజనపదపదవు లరసి
వనమున వనధిజీవనముల లంఘించి, పలుదెస ల్నలుదెస లొప్పలయఁ జేసి
తే. కీలిఁ గబళించి యాతిమ్మిచూలి మించి, శూలిఁ గెరలించి యుగాగ్రిగ్రహాలి నొంచి
యెందు నున్నను దెత్తు నీయిందువదన, వదన నరుఁ జూడు ముదవున వాలి యధిప !.

వ. అని పలికి మఱియు రఘువరముఖారవిందపునగపునర్వీలోకనానందంబునం దనరుచు
వనరుహాప్తసూనుం డిట్లనియె. 278

చ. దనుజునిబారిఁ జేరి యలతం జనుచో వియద్వీథి నీదుమా
నిని పగ నక్షుపుల్ దొరఁగ నేనును మంత్రులు నగ్గిరిం జరిం
చు నెడ నిజోత్తరీయమునఁ సొమ్ములు గట్టి మదగ్రసీమ వై
చిన నవి దాఁచినాఁడ రఘుశేఖర! తెచ్చెదఁగాను కిచ్చెదన్. 279

క. అని యొకగుహకుం జని తె, చ్చిన సొమ్ములు గాంచి సొమ్మసిలి తెలిసి దురం
తనితాంతచింత మనమునఁ, గనికని యవి యున్ని మఱియుఁ గనుఁగొని పలుకున్. 280

సీ. సహృదయామై యుంట చాలెనే యోగుణ, గ్రాహిముక్తాహారగణములార!
కరము సఖ్యంబున దొరయుట మాని మ, త్కాంతఁ బానితిరె కంకణములార!
రవియుంగరపుఁబద్మరాగఁంబ నీముద్దు, టారపుల యువతి నేలొల్లవైతి
లలనపాదంబుల లంకెవాసై యుండి, రాఁ జనునే నూపురమ్ములార!
తే. యనుచు నక్కునఁ జేర్చు బిట్టలఁతి నూర్చు, కన్నుఁ గవ నద్దుకొని కుందు గాసినొందుఁ
గలవరించును దలవంచు బలవరించు, మిట్టిపడు నుత్తరీయంబు ముట్టిపలుకు. 281

క. దాఁకొని రతిసమయంబుల, జొక్క స్వలిగాడ్పులీను సురటివి నీవే
యాకాంత సేద దేర్పుదు, నీకుఁ బటాంతరము సనతు నేఁ గానఁ జుమీ. 282

వ. అని పలుమఱుం బ్రాణేశ్వరిం దలంచి కుమ్మరురఘువరుం గనుంగొని. 283

తే. ధృతిశుచిత్వమహత్త్వపతివ్రతాత్వ. సత్యసౌశీల్యశమదమాచారవిమలు
జానకీదేవిసొమ్ములుగాని కావు, సొమ్ము లివి కాంత కని పల్కె సూర్యసుతుఁడు. 284

తే. భూవిభుని కంటఁ గంటను బుట్టఁ జేసి, తొరఁగ బాష్పాంబుధారలు తుడిచి తుడిచి
నీకు శోకార్తి చెల్లునే నృపవతంస!, యనుచు నూరార్చ రవిసూతి కనియె విభుఁడు.

క. ఏవంక మనము సీతా, దేవిని వెదకఁదగు నెవ్విధిన్ ఖలుని దశ
గ్రీవు వధింపుద మీవగ, యేవగ మాన్చెదవు తెలుపు మివు డినతనయా!. 286

క. నీవంటి ప్రాణబంధుఁడు, నీవంటిహితోపదేష్ట నేఁ గాన నిఁకన్
నీవాంఛిత మెయ్యది? యది, కావించెద నడుగు మనుడుఁ గపివరుఁ డనియెన్. 287

క. తారాధిపవదనన్ రుమ, నారమణిన్ రాజ్యమున్ ధనముఁ గొని నాదు
ర్వారుఁ డగు వాలిఁ దునుముట, కోరిక యిది నమ్మినందుకున్ ఫల మధిపా!. 288

రాముఁడు సుగ్రీవునితో వాలిని జంపెద నని ప్రతిజ్ఞ సేయుట.

చ. అనవుడు రాఘవుండు విని యస్మదమోఘనిశాతబాణశ
క్తిని బలశాలివాలి బహుదిగ్విజయోన్నతశీలిఁ ద్రుంతు వా
రినభుజశక్తి నేటికిఁ జలింప నిలింపపరంపరల్ నుతిం
పను నినుఁ జేర్తు నీయనుసభూమిని భూమిని భానునందనా!. 289

వ. అనిన విని యమాత్యులుం దాను ననంతసంతోషంబు నొంది యుప్పొంగి యవ్వాలి
పరాక్రమంబుఁ దలంచి రఘువరుం జూచి దేవతాధిపతనయుండు దుర్జయుండు తత్ప
రాక్రమం బెఱింగించెద నవధరింపు మని యిట్లనియె. 290

సుగ్రీవుఁడు రామునితో వాలిపరాక్రమ మెఱింగించుట.

ఉ. నాలుగువారిరాసు లొకనాఁటనె త్రిమ్మరి వచ్చుఁ గ్రమ్మఱన్
శైలము లెత్తి కందుకముచందముగా నెగవైచి వేలకున్
వ్రాలఁగనీక పట్టు సజనంబుగ నేఁగినఁ గ్రెళ్లుదిక్కరుల్
వాలి మహాజేయుఁ డాజి గెలువంగ సురాసురు లోప రాతనిన్. 291

క. కావున నీ విటు నిలిచిన, హావంచనఁ జొంచి సునిశితామోఘశరం
బీవేయుము మర్మం బిదె యావీరు వధింపఁ బోవు దో శుభచరితా!. 292

వ. అని మఱియు నొక్కతెఱంగు విన్నవించెద సహింపు మని యిట్లనియె. 293

తే. ఎదిరి మున్నింద్రసుతుచేత నీల్గిపడిన, దుందుభికళేబరము నీవు ద్రోవఁ ద్రోవఁ
జాలితివ యేని నోపు దవ్వాలిఁ దునుమ, లేనిచో నీబలము నమ్మలేము మేము. 294

రాముఁడు దుందుభిశరీరము నెత్తివేయుట.

క. అన సెలవి నవ్వి కాని, మ్మని దుందుభికాయ మున్న యచటికి లీలన్
జని చూచి నిజాంగుష్ఠం బునఁ గొని పదియోజనములు పోవఁగ మీటెన్. 295

వ. అట్లు మీటిన. 296

మ. ఇది నే నమ్ము సురేంద్రనందనుఁడు మున్ హేలాగతిన్ మీటునాఁ
డుడులై శోణితమాంసమేదురము నత్యుగ్రంబు నై యుండ ను
న్నది నేఁ డిత్తను నస్థిమాత్ర మయి యింతంబోవ దవ్వాలిఁ దు
న్నిద విత్తాశము లేదు నేయుము తెగన్ నీ వొక్కబాణంబునన్. 297

మ. అన బాణాసన మప్పు డందుకొని బాహాశక్తి మోపెట్టి చం
డనిశాతాస్త్రము వారిఁ గూర్చి తెగనిండం బిట్టుగాఁ దీసి యే

సిన నత్తాళము లేడునుం దునిమి యచ్చెంతఁ గిరిం గాఁడి మే
దిని భేదించి రసాతలం బొరసి యేతెంచెన్ విభుం డాశుగన్. 298

తే. తాళ్లు దెగ రావణాదిశాత్రవులయాంత్ర, త్రాళ్లు దెగు నిట్టులనెడుచందమున నంత
మరలి దొన చొచ్చె రఘునీకవరశరంబు, శరము దొన చేరు టెందు నైజంబు కాదె?.

వ. అప్పుఁ డా రాఘవామోఘవిశిఖంబున నరాళంబులు నుత్తాలంబులు నగుపత్త్రాలంబులుం దునిసినం జూచి యద్భుతానందపరవశత్వంబున. 300

క. రంజిలి యంజలి చేసి ధ,రం జాగిలి మ్రొక్కి నిలిచి రఘువర! యపరా
ధిం జూడుము కృప ననుఁ దెలి,యం జాలఁగ నైతి నీమహామహిమ మహా!. 301

క. నావుడు రఘుపతి విని సు,గ్రీవుని లాలించి చనుము కిష్కింధ కటన్
నీ వెంటనె చనుదెంతుము, వేవేగమె వాలి ననికి నెదలింపు మిఁకన్. 302

సుగ్రీవాదులు కిష్కింధను జేరుట.

వ. అని సకలసేనాసమేతంబుగా సుగ్రీవునిం బనిచి తాము నంత వెనుకొని చని. 303

శా. దుష్కీర్త్యార్జనశాలి వాలి సహజద్రోహిన్ వధింపన్ సమి
న్నిష్కంపాత్మకు లాశ్రితోద్ధరణనిర్నిద్రుల్ జగజ్జైత్రధా
నుష్కస్వాములు రామలక్ష్మణులు ధన్యుల్ సత్యసంపన్నుల్
కిష్కింధానగరంబుఁ జేరి యొకచక్కి న్నిల్చి యున్నంతటన్. 304

వాలి సుగ్రీవ యుద్ధము.

వ. అప్పు డప్రతిప్రాకారవలయతోరణావిష్కారపరిష్కారం బగుకిష్కింధాపురద్వారంబు చేరి యుద్గ్రీవుం డగుసుగ్రీవుండు ప్రళయకాలకాలగ్రీవహుంకారధిక్కారభూరిభైరవరవంబున భూనభోంతరాళగోళంబు ఘూర్ణిల్ల నార్చుచు నిలువ నమ్మహాధ్వని విని రోషావేశారుణముఖుం డగుచు వాలి వాలినకడిందిపిడుగువాలినవిధంబున దిక్కులు వ్రక్కలై యురుల నార్చుచుం దాఁకె నప్పు డిరువురుం జరణఘట్టనాచరణంబులం ధరణి గ్రక్కదలఁ బటుభుజాస్ఫాలనంబుల ఖగంబులు మృగంబులు కంచుమించై పఱవ నొండొరున కనలుకనుంగొనలఁ గొనలుసాగువిస్ఫులింగంబులు మేఘసరణి ధరణిం గబళింపఁ జలింపక కదిసి యశనిసమముష్టిఘాతంబుల నిశితవిశిఖసఖనఖముఖంబుల నడంచుచుం జీఁచుచు నొంచుచు రక్తధారాపాత్రంబు లగుగాత్రంబుల దొరసి మఱియును. 305

క. గిరిగిరియుఁ గరికరియుఁ, హరిహరియుఁ బలెఁ బెనంగ నల్లన నృపుఁ డ
య్యిరువురరూపులుఁ జూపులు, నరసి పరస్పరవిమర్శనాదక్షుం డై. 306

క. అతఁ డీతం డితఁ డాతం, డతఁ డీతం డనుచు నింద్రజార్కతనూజా
కృతు లొక్క రూపుఁ గావున, మతిఁ దెలియక యప్పు డేయ మానె విభుండున్.

క. పోరిఁబోరిఁ బెనంగి యాడిన, కరసూనుఁడు వాలిచేత గాసింబడి ని
ర్భరరక్తసిక్తతనుఁడై, యరిగి రఘూత్తమునిఁ జేరి యపు డిట్లనియెన్. 308

క. నను వాలి చావ నడిచిన, వెనుక ఫలం బేమి నీకు? విక్రమరూఢిన్
మును గలుగ వాలిఁ జంపిన, వినుఁ జెందుం గాక కీర్తి నృపవర! యనుడున్. 309

క. కరచరణనఖముఖాక్షీ, స్వరశిరములు నురుము నరయ వాలికి నీకున్
సరిగాన నమోఘము నా, శరమేయుం జాలనైతి సైఁపు కపీంద్రా!. 310

వ. అని లక్ష్మణునిచేత నఱితన్ గుఱుతుగా నొక్కగజపుష్పమాలికం గీలుకొలుపం గా
వించి రవికుమార పునస్సంగరోన్ముఖుండ వై పొమ్ము భయంబు వలవదు రయంబున
జయంబు గాంతు వనిన సంతసిల్లి యుద్ధసన్నద్ధుండై చని మఱియు సమరంబునకుం
బిలువ సెలవిఁ బొఱ నవ్వి యవ్వాలి యాలంబు సేయ నేతేరఁ దారాముఖశశిముఖులు
జగదేకశూరుం డగురఘువీరుండు నీతమ్మునకు సహాయుండు బలవద్విరోధంబు వలవదు
చనకు మని హితంబు పలుక సఖర్వదోర్గర్వదుర్వారుం డై వచ్చి తాఁకి యప్పతంగ
పుత్త్రి నొప్పించిన నది తననొప్పిగాఁ గనుంగొని యతని నొప్పింప మహాశరాసనంబు
మోపెట్టం దొడంగె నయ్యెడ. 311

వాలివధము.

సీ. కలగుండువడి కుందెఁ గులమహీధరపంక్తి, లాకులపాటొందె నఖిలతరులు
కలఁగి భంగము నొందె జలరాసు లేడును, దల చూపఁ డయ్యె నత్తమ్మిచూలి
పృథ్వీతలం బెల్లఁ బెల్లగిల్లఁ గడంగె, నతిమలినం బయ్యె నంబరంబు
తలయేఱు దాల్చి గట్టులు వట్టె నగధన్వి, ఫణినాయకుఁడు గూఢపథము నొందె
తే. దిక్కరులు మూలమూలలఁ జిక్కి మ్రొక్క, ధరణిచక్రము దిర్దిగఁ దిరిగె నపుడు
వాలినిగుఱించి రాఘవేశ్వరుఁ డమోఘ, సాయకము వింట సంధించి వేయఁ బూన.

వ. ఇట్లు ముల్లోకంబులు తల్లడిల్ల నొక్కతరుషండంబు మఱుంగున మొఱంగి యేపునం
దూపు సంధించి. 313

క. కీలిప్రతాపశాలిన్, వాలిన్ జితదానవాలి వాలినతనయా
భీలశరచంపకప్రస, వాలిం గారింపఁ దూలి యవనిం గూలెన్. 314

ఉ. ఏసి విభుండు దగ్గఱిన నింద్రతనూభవుఁ డిట్లు పల్కె నేఁ
జేసిన ద్రోహ మేమి రఘుశేఖర! బల్విలుకాఁడ వౌదు నీ
వాసియు వన్నె నేఁడు గనవచ్చె బుధుల్ గొనియాడ సత్యసం
ధాసనయత్వశాలి వని నమ్మితిఁ గా నిను నమ్మి నావుడున్. 315

క. అనుజన్మవధూగమనం, బొనరించిన ద్రోహి వగుట నోర్వక నిన్నున్
గను బ్రామి సంహరించిన, ననుఁ జెందునె దుష్కృతంబు నగచరతిలకా!. 316

వ. అనిన విని రఘునందనులకు సంక్రందననందనుం డిట్లనియె. 317

తే. ఆహవంబున నీశరాహతిని వ్రాలి, నందుల కొకింతవగవ నాయిందుముఖికి
వగవ రాజ్యంబు చనుటకు వగవ వగతు, నంగదుని కంచు సుతునిఁ జేరంగఁ బిలిచి.

ఉ. అంగదలేక నిన్నుహరహంబును నంకతలంబుఁ జేర్చి పా
యంగద యౌవరాజ్యనిధివై యలరన్ నినుఁ జూడనియ్యఁ డా
యొంగద దాయఁ గూడి విధి యివ్విధి నీ కిటఁ దండ్రి ప్రావు వో
యెంగద వాలి నేఁడు పడియెంగద యంగద! దోర్బలాంగదా!. 319

వ. అని వగచి వగచి శ్రుతికటుప్రాయన్యాయనిష్ఠురంబులు గొన్ని పలికి రామచంద్రున
కయ్యింద్రతనయుం డిట్లనియె. 320

క. శోభిలు నంగదభరణం, బాభరణము నీకు నిలుపు మస్మద్వంశం
భాభానుమూర్తిచేతికి, నాభాగ్యపుఁబట్టి నిమ్ము నరనాథమణీ!. 321

వ. అని పలికి మదీయహృదయకీలితవిశిఖవ్యథం బ్రాణంబులు నిలుపం జాల బాణంబు
పెకలింపుము భవత్పాదపద్మసాన్నిధ్యంబునం దనువు దొఱంగి కృతకృత్యుండ నగుదు
ననియును సుగ్రీవునిం జేరి వెనుకటినుత్కృతాపరాధంబులు సహించి యంగదుం
గటాక్షించి రక్షింపుము రామలక్ష్మణచరణారవిందసేవానిర్నిద్రుండవై సుఖంబున నఖిల
రాజ్యంబు సేయు మనియును బ్రియంబులు పలికి రఘువరముఖవిలోకనైకాగ్రచిత్తం
బునం బ్రాణాశుగంబులు వదలి ముక్తుం డయ్యె నయ్యవసరంబున. 322

క. శ్రీరాముఁడు నయధాముఁడు, తారాశోకంబు నంగదవిలాపంబున్
వారింపుచు లాలింపుచు, వారకసౌమిత్రి కుత్సనంబుగఁ బలికెన్. 323

సుగ్రీవపట్టాభిషేకము.

శా. సీతాన్వేషణకార్యయత్నము దగం జేయంగ శీఘ్రంబ సం
ప్రీతిం దత్కపిరాజ్యలక్ష్మి కిట సుగ్రీవుం బ్రతిష్ఠించి ప్ర
ఖ్యాతశ్రీఁ దగ యౌవరాజ్యయుతుఁగా నయ్యంగదు న్నిల్పి ర
మ్మా తీవ్రక్రియ వారిఁ దోడుకొనిపొమ్మా ప్రోలికిన్ లక్ష్మణా!. 324

వ. అని యనుజు నియోగించి సుగ్రీవునిం గనుంగొని తపోధనప్రకారంబుఁ బూనినవాఁడఁ
బట్టణంబు సొర నుచితంబుగాదు సౌమిత్రి న్వెనుకొని చని పట్టంబుగట్టుకొమ్ము పొమ్మని
పనిచిన లక్ష్మణుండు కిష్కింధానగరంబు వివిధరత్నతోరణవిచిత్రశృంగారరచనావిశే
షంబుల నలంకరింపించి హనుమత్ప్రముఖప్రధాననిఖిలవీరవానరసమ్మతంబుగా నమ్మిహి
రసుతునకు నఖిలకపిరాజ్యపట్టాభిషేకంబు గావించి యౌవరాజ్యంబునకు నంగదుం
బ్రతిష్ఠించి దుష్టనిగ్రహశిష్టపరిగ్రహంబునఁ బట్టణంబున సుగ్రీవాజ్ఞ నడవంగట్టడఁ
జేసి మగిడి లక్ష్మణుండు రాఘవేశ్వరుం డున్నయెడకు నపూర్వమణిమయాభరణసమ

స్తవస్తూపాయనపూర్వకంబుగా నక్కపివీరుం దెచ్చి కానిపించిన నతండును బరమా
నందంబు డెందంబున సందడిగొనఁ బునఃపునఃప్రణామంబులు చేసి యి ట్లనియె.

ఉ. ఆమఘువాత్మజన్ము నొకయమ్మున దిమ్మునఁ గూల వేసి నా
భామిని భూమి నిచ్చితివి పల్కను బంతము సంఘటిల్లె నీ
వేమికొ యింత లేనికృప నీఋణ మేక్రియఁ దీర్చుకొందు? నిం
కేమని యందు నీమహిమ? యెవ్వరు నీసరి రాఘవేశ్వరా!. 326

వ. అని కీర్తించిన రవికుమారుం బరిరంభణంబున గారవించి పొమ్ము సుగ్రీవ! రాజ్యరక్షణ
విచక్షణుండవై సుఖంబుండుము శరత్సమయంబున రమ్మివ్వర్షాకాలంబు మాల్యవ
ద్గిరివాసంబునం గడపెదము జనకతనయాన్వేషణక్రియాభారంబు నీయది సుమ్మని
బహూకరించి వీడుకొలిపి చని తద్గిరిపరిసరంబుల విహరింపుచుండె నంత. 327

ఆశ్వాసాంతము.

క. రామాజనవనమాధవ!, రామాయణభాగవతపురాణశ్రవణ
ప్రేమరసవివశహృదయ, స్థేమా! యుద్దామభోగజితసుత్రామా!. 328

క. శరధిపరీతధరాతల, పరిరక్షణదక్ష! ప్రధనఫాలాక్ష! నిజా
జిరవిహారద్బంధురసిం, ధురలక్ష! కందనోలిదుర్గాధ్యక్షా!. 329

చ. వితతయశోవిలాసనిధి! విప్రవివాహవనీతటాకదై
వతనిలయానవద్యసుతవర్గ యశస్కరకావ్యసప్తసం
తతికలనాకృతార్థ! వనితాజనతామకరాంక! విక్రమా
న్వితి! యవనీపశేఖర! వనీపకనీపవనీపయోధరా!. 330

గద్యము. ఇది శ్రీమదొంటిమెట్ట రఘువీరశతనిర్మాణకర్మఠజగదేకఖ్యాతిధుర్యాయ్యలరాజు
తిప్పయమనీషిపర్వతాభిధానపౌత్త్రికయార్యపుత్త్రి పరిశీలితసమిద్ధరామానుజమత
సిద్ధాంతమర్మముమ్మడివరదాచార్యకటాక్షవీక్షాపాత్ర హృదయపద్మాధిష్ఠితశ్రీరామభద్ర
రామభద్రకవిప్రణీతంబైన రామాభ్యుదయమహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

శ్రీరస్తు

రామాభ్యుదయము

షష్ఠాశ్వాసము.

శ్రీ భారతీధరాబ్జా
క్షీభవనీకృతకటాక్షజిహ్మాంచల బా
హాభాగ ! దయాంభోరుహ
నాభా ! గోబ్బూరినరసనరనాథమణీ !. 1

వ. అవధరింపుము తదనంతరకథావిధానం బెట్టిదనిన. 2

వర్షర్తువర్ణనము.

క. ధరణీతనయాన్వేషణ, కరణోద్యోగానురోధకంబై యంతన్
దెరువరుల కాలిసంకెల, యరుదెంచెన్ వానకాల మాభీలంబై. 3

తే. బ్రహ్మ తనచేయులోకప్రపంచమునకుఁ, దారతమ్యంబుఁ దెలుపంగఁ దలఁచి యొక్కొ!
నూటి మింటికి నేలకు సూత్రపట్టి, పేఁక నీరంధ్రధారాళవృష్టి గురిసె. 4

మ. రటదంభోధరమాలికల్ మలసె ఘర్మద్రుద్విపేంద్రంబులై
పటుసంభోళికృశానుధూమతతులై ప్రావృట్పరివ్రాడ్జటా
చ్ఛటలో నా మెఱసెన్ మెఱుంగులు దివిన్ సంవర్తవేళామహా
నటమూఢాహిఫణాసహస్రమణిసందర్భప్రభాచాతురిన్. 5

తే. మెఱుఁగుతఱిత్రాడు పెనఁకువ మించుమొగులు, చాలుకవ్వపుమలమరుచ్ఛయముచేత
భ్రమణమొందించి నూత్నమానమృత మార!, వినుకడలిఁ గల్గఁజేసెఁ బ్రావృణ్మురారి. 6

తే. క్రొమ్మెఱుఁగుఁదీఁగె తళుకులకమ్మపసిఁడి, కొఁదుపుతాఁకుల ఘూర్ణిల్లె ఘోరభంగి
దర్పకోద్దండదండయాత్రకునుబోలె, భూరితరమేఘమాలిక పేరిభేరి. 7

తే. సాగరవిషంబు గ్రోలి ధూర్జటియుఁబోలె, నాత్రివిక్రమగతి దివి నాక్రమించి
విధియుబలె నాదిసృష్టి కావించి కాఱు, మొగులు దలఁపించెనపుడు త్రిమూర్తిమహిమ.

మ. స్థిరమైత్రిం దనవారిలోఁ గలయికన్ క్షీరంబులుండం బర
స్వరభేదం బొనరించు నంచఁ గలహంసశ్రేణులం జండభీ
కరఘోషంబున ధిక్కరించి కడుఁ గిన్కన్ బోలె వర్షోపలో
త్కరపాతంబున బిట్టు పాఱ నడఁచున్ గాలాభ్రసందర్భముల్. 9

తే. మేఘరాజులు సరసత మీఱఁ దమ్ముఁ, దరళవిద్యుల్లతాదీర్ఘతరకటాక్ష
వీక్షణకలాపముల గారవింప నలరి, నెమ్మి నర్తించుఁ బురివిచ్చి నెమ్మిగములు. 10

క. కాలరసవాదిమొగులం, కాలాకృతిఁ బొదలుచదలు గవిఁ బవిశిఖివా
తూలధమనీముఖంబునఁ, గ్రాలించి మెఱుంగుఁబసిఁడిఁ గనె రససిద్ధిన్. 11

చ. సమయకులాలుఁ డగ్గగనచక్రతలంబున నంబురాశి పం
కము గొనివచ్చి యొక్కొ పొసఁగన్ మఘవాయుధదండ మంది యం
దముగ నవాభ్రకుంభము లొనర్చె రసజ్ఞుఁడు గాఁడె వాఁడు లో
కము లెఱుఁగం బయోధరతఁ గాంచుటయున్ గలిగించె వానికిన్. 12

శా. ధారాశుద్ధిఁ బ్రసిద్ధి గాంచి ఘనశబ్దస్ఫూర్తి వర్తిల్లఁగాఁ
దోరం బైనరసస్థితిన్ దరళవిద్యున్మాలికాలక్షణో
దారం బై కవిసేవ్యమౌ వనమయూరారూఢిఁ బ్రాపించి వ
ర్షారంభంబు ప్రబంధమ ట్లఖిలపద్యాక్రాంత మయ్యెం దగన్. 13

తే. పడియె నడగండ్లు నింద్రగోపములుఁ గూర్మి
ఘనవిభుఁడు క్రొమ్మెఱుంగుజవ్వనిఁ బెనంగఁ
బన్నసరమున సడలి పైపైని రాలు
విమలముక్తాఫలాబ్జరాగము లనంగ. 14

చ. చెలువునఁ గాఁకఁ బైకొను శుచిప్రియుఁ బాయుటఁ జేసి వేదనం
బలె మలినాంబరాంతలును బంధురవర్షమిషాశ్రుధార లా
కుల నిబిడోర్జితశ్వసనగుంభనలున్ బరిలీనతారకా
వళులును నై జడప్రకృతి వర్తిల నుండిరి దిగ్వధూమణుల్. 15

ఉ. సారపుసోగక్రొమ్మెఱుఁగుసంపఁగిపువ్వులదండపిండు చే
కూరినతోరపుంజిగిమొగుల్ దురుముం బస నల్లసిల్లు ది
క్నారుల తారహారములుగాఁ దలఁపించె నిరంతరాంబుము
ధారః లనర్గళాగతి సదా సకలాశయముల్ దలిర్పఁగన్. 16

క. గగనాంగనమణిదీపిక, లగుచు దివాసఖుల కెంపు లగుసంపఁగిక్రొ
మ్మొగడసరు లగుచుఁ దగుఁ బలు, వగమెఱుఁగులు కాలభైరవజటాచ్ఛటలై. 17

సీ. హరిహయాయుధరేఖ లనుగడల్ వేయించి, యలముధారారజ్జువుల బిగించి
జలదంబు లనునీలివల లెల్లెడల నిల్పి, వివిధగర్జావాద్యరవము గొల్పి
శేవ మీఱఁ దటిన్నటీపంక్తిఁ బ్రేరించి, కోపుగా మెఱుములు గొనఁగఁ జేసి
సరసుల కొకసొంపు సంధిల్లఁ గావించి, పెక్కుదిక్కులవారిఁ బెంపుఁ జేసి
తే. యలరెఁ దొలకరితఱిపేరియాటవాఁడు, మీటు వాటిల్ల వలరాచ మెచ్చువడసి
పథికజనమానధనము లపారలీలఁ, గొల్లలాడెను భువనంబు లుల్లసిల్ల. 18

వ. ఇట్టి దుర్ధర్షవర్షాగమసమయంబున జనకతనయావియోగవేదనాదీనదీనమానసుండై
రఘువరుండు సౌమిత్రి కిట్లనియె. 19

రాముఁడు సీతావిరహాతప్తుఁ డగుట.

క. వానల సీతావిరహద, వానలసంతాప మంతకంతకు నధికం
బై నది శమింప దించుక, యైనఁ దటిద్వహ్నియుతము లౌటనె చెప్పుమా. 20

తే. లీల నీప్రావృడాగమవేళయందు, నిండు జాబిల్లి పండు వెన్నెలలు మింట
నెడ నెడలఁ గాయ నది కంటివే కరంబు, మొగులు విరియుండవలెఁ దాపమునఁ దెరల్చి.

తే. అకట! నాకిపు డొక్కవర్షాగమంబె, పెక్కువర్షంబులై తోఁచె బీరువోయె
నొప్పు పస యింక సీతావియోగదావదహన మేమిటఁ జల్లాఱుఁ దలఁపు మనఘ!

ఉ. ఝుంకరణంబు సల్పు మరుసైన్యములట్లు కదంబమారుతా
ధ్వంకరణంబులై యహరహంబును బాంధమనోభిమానన
గ్ణంకరణంబులై ఘనఘనాఘనముల్ పొగ రెక్కి కేవలాం
ధంకరణంబులై బహువిధంబుల మబ్బులు గొల్పఁ గంటివే?. 23

వ. అని మఱియు వియోగవేదనకుం గాక కద్వదమదద్విరేఫజాతశీతవాతపోతశుకనికర
ముహుర్ముహుశ్చంద్రికామిషవిషోద్గారికైరవప్రియప్రముఖప్రసవ విశిఖాప్తసైన్యం
బుల గుఱించి దైన్యంబున ని ట్లనియె. 24

చంద్రాద్యుపాలంభము.

తే. ఏల ప్రేలెదు తేఁటి! యింతేటికలుఁగ?, సంశ్రితలసన్నగాలి! యోసన్నగాలి!
చెల్లునే రోషరసమింత చిలుకఁ జిలుక!, సారెఁ గుందింపఁ జందమా చందమామ!.

క. పవనా! పరిచితనవనీ, పవనా! నా కీవు ప్రాణపద మాట దలం
పవనారతమును నీపెం, పవనారూఢంబు తాప మణఁగింప వనా!. 26

క. అనిలుండె వయ్యు నయ్యో!, చనునే యిల మెలఁగ నంబుజముఖీయుతులా
జనులకడ? సుడియువేలా, నను నేచెద వింతచలమునం బవమానా!. 27

తే. జగతిఁ బొడమించ నంబుజాసనుఁడ వైతి, సకలభూచక్రవిస్ఫూర్తి సమయఁ జేయ
నైతి సోముఁడ వైన నేమాయెఁ జంద్ర, విధుఁడ వేలైతి పోషించువిధము లేక?.

వ. అని వేఁడి వేఁడివెన్నెలకాఁకకు సైరింపరాక రాకామృగాంకునిం దేఱి కనుంగొనం
గనుంగొని యనుజునకు నాద్యుమణికులమణి యి ట్లనియె. 29

తే. గరములోఁ బుట్టు వగుటనో కలువవిందు, కందు దనయందుఁ దాల్చె లక్ష్మణకుమార!
యది కళంకంబు గాదయా యనఘచరిత!, యతనితో నుండు నొక్కలేడ నవిభుండు.

తే. సీత నెలయింపవచ్చి నాచేతఁ బొలిసెను, మాయలేడి నిశాకరుమఱుఁగుఁ జొచ్చి
యిపుడు పగఁ దీర్చుకొనవచ్చె నేమొకాక, యేమిచేసితి లాఁతినే సోమునకును!. 31

వ. అని యుల్లంబున నాయల్లకవ్యవస్థం బురపురం బొక్కి యక్కోమలశ్యామలఘనఘ
నాపఘనుం డగునకాకుత్స్థాన్వయఘనుం డత్తఱిం గురియునిఖిలనీరంధ్రధారాశ
వర్షంబునకు లోఁగుచు నమ్మహామహీధరగుహాగృహాంగణంబుల వసియించియు విరహ
వేదనావిషాదజనితనిజబాష్పధారావర్షంబునఁ దోఁగుచుఁ బుడమిముద్దరాలిచూలిం
దలంచుకొని కృశించు చున్న సమయంబున శారదాగమం బేఁగుదెంచె నిత్తెఱంగున.

శరదృతువర్ణనము.

తే. చెదరి దశకంధరోద్దీర్ణజీవనంబు, పోలియు నీచందమున నంచుఁ దెలుపుకరణి
జీవనముఁ బాసి వెలవెల్లనై వసించె, బంధురము లైనమేచకకంధరములు. 33

తే. అలశరత్కాంతదిగ్వధూస్యలను దాను, విన్నకొలఁకులఁ గ్రీడించి వెడలి కదలఁ
గన్నయొండలఁ దలయార్చి కట్టుక్రొత్త, మడుఁగు లన మించె శుభ్రాభ్రమండలములు.

క. దిక్కులతికోమలాతప, భాక్కులుగాఁ దెలిమొగుల్ నభశ్శ్రీకి నవ
ప్రక్కలుగాఁ జేయుచుఁ దన, దృక్కుల కింపై ఘనాంతదీధితి దోఁచెన్. 35

క. శరకాండజడిమ దక్కెన్, శరకాండ మఖండకాంతిసంపద నింకన్
శరదాగమంబు వోలెన్, శరదాగమ మిపుడు మించె జనరంజనమై. 36

క. కనుపట్టె శారదాగతి, వనరుహజాతప్రసాతవర్ధనమై మో
హనరాజహంసవిహరణ, మొనరెన్ సరసులకు జడిమ యుడిపోవంగన్. 37

వ. ఇట్లు శారదాగమం బేగుదెంచుట గాంచి యపుడు హృదయపద్మాధిష్ఠితశ్రీమంతుం
డగుహనుమంతుండు భానుసూనుపాలికిం జని యతని కిట్లనియె. 38

సుగ్రీవుఁడు సీతను వెదకింప నీలున కానతిచ్చుట.

క. సుగ్రీవ! సమయమయ్యె ద, శగ్రీవు జయింపఁ దడయఁ జనునే! తాగా
సుగ్రీవాసుఖసక్తిగ, రగ్రీవనిభుండు సుమ్ము రఘుపతి కినుకన్. 39

ఉ. రాముఁడు సత్యసంధుఁడు దురంతపరాక్రమశాలి యాగుణో
ద్దాము దయాఢ్యుఁ గొల్వక కృతఘ్నత వీడ్కొనఁ జన్నె? యారఘు
గ్రామణి నీకుఁ గూర్చినయకారణబంధుఁడు గాఁడె? లోకర
క్షామణి గాఁడె? సీత వెతకం గపివీరుల నంపఁ జెల్లదే!. 40

చ. అనవుడు వాయుసూతి పరమాప్తవచోనయరీతిఁ బ్రీతి నా
నినమతి నాలకించి యట నీలుని నీతివివేకకార్యశీ
లునిఁ గని జానకిన్ జగములో వెదకంగఁ బ్లవంగవీరులన్
బనుపు మటంచు సౌరి నిజభామినిచెంతకు నేఁగె నంతటన్. 41

రాముఁడు సుగ్రీవుప్రమత్తతకుఁ గోపించి లక్ష్మణుఁ గిష్కింధకంపుట.

వ. రామచంద్రుండును దుస్తరంబు లగువర్షాగమదివసంబు లొక్కచందంబునం గడపి యొక్కనాఁ డగ్గిరీంద్రకందరమందిరాళిందరమ్యప్రదేశంబున నిల్చి యాకాశావకాశప్రభావిశారదనీరదశ్రీ నిరీక్షించి భూమితనయ లేమికి దుస్సహవిరహవేదనం గుంది లక్ష్మణుం జూచి వత్స! కుత్సితమనస్కుండై భాస్కరకుమారుండు రాక మసలెనోకార! తారాతారాధిపముఖీలికుచకుచకేళీడాసుఖాయత్తప్రమత్తచిత్తవృత్తిం గృత్యం బెఱుంగక మొఱంగిరాక జాలింగినం బోవిడుతు నే? కటకటా! యిప్పుడమకపి మఱచె నొక్క! తనకోరిక లీరికలుగొన సఫలంబుగాఁ జేయుట కాని మిత్త్రెఱుంగున మద్వాక్యంబులుగా నచ్చెలుకుమినుకు లేనికొడుకుకడకుఁ జని నయభయరసంబు లొలుకం బలుకుము. పలికినం గనక వినక రాక యొద్దారంబు లొడ్డెనేని మున్ను తన్ను మన్ననఁ గొని పడనిపాటులం బఱచునురుచిరప్రతాపజ్వాలి వాలిం దూలించి యతని జీవాని లాలిం గ్రోలి తనివి సాలకున్నమున్నిశితవిశిఖములుగవిషంబునకు నొప్పింతు ననుము. చను మన మహాప్రసాదం బని లక్ష్మణుం డాక్షణంబ యక్షీణబాణబాణాసనతూణీరధారి యై ప్రళయవేళాఫణిగ్రీవేయజాగ్రదుగ్రాగ్రహంబునం జనిచని కిష్కింధాపురద్వారంబు నిర్నిరోధుండై దఱియం జని నిజదురాలోకభీకరమహామహోవిభవంబునకు వెఱచి పఱచి శరణరక్షకప్రముఖనిఖిలబలీముఖులు విముఖులై గురుతరువ్రాతభీషణపాషాణపాణులై కలగుండుపడ నార్చి రోషావేశంబునం బేర్చి చొచ్చి ప్లవగరాజునగరిమొగసాలప్రోలక నిలువ నలయలబలంబు విని యంగదుండు వెడలి వచ్చి కాంచి యంతర్గపురంబునకుం జని పతంగసూతికిం బ్రళయకాలాంతకుండునుం బోలె ముంగిట రఘువరప్రేరితుం డై తదనుజుండు వచ్చి నిలిచియున్నవాఁ డిక్కపికులంబు నేఁటితో నిశ్శేషంబు గాకుండ నమ్రుండవై యెదుర్కొను మనవుడుఁ దలంకి కక్ష్యాంతరంబునకు నేతెంచి నిత్యసన్నిహితహితామాత్యభృత్యవర్గంబుతోడ నాలోచనంబుచేసి రఘుపతికృతోపకారంబు దలఁచికొని యవ్వానరమతీశ్వరవరునిపాలికి వాలినందనుం బంచి ప్రార్థితుం గావించి రావించి తారారుమాసమన్వితంబుగా నతుండై కనుంగొని యర్ఘ్యపాద్యాద్యుపచారంబు లాచరించినం గినుక నతండు గైకొనక రామదురవస్థాస్థితికిఁ బ్లవంగనాయకసుఖవసతికిం దలంపునం గృశించుచుఁ గనలుసౌమిత్త్రికి మైత్త్రి కీలుకొనం దారాపురంధ్రి యిట్లనియె. 42

తార లక్ష్మణు ననునయించుట.

క. నాపట్టి నన్ను రాజ్యముఁ, జూపట్టఁగ నిల్పువారు సుగ్రీవుఁ డయో!
మీపెట్టుచెట్టుగాఁడా?, చేపట్టినవెనుకఁ గినుక సేయుందగు నే? 43

మ. అని తారాసతి వేఁడిన న్విని ప్రసన్నాస్యంబునం బొల్పుధ
న్యుని సౌమిత్రిని జూచి పల్కు రవిసూనుం డల్క కర్హుండనే ?
మనుజాధీశ్వర ! రాజ్యవైభవమదోన్మత్తుండనై యున్నవాఁ
డనె ? మున్గల్గఁ బ్లవంగపుంగవులఁ జూడం బంపనే జానకిన్ ?. 44

ఉ. వాలి వధించి రాజ్యవిభవంబున కర్హునిఁ గా నొనర్చి యు
ద్వేలపరాక్రముండు రఘువీరుఁడు నీవుఁ బ్రతిష్ఠఁ గల్గ న
న్నేలితి రిట్టిమే లెఱిఁగి యీఋణ మెన్నఁడు దీర్చుకోఁగలం
గాలము గాచి దాశరథిఁ గన్గొన రా కిటు నిల్వ నోర్తునే ?. 45

ఉ. ప్రేమ దలిర్ప రాముఁ గనిపించుము తోడ్కొని పోయి వేళవో
నేమిటి కేఁగుదెంచె నని యించుక నాపయి నల్గెనేని నా
స్వామికి నీవె తెల్పఁగలవాఁడవు సు మ్మని సూర్యసూతి లీ
లామధురోక్తివైఖరుల లక్ష్మణు రంజిలఁ బల్కె నత్తఱిన్. 46

మ. కలనన్ మారుతిఁ గాంచి రమ్మనఘ ! కిష్కింధాపురిం గల్గువా
రల నల్దిక్కులవారలన్ బ్లవగులన్ రావించుమా యెల్లి పో
నలెఁ బౌలస్త్యవధార్థమై రఘుకులస్వామిం గన న్నావుడున్
జెలఁగ న్నింగియు నేల యీనుగతిఁ గూర్చెన్ వానరవ్రాతమున్. 47

సుగ్రీవహనుమదాదులు శ్రీరాముపాలి కేతెంచుట.

వ. ఇట్లు మఱునాఁడు యుగపదాసన్నసన్నద్ధసముద్ధతావాఙ్మానసగోచరవనేచరకోటులం గూడుకొని యంగదాంజనేయనీలగవయగవాక్షజాంబవన్ముఖప్రసిద్ధులు గొల్వ సూర్యపుత్త్రుండు సుమిత్రాపుత్త్రునిం జిరత్నరత్నశిబికారూఢునిం జేసి తానును నుచితవాహనారూఢుండై చనిచని మాల్యవన్మహీధరవరోపకంఠంబున డిగ్గి తమరాకకు నలరి యెదురుచూచుచున్న రామచంద్రు ననతిదూరంబునం గని డగ్గఱి యవ్విభుపదారవిందంబులకందువఁ దేఁటికరణిం బోలె వ్రాలిన దయాళుండు గావున నప్పతంగతనయుం గౌఁగిలించుకొని యతనిం బ్రణయగర్భితరోషంబున నారఘూద్వహుం డిట్లనియె.

చ. సమయము పల్కి రాక వెసఁ జాగులఁ బెట్టితి పేదుకొంటివే
మమత ? భవద్విరోధి నసమానభుజాబలశాలి వాలి దు
ర్దముని వధించి నీకొసఁగుత త్తరుణీసుఖరాజ్యభోగముల్
మను మఱపించెనే యటకు లక్ష్మణుఁ డుగ్రత వచ్చు నంతకున్ 49

క. అన విని మజ్జనకుండవు, నను నేలినవంశపతివి నాదైవమవున్
విను నీదుమేలు మఱవన్, గొనకొని కపిసేనఁ గూర్చుకొనఁ దడవయ్యెన్. 50

వ. అని విన్నవించి యుథయుపార్శ్వంబులఁ బలంబులం గూర్చి వేర్వేఱం బ్రసిద్ధులం బేరు గ్రుచ్చి యిట్లనియె. 51

చ. విశదచరిత్ర ! కన్గొనుము వీ రసమానబలుల్ సమిన్నిరం
కుశులు దశాస్యునెత్తిపిడుగుల్ దనుజాటవికాదవానలుల్
కుశలు లటంచు భూగగనగోళము నిండఁగఁ బేర్చువైరిక
ర్కశుల నపారవీరకపిరాజులఁ బొంజులఁ దీర్చి చూపనన్. 52

క. కని సంతసిల్లి రాముఁడు, జనకజ వెదకంగఁ దగినచతురుల నిఁకనై
నను బనుపరాదె రవిసుత !, యన నతఁడు మహాప్రసాద మని యుత్సుకుఁడై. 53

సుగ్రీవుఁడు నలువంకలకుఁ గపివీరుల నంపుట.

వ. అప్పు డప్పతంగసూనుండు రఘువరాగ్రభాగంబున నిలిచి గజ గవయ గవాక్ష గంధమాదన సుషేణ పనస కుముద నీల జాంబవత్ప్రధానయూథపుంగవులం బిలిచి యుచితభాషాసంభావనోపచారంబులం గారవించి ప్రాక్పశ్చిమోదక్ప్రదేశంబుల నెచటనెచటఁ దరణికిరణప్రవేశంబునకు నవకాశంబు గలుగు నచట నచట నాయాదేశంబులఁ గొలంకులకెలంకుల గిరులదరులఁ దీవలక్రీవల పదుపఁ బొదలఁ దక్కొండునెలవులం గలయ వెదకి రఘువరవరారోహకందువఁ గనుంగొని సరగున నరుగుదేరవలయు నని యసంఖ్యాజేయవీరవానరవ్రాతంబులం గూర్చి పనిచి మఱియు దక్షిణదిశాప్రదేశంబునకు నతులితప్రతాపప్రతిభాశుభాచారలక్షణవిచక్షణుం డగునాంజనేయుం బ్రత్యేకంబ పంపఁ దలంపు గలవాఁడై విలోకించి యిట్లనియె. 54

రామసుగ్రీవులు దక్షిణదిక్కునకు హనుమదాదులం బంపుట.

ఉ. పావని ! రమ్ము నీ వఖిలపావనమూర్తివి మత్కులంబు నీ
చే వెలయుంగ సమర్థుఁడవు సీతఁ గనుంగొని రా నటన్న సు
గ్రీవ ! బళార ! యెంతిపనికిఁ హనుమంతుఁడు దక్షుఁ డంచు ను
ర్వీవరశేఖరుండు రఘువీరుఁడు డగ్గఱఁ బిల్చె మారుతిన్. 55

క. శ్రీరామచంద్రుఁ డోహో !, యారా ! హరువరి నెఱుంగు నంగదముఖ్యుల్
తేరా ? వారు ప్రసిద్ధులు, గారా ? హనుమంతుఁ బిల్చెఁ గర్జంబునకున్. 56

వ. పిలిచి యనురాగంబు వొంగ నతని నుపలక్షించి. 57

శా. రమ్మా పావని ! భావనిశ్చలుఁడవై రాఁబోని నీచేత నాఁ
బొమ్మా ప్రాణమువచ్చుఁ జూచుకొనినన్ భూదేవతాపుత్త్రికీ
విమ్మా యిచ్చెద నానవాలు పనినేఁ డీడేర్పఁగా మ్రోలఁ బే
ర్కొమ్మా రే పని యుంగరం బొసఁగి కాకుత్స్థుం డను న్వెండియున్. 58

ఉ. పల్లవపాణికి న్నెగులు వాయఁగ నాకతెఁ జెప్పినప్పు డా
యల్లకబాధచేతియుడు కాఁటినయూర్పులతావినీగురుం
డల్లనఁ దెచ్చుఁ గాక మలయానిలుఁ డంతకు నీవు రావయా
చల్లనివార్తఁ గొంచు రభసంబున నోయి సమీరనందనా!. 59

క. అని పలుక నంగదాదులు, వెనుకొన హనుమంతుఁ డపుడు విభుఁ డంపినయ
ప్పనిఁ బూని యడవిదిరుగుడు, మొనగొలునన్ దక్షిణాభిముఖుఁడై చనియెన్. 60

క. తెరుచరవీరుఁడు రఘుశే, ఖరుఁ డిడురత్నాంగుళీయకముఁ గైకొని స
త్వరుఁడై చనియెన్ లంకా, పురిఁ గాల్పఁగ నిప్పు గొంచుఁ బోయెడుమాడ్కిన్.

వ. అంత నలబలంబులు నెలనెలవులం గ్రంచుకొన నంగదహనుమదనుచరులై వనచరులు
చనిచని, 62

వానరవీరు లెల్లెడల సీతను వెదకుట.

మ. చనుచోఁ గొండలఁ గానలన్ వెదకుచుం జాలింపుచున్ వేసరన్
బనిలే దంచుఁ గపుల్ గనుంగొనుచుఁ దప్పుంగంటి మేమోకదా
యనుచుం జూచినచోటె చూచుచుఁ గరం బాలించి యేయుల్కుడే
న్వినుచుం జేరఁగఁబోయి వానరనదుల్ వింధ్యాటవీభూములన్. 63

తే. ఎక్కి పెక్కుతరుల నొక్కొక్కచిగురాకె, యెత్తి వెదకఁజొచ్చి రిగురుఁబోఁడి
దంతి తప్పి చనిన దొంతికుండలలోనఁ, జేయిపెట్టి వెదకఁ బోయినట్లు. 64

క. ఇటువలె వెదకియుఁ దమత్రి, ప్పట గురువిరహితుల మంత్రపఠనం బటు ల
ట్లటమటమై పోఁ జొచ్చినఁ, గటకటపడి యొక్కొకపుడు కపు లడియాసన్. 65

క. తల్లి మనరామచంద్రుని, యిల్లా లిపు డుండవలదె యీపాదపాంతన్?
మల్లీవల్లికకడ నని, యెల్లరు నొకచోట నిలుతు రెంచుకొనంగన్. 66

సీ. ఉట్టిపడ్డట్టు లెందుండి వచ్చెఁ గడింది, విలుదోయితో రాజవీరయుగము?
వచ్చెఁ బో మనరాజు వారితోఁ గరువలి, విందుసన్నిధి నెంత పొందునట్టెఁ?
బట్టెఁ బో దాయాదిపగజగద్దుర్జయం, బొకయేటిలోన నె ట్లుడిగిపోయెఁ
బోయెఁ బో పోయినప్రోయాలిపోఁబడి, వెదకిపెట్టుట యేల విహితమయ్యె
తే. నయ్యెఁ బో యంగదాదుల నంపఁ బట్టి, కొదవపడదయ్యె ననిపించుకొనఁగ వలదె!
యదన మనచేత సాఫల్య మొదవు టెన్నఁ, డుభయతారక మైనయీయుచితవిధికి 67

వ. అని తలపోయుచు జనకతనయాన్వేషణపరాయణులై. 68

మత్తకోకిల. చొత్తురుం జొరరానిచోటులఁ జొచ్చి పుణ్యనాశంబునన్
వత్తురుం దిటుగంగ సీగిల వాసరోత్తము లెత్తజన్

మె త్తఁబా టొకయింత లేక భ్రమింపఁగాఁ దమపాటు పే
ర్చెత్తి పోవక త్రోవకుఁ ఫలియించుకాలము వచ్చినన్. 69

⊰ హనుమదాదు లుదధితీరముం జేరుట. ⊱

తరల. అదరిపా టొకచో జటాయువు నన్న యన్నియుఁ జెప్పినన్
బ్రదుకుజీవము కల్గెఁ గాఁ దలవట్టి చూచుకొనంగ మే
లెదురుగాఁ జనుదెంచెఁ బొమ్మని యెంచుకొంచు గమించి ర
య్యుదధియు త్తరతీరభూమికి నొక్కయుమ్మడి మొత్తమై. 70

స్రగ్ధర. పవిధారాపాతభీతిప్రశమనకపచప్రాయదుర్గాధివాసో
త్సవసంపన్నాట్టహాసోచ్చయముఖరవియచ్చంక్రమోద్దండభూభృ
న్నివహాభ్రాంతిప్రదోద్యన్నినదభయదవేణీముఖోత్తుంగభంగా
ర్ణవగర్వాలోకనిర్విణ్ణ మగుకపిచమూనాథయూథంబుతోడన్. 71

తే. అనియె నంగదుఁడీది కొండ మనలకొలఁదు, లరయ నొరగల్లు ప్రత్యక్షమయ్యెనిచట
బిల్లమెలుములఁ బోదు కుప్పించరాదు, దీని నేలాగునఁ దరింపఁ దీఱు మనకు. 72

వ. అని కడలికడ నిలిచి మఱియును. 73

క. జంభారి విసరి వైచిన, దంభోళికి నొక్క యిచ్చి తలఁగక మును సం
రంభించి చనియెఁ దా న, య్యంభోనిధి దాఁటునే విహంగమవిభుఁడున్. 74

చ. అది యటు లుండె నిం దొకమహాజవసత్త్వసమర్థుఁ డెవ్వఁడే
నిది తరియించి రావణునియిల్లు దొరింబడి సీత యున్నచో
టిది యని చూచి వచ్చి మనయిందఱియాడలమోపు డించి యా
పద యనువారిరాశి కొకపారముఁ జూపునొకో తటాలునన్!. 75

క. ఒడయనిపని యీడేఱచి, యడియాలము చూప నోప మఁట మన మేలా
యడవుల ఫలమూలాదులు, చెడఁ దినినా? విఱుఁగి ద్రాక్ష చెట్లు చెఱచనా?. 76

వ. అని పలికి నిరుత్తరులై నవానరవీరులం దేఱిచూచి వెండియు. 77

చ. అనుకొనుఁగాక తా వలసిన ట్లని యున్నతలంపా! మీనులన్
వినరొ! బలా బలాబలవివేక మొనర్పమి యొల్లఁ జేతఁ గా
దనుటగదా యెఱింగితి నటైన నిఁకన్ నమఁ జూడుఁ డబ్ధిలం
ఘన మన నింత నా కనినఁ గ్రక్కున భల్లుకవల్లభుం డనున్. 78

క. దొరకుఁ బనిచెప్ప కలిగిన, పరివారము చూచునుండఁ బొల్పదునే? యెవ
ర్వరు నేల యెంతపనికిన్, దురంధరుఁడు పవనసుతుఁడు తోడై యుండన్. 79

-:- జాంబవంతుఁడు హనుమంతు నగ్గడించుట. -:-

చ. అని హనుమంతుదిక్కు మొగమై పవమానతనూజ ! యేమయా
నినుఁ గపిమాత్రుఁ జేసికొని నీపని మాపయిఁ బెట్టియుండె దిం
తని తనయానవాలు రఘునాయకుఁ డెవ్వరిచేతి కిచ్చెనో
మనతెగలోఁ దలంచికొనుమా యపు డెన్నియుఁ గాన నెయ్యెడన్. 80

క. నీసత్తువ నీ వెఱుఁగవు, వాసరపతి పొడమి పండువలె నందఁగఁ బే
రాసం బిన్నప్పు డనా, యాసతి యోజనశతత్రయం బెగరవఁటే ?. 81

-:- హనుమంతుఁడు సముద్రము దాఁటమహేంద్రగిరి నెక్కుట. -:-

తే. అనుచుఁ దను నింత గుఱిచేసి యనుసరించు, ప్రార్థనాగౌరవముతోడిపలుకు పలుకి
విని సముత్సాహసంరంభవివశుఁ డగుచు, గాడ్పుదేవర గారాపుఁగన్నకొడుకు. 82

క. తనప్రాపు నచ్చి వచ్చిన, పెనుగపులకు సంతసంబు పెరుఁగన్ బెరిఁగెన్
వినుముట్టఁ గట్టె బిగియం, దనకాసియ వారిరాశి దాఁటెడుతెగువన్. 83

క. ఇటు నిశ్చయించి యపు డటు, నిటుఁ జూచి మహేంద్రశైల మెక్కెను లంకా
పుటభేదనంబుమీఁదికిఁ, బుట మెగయును వాయుసూతి పొమ్మని కదలెన్. 84

వ. కదలి యచ్చేరువనుండుకొండపండకుంబోయి యారోహణంబునకుం బ్రారంభించి. 85

చ. ఒకయడు గొక్కచక్కి నిడి యూఁదినఁ దచ్చరణంబు నిర్ఝరో
దకములు ముంపునం దడియఁ దద్గిరి గోడివడంగ లేచి యొం
డొకయడు గవ్వలన్ నిలువ నుండి యథాస్థితి నర్ఘ్యపాద్యపూ
ర్వకముగ రాఘవాప్తునకు వచ్చి యెదుర్కొనిపోయెనో యనన్. 86

వ. తదనంతరంబ. 87

-:- సముద్రలంఘనము. -:-

సీ. అడుగు లొత్తినపట్లఁ బిడుగు మొత్తినయట్ల, బహుమహోపలములు పగిలిపడఁగ
దోఁక త్రిప్పినపట్ల మూఁక విప్పినయట్ల, బలుగాన లిలఁ గూలి బయలుగాఁగఁ
గేలఁ దట్టినపట్లఁ గోలఁ గొట్టినయట్లఁ, గరికేసరాదులు గలఁగి పఱవ
రంతు చూపినపట్ల వంతు మోపినయట్ల, గుహలు ప్రతిధ్వనుల్ గ్రుమ్మరింపఁ

తే. గంపితధరాధరాధిత్యకాఝురీత, రంగఘుట లెల్లెడల నుప్పరంబు లెగసి
పడి తడిపి కార్యదాహవిభ్రాంతకపుల, యుల్లములతో దవాగ్నులఁ జల్లఁజేయు. 88

తే. ఒడలువడసినతిమితంత్రి యడుగు దోఁప, రయమునఁ గూటకోటులన్నియుఁ జలింప
బెరిఁగి గిరి గాడ్పుకొడుకు కెక్కి తిరిగితిరిగి, యొక్కచో నిల్చి దక్షిణదిక్కుఁ జూచి. 89

క. కటకట ధరణీకటితట, పట మనిపించుకొనఁ గన్న పారావారం
బిటు వచ్చి కుటిలదానవ, పుటభేదనవప్రపరిఘ పోయనఁ దగెఁగా. 90

క. తగుఁ గాక తాను దనలో, నిగుడొత్తిన వీడు దాని నేలినవాఁడున్
జగదేకపతికి రఘుపతి, కగపడ కెటు పోఁగవచ్చు నని యున్ముఖుఁడై. 91

ఆ. గాడువేల్పుపట్టి గట్టెక్కి యుక్కునఁ, జూచె నూటి నేటిజోటిమగని
భావిసేతు పచ్చుపడ లంకకడకును, నూత్రపట్టుమాడ్కిఁ జూడ్కి వెలుఁగ. 92

మ. తినచూ పంబుధిమీఁదఁ జాఁచి శ్రవణద్వంద్వంబు రిక్కించి నిం
చినచంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చి తోఁ
క సభోవీథికిఁ బెంచి యంఘ్రులిటియంగాఁ బెట్టి బిట్టూఁది గ్ర
క్కున నక్కొండ యడంగఁ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్. 93

క. గిరి శ్రుంగఁ ద్రొక్కి చెంగున, హరి నింగికి దాఁటుగొనిన హరిహర యుపు డా
హరి యెగసినట్లు దోఁచక, గిరి యెగసినయట్లు తోఁచెఁ గొళవులకెల్లన్. 94

క. గిరికార్ముకనిర్గతమై, హరిశర మపు డసురపురవరాభిముఖంబై
సురగరుడదురవలోక, త్వరతోఁ జనె నొకమహారవం బుదయింపన్. 95

క. వాలంబుఁ దానుఁ గరువలి, వేలుపుఁగొడు కరుగఁ జూచి విపరీతగతిన్
దోల దొరఁకొనెనొ రవి యిటు, దేలం బెనుగాడితోఁ డితే రని రమరుల్. 96

క. పవనజజంఘాసంభవ, పవనము వడిఁ గడలిఁ బాయవడ నడఁచి మహా
వివరమునకుం జొరంబడి, పవనాశనకోటి నాళపఱిచి గమించెన్. 97

వ. అప్పుడు. 98

సీ. నగశిఖాశిల లెగసి గుభేలు రనఁ గూలి, యాగామిసింధుబంధాభినయము
సమధురప్రసవగుచ్ఛము లుచ్చలితములై, సతమగికుమారనక్షత్రశంకఁ
బొడవంటుకొనఁ గొట్టువడి గొంతనడి హరుల్, శరదభ్రజాతసంజాతబుద్ధి
నుప్పరంబున లేచి యుదధివీచిపంక్తు, లజలమేఘములను సజలగుణముఁ
తే. జూప జంఝూసమీరంబు కోపు నెఱప, నిక్కఁ దనముక్కు దక్షిణదిక్కుఁ జూడఁ
గిలిశిఖవోలెఁ జాఁచిన కేలు లంకఁ, జంక నిడఁ జూమ పొంకంబు సంతరించె. 99

వ. వెండియు. 100

సీ. రఘువరేణ్యక్రోధరసము లంకకు ముట్టఁ, గ్రొవ్వారుకాలువ ద్రవ్వె ననఁగ
నాగామిసేతుబంధానురూపంబుగాఁ, జేయుగుణాప్తమో యనంగ
నవయశోవసనంబు లవని కర్పించి యు, చ్చెల్వ నల్లనివల్వ చించె ననఁగ
దనుఁ జూపి శేషుండు తలుపులు దెఱచిన, బలిమందిరంబువాకిలియొ యనఁగ
తే. నొకనిమిషమాత్ర మప్పు డయ్యుదధినడుము, నఱకువడితోఁచె నదరంటఁ జఱచిపఱచు
నలఘుజంఘాప్రభంజనంబులఁ దనర్చి, యతఁడు వ్రాలెఁ ద్రికూటకూటాగ్రవీథి. 101

వ. ఇవ్విధంబున నంబునిధి నిస్తరించి. 102

హనుమంతుఁడు త్రికూటశిఖరంబుఁ జేరి లంకం జూచుట.

సీ. అగరుధూపపుఁబొగల్ ప్రాఁగారు కురులుగా, ననఁగవాక్షము లీక్షణములుగాఁగఁ
జికిలివిటంకముల్ చెక్కుటద్దములుగా, నగరిహజారంబు మొగముగాఁగ
నతులపీఠిక లలంకృతభుజాలతలుగాఁ, బ్రమదశైలము లురోజములుగాఁగ
దృశ్యశృంగాటకదీర్ఘికనాభిగాఁ, బృథువప్రచక్రంబు పిఱుఁదుగాఁగఁ
తే. పికశుకీకేకినుతకరప్రకరముఖర, నానలయరేఖ బెళబెళ వలుక గాఁగ
రావణుని చెట్టపట్టినరాజ్యలక్ష్మి, క్రైపుఁ దోఁపించు లంకపొంకంబు గాంచి. 103

సీ. అదరుమంటలు గ్రక్కున ట్లున్న యదిగదా, వప్రరత్నప్రభావళులచేత
నట్టహాసము చేయుచ ట్లున్న యదిగదా, పటహాదికాహళీపటిమచేత
నదటుమై గర్జించుచ ట్లున్న యదిగదా, ప్రతిపతాకాంశుకాహతులచేత
నాహవగతి గాంచునట్లున్న యదిగదా, నగశిఖరారోహణంబుచేత
తే. దీనిఁ గనుఁగొన్న వేగంటి దేవరకును, వెచ్చనిట్టూర్పు పుక్కిట వెడలకున్నె?
ముకుటకంపంబు తలపుగా ముదురకున్నె?, పిడుగుటడిదంబు చేవిడి పడకయున్నె?

వ. అనుచు నయ్యసురపరివృఢపురవరసౌభాగ్యంబు నగ్గించి జనకతనయాన్వేషణమనీషాయత్తచిత్తుండై కరువలికొడుకు నిరపాయంబుగాఁ దగిన యుపాయంబులెల్ల నుల్లంబున నల్లించి. 105

క. ఇది వేళగాదు చొరఁబడి, వెదకఁగ నని యున్న యతని వెరవు త్రిలోకా
భ్యుదయాంకురార్పణం బీ, కదలిక యీడేర్తు నన్నగతి రవి గ్రుంకెన్. 106

తే. అంతఁ బడమట నెఱసంజ యామ కవిసె, నలిని కనుమూసెఁ దుమ్మెద కలువ కరిగెఁ
బులుఁగు గిరవుచేర మెఱుఁగుడుఁబుఱువు నెలిఁగె, వెంటి నడఁబాసి జక్కవ యొంటిఁ దిరిగె.

ఉత్సాహ. మక్కుత్రొక్కుఁ డెక్కుడైన సుడిపడంగఁ దొడఁగె న
మ్మక్క! నింగిపోడి యనంగ నప్పు డీగులు నెఱసెఁ బో
యొక్కడెక్కడని వియోగిహృదయతాపదవహవి
ర్భుక్కలానుమానజనకరూప మై దురాపమై. 108

హనుమంతుఁడు చంద్రోదయవేళ లంకఁ జొచ్చుట.

క. అంత హనుమంతుఁ డంతట, సంతమసము దీఱె విదియ చాటని యొకచే
గంటున లంకానగరా, భ్యంతరమున వ్రాలి యుచిత మగు వేషమునన్. 109

లయగ్రాహి. వీదులను గస్తురుపువేదుల మరుత్తరుల, పాదుల సరోవరతటాగుల మణిప్రా
సాదములఁ గేలిగిరిపాదములఁ దద్గతప, యోదముల బంధుగృహఖేదములఁ గాంచెన్
మోదములతోఁ గలహఖేదములతో సరస, వాదములతో హితవినోదములతో నా
నాదనుజదంపతుల శ్రీదనుకుపట్లఁ డిక, నాదనుడు గెంచఁ గనరా దనుచుఁ బొంచెన్.

వ. తదనంతరంబ. 111

క. బలురక్కసు లెత్తినక, త్తులతో దీవియలు బలియ దుందుభు లులియన్
వెలిఁ బ్రహరి దిరుగు నెల్లగఁ, జాలకఁగఁ గిసురించి నగరు చొచ్చి కపీంకన్. 112

రావణాంతఃపురప్రవేశము.

క. పులియున్నపొదవె పన్నగ, బిలము య్యామురారిపదక పెనుమేడ చొరన్
దలఁకక చని యెల్లెడలన్, వెలఁగులు మధువాని పొరలువెలిఁ గనుఁగొనుచున్. 113

సీ. మణిమయస్తంభకుంభద్దీపకళికలు, వేనవే లిరువంక వెలుఁగుచుండఁ
జెలుఁ జేపడిన జేజేరాణివాసంబు, లలఁతి నిద్దురలతో నడుగులొత్తఁ
గడిఁదిబొమ్మునఁ గాయ కాచినచొనంతి, బొమ్మ దాఁకినజీర యొమ్మె నెఱపఁ
బదిచెంపకొప్పులఁ బారిజాతంపుఁగ్రొ, వ్విరిదండ నెత్తావి సిరుల నీన
తే. నొక్క మహనీయశయ్యపై నొడలు మఱచి, నిదురవోయెడు దైత్యభిదురపాణిఁ
జూచి తలయూఁచియీ రాజ్యసుఖమితండు, చెఱుమకొనెఁగాక మనమున నెఱుకలేక.

చ. సమదపురందరద్విపనిశాతవిషాణముఖక్షతప్రణాం
కము లిగురొత్తుపేరురపుఁగందువయత్నఘూసుచాగ్రకుం
కుమరసరిక్తమై మెఱయఁ గూర్కెడు నిట్లని బొమ్మపోటులన్
సమయు నిఁక న్నిశాచరపిశాచము రామునిచే రణంబునన్. 115

క. భావిదశాననహానికి, లో నగచుమఁ గుంది యిందులో నుండునె యా
ద్దేవి గుణాభరణ జగ, త్పావనచారిత్ర? యనుచుఁ బావని మఱియున్. 116

హనుమంతుఁడు సీతం గానక చింతిల్లుట.

క. మెచ్చుగ నంబుధి దాఁటితిఁ, జొచ్చితి నిర్విఘ్నుఁడు గలయ శోధించితి నిం
దిచ్చోటవచ్చోటన కిపు, డెచ్చోటం జెలువఁ గాన నిది యేమియొకో.! 117

ఉ. భూమిజఁ గాన కే మగిడిపోయిన నేమని చూచువాఁడ నా
రాముని నెమ్మొగంబు మదిఁ బ్రత్యుపకారము సేయఁ గోరు శా
ఖామృగభర్తపూనిక యిఁకం దుది నేమగు సీతయున్కి? ము
న్నాముదిపుల్గు చెప్పుట నిరర్థకమే విధి నేమనం గలన్?. 118

తే. అంచు వినంగ సంపాతి యాడినట్టి, మాట ప్రామాణికము గాని మాయ గాదు
చేరి రఘువీరుఁ గొల్చినవారి కిచటఁ, జేటు లే దింక నొకపని సేయవలయు. 119

ఉ. చూచుట లే దశోకవనిఁ జొచ్చి యటుం జని చూడఁగాఁ గదా
యాచపలాక్షి మజ్జనని యచ్చట నుండినయేని లెస్స లే
దా చతురాననుండు మొదలైనసుపర్వు లెఱుంగఁ జిచ్చులో
వైచెదఁ గాక యీయొడలు వానరవీరుల మ్రోల వైతునే?. 120

క. ఆవేళ నైన వచ్చెద, యావతి జానకి ప్రసన్నయై తోఁచి ననుం
బావకశిఖలకుఁ గడగా, దీవించుం గాక యని మదిన్ నిశ్చలుఁడై. 121

——— అశోకవనీప్రవేశము. ———

క. ఆనగరు వెడలి యొకకే, శీనగకూటాగ్ర మెక్కి లీలాగతి సం
ధానముగఁ జౌకళించెన్, వానరవీరుం డశోకవనిలోపలికిన్. 122

వ. అంత. 123

చ. కుముదవనంబు కోరిక చకోరిక పండుగ భోగభాగధే
యము వనవిల్తుకాఁక కడియాలము చీఁకటిముట్టుకోల్పు పు
న్నమకోకవన్నె చేకుఱు నొనర్చినయొప్పులకుప్ప యామినీ
రమణుఁడు దోఁచె నొయ్యనఁ గరంబులు చాఁచి దిశాముఖంబులన్. 124

క. వెన్నెలలు గాసె జక్కవ, కన్నులఁ బెన్నీరు వెడలఁగా నిలరాలన్
జెన్నీరువెడలఁ గాఱెన్, గన్నియకున్ జలకమాడఁ గలిగె ననంగన్. 125

——— హనుమంతుఁ డశోకవనిలో సీతను వెదకుట. ———

వ. అప్పు డయ్యనిలతనయుం డశోకవనిం గలయం గనుంగొనుతలంపున. 126

చ. భుగభుగతావు లుప్పతిలఁ బూచినతీవలు చక్క నొత్తి క్రొం
బగడపుఁబట్టెలంగడకుఁ బన్నినకిన్నల దక్కఁ గెంపుటా
బొగడవెలుంగులం బొలిచిపోనఁగఁ ద్రోవఁ గనంగఁ జేయఁగా 127
నిగనిగలీనుకుందనపువేలుపువీథులు చొచ్చి చూచుచున్. 128

సీ. నలువంకశోభనంబులతోడ మిన్నంది, కొమరారునీలంపుతమగ మైన
నాలుగువాకిళ్ల నలువంద వేడుకల్, సవరించుముత్యాలచవిక యైనఁ
బొడవెన్నెలల నంచపడఁతి జీరుకవారు, బదనొందు నెలతాలబావి యైన
మాయావిరచిత మై మణిమయం బై తోఁచు, గోడకంబములేనిమేడ యైనఁ
తే. గలిగియు వెలుంగుశృంగాటకములఁ గాంచి, గారుడోపలముల నొప్పుకప్పురంపు
టిసుకతిప్పలఁ బన్నిటియేటిపాయ, నెసఁగుసౌభాగ్యములఁ జూచియొగువఁజనుచు.

వ ఒక్కవిమలప్రదేశంబున. 129

సీ. ఘూకకుటుంబినీకోటిలో నడిరేయి, జక్కవజవరాలు చిక్కినట్లు
జరఠబిడాలికాజాలంబులోపలఁ, జిలుకముత్తైదువ మెలఁగినట్లు
మత్తశిఖండినీమాలికలోపలఁ, బాఁపకన్నియ దిగుల్పడినయట్లు
కితవమృగాదనగృహిణీగణంబులో, లేడియిల్లాలు లుమ్మలించినట్లు

తే. వేషభీషణదానవవితతిలోనఁ, దల్లడంబులఁ బెదవులు దడపుచున్న
సాధ్విరఘువీరగేహినిఁ జక్కఁజూచి, యవునొ కాదొ కదా యని యనిలసుతుఁడు.
క. పలుకులవలనం జేష్టిత, ములవలనన్ నిశ్చయంబు పుట్ట సమీప
స్థలిఁ బొంచి తెలియఁదగు నని, తలఁచుచు నొకచక్కి నున్నతఱి జానకియున్. 131
చ. వెత వెడలంగఁ బోసికొన వేఱొకనెచ్చెలిఁ గానమిన్ దిశా
సతులకు నంతయుం దెలియఁ జాటుటకై గమకించునో సుమీ
యతివ! యనన్ గళంబునను నానినయేడ్పునఁ గెంపుమోవి గం
పితముగ నాల్గువంకలును బెగ్గిలి చూచుచునుండి వెండియున్ 132
ఆ. వల్లభుండురాక కెల్లప్పుడును దన, యుల్లమెదురుచూచు చుండుకతన
గాలిఁ గసవు కఱ్ఱ గదలినఁ గనువిచ్చి, దీనవీక్షణములఁ దేఱి చూచు. 133
వ. వెండియు. 134
చ. పొలుపు నలంగి పువ్వు లుడివోయినతీవయుఁ బోలియున్న మే
నలయ భరింపలేక తనప్రాణములన్ వెడలించురీతి నూ
ర్పులు వెలిదార్చుచుం బలలభుక్ప్రళయానహధూమకేతువుం
బలె జడకట్టినట్టికచభారము వెన్నున వ్రేల నందురున్. 135
ఆ. వాలుఁగన్నుఁగవయు వలిచన్నుఁగవయు నే, కాని యొండుఱూపు గానరాక
యిగురుఁబోఁడి యుండె నిఁకఁ జిక్కినయవస్థ, చెప్పనేల? విధిని దెప్పనేల?. 136
వ. ఇత్తెఱంగున నుత్తలపడుచున్నసమయంబున. 137

రాక్షసస్త్రీలు సీతతో దుర్వాక్యము లాడుట.

చ. మొగములు రాఁజఁగా ముడుతముక్కులఁ గోరపుఁగోఱలం బొగల్
దగులఁగఁ బల్లజుంజురుఁదలల్ గదలింపుచు నావులింతతో
సగముసగంబు హుంకృతిఁగఁ జూఁపుచు నొక్కొకమాటవెంట నా
లుఁగునయిదున్ వికారపుటెలుంగులు పుట్టఁగ నాఁడుదయ్యమున్. 138
చ. పలుకఁ దొడంగి రప్పుడమిపట్టిఁ గనుంగొని నీ కిదేటికిం
జలమునఁ జావ నీమగనిసత్త్వ యీపొలిమేరఁ జొచ్చి రాఁ
గల దని చూచితో ఖరుఁడు గాఁ డటు గూలఁబడంగఁ శంకరో
జ్జ్వలరజతాచలోత్థవనశాతశిఖోన్నఖరుండు మానినీ!. 139
క. ఓవెఱ్ఱిరాచకూఁతుర!, యావెన్నెలమెకము ద్రిప్పి యటు మరవె నినున్
దా వలచికాదె యిఁక ర, ఈవల్లభుమనను చెఱిచికొని చెడనేలా?. 140
క. అవివేక ముడిగి దైత్య, ప్రవరునియంతిపురమునకుఁ బద మనుచున్ దా
నవకాండ్రు పరుషపలుకుల్, చెవిఁ దాఁకి చుఱుక్కు మనినఁ జిత్తం బొఱలన్. 141

ఆ. అడలు నిలుపలేక యాయమ్మ వాయెత్తి, దుఃఖపడఁ దొడంగెఁ దోఁటలోన
యేడ్పు వెలుఁగుచెంత కెలయించి కోయిల, కొదమ తలిరుఁబోండ్లఁ గూడఁబెట్ట. 142

హనుమంతుఁడు సీతం గాంచుట.

ఉ. అప్పుడు నిశ్చయించి జనకాత్మజ యౌ నని వాయునందనుం
డిప్పుడుగా ఫలించెఁ బనియెల్ల ననుక్ ఫలపుష్పశీధువుల్
చిప్పిలఁ జెట్టుచెట్టునకుఁ జివ్వునఁ జివ్వున దాఁటు వాలముం
ద్రిప్పుచు నాడుఁ బేరెములు ద్రిమ్మరుఁ గొమ్మలఁ ద్రెళ్లుఁ గ్రమ్మఱన్. 143

రావణుఁడు సీతకడ కేతెంచి దురుక్తు లాడుట.

మ. మనువంశప్రభుదేవిపాటు పరికింపం డాయమం జూడఁ గ
ల్గినసంతోసమె కాని యీగతి నిజక్రీడల్ పచారింపుచో
దనుజాధీశుఁడు వేయిదీవియలతో ధర్మేతరప్రీతితో
వనితల్ వట్టినపైఁడిపల్లకిపయిక్ వచ్చెక్ నిశీథంబునన్. 144

వ. అంత. 145

క. హనుమంతుం డితఁ డేమని, వనితారత్నంబుతోడ వదరునొ నేనుక్
వినియెదఁగా కని యొకమఱుఁగున నుండెక్ దనుజనాయకుఁడు నాలోనన్. 146

ఉ. వెల్లదహోనినాదములు వేత్రధరావిసరం బొసంగఁగాఁ
బల్లకి డిగ్గి దివ్యమణిపాదుక లంఘ్రుల మెట్టి యప్సరః
పల్లవపాణు లిర్వు రిరుపార్శ్వములం దనయూఁతగా జగ
ద్వల్లభుదేవిమ్రోల నిలువంబడి పల్కెఁ బ్రమత్తచిత్తుఁడై. 147

క. ఎలనవ్వులతో జంకెన, మొలకలతోఁ జూపుఁగొనలు మొనయఁగ నీవే
నెలఁతా! నాపయిఁ బడుమరు, బలుదూపులఁ దునుముఁగాని ప్రతిబాణములై. 148

చ. వెడవిలుకాఁడు నిమ్మనము వేమఱు గేదఁగిరేకుసంకిణిక్
బొడువఁగ మేను పానుపునఁ బొందక నిన్నథియప్రదాన మే
నడిగెద నంచు రాఁ గఠినమై యిటు వెన్నెలవేఁడి వెన్కొనక్
గొడుగులనీడ వచ్చితిఁ జకోరవిలోచన! యేమిచెప్పుదున్?. 149

ఆ. చలము దనకుఁ జెల్లి జాబిల్లి యంమనం, బెట్టి మిగుల వాఁడి పుట్ట నూఁతి
నల్లగలువతూపు నాపైఁ బ్రయోగించి, చించె మరుఁడు ధైర్యకంచుకంబు. 150

క. ఎంతటిపౌరుషవంతులు, నింతులకుం బంతెమీఁగి యొగ్గని మతులం
జింతింప రగుట నోయలి, కుంతల! నిన్నింతి వేఁడుకొనంగా వలసెన్. 151

క. జడలు ధరియించి యడవుల, నిడుమలఁ బడి కాయగసరులే మెసవెడుపెన్
బడుగు నినుఁ గవయఁ దగునా?, విడువిడు నీ కేలుపట్టె వెఱ్ఱి లతాంగీ!. 152

ఉ. అక్కఱు దోఁప నీ వతనియాదల కేలున నంటి యాజడల్
చిక్కులువాయ దువ్వి కయిచేసెదవే? యటు సేయఁబోయినన్
మొక్కలుపోవె నీచిలుకముక్కులవంటినఖాంకురంబు? లా
దిక్కున నేవినోదములఁ దేలెద నందుఁ దలంచితే చెలీ!. 153

వ. అదియునుంగాక యతండు బ్రతుక నెవ్వరుపూఁట పాటలగంధీ! యాకర్ణింపుము.

క. చక్కరవిలుకాఁ డొకఁడే, నొక్కఁడఁ దద్వైరులము వియోగవ్యధచే
నక్కడన పొలియుఁ బొలియక, యిక్కడ గని వచ్చెనేని యిక్కడఁ బొలియున్.

తే. మగువ! నీ వింక రామునిమాట మఱవు, తీవ్ర మిదియేల నీకుఁ బతివ్రతంబు?
వచ్చి మందోదరీచంద్రవదనచేతఁ, బనులు సేయించుకొన నీకు మనసురాదె?. 156

క. పదపద దశముఖదేవీ, పదవికి నింద్రాదిదివిజపాలకు లిఁక నీ
ముదల న్నిజరాజ్యరమా, పదవుల మనఁ దలఁచినారు పల్లవపాణీ!. 157

పంచచామరము. బలారిదంతిదంతకుంతభంగకారినాయుర
స్థలం బలంకరింపవే యచంచలాంచలస్థితిన్
గులాచలోజ్జ్వలత్తటంబు గూర్చి కల్పవల్లియున్
బలెన్ జెలీ! యటంచుఁ గించుఁ బల్కులాడఁ జొచ్చినన్. 158

సీతాదేవి రావణునకు నీతి బోధించుట.

క. సీతాపురంధ్రి తృణ మొక, చేతం బట్టుకొని పల్కె శిర మెత్తక శో
కాతిశయ మడఁపి రఘుపతి, జేత గతి నిలుపుకొని వశీకృతధృతి యై. 159

ఉ. అన్నా! నీవు పులస్త్యవంశమణివై యాఖండలాదుల్ బళీ!
యౌన్నత్యం బిదిరా! యనన్ బ్రతికి నీ వయ్యో! యిదేమీ? యవి
చ్ఛిన్నప్రాభవనాశహేతువు పరస్త్రీకాంక్ష చాలింపు మిం
త న్నన్నేలినవాఁడు రాముఁ డితరుల్ నాకుం దనూసంభవుల్. 160

క. ననుఁ దేఱి చూడఁ జెల్లదు, నినుఁజేసిన బ్రహ్మకైన నిక్కువ మిది యీ
యనుచితపునడక నాయువు, కొనసాఁగమి నెందు నీకుఁ గొఱ గా దంటిన్. 161

వ. అది యట్లుండె వడిఁ గలవాఁడ ననుకొంటివిగదా యాకర్ణింపుము. 162

ఉ. కానక యుండఁ దెచ్చితివి గాని యిట న్ననుఁ దెచ్చువేళ రా
మానుజు నైన నొక్కనిమిషార్థము మార్కొని నిల్వవైతిగా
కానఁగవచ్చు నీకదనకర్మము చౌర్యమె నీకు శౌర్య మా
నా! నిఁక నిన్ను నీవ కొనియాడఁదగున్ గ్రతుభుగ్భయంకరా!. 163

ఉ. ఈవెడమాయ లేమిపని? యీచెడుఁద్రోవ యిదేల రావణా?
రావణ! యిప్పుడైన రఘురామునిముందఱ నన్నుఁ బెట్టి వా
చావినయంబె చాలు మణిసంధులఁ గేలిడి నిల్వఁ గాచు ని
న్నావసుధేశమౌళికి దయారసశీతలముల్ కటాక్షముల్. 164

తే. బ్రతుకుదెరువు విది నీకు సీబద్ధవైర, ముడిగి నామాట విను విన కుంటివేని
వెనుక రఘువీరచాపమౌర్వీరవంబు, శ్రవణకటువు వది వినలేవు చలము వలదు. 165

మ. ప్రతిబాణప్రకరంబులన్ నిజముఖప్రాదుర్భవద్దుర్భరా
ద్భుతకీలాపటలాహుతిన్ సురసురం బోఁ బెట్టుచుం జానకీ
పతి బాణంబులు ముంచెనేని శలభప్రాయుండ వీవేమి చూ
చితి? లంకాపురమున్ నిమేషమున భస్మీభూత మౌఁ జెప్పితిన్. 166

ఉ. కుత్తుక లెండియున్నయవి ఘోరముఖంబుల రామమేదినీ
భృత్తిలకంబుతూణములఁ బెట్టినతూపులు ప్రాతిభట్యసం
పత్తియు పుట్టినన్ గతిచిపట్టి దురంబున నీయురంబు క్రొ
న్నెత్తురువార వట్టు నిది నిక్కువ మింతకుఁ దాళఁ జాలుదే?. 167

రావణుఁడు సీతం జంప నుంకించుట.

క. అనినన్ విని తన యిరువది, కనుగ్రుడ్లన్ నిప్పు లురులఁ గాఁ ద్రిప్పుచు న
జ్జనకన్యపాలాత్మజపై, ననిమిషరిపుఁ డపుడు చంప నలిగియు నచటన్. 168

తే. ఎత్తివచ్చిన దేవేంద్రుఁ డెక్కినట్టి, మత్తకరిమీఁద నెత్తినరిత్తకేలు
చెంగట ని నవ్వఁగా నీకృశాంగిమీఁద, నెత్తిన వదేల నిగుడు నాక త్తికేలు?. 169

క. మగసింగం బితఁ డనఁదగి, దిగిభమదోద్దండగండదృఢమస్తకముల్
వగులం బొడిచినపిడికిట, మగువకుఁ గా వాఁడివా లమర్చిన నగరే?. 170

క. అని యచ్చటిపైకావలి, పెనురక్కసి నక్కరాండ్రఁ బిలిచి తినుం డి
వ్వనిత నిఁక రెండునెల లగు, దనుకం జూచి యని చెప్పి దైత్యుఁడు వోయెన్. 171

త్రిజట సీతను బెదరించు రాక్షసస్త్రీల వారించుట.

ఉ. పోయినపిమ్మటన్ జనకపుత్త్రి నదల్పులఁ గక్కసింపఁ గాఁ
బోయెడిరాక్షసీనిచయముం గని క్రమ్మఱఁ బిల్చి రాఘవ
ప్రేయసికై దశాననునిపే రడఁగం గలఁ గంటిఁ బోకుఁడీ
యాయమత్రోవ నంచుఁ ద్రిజటాహ్వయదానవి మాన్చెఁ దత్త్వరల్. 172

సీత చింతించుట.

వ. అప్పు డప్పుడమి పపఁతిగారాపుఁగూఁతు రంతవడీయు వెడలకుండం గట్టినకన్నీటి
కిన్ గాలువలు దిద్ది యాహా! రఘువర! నీయమ్ములకుం గన్నులు గలవు గదా యెందు

చని యేఁ గర్జంబీడేర్చుకొని రాఁజాల వవి గలిగియు లంక నిరంకుశజ్వాలాలీఢయై నీఱు
గాకుండుటకు నుచితవాహనారూఢ నై యేను దేవరం జేరకుండుటకు వెఱఁగయ్యె
డుఁ దూణీరంబులు రిత్తలయ్యెనే ? లేక యివ్విచారంబు పుట్టదో ? యెట్టువట్టుదుఁ
బ్రాణంబుల నని వెండియు. 173

క. తనవారికి మాసద్వయ, మని గడువిడెఁ గాని దానవాధముఁ డిపుడే
తిను మని సెలవిచ్చిన గొ, బ్బున నా కితోడుసుమాలి పోవచ్చుఁ గదా. 174

క. అని పగలఁ బొగులఁ ద్రిజటా, దనుజాంగనకన్నకలకుఁ దగఁ దనకుఁ డా
కనుఁదమ్మి యదరఁగా నిది, యునుఁ జూచెద నని యొకింత యూఱడి యుండెన్.

ఉ. అప్పుడు వేళగాఁ దెలిసి యచ్చెరువారఁగ మోడ్పుఁగేలుతో
గుప్పున మ్రోల వ్రాల రఘుకుంజరుసేమపువార్త మున్నుగాఁ
జెప్పి తదంగుళీయకము చేతికి నిచ్చి సమీరనందనుం
డప్పువుఁబోఁడి కాత్మ వినయానుగుణంబుగ మ్రొక్కి నిల్చినన్. 176

క. ఆయుంగరంబు గనుఁగొని, తోయజముఖి మోహమూర్ఛఁ దూఁగొని యుండెన్
గాయము నిపతితలతికా, ప్రాయముగాఁ గొంతవడి ధరాభాగమునన్. 177

వ. అంతటం దెలిసి కూర్చుండి. 178

క. తనశిరముమీఁద నిడుకొనుఁ, గనుఁగవ నద్దికొనుఁ జల్లకన్నీటం దోఁ
చు నెద ననుచు నమ్ముద్రిక, మనసునఁ దన ప్రాణవిభునిమాఱుగఁ దలఁచున్. 179

సీ. కెంగేల నిడి కోమలాంగుళీఘర్మతో, యంబున నభిషేక మాచరించి
నగవార వికసించుమొగముపై జిగిపేరి, లలితనూతనదుకూలంబు చాది
గ్రక్కున నవతటిత్కళికలు గైకొన్న, పువ్వారుచూపులఁ బూజ చేసి
సహజమాధుర్యమై సంభవించిన ప్రణ, యరసంపులమృతోపహార మిచ్చి

ఆ. ప్రాణవిభుఁడు రామభద్రుండు శ్రీహస్త, మున ధరించునట్టిముద్దుటుంగ
రమున కివ్విధమున సముచితభంగుల, నుపరించె నప్పయోజగంధి. 180

వ. అప్పు డప్పావని యావనీదేశంబున నప్పలలాశినీజలాంబులోన దురవస్థలం బొరయు
చున్న యన్నెలప్రోయాలిచూలిపాటు గీటునం బుత్తునేఁటితో నని లంకపైనవుడు
గఱచుచున్నట్లుండె నప్పురంధ్రియు నప్పార్పక యమ్ముద్రికనిరీక్షించుచుండె నాలోన.

ఉ. ఉగ్రధనుర్విభేదనున కోమణిముద్రిక ! నీవు నేనుఁ బా
ణిగ్రహణం బొనర్చి కరుణించుటకుం దగియున్నయున్కి య
వ్యగ్రమతిం దలంచికొని ప్రాణసఖి న్ననుఁ బాఱవైవ క
త్యుగ్రవిపద్దశ న్మొగిలి యున్నదిగా యని చూడ వచ్చితే ?. 182

ఉ. ఈమణికాంతిచేత నిరు లెచ్చటికో చనఁ జేసి నీవు గా
వా మును రేలునుం బయట వైతువు నీవికి నెగ్గు సేయుత్రి

రామునిమ్రోల నా కలుక రా నటులం బ్రతికూలవయ్యె నా
హా! మఱి నేఁడు నాకయితి వాపద వచ్చినవేళ ముద్రికా!. 183

క. ఆకరుణాజలరాశికిఁ నీవుం దగు నూర్మికా! గణింపఁగ నాకున్
నీకతనఁగదా యిప్పుడు, శోకానల మాఱి చలువ చొప్పడె మదికిన్. 184

క. ననుఁ బాసి దూరమున, జిక్కినయినకులు వ్రేల నుండి కిటు వచ్చితే? యా
యన నలఁకువ దినదినమున్, గనుఁగొనఁగాలేక ముద్రికా! నను వెదకన్. 185

తే. హారమంజీరవలయకేయూరకుండ, లాదులివియుండగా నేమి యడవులకును
గరమనుసరించివచ్చి నీకరణి విభుని, యొద్దనుండెనె యోముద్దుటుంగరంబ!. 186

తే. విశ్వలోకేశ్వరుఁడు రఘువీరుఁడిట్లు, పనికి వత్తు వటంచుఁ జేపట్టినపుడ
భూషణంబులు తలద్రొక్కి పూజఁ గొంటి, చాలదే యోయలంకారచక్రవర్తి!. 187

తరల. అనవరోధుని మునివిరోధునిఁ నవ్విరాధునిగూల్చి వే
చను నెడం జనకావనీవరచక్రవర్తియనుంగుఁ న
ల్లునికరాగ్రము వెంటఁ జిందెడులోహితాంబులవంబులో
యని భవన్మణిరోచు లొల్కఁ గదా తదాశ్రితముద్రికా!. 188

క. ఖర విరోధుని గొని రఘు, వీరుఁడు కర మూఁచికొనుచు వేంచేయఁగ నాఁ
డీరత్నరుచి నవాసృ, ధార వడసినట్లు తెరువుకడకుం బడుఁగా. 189

తే. పలలభుక్ప్రాణపవమానపారణాప, రాయణంబైన రామదోర్దండఫణికి
గరళవైశ్వానరజ్వాల గాదె నీదు, ప్రాంతమాణిక్యమున విడివడిన డాలు?. 190

క. ఈజాతికెంపుకేలుట, జాజిరజ్వాజ్వల్యమాన మగువిపినవిశ
ల్యాజాలజన్యకిరణస, మాజముతో మాఱుమలయుమాస్టీఁడుగదా!. 191

ఉ. మాయలలేడి నామదికి మక్కువఁ గొల్పినఁ దెచ్చి పెట్ట రా
దా యని రాము నంపితిఁ గదా యెడ దవ్వయి పోవ నప్పుడున్
బాయక ముద్రికా! సుకృతపాకముచే సులభానుబంధవై
యాయనచెట్ట వట్టుకొని యక్కఱతోఁ జన నీవుఁ గల్గెఁగా. 192

క. తెరువున జఘనపయోధర, భరమున నడుఁ గలసి యుడఁగఁ బఱియూఁతగ నే
కర మిచ్చు నాకు నవ్వలి, కరమది నీకాణయాచిగా యుంగరమా!. 193

సీ. మొగము ద్రిప్పిన వేగమునఁ జెక్కుపైఁ జిందు, శ్రవణకైరవధూళి చక్కఁదుడిచి
దిగువు జెప్పుముసుంగు దీయునికమదోయి, కలితలీలాహల్లకమున నొత్తి
చిఱునవ్వుతెమ్మకంబు చెల్లఁబెట్టనిమోవి, కడిఁదిప్రాఁ డెలనాకుమడు పొసంగి
పానుపు డిగఁబోయి బడలికఁ బొరసిన, యడుగుఁదమ్ములనొప్పి యాఱనంటి
తే. యినకులస్వామి కరమున న్ననునయించు, పలుకులకు మున్న తాన నాయలుకఁ దీర్చు
నెప్పుడప్పుడ యెఱుఁగవే చెప్పవేమి?,యూర్మికా!యిపు డెటువలె నున్న యదియొ.?

చ. చిటికెన వ్రేలిగోరునకు సేమమె! తాఁ గయిసేయుఁ గావునన్
జిటిపొటిముచ్చటల్ దనుకఁ జెక్కులకుం గలవేదిప్రొద్దు తో
ల్లిటివి దలంచుకొన్న? లవలీదళసీమల వ్రాయఁ జొచ్చెనో
కటకటా! ముద్రికా! మకరికాలత లిప్పుడు పువ్వుఁ దేనియన్?. 195

క. అడిగితి ననెనో నన్నని, వడి మూర్ఛిలి కొంతవడికి వైదేహి కడుం
బొడవులుగా నొనరించిన, తడికన్నులు దెఱచి చూచి తనమదిలోనన్. 196

సీత హనుమంతుఁ గని సంశయించి ప్రశ్నించుట.

తే. పోయి దశకంఠుఁ డిది యొక్క మాయ పన్ని, పనిచెనో నన్ను నిర్బంధపఱుప ననుచుఁ
జాల నమ్మిక పుట్టక మ్రోల నున్న, వినయసంపన్నుఁ బవమానతనయుఁ జూచి. 197

సీ. అయ్య! నీనామధేయం బేమి? యెప్పుడు, వెనుకను మీ రుండువిషయ మెద్ది!
యినవంశమణియొద్ద నెవ్వారిసరబడిఁ, గొలువుపట్టితి? వెందు నిలిచియున్న
వారు రాఘవులు? తద్వర్ణచిహ్నంబులు, తెలియునే యెటుల నేతెంచి తిటకు?
జలధి యడ్డముగానిసులభమార్గ మొకండు, కలిగెనో తావకాగమనమునకు!

తే. ననినఁ దనతోడ వేర్వేఱ నతఁడు దెలుప, డిందుపడి జపలో రత్నమింద మనుచు
నిచ్చి తెలతెలవారఁగ వచ్చె గెలువు, మనిలజా! యంచు దీవించి యనుపుటయును. 198

అశోకవనికాభంజనము.

క. తల్లీ! నిను వెఱపించుచు, విల్లే రెత్తించుకొనెడు వెఱబొమ్మల నీ
కల్లరి? రక్కసిజంతల, త్రుళ్లడఁతునె? వనము వెరుకుదు నె ముదలగదా!. 199

వ. అని మిన్నుముట్టఁ బెరికిన సోమహాబలనందన! వీరు నీయిప్పటియాకారంబునకు వెఱచి నామఱుంగునకు వచ్చుచున్నవారు వీరిపై నలుగక యిది యొకటి మన్నించుమని యద్దేవి యానతిచ్చిన మహాప్రసాదం బని యద్దానవీనికరంబు త్రోవఁ బోవక వనంబునకురికి యావానరవీరుండు. 200

సీ. విఱిచి లీలాశైలవిధుకాంతకూటముల్, క్రీడాసరస్సులఁ బూడవైచి
కలకలనవ్వుమేడలు పాడుగాఁ ద్రవ్వి, శృంగాటకంబులు చిన్నఁబుచ్చి
కేతకీమందారకేసరాదులఁ దన్ని, కెడపి వీథుల నెల్ల దడుకువోడిచి
పువ్వారుఁదీఁగెలుమోపులు కాలునఁ ద్రొక్కి, ప్రవహించుపన్నీరుపసరు చేసి

ఆ. మాలకరులఁ దోఁటనేలలోఁ బూడిచి, వెలిఁ దదీయరక్షకుల వధించి
ఘోరభంగిఁ దోరణారూఢుఁ డై యార్చె, గగన మగల జగము దిగులుపడఁగ. 201

క. అనినదము విని యపుడు దశాననుఁ డిది యేమి తెలియుఁడా యనిన వెసన్
దానవు లొకకొందఱు చని, వానరవరువార్త దెలిసి వచ్చి యతనితోన్. 202

తే. దేవ యొకవాసరంబు లీలావనంబు, నేలమట్టంబు చేసి యాఖిలవాల
మూఁచియాఁడెడుఁదనుఁజూచికోఁచవాఁడు, రక్కసులనొక్కి తోరణంబెక్కినగుచు.

క. అనవుఁడు నతఁ డేవురవా, హినిధవులన్ మంత్రిసుతుల నేవురిం బొం
డని పంపెఁ బంపుటయు వా, రనేకబలములు భజింప నరుదెంచి వెసన్. 204

వ. ప్రొద్దు కరకరం బొడిచి రాఁగాఁ బరాక్రమపరిపాకజాగరూకప్రతిభానుండై ప్రతి
భానుండునుంబోలెఁ బవనసూనుండు తోరణాగ్రంబున నుండం గనుంగొని. 205

హనుమంతుఁ డనేకరాక్షసులఁ జంపుట.

శా. ఆర్పుల్ నింగిఁ జెలంగ నిష్ఠురనిశాతాస్త్రంబులం గప్పినన్
దర్పం బొప్ప నతండు దద్బలముమీఁదన్ వ్రాలి వాలంబు న
ల్లార్పుల్ గాడ్పుల రేఁచ దంతి రథరథ్యవ్రాతముల్ చేతులన్
గోర్పిళ్ళార్పుచు వచ్చుచున్నఁ గని రక్షోనాథసేనాధిపుల్. 206

ఉ. ఏవురు నొక్కయుమ్మడిఁ బయింబడి యేయఁ గరాళదివ్యబా
ణావళి లెచ్చిరా నొదిసి యుగ్రతమప్రదరాగ్నికీలముల్
వోవఁ గరంబులం బులిమి పుచ్చుచు మారుతి యుగ్రదానవుల్
త్రోవ నెదిర్చినం గెడపి త్రొక్కుచు నుక్కున దూఱి గ్రక్కునన్. 207

క. తల లెన్ని యుద్ధశానను, దళవాయుల నొకరికొకరిఁ దప్పకయుండన్
గలయ నఱచేతిచఱపుల, నలియంగా నడఁచె నడఁచినం గని కినుకన్. 208

ఉ. బాహుల విల్లు వంచుకొని బాణపరంపర సాఁగ వాహవో
త్సాహముతో నమాత్యతనుజాతులు నూతుల వేఁగిరింపుచున్
సాహసికుల్ మహారథు లనం దనమీఁదికి దైత్యరాజితే
జోహుతభుక్ఛవిచ్ఛటలచొప్పున మండుచు నేఁగుదెంచినన్. 209

తే. అతఁడు మునుఁ గూల్చె నందు మేలైనవాని, జంబుమాలి నుదగ్రతేజంబు మాలి
చనఁ బ్రహస్తుఁడు విని శోకమున మునింగె, బిడ్డపడుటనుఁ గడుపున మడ్డుపడఁగ.

వ. మఱియు నంతటం బోవక తమ్ము రక్కసి రాచప్రగ్గడలకుమారులపయిం గవిసి
పవనతనయుండు. 211

తే. తాచి యొక్కనిఁ దేరితో వైచి యొకని, గ్రుద్ది యొక్కని మోచేతఁ గ్రుమ్మి యొకని
నుఱిచి యొక్కని మెడనొక్కి విఱిచి యొకని, నాక్షణంబునఁ దెగటార్చె నాలుగురను.

క. అపుడు హతశేషు లసురా, ధిపుఁ జేరఁబోయి దేవ! దేవరసేనా
ధిపులం బ్రగ్గడకొడుకులఁ, గపివరుఁ డొకరుఁడ ససైనికముగాఁ గూల్చెన్. 213

అక్షకుమారవధ.

క. అన విని కపిమాత్రుఁడు గాఁ, డని యాశ్చర్యపంది పలికె యక్షకుమారుం

గనుఁగొనిన నతం డది దన, కనుమతి యిచ్చుట గఁ దెలిసి యాయితపడుచున్. 214

క. ఘీంకృతిమయమై హేషిత, సంకులమై యట్టహాససంపూర్ణంబై
టంకారభయదమై నలు, వంకల బల మనుసరింప వచ్చి కడంకన్. 215

ఉ. తాఁకినవీఁక చూచి భుజదర్ప మెలర్ప మనోరథంబు న
ట్లాఁకలుమానమి న్నొఱయు నక్షరథధ్వజదండ మంది య
మ్మూఁకల నిత్తురుమ్మ దడు మూలుగులుం బెదరంగ మోదెఁ బో
యాఁకలి దప్పి మాని కలహాశనమౌని నటింప నింపునన్. 216

శా. ఆలోఁ గేతనశూన్యమై హతసహాయం బైనతే రొక్కఁడుం
గాలిసమ్ముఖనిర్విశేష మగునక్కయ్యంపు నేలన్ వెసన్
ధూళీపాళిక రేఁగఁ దోలుకొని చత్తుం జంపుదుం గాని యీ
గోలాంగూలముఁ బోవనీ నను చు నక్షుం డుద్ధతి న్వచ్చినన్. 217

వ. సమీరకుమారుండును దద్దివ్యబాణాసారంబు ఘోరంబై పైకొనినం గైకొనక కినుకం
దూఱి పాఱి. 218

చ. ఉలుకక యుండఁ గొండ వడ నొండొకకొండనఁ గోడెనాగమున్
బులుఁగుల కేఁడు దన్నికొనిపోవుతెఱం గిటు లాడి చూపెఁగా
వలయు ననంగఁ దేరిపయి వ్రాలి దశాననునందనుం బదం
బుల నిఱికించి నాఁచికొని పోయె విహాయసవీథి కుద్ధతిన్. 219

క. ఈరీతి నెగసి యొప్పటి, తోరణమున వ్రాలి చిఱుతతొడలం దొడలన్
వీరాచారధురంధరుఁ, డారక్కసు నలియ నొక్కి యటఁ బడవైచెన్. 220

క. ఆకత లీవలియావలి, రాకాసులవలన విని సురద్వేషి యిసీ
నాకాదిభీకరునకున్, నాకా యీవినికి మేఘనాదా! యనినన్. 221

ఆ. కొలువులోనివాఁడు గొబ్బునఁ బ్రణమిల్లి, లేచివచ్చి తండ్రిఁ జూచి యతఁడు
దేవ! విఱిచికట్టి తెత్తునే యగ్గల్బి, క్రోఁతి? నని యనుజ్ఞగొని కడంగి. 222

క. ఖరకాసరపంచానన, తరక్షుసన్నద్ధములు రథంబులు పెక్కుల్
పరివేష్టించి భజింపఁగ, నరుదెంచె రథంబుమీఁద ననిలజుమీఁదన్. 223

వ. ప్లవంగపుంగవుండును దోరణంబు డిగ్గి యగ్గంపు కంపింపఁ జొచ్చి యచ్చండశర
పరంపరానిర్మాణకర్మఠకార్ముకంబులోఁ దేరుదోలుకొని వచ్చునద్దనుజాధినాథతనూజాతు
నెదుర్కొని వెనకముందర దోఁచనీక భీకరాటోపంబున. 224

ఇంద్రజిత్తు హనుమంతుని బ్రహ్మాస్త్రబద్ధుఁ జేయుట.

క. అనిఁ బొదివినయరదంబులె, కొని వైవఁగ నరసి తప్పుకొనుచున్ మదిలోఁ
ఘనచేతనె తనబలమున్, దునిమించుట కింద్రజిత్తు తుకతుక నుడికెన్. 225

తే. మఱియుఁ జలమున ననిలసంభవుఁడు గనలి, తత్సహాయకశాంగజాతంబు నెల్ల
విఱిచి నిలిచిన నిలనీక వెఱచి యతని, యుగ్రబాణాగ్నిశిఖల కాహుతిగ వైచె. 226

వ. అప్పుడు మేఘనాదుండు తనమనంబున. 227

క. చూడఁ గపి గాని చరమ, క్రీడాపరతంత్రగగనకేళునితోడన్
జోడై యున్నాఁ డితఁ డే, జాడం జిక్కఁడు నని విచారించి వెసన్. 228

క. నియమంకృతబ్రహ్మాస్త్ర, ప్రయోగమునఁ గట్టివైవ బ్రహ్మోపాస్తి
క్రియఁ బావని విడివడి యుం, డియు లోనై చిక్కె నేమిటికొ దనుజునకున్. 229

తే. వెండియును మేఘనాదుండు బండిమోకు, మెడకుఁ గాళ్లకుఁ దగిలించి ముడియఁగట్టి
ధీవిచక్షణు నవ్వీరుఁ దేరిమీఁద, బెట్టికొని వచ్చి తనమ్రోలఁ బెట్టుటయును. 230

హనుమద్రావణసంవాదము.

మ. కొడుకు న్మెచ్చి దశాననుం డనిలజుం గోపంబుతోఁ జూచి యే
యడవిం ద్రిమ్మరుచుండు కోఁతివిర రారా యెవ్వరంపంగ ని
క్కడికి న్వచ్చితి వేల చొచ్చితివి లంకారాజధానిన్ నిజం
బడుగం జూచెద నంతయుం దెలియ నొక్యం జెప్పరా నావుడున్. 231

వ. అప్పుడు శౌర్యాలవాలం బగువాలంబునం బీట వెట్టుకొని నెట్టుకొనిన ధైర్యంబున
వసించి. 232

చ. అనిలజుఁ డోరి రావణుఁడ యల్లన నేటికి బెట్టు చెప్పెదన్
విను రఘురామదూత నరవిందహితాత్మజమంత్రి నేఁ బ్రభం
జనతనుజాతుఁడన్ జనకజన్ వెదకం జనుదెంచి కాంచితిన్
నను హనుమంతుఁ డండ్రు భువనంబులు మా కిల నెల్లకానలున్. 233

క. పఱతెంచి వనము వెఱుకుట, మఱికుఱ రక్కసుని నొక్కకొందఱఁ గేలన్
విఱుచుట యిటు చిక్కుట ని, న్నెఱుకపడం జూచుటకు సుమీ దనుజేశా!. 234

ఉ. చూచితినే కదా నిను విశుద్ధచరిత్రుఁ డయో! పులస్త్యుఁ డే
లా చెడుఁ ద్రోవ పట్టితివి యాయనవంశమునం జనించియున్?
నీచలమున్ ఖరాసురుని నెత్తురు ద్రావినతూపు సేనియుం
జూచి తొలంగు తల్లి యని చూడు విదేహనృపాలకన్యకన్. 235

ఉ. అప్పులపోతుఁ జిచ్చయినయట్టిగృహంబున నున్నవాఁడు వాఁ
డెప్పఁగ దుర్విషాన్నము భుజింపనతండును గాంచుపాట్లికన్
దప్పవు సువ్వె నీకు నహితం బిటు లెవ్వరు చెప్పి రేమొకో!
నిప్పొడిగట్టితే? విడువనేరవె యింతటనైన? నావుడున్. 236

క. మండిపడి వీని తలఁగొ, ట్టుం డటు గొనిపోయి నావుడున్ రావణుతో
నిండుదొర తవనుజుం డన, ఘుండు విభీషణుఁడు పలికెఁ గోప మడంగన్. 237

తే. దేవ ! విను దూతఁ జంప విధింపలేదు, రాజులకు నీతిశాస్త్రంబు రాముఁ డుండ
నితనిఁ గొనియేమి? విడిపింపుఁ డిప్పు డనినఁ, దోఁకగాలిచి వీనిఁ బోఁదోలుఁడనియె.

రాక్షసు లాంజనేయునితోఁకఁ గాల్చి యూరేగించుట.

వ. అప్పలు కసురవదుండు నుడువ దడవ బెడిదంబుగా నుడిగంపురక్కసులు పెక్కం
డ్రు గూడి. 239

క. కడవల నూనెలఁ గోకలు, తడిపిరి కపివీరుదీర్ఘతరవాలమునన్
గడకుం జుట్టిరి కొనఁ దగఁ, బిడిచిరి ముట్టించి రనలభీషణశిఖలన్. 240

క. ఆవార్తలు విని జానకి, పావక ! నీప్రాణసఖునిపట్టి సుమీ ! హా !
మావాఁడు సుమీ ! వినుమా, నీవేఁడికి వేఱె కలవు నేతు ల్నెలవుల్. 241

ఉ. అంజలి చేసి వేఁడెద మహాత్మ! యనం దడ వాంజనేయుతోఁ
కంజలికప్పు లాసపడఁగా నొనరించి శిఖల్ మధూళి మ
ద్వంజులపుష్పమాలికలవంటివి యై తలిరాకుదండలై
రంజిలఁ జేసె వహ్ని యివిరా మహిమంబు లనన్ జగంబునన్. 242

తే. అపుడు పవమాననందను నంగములను, గట్టిగా మున్ను కట్టినకట్లు విడిచి
వెంటఁ దోఁకొని దైతేయవీరభటులు, విచ్చుకత్తులతోఁ బదివేవు రలమి. 243

మ. పురవీథుల్ గలయంగఁ ద్రిప్పి యిఁకఁ బో పొమ్మన్న నవ్వీరవా
నరసింహం బొకనవ్వు నవ్వి చనె నేనా కిప్పు డాకాంక్ష ? యి
ప్పురిగల్ సెజ్జలు చప్పరాలు చవికల్ పైఁజూడ శే దెక్కి చె
చ్చెఱి మీ రెక్కడఁ జూపినా ? రిపుడు నిశ్శేషంబుగాఁ జూచెదన్. 244

వ. అని పలికి కీలామాలికాభీలం బైనవాలంబు ద్రిప్పుచు. 245

లంకాదహనము.

ఉ. కోటలమీఁదఁ జుట్టుఁ జని గొప్పయలంగపుటిండ్లు చూచి య
వ్వీటికి నెల్ల నట్టనడువీథిని మీటుగఁ గట్టినట్టిశృం
గాటకచంద్రశాలకొన గాలిచి యాయెఱమంట లంటి యె
ప్పాట నటించునో యనుచుఁ బావని వేడుకఁ జూచుచున్నెడన్. 246

మ. అనలజ్వాలవినిర్మితాంగదకిరీటాభీల యై రావణా
దినిలింపాహితకోటి నాహుతి గొనం దెంపూని సాక్షాత్కరిం

చెనోకో తద్దురితాధిదేవత యనం జిచ్చుల్ కడుం గోటవెం
టను దోడ్తో నడుమేడను న్నిగిడి మండఁగ్ లంక చూపట్టినన్. 247

ఆ. అలబలంబు లేచెఁ గలయంగ మందిరా, గ్రంబులకును నిండుకడప లెక్కఁ
జల్లుదుమ్ము లెసఁగె నుల్లోలకీలికీ, లోపశాంతి యొందు నోదవ దయ్యె. 248

వ. వెండియుఁ దచ్చండకిరణతనయాచూత్యప్రతిష్ఠితపవనసఖబహుముఖశిఖాసంఘాతం
బులు నిరస్తవిఘాతంబులై బందిమందిరంబులం గ్రందుకొనుబృందారకపురంధ్రీసందో
హంబులనిట్టూర్పుగాడ్పుల సాహాయ్యంబు వడసి పొనుంగువడనిసహస్రాక్షవీక్షా
విక్షిప్తంబు లగునిప్పులం దప్పులు వట్టి విస్ఫులింగంబులు ముంగోలుపోఁజాలై తేజరిల్ల
సీతాశాతోదరీహృదయపరితాపంపుటుడుకుం బుడికి పుచ్చుకొని పెచ్చు పెరిఁగిన సెగ
దిగంతరంబుల దాటుకొన గవనులు రవులుకొలిపి కోటలకు బీటలు నెఱపి మళిగల వెలింగి
మేలుమచ్చులు నేలకుం దెచ్చి హట్టంబులు ముట్టుకోలు పట్టి వాడలు గోడలు
చిక్కఁజేసి లాయంబుల కషాయంబు దెచ్చి గుళ్లు గూలిచి నగళ్ళకు నడచి చవి
కెల నప్పళించి చప్పరంబుల కెసరుపెట్టి యుప్పరిగల కుప్పరంబు లెగసి పొగసిన
పొగల నడుమ న్నిగుడునప్పుడు కప్పుం గుప్పసంబులు దొడవినవడువును భాసుర
భసితధూసరంబులైనయపుడు యోగివేషంబులం బోషించినసంచును విటంకమణివిభా
విసరంబులతోడ జోడై కూడినపుడు విందులం గలసినచందంబును ఛటఛటత్కార
చమత్కారంబులం దేటినయపుడు వికవిక నగినయనువునుం జూపుచుఁ దమవేఁడిమిం
దామ తాళుకొనంజాలక చనుపోలికఁ గేలీకాననంబులు దూటియు దూపటిలినజాడం
గ్రీడాసరోవరంబులకుం జేరియు నాఁకటిసోఁ కోర్వనికాఁకంబోలెఁ బాకశాలలకుం
బరువులు వాటియు వారింపరాక యథేష్టవిహారంబులు సలుపుచుండె నయ్యవస
రంబున. 249

సీ. పొదివితేఁ గానక పొత్తులలోపట్లఁ, బోనాడుకొనినలేఁబురిటియాండ్రుఁ
జొగచుట్టుకొన వెంటఁ దగులనేరనివ ను, స్యల మోసపోయినజవ్వనులును
దొడవు లేమేనియు వెడలింపఁ బోనిచ్చి, పతులఁ గోల్పోయినభామినులును
నరుగ లేనిముసళ్ల నత్తమామలఁ బాయఁ, బాలైనప్రోషితభర్తృకలును
తే. జాలిఁ దమతమమంగిళ్లఁ గూలఁబడుచు, నూఁచముట్టుగ గీము లాహూతి గొనంగ
ముఖరపావకశిఖలపై మోఁదుకొనిరి, యది దశగ్రీవు కీడుగా నరయరేమొ!. 250

క. పాకారిదురాలోక, ప్రాకారాకారపురపరాభవపరిపా
కాకులులై కాకులవలెఁ, గాకై చనఁ జొచ్చి రెల్లకడలకు నసురల్. 251

క. తనకొంప గాలఁ దెచ్చెన్, దనుజకులక్షోభ గాంచ దశకంఠుఁ డిలా
తనయ నని పలుకఁ దొడఁగిరి, కని తెలిసిన పెద్దవరుసు గలవొలివేల్పుల్. 252

చ. వనచరవీరుఁ డానగరివాకిట మున్నటులన్ హితంబు ప
ల్కినకతనన్ విభీషణనికేతనవాటిసకేతనంబుగా
ననలశిఖానికాయముల యావలిఁ బోవక యుండఁ గాచి త
క్కినపుర మంతయుం గెడపి కేవలభస్మము గాఁగఁ జూచినన్. 253

క. ఆయెఁ గదా వచ్చినపని, పోయెద నిఁక నిన్న నింతప్రొద్దున నేనున్
మాయంగదాదులుం బెడ, వాయక జలరాశి వేలపై నుంటిమిగా. 254

క. ఈమేలివార్త నాచే, వేమాఱున్ గ్రుచ్చి గ్రుచ్చి వినుదనుకఁ గుల
స్వాముల కెంతయుఁ జింతా, సామగ్రిమంతములు నిజస్వాంతంబుల్. 255

చ. అనుచుఁ బ్రవాళపల్లికలయల్లికలం బొడువాటి పోఁకమ్రా
నొనరిచరీతి నున్నతనయున్నతవాలము వహ్నికీలముల్
పెనఁగొనఁ బొల్చుదానిఁ గదలింపుచు రామునిరాణివాస ముం
డినయెడకు న్వెసం జని వినీతిమెయిం బ్రణమిల్లి నిల్చినన్. 256

ఆ శ్వా సాం త ము.

క. గోబ్బూరివంశమణి! హ, న్నిబ్బరగండాంక! మేదినీశ్వరతిలకా!
బిబ్బోకవతీమదన! క, కుబ్బంధురసురభికీర్తికుసుమోత్తంసా!. 257

ఉ. చిత్తసరోరుహాంతరవశీకృతనందకుమారభృంగ! భూ
భృత్తిలకస్తవార్హ! రణభీకర! పట్టుతలాడరాయరా
హుత్తభుజంగకార్ముకరఘూత్తమ! కృత్తమహారి! సాహితీ
విత్తమ! విత్తమర్దితకవిప్రజదైన్య! వదాన్యశేఖరా!. 258

క. యజ్వజనాధార! ప్రతా, పజ్వాలిగ్రస్తరిపున్నృపాలారణ్యా!
బుజ్వాలాపకలాల! స, ముజ్జ్వలగుణకాండ! హత్తుమువ్వరగండా. 259

గద్యము. ఇది శ్రీమదొంటిమెట్టరఘువీరశతకనిర్మాణకర్మఠజగదేకఖ్యాతిధుర్యాయ్యలరాజు
తిప్పయమనీషిపర్వతాభిధానపౌత్త్రాక్కయార్యపుత్త్రి పరిశీలితసమిద్ధరామా
నుజమతిసిద్ధాంతమర్మ ముమ్మడివరదాచార్యకటాక్షవీక్షాపాత్త్ర హృదయపద్మాధిష్ఠిత
శ్రీరామభద్ర రామభద్రకవిప్రణీతంబైన రామాభ్యుదయమహాప్రబంధంబునందు
షష్ఠాశ్వాసము.

శ్రీరస్తు

రామాభ్యుదయము

సప్తమాశ్వాసము.

శ్రీలలనానాయకపద
నాళీకరసానుభూత్యనారతవంద
ద్రోలంబ! సకలదిగ్జయ
శీలా! గొబ్బూరినారసింహనృపాలా !. 1

వ. అవధరింపుము తదనంతరకథావిధానం బెట్టిదనిన. 2

హనుమంతుఁడు సీతయనుజ్ఞఁగొని వార్ధిఁదాఁటి కపులంగలయుట.

క. వాలనలద్వహ్నిశిఖా, మాలిక లీక్షించి జాలిమాలిన్ సీతా
నాళీకవదన పెదవులు, నాలుకతుదఁ దడుపుకొనఁగ నగి నగచరుఁడున్. 3

తే. వెఱపు నటియించె దేటికి విశ్వజనని !, బిరుదుకెందమ్మిదండలై బెరసి నాకుఁ
దోఁక నంటినమంటలు తోడు చూప, నెంత దీవించితివొ కాని యిచటనుండి. 4

క. కాకున్నఁ గెంపువెన్నెల, రేకులవలెఁ జలువ గ్రుమ్మరించునె తల్లీ!
యీకారుమంట లిటులన్, నీకు న్నిమహిమ చూప నేఁ బని వింటిన్. 5

వ. అని పునఃపునఃప్రణామంబు లాచరించి యాచారపవిత్ర యగునప్పద్మపత్రనేత్రచేత ననుజ్ఞాతుండై యుత్తరదిశావియత్తలంబున కెగసి సంరంభవిజృంభణంబున నంభోధి పయిం జనుచు నుల్లోలంబు లగుకల్లోలంబులం దనవాలానలజ్వాలలు జాలించుకొని నిజజంఘావిశృంఖలమారుతంబులచేత దూరోద్ధూతంబులై శరచ్ఛరదశకలసంఘాతంబు లు గోలాంగూలంబుల వేలంబులమీఁదం బడుచున్నం గనుంగొని యందు విచారనిశ్చయవేదు లైనజాంబవదాదు లుప్పొంగి తప్ప దిది యప్పవనతనయాగమనవేగంబ యగు నతండు దడయక వచ్చుటం బోయినపని పండుకాని కాదు గా దని చాటుగాఁ దనమాటలె తలపోసికొనుచుండ నద్దండునకుఁ గన్నులపండువై తోఁచ వేలాపులినంబున వాలి వాలినందనునకుం బ్రణమిల్లి యెల్లరకుం దేటతెల్లంబుగాఁ గార్యసిద్ధితెఱంగెఱింగించిన నంగదాదులు చెంగలించినయంతరంగంబులతోఁ బ్లవంగపుంగవుంగొని

ప్రసంగవశంబున నొక్కింత సూచితం బైనయతనిపరాక్రమంబు విరివి యగుటఁ దలం
పుల వెరపునం దెలిసినవారై యిట్లనిరి. 6

జాంబవదాదులు హనుమంతుం గొనియాడుట.

సీ. అలఘుపారావార మెలదోఁట కాల్వయే, యవలి కివ్వలినుండి యడుగు వెట్ట
నక్షురక్షోవీరహర్యక్షు మరకాలి, దూళియే తాటించి నేలఁ గలప
బ్రహ్మాస్త్రబంధంబు పట్టుఁ దోరపుదూయు, ముడియె ననాయాసములను విడుప
నరిభయంకరలంక యంబేదకొంపయే, కోపించుకొని పోయి కొఱవిఁ జూడ
ఆ. నింతలావు చేసి యీడేర్చుకొని రాఁగఁ, దొల్లి యేరికైనఁ జెల్లెనయ్య?
నీకుఁ జెల్లెఁగాక నేఁడవో! పతిహితా, నభోవిహార! గంధవహకుమార!. 7

ఉ. దారుణకంఠపాశ మగుదానవకోటికిఁ బంక్తికంఠకం
ఠీరవపీఠికిన్ బ్రతిఘటించినపీఠ మగున్ గురుత్వసం
హారక మైనచూఁడుఁగొడుపా నిది లంకకు బాపురే! యసా
ధారణ మే మనంగలము తావకవాలము వాయునందనా!. 8

హనుమదాదులు శ్రీరామున్నిధిం జేరుట.

ఉ. అంచుఁ బురస్కరించుకొని యందఱు నాయనతోడఁ గూడ నే
తెంచిరి భానునందనునితేనియతోఁటకు లూటిచేసి ద
క్కించుకొనంగ వేళ యని కేరుచు దూఱుచుఁ దిట్టి కొట్టి దం
డించిరి మించి తన్మధువనీపరిపాలకు లడ్డగించినన్. 9

ఆ. తియ్యపండ్లు దినిరి తేనియల్ ద్రావిరి, తేలి యాడి రెల్లదీర్ఘికలను
ఘటితకార్యు లైనకతమున వారికిఁ, జేసినంతవట్టు చెల్లిపోయె. 10

క. ఇవ్విధమున నధ్వశ్రమ, మవ్వనమునఁ దీర్చుకొని ప్లవాటప్రవరుల్
నవ్వుమొగంబులతోఁ జని, మువ్వురుదొరలకును జాగి మ్రొక్కినపిదపన్. 11

వ. లక్ష్మణసుగ్రీవు లిరువురు నిరుగెలంకుల నిలిచి యుండ సాంజలియై యాంజనేయుండు
మనుకులపుంగవుం గనుంగొని. 12

హనుమంతుండు సీతావృత్తాంతముఁ జెప్పి శిరోమణి నిచ్చుట.

మత్తకోకిల. దేవ! కంటిఁ గదయ్య సీత నతిప్రయాసకృశన్ భవ
ద్దేవి మజ్జనయిత్రిఁ బావకదివ్యవిగ్రహభావనో
జ్జీవనవ్రతి నంచు నన్నియుఁ జెప్పఁగా నతఁ డప్పు డా
పోవఁ గ్రోలె నఘౌకథామృతపూరముం జెవి దోయిటన్. 13

వ. అనంతరంబ. 14

రాముఁడు సీతాశిరోమణిం జూచి దుఃఖించుట.

క. సీతాదత్తశిరోమణి, నాతూలతనూజుఁ డానవా లని యొసఁగన్
జేతం గొని యురమున సం, ప్రీతిం జేర్చికొని రఘువరేణ్యుం డంతన్. 15

క. మును వెక్కసముగఁ గ్రోలిన, వనితావార్తాసుధాద్రవము చిప్పిలునో
కనుఁగవ ననఁ బ్రమదాశ్రులు, మొనకెప్పలఁ గురియఁ బ్రణయమూర్ఛం బొరసెన్.

తే. అపుడు లక్ష్మణసుగ్రీవు లాచరించి, రుచితశిశిరోపచారము లొక్కకొన్ని
దానఁ దెలివొంది కన్నీటివానతోన, లేచి కూర్చుండి మణిసంకఁ జూచి విభుఁడు. 17

క. నినుఁ జూడఁ గలిగినప్పటి, యనుమోదం బింతలోనె యధికవ్యథయై
కనకనమునఁ జొచ్చెఁగదే, మనమున సీతాశిరోగ్రమాణిక్యంబా !. 18

చ. వెనుకకుఁ గేలిసౌధమణివేదుల నాయెదఁ బవ్వళించి య
జ్జనకజ యున్న నీవు నడుచక్కిన మామకహారవీథి న
ల్లనఁ గదియంగ నబ్బుఁ దరళద్వయలాభము తద్విభూష కా
యునికికి ముచ్చటయ్యెడు నయోధ్యకుఁ బోవుదునో శిఖామణీ !. 19

క. అని దిగ్గనలేచి పురం, బునకై పోఁబోన నడ్డముగ నిరుగడలన్
జని లక్ష్మణసుగ్రీవులు, జననాయక ! సీత లేదు సాకేతమునన్. 20

సుగ్రీవుఁడు రామునకు వానరులం జూపివారిపరాక్రమము దెల్పుట.

మ. వినవే వాయుజుఁ డేమిచెప్పె ? నిదిగో విల్లంది లంకాపురీ
దనుజశ్రేణి వధించి రం డిపుడె సీతం దెండు లేలెం డనన్
విని యౌఁగా యని తెల్వి దెచ్చుకొని యుర్వీమండలాధీశ్వరుం
డినపుత్త్రుం గనుఁగొన్న నాతఁ డిదె గో. డేతెంచె మధ్యాహ్నమున్. 21

వ. అని పలికి యయ్యవసరంబున. 22

క. గవయ గజ గంధమాదన, గవాక్ష నల నీల దధిముఖర్షభ మైంద
ద్వివిద శరభశత బలిముఖ, భువనోన్నతకపులఁ దెచ్చి పొడగనిపించెన్. 23

వ. ఇట్లు సమ్ముఖంబునం బెట్టి. 24

క. ఒక్కొక్కఁడు పెక్కుకోటుల, వెక్కసపుంగవులఁ గూర్చి విప్పంగలవా
రుక్కునఁ గావలె నన్నం, బుక్కిటఁ బట్టుదురు వీరు భువనము లెల్లన్. 25

వ. అని విన్నవించి మఱియును. 26

తే. జాంబవంతునిఁ జూపియోస్వామి యితఁడు, వెరవునకు లావునకు ధురంధరుఁడుసువ్వె
కలరు నాకిట్టివేరునకాండ్రు దేవ !, చక్కఁబడకున్నె మీప్రయోజనములెల్ల 27

క. ఇది మంచిముహూర్తంబిఁకఁ, గదలుఁడు దండువకుఁ బండుఁ గాయ గలపొలం
బది యెఱిఁగి త్రోవవెట్టం, బడిలక్షలకపుల మున్న పంచినవాఁడన్. 28

ఆ. వాయునందనుండు వాలినందనుఁడును, దేవరకును నూర్మిళావరునకుఁ
ద్రోవఁ బోవునపుడు తురగసారథులకు, వాసపడని తేరు లవనినాథ !. 29
క. అనుమాటతోనె వెలికిన్, హనుమంతుఁడు వహనవాంఛ నాయితపడి వ
చ్చినఁ జూచి రఘువరేణ్యుఁడు, తనమదిలో నాదరంబు దైవారంగన్. 30
క. ఇపుడా నన్నెత్తుకొనం, గృప పుట్టుట నీకు జానకీవృత్తాంతం
బెపుడు గొని వచ్చి తిచ్చుటి, కపుడే నన్నెత్తికొంటి వనిలకుమారా !. 31

శ్రీరాముఁడు సుగ్రీవాదులతో యుద్ధమునకు వెడలుట.

సీ. అని చేరఁ దిగిచి గాఢాలింగనంబున, బాంధవస్నేహసంభ్రమము నెఱపి
యతనిమనోవాంఛ కనుగుణంబుగఁ దదీ, యస్కంధమున నెక్కి యవ్విభుండు
గదలె లక్ష్మణుఁడు నంగదభుజాశృంగాధి, రూఢుఁడై యన్నపిఱుందఁ జనియెఁ
గటురటత్కపికంఠపటహనిష్ఠురముగా, సేనల నడిపించె భానుజుండు
ఆ. బలభరంబుచేత భారతవర్షంపు, టుర్వి చెఱఁగు మోచియున్న దిక్కు
పడగ లారగ శేషఫణి కగ్రభాగంబు, మలకచుట్టకంటె సెలఁగఁబడియె. 32
వ. అప్పుడు. 33
సీ. ఇది మహాసంరంభ మెఱుఁగనిత్త మటంచు, మూఁడులోకములకు ముట్టనార్చి
యెదురునోరెత్తంగ నిత్తుమె తము నంచుఁ, గొండలగవులలో గుండ్లుగొట్టి
యివి దూఁటి తూలి పో నింత యేమిటి కంచు, దుర్గమారణ్యముల్ ధూళిఁ గలిపి
యాలీల మున్నీటి నెచ్చ నీరాదంచు, నెల్లకూలంకష లింకఁ ద్రావి
ఆ. వనరుహాప్తతనయ వాహినీవానర, వరులు సహ్యమలయగిరులు గడచి
త్రోవ లంకదెసకు దుమ్ము తూర్పెత్తుచుఁ, జనిరి వెస మహేంద్రశైలమునకు. 34

రామాదులు మహేన్ద్రపర్వతముం జేరుట.

ఉ. అగ్గిరి యెక్కి దాశరథు లట్లు ప్లవంగతురంగమంబులన్
డిగ్గిన నంగదుం డిదె సుఁడీ మనమారుతి త్రొక్కి లేచినన్
దిగ్గన నేలఁ దూఁటి చనుదెంచినకొంప యెఱుంగరాదె యీ
డగ్గతికూటకాంచనతటంబుల నంటిన మంటిబేటులన్ ?. 35
క. అన విని పవనసుతకృతం, బునకుం బ్రతి గలదె జగతిఁ బురుషాచారం
బనఁగాఁ బరోపకారం, బనఁగా నీరూపు దాల్చె నని పేర్కొనుచున్. 36
వ. రామలక్ష్మణులు దక్షిణంబు నిరీక్షించి. 37

సముద్రతీరప్రవేశము.

సీ. పరితఃప్రకీర్ణమై పరిచిన ట్లున్నశై, వాలజాలము నీలిజాలు గాఁగఁ
ప్రబలిపైఁ బ్రాఁకినపవఛ్ఛంపులత లింపు, దగ వైచినపసిండిత్రాళ్లు గాఁగ

బ్రహ్మాండపాటనోద్భటములై మినుమిట్టు, ఘోరఘోషములుఘీంకారములుఁగ
వేలాగహనపక్షికోలాహలములెల్ల, నారిగట్టినపోజు నదలుపులుఁగ
తే. నెగసిప్రాలెడుజలజంతు లెక్కనెక్కఁ, గూల విసరినఁ బడుమావటీలుగాఁగ
నూర్మిరేఖాకరంబు బిట్టూఁచికొనుచు, గంధగజలీలఁ గ్రాలుసాగరముఁ గాంచి. 38

క. అగురగుర! ముఖరముఖుఁడై, జగము వినం దమబలంబు చాట సముద్రం
డొగి బిరుదు ఢక్క యయ్యెక్, సగరకుమారులు కదా ప్రశంసార్హతముల్. 39

వ. అది యట్లుండె నిది దాఁట నుపాయం బెద్ది యొకో యని తలపోసికొనుచు రాజన్యులు
కొండడిగి దండునకుఁ బాళెంబులు దిగఁ బాలెంబు లెఱింగి వేలావనంబుల నెలవులు
చూపించి యున్నసమయంబున. 40

చ. అగచరుబాలుఁ డాది నొకఁ డాఁకొని పైకొని యెంతచేసె? నీ
యగచరు లెందఱేని గల రందఱు నాఁకలిగొన్నవారలే
తెగువను జొత్తురో యనికదే చరమాచలశృంగ మెక్కియు
ప్పొగనిటు చూడనే వెఱచి పోయె ననక్ రవి గ్రుంకె నవ్వలన్. 41

క. ఎఱసంజ విరిసి నెఱసెం, జిఱుచీఁకటు లెగసి గగనసీమం బలిసెక్
గుఱుకుర తెగలై కనఁబడి, తఱుచై వెనువెనుకఁ బెక్కుతారలు తోఁచెన్. 42

క. పుంజీభవించి మించిన, పెంజీకఁటి చెత్తమీఁదఁ బెట్టినబెడిదం
పుంజంద్రనిప్పుచాడ్పునఁ, గంజాహితబింబ మరుణకళతోఁ దోఁచెన్. 43

శ్రీరాముని సీతావియోగదుఃఖము.

వ. అప్పుడు జనకతనయామనోహరుం డొకరమ్యప్రదేశంబున హనుమత్కృతంబైన పల్లవ
తల్పంబునం బవ్వళించి యుండి యాయల్లకభరంబున నుల్లంబు దల్లడిల్లం జొచ్చిన
నచ్చకోరహితునిం దేఱి చూచి లేచి కూర్చుండి. 44

క. ఈపూవున దాఁటెద నని, యే పొందఁగఁ బొంగఁబెట్టితే జలరాశిక్
నీపగ యిందునఁ దీఱెనె, పాపాత్మా! యేమిగంటి పద్మారాతీ!. 45

క. అని యాద మఱచి పలుకఁగ, వెనుకదెసం జల్లగాలి వీతెంచిన గ్ర
క్కున నులికిపడి పదంపడి, హనుమంతుసిదిక్కు చూచి యావిభుఁ డనియెన్. 46

ఉ. నాలితనంబు నేర్చుకొని నక్కుచు నక్కుచు వాడవాడ వే
లాలవలీలతావలికలంకులనుం డిటు వచ్చి వచ్చి దం
భోళియుఁబోలె మీఁదఁ బడి పోయెదుఁ బల్మఱుఁ బిల్చి తెల్పవే
తాళుకొనంగ నీయనుఁగుఁదండ్రికి ధన్యవిచార! మారుతీ!. 47

సీ. ఎప్పు దక్షిణగంధవాహంబొ వలతేని, కాపవాహ్యముగదా యాంజనేయ!
వనరాశి మీనకేతనునకు బిరుదాంక, పరిపాలకుఁడుగదా పవనతనయ!

తోయజారాతి సహాయసంపదగదా, శ్రీనందనునకు సుగ్రీవసచివ!
విరహవ్యథావిధావిహితవేళ విభావ, రిగదా యనంగున కగచరేంద్ర!

తే. యింతవట్టును నాపాల నిచటఁ గూడె, నేమిచేయుదుఁ బనికిఁ బైయెత్తు తోఁచ
దనుచుఁ జింతాపరంపరాత్యంతదంతు, రాంతరంగంబుతో నుండె నవ్విభుండు.

రావణుఁడు కపిసేనల జూచి మంత్రులతో నాలోచించుట.

క. కింకరులచేత నంతక్, లంకను వే గందె నందిన న్వాని యంకా
పొంకాలు దరికొనంగ ని, రంకుశసాహససమర్థుఁ డగుదశముఖుఁడున్. 49

వ. నిజనగరగోపురగోపరిభాగాధిరూఢుండై. 50

తే. కడలిచెలియలికట్టపై కడకు విడిసి, యున్న శ్రీరాముసేనలయురవు చూచి
చూచినప్పుడ వీరవిస్ఫూర్తి నడచి, యద్భుతరసంబున మునింగె నతనిమానసము. 51

మ. ఇటు లాశ్చర్యనిమగ్నుఁడై మఱియు సంవీక్షించి వే వచ్చి యొ
క్కట నాప్తుల్ భజియింప నేకతమునం గూర్చుండి కర్జంబు లె
ట్టిటు వచ్చెం గనుఁగొంటిరే? కపిబలం బియ్యంబుధిం బాయపు
చ్చుటకుం జొచ్చుటకున్ సమర్థ మని తోఁచున్ నామదిన్ నావుడున్. 52

తే. యూపధూమ్రవిరూపాక్షు లురగవృశ్చి, కాసిరోములు మొదలైనయసురవరులు
విచ్చుగత్తుల ఝళిపించి వికటహసిత, వికృతిఁ బలికిరి బొంగుగొంతుకలు మెఱయ. 53

చ. పడగలు పట్టి చింపుదుమొ? పాపదొరం దల కొక్కప్రక్కగాఁ
దుడుతుమొ? వహ్నిలోచనము ధూర్జటిపైఁ జని చుట్టుగట్టుతోఁ
బుడమిచెఱంగు లెత్తి యిట బోరగిలం బడఁద్రిప్పి వైతుమో?
విడు సెలవిచ్చి మమ్ము నొకవేడుక చూతువుగాని రావణా!. 54

ఉ. చివ్వకు వచ్చి నిన్నెదురఁ జెల్లెనె దైత్యకులాధినాథ! ము
న్నెవ్వరికైన నెంతగల! దీపని కెవ్వరమైనఁ జాలమే?
యివ్వలిసేల చేమొలల నెత్తి సశైలజలగ్రహంబుగా
నవ్వలిసేనమీఁద మకరాకరమంతయు డొల్లఁబంతుమే. 55

క. నావుడు విభీషణుం డో, హో! వీరాలాపములనె యోడించితిరే!
పై వచ్చినబలవంతుల, నావసనిధి యొద్దగిల్లినట్లని యుండెన్. 56

క. మీరేల వంచవలయుం, బారావారము ప్రయాసపడి వడదేరన్?
వారే పైఁ జిలికికొనం, గోరుదురంట రోమకూపకోటుల నింకన్. 57

ఆ. వారిమీఁద వనధివంచినంతిఫలంబు, వారివాఁడు తగులవైచి చనిన
మిగిలి కాలుచున్న మీమీగృహంబుల, చిచ్చులాఱ నీరు చిలికికొనిన. 58

మ. అని యంతం దమయున్నఁ జూచి దశకంఠా? యిప్పు డీ వానతి
చ్చినవాక్యంబు నిజంబు తత్కపిబలస్థేమంబు సామాన్యభా

వనకు న్నోచెనె? యింతబల్మిగలదైవం బాతఁ డల్పుండె! బో
రన నాస్వామికి సీత నిచ్చుటయె కార్యం బెన్నిటం జూచినన్. 59

క. అన విని యెవ్వరి నోఁగా, దన కంతగపురమునకు దశాననుఁ డరిగెన్
దనుజులు నిండ్లకు నరిగిరి, చనియె విభీషణుఁడు నాత్మసదనంబునకున్. 60

వ. మఱునాఁడు సూర్యోదయానంతరంబునం గాల్యకరణీయంబులు నిర్వర్తించి విభీషణుండు వెండియుం దమయన్న కొలువిచ్చియున్నయవసరంబునఁ జనుదెంచి యాతని కానతుండై యంతకు మున్న సమాప్తనిద్రానియమసమయుండై వచ్చియున్నకుంభకర్ణునకుఁ బ్రణమిల్లి యుచితపీఠంబునం గూర్చుండె నంతఁ బంక్తికంధరుండు. 61

కుంభకర్ణునివీరాలాపములు.

తే. నేఁడె నిద్దురదెలిసినవాఁడు గాన, నీప్రసంగంబు లేమియు నెఱుఁగఁ డనుచు
నంతవృత్తాంతమును దెలియంగఁ బలుక, లెస్సగాఁ గుంభకర్ణుఁ డాలించి పలికె. 62

క. మించినపనులకు నేరము, లెంచం బనిలేదు సీత నెక్కటినటులన్
గొంచు న్వెడలంబడి యే, తెంచితిగా చాల సుస్థితి న్నిలు మింకన్. 63

క. ఘోరాహవసంక్రీడన, భారము నామీఁదఁ బడియెఁ బడినంబవనీ
వారా న్నేగద్దించిన, వీరాచారంబు నెఱపి వినియెడువారల్?. 64

శా. కేళీలోలుఁడనై భుజాంగదముగాఁ గీలింతునో? కాక డా
కాలం బెట్టుదునో? నిజాంకకటకాకారంబునన్ గ్రాలఁగా
వ్రేలం దిప్పుదునో? యెఱుంగఁబడ నవ్వేడెంపుఁ గ్రొత్తేదన్
గోలాంగూలబలంబు వచ్చి నను దాఁకుంగాక వారింపఁగన్. 65

ఉ. ఆఁకొనినాఁడ నేఁ దనిసినప్పుడుగా యితరత్రచింత లీ
కాఁకకుఁ బద్మజాండఘటగర్భగతాఖిలభూతసర్గముం
జీఁకటి చిక్కఁ బ్రింగి మఱి చీరదఁ జేరలఁగత్తి పోరికిం
దోఁకలమూఁక లెవ్వగలఁ దోఁచునో చూచెద నవ్వు'డంతయున్. 66

క. భవదురుతరపురదాహ, శ్రవణంబున నంటి వచ్చి బ్రహ్మాండఘటం
బవియించిన పెంచున నీ, భువనముతో నుడుకఁబెట్టి పొరపెదఁ గపులన్. 67

విభీషణుఁడు నీతి నెఱింగించుట.

వ. అనినవిని విభీషణుండు దుర్నిమిత్తంబులు ప్రసక్తంబులై తోఁచుచున్నయవి యివ్విటికిఁ జేటు వాటిల్లక పోవునే! యనుసంతలోన నింద్రజిదాదికుమారవర్గంబును బ్రహస్తాదిసచివనిచయంబును మఱియునుం బంక్తికంధరుం బరివేష్టించి యున్నచుట్టంబులును వీరభటులు నతనిం జూచి. 68

ఇంద్రజిదాదులు విభీషణుం దూఱుట.

ఉ. శాకునికప్రసంగ మిది సాహసికాదరణీయ మౌనె? చీ
కాకయి యూరకే యొగదిగం దలపోయుచు నున్నవారికిన్
గాక సదామనోజయము గల్గినధీరులకున్ భయంబు లే
దే కొఱగాము లైనము నింత యెఱుంగక మించివచ్చునే?. 69

క. అల్పముల కేమి? కృతసం, కల్పులమై యడఁగఁ ద్రొక్కఁ గలమో లేమో
పాల్పడి రమ్మనుమా యుల, కల్పాంతమునాఁటియేడు గాడ్పుల నిటకున్. 70

వ. అనిన విభీషణుం డిట్లనియె. 71

క. అకటకటా! యి ట్లందురె, యొకసప్తానిలము లఱువె? యూహించిన మీ
సకలప్రాణానిలముల, నొకమాటున నడఁగఁ ద్రొక్క నున్నా రింకన్. 72

విభీషణుఁడు రావణునకుఁ గర్తవ్యముం దెల్పుట.

వ. అని దనుజరాజు నవలోకించి. 73

సీ. తెగి లేనివీరంబుఁ దెచ్చిపెట్టి కులంబుఁ, గ్రుంగఁ ద్రొక్కెడువాఁడు కొడుకుగాఁడు
చెవి కిచ్చకపుమాట చవి చూపి కార్యంబు, మఱుఁగుపెట్టెడువాఁడు మంత్రిగాఁడు
నేర్పులేక చెడంగ నిండ వేవురునుండి, యని నోడువారు నెయ్యురులుగారు
తిని క్రొవ్వి పైచేటు తెలియక కలహంబు, బలిమిఁ జెప్పెడువారు భటులుగారు

ఆ. గాన నీకు హితులు గారు వీ రందఱుఁ, నిన్నుఁ జంపి చావ నున్నవారు
వలదు సీత నిచ్చి నలినాప్తకులనాథు, కొలువు వట్టి యిల్లు నిలుపుకొనుము. 74

క. పరుషోక్తిబాధ చూడకు, పరిణామసుఖంబు చూడు ప్రతికెద వసురే
శ్వర! మందుచేఁదు చూడకు, పెరిఁగినతెవు లడఁగఁజాఁడు పెద్దతనానన్. 75

ఉ. దాఁటక మాన రిక్కడలి దాశరథుల్ తనుదండిమూఁకతో
దాఁటినదాఁకఁ జూడకకదా కని కావు మటంటివేని నా
పూఁటయ కాచుఁ గాంచుటకుఁ బొమ్మిది మంచిది పోనినాఁటికిన్
నాటకపోవు నీయురమునన్ రఘువీరకఠోరబాణముల్. 76

క. ఱొమ్మునకు వచ్చి యానిన, యమ్మునకుం దప్పఁ దలఁగ కది నాటం గా
నిమ్మని కదియం దాఁకిన, పిమ్మటఁ బ్రాణములతోడఁ బెకలింపఁబడున్. 77

వ. అనిన నుగ్రాకారుండై దశగ్రీవుండు. 78

రావణుఁడు విభీషణుం దన్ని వెడలఁ గొట్టుట.

ఆ. వీఁడు కొడుకు గాఁడు వాఁ డమాత్యుడు గాఁడు, వీరు వారు నెందు వారుగారు
ఇటు శపించువాఁడె వీవె నాతమ్ముండ, వనుచుఁ దన్ని వెడలు మన నతండు. 79

వ. ఆస్థానవేది డిగ్గి దశముఖున కభిముఖుండై నిలిచి యన్నా! నిన్ను నాలంబున సృగా లంబులపాలం బొమ్మనం జాలక యేల కలహంబు వలదు వల దని పలికినఫలంబుగలిగెం గదా యది య ట్లుండె నాకు నింక వేఱొక్కరుం డెవ్వండు శరణ్యుండు. 80

విభీషణశరణాగతి.

మానిని. శ్రీరఘువీరు నుదారుని భవ్యుని సేవ్యుని మాదృగనన్యగతి
క్రూరదశాపహృతివ్రతధారుని ఘోరవనాటనచీరజటా
భారుని ధీరుని గారణజన్ముని భావనమున్ముని భూనుతునిన్
ద్వారసమాగతు నున్నతిఁ గొల్చెద ధన్యత నిల్చెద నిత్యుఁడనై. 81

వ. అని తనమంత్రులం గూడుకొని యచ్చోటు వాసి చని నిజజననిచేత ననుజ్ఞాతుండై సీతామనోహరుని శరణంబు వేఁడుకొనుటకయి నభోమార్గంబునంబోయి తదీయసేనా వానరవీరులం గనుంగొని గగనంబున నిల్చి యి ట్లనియె. 82

పంచచామరము. విపన్నుఁడం బ్రసన్నులార! విశ్వనంద్యుఁ డైనమీ
నృపాలుపాలఁ బెట్టరయ్య నీతి చెప్పఁ బోయినన్
నెపంబు పన్ని యన్న తన్నె నే విభీషణాఖ్యుఁడన్
విపత్తుసోదరుండఁ గాన వీరులార! భీతుఁడన్. 83

శ్రీరాముఁడు హనుమత్పురుషకారంబున విభీషణు రక్షించుట.

క. అన విని సుగ్రీవాదులు, చని విభునకు నతని నమ్మఁ జన దనఁగా బా
వని యితఁ డనఘుం డెఱుఁగుదు, మను పనఁగా నుభయవచనములు వినివిభుఁడున్.

ఉ. ఎచ్చట నున్నవాఁ? డభయ మిచ్చితి నేలితి ర మ్మనుండు పొం
డచ్చపుదాయ యైన శరణార్థిఁ జుమీ యని యొక్కమాటు వా
క్రుచ్చినవిమ్మటం గలువుకోలుతనంబునఁ గాతు వాని లో
మచ్చర మెంచరాదు మఱి మారఘువంశపురాచవారికిన్. 85

వ. అనినం దల యూఁచి యినతనయుండు రఘువరు నసాధారణం బగుశరణాగతరక్షా పరాయణత్వంబునకు నచ్చెరువందుచుం జని తోతెంచిన. 86

క. శ్రీరామచంద్రు లవణా, ర్ణోరాశితటి న్విభీషణుఁడు సేవించెన్
మారుతసుతధృత మగునుప, కారము సుగ్రీవుపురుషకారముఁ గలుగన్. 87

తే. ఇట్లు సేవించి యంజలి యెత్తి యతఁడు, సకలసులభదయానిస్తవికచనయన
తపము లెన్నిచేసితినొకో తావకీన, పరికరములోనివాఁడనై బ్రతుకఁ గంటి. 88

ఉ. గంధిలపౌరుషప్రకటగౌరవ! రాఘవ! త్వచ్ఛరీరసం
బంధులవాఁడఁ గానయితి మామకమాళికిఁ దావకాంఘ్రిసం

బంధము గల్గె నిప్పరమభాగ్యము నేఁ డిటఁ గొల్లగొంటి నీ
గంధవహాత్మజాదికృతికార్యులలో నొకపాలివాఁడనై. 89

→ విభీషణుఁడు రామునకు రావణు పరాక్రమము దెల్పుట. ←

క. నావుడు దినరాజాన్వయ, దేవుఁడు మీయన్నలావు దిక్కులఁ బొగడం
గా వినియు విభీషణ ! నీ, చే వినఁగా వేడుకయ్యెఁ జెపుమా నాకున్. 90

వ. అనిన నతం డవ్విభున కిట్లనియె. 91

తరల. కదనకర్కశబాహువింశతిఁ గాలకంఠుని కొదలల్
చిదిమిపెట్టినబంటు వింట నజేయుఁ డద్దశకంధరుం
డదయహస్తచపేటలబ్ధదిగంతదంతిజయోదయుం
డదనుజన్మునిఁ గుంభకర్ణునిఁ దాఁకి నిల్వఁగ వచ్చునే ?. 92

క. శక్రజిదాదికుమారులు, విక్రమదుస్సహులు దనదువీఁకకు రాఁగా
వక్రించునతఁడు దర్పో, పక్రమమున దిగధిపాధిపత్యంబులకున్. 93

వ. దేవరకుఁ దక్కఁ దక్కినవారికి నతండు దుర్వారుండు. 94

క. అని దశముఖునతిశయమున్, దనచెప్పిననయముఁ దన్నుఁ దాఁకినభయమున్
వినిపించిన వెఱవకుమీ, నిను లంకారాజ్యపదవి నే నేలింతున్. 95

వ. అజ్జగద్ద్రోహిం ద్రుంతు నని పలికి యవ్విభుండు తమ్మునిం జూచి. 96

→ విభీషణుని లంకాపట్టాభిషేకము. ←

శా. రా సౌమిత్రి! పవిత్రతోయముల నీరత్నాకరాధ్యక్షు లం
కాసామ్రాజ్యవిభూతి కిప్పు డభిషేకం బింకఁ గావింపుమా
నాసామర్థ్యము చూడుఁగాని జగ మన్నన్ దేవతాదుందుభుల్
మ్రోసెన్ జేసె నతండు నన్నపనువున్ మోదంబు రెట్టింపఁగన్. 97

వ. అనంతరంబ లంకాయాత్రకుం బ్రారంభించి రామభద్రుం డప్పయనంబు పయోనిధిం
బ్రార్థింపక సాఁగ దని నిశ్చయించి. 98

→ శ్రీరాముఁడు దర్భశయనుఁడై సముద్రుఁ బ్రార్థించుట. ←

క. నియమనిమీలితనయనుం, డయి కోసలదర్భశయనుఁడై యొకసికతా
మయ మగువేలాతటమునఁ, బయోధిఁ బ్రార్థించుకొనుచుఁ బవళించుటయున్. 99

సీ. క్షీరవారాశివీచికమాఱు దక్షిణ, క్షారపారావారతీరభూమి
ఫణిసార్వభౌమతల్పము మాఱు ధవళాయ, తం బైనమృదుసైకతస్థలంబు
తొలుపలుకు లవరింతలమాఱు తత్తప, శ్చరణోచిత స్తవోచ్చారణములు
యోగనిద్రాభోగభాగధేయము మాఱు, చక్షుర్నిమీలనాచారదీక్ష

తే. గలిగెఁ బో పూర్వపరిచితి దలఁపుసేయ, మనకుఁ గా మానవుం డైనమాధవునకు
ననుచుఁ దద్వత్సలత కప్పు డఖిలసురలు, పిచ్చలించిరి వినువీధిఁ బిండుగట్టి. 100

తే. రాముఁ డీచందమునఁ ద్రిరాత్రవ్రతంబు, సలిపి ఫలియింపమిని లేచి జలధిమీఁది
యలుకఁ జిఱునవ్వుమొలకయై పెలవి నొలయ, మ్రోల నున్నట్టిసౌమిత్రిమోముఁ జూచి.

-⁂ రాముఁడు సముద్రుపైఁ గోపించి బ్రహ్మాస్త్ర మేయుట. ⁂-

క. ఎటువంటితగవు చేసెం?, గటకట! కంటే పయోధిగర్వము? వినుమా
యిటువంటిది సౌమిత్రీ!, కుటిలాత్ములచంద మెంత గుఱిగాఁ గన్నన్. 102

సీ. అక్కటా! తనయింటి కభ్యాగతుం డైన, వృషభవాహనునకు విషము వెట్టె
మేఱ మీఱనియట్లు మెలఁగి నమ్మించియు, విశ్వమంతయు మ్రింగ విలయవేళఁ
గడుపుగందినయట్టికొడుకు నొక్కనిఁ గాంచి, పాంథులఁ జంపంగఁ బాలువెట్టెఁ
బ్రత్యక్ష మిపుడు నాపగరకు లోనిచ్చి, తెరువాఁగి వాకిలి తెఱవఁడయ్యె

తే. ద్రోహి యనుమాత్రమే వీనిత్రుళ్ళపంతు, విల్లుఁ దేతెమ్ము లక్ష్మణ! విశిఖముఖధ
యారసాతలనలమానభూరిగిరుల, వలనఁ దిరుగుడు నుడుఁగు గానలయుఁ జూడు. 103

క. నాయమ్ములు తనపుడిసెఁడు, తోయమ్ములు గ్రోల నడుగుదమ్ము లగచర
వ్యాయామమ్ముల రేఁగి వి, హాయసనది కెగయఁ జూడుమా నిమిషమునన్. 104

చ. అని కినుక న్నిజానుజభుజాగ్రవిలంబి శరాసనంబు గై
కొని వెస నెక్కువెట్టి గుణఘోషముచేఁ దదుదన్వదూర్మిని
స్వన మడఁగంగఁ గొట్టి శతశ స్తతరోగ్రనిశాతశస్త్రిసం
జనితనితాంతవహ్ని జలజంతువితానము నేర్చె నుద్ధతిన్. 105

సీ. ధావత్సడిండీరశైవాలములరీతి, గురుగురుజ్యోత్స్నతోఁ గొన్నిపొగలు
ద్రుతపలాయితసవిద్రుమవీచికలమాడ్కిఁ, గొదమకీలలతోడఁ గొన్నిపొగలు
నారటన్నిర్గచ్ఛదంభిగకరులభాతి, గుణనినాదముతోడఁ గొన్నిపొగలు
నుత్పతన్మణిభృన్మహోరగంబులభంగిఁ, గ్రొమ్మిణుంగురులతోఁ గొన్నిపొగలు

తే. నిగిడి నీరంధ్రముగఁ బర్వె నఖిలదిశల, దాశరథిచేత వారాశినాశపిశున
నిశితముఖనిస్సరద్వహ్ని నిబిడ నిష్ఠు, రాస్త్రశస్త్రప్రకాండంబు లడరునపుడు. 106

చ. పొడిమిరియంబుగా వెడలిపోయెడుకొండల నుగ్గు చేసి యు
క్కుడుజలజంతులం బొలసుకూరలు నండి వెడందచిప్పలం
దుడుకఁగఁ బెట్టి ముత్తియపుటోగిరముల్ కడుఁ గ్రమ్మరించె న
య్యెడ రఘువీరసాయకము లెక్కడ నేర్చె సువారపుంబనుల్. 107

ఉ. క్రీడమెయిన్ వెడల్చి వెసఁ గ్రిందికి మీఁదికి వైచి కందుకం
బాడఁ దొడంగె సింధుశరణాగతశైలశతంబులం గర
శ్లాఘఁగనీక మంథనగమాడిననాఁటి పరిభ్రమక్రమా
మ్రేడితవేగవాసనలు మేకొలిపెన్ బళిరే! తదస్త్రముల్. 108

క. జలమాని యెగయుసచపల, జలదము లసుఱెత్తి దాఁటి జలధిభటు లనం
బొలిచి తెగె రాముశరముల, నిల జడసంగతి సమాప్తిహేతువు గాదే?. 109

ఆ. విషకృశాను లడర వీచికానిక్షిప్త, ముగుచు నెగయుదెంచె నహికులంబు
వింటఁ గడలి యేయువిశిఖవ్రజమువోలె, నెదిరి తెగియె విభునిప్రదరములను. 110

వ. వెండియు రఘుపుంగవుండు కుండలితకోదండుండై యేయుచుండం గొండలుండు గొందులు వెదకి వెదకి వెంట వెంటం బడి వేఁటలాడునైంద్రబాణమ్ములునుఁ దెరలెత్తి మొత్తంబులై హత్తునుత్తుంగతరంగపాథఃపూరంబు చమురుగాఁ గ్రోలి మండు నుద్దండసాహసస్వాహానాయకసాయకంబులును నారసాతలంబుగా జడధిపాయనడ నడఁచి తిమితిమింగిలగ్రాహకాకోదరకచ్ఛపకర్కటకాదిజలగ్రహనివహంబుల విహాయసంబున కెత్తి త్రిప్పికొల్పుసురకరువలితూపులును మంథానమహీధరప్రవగప్రపితామహసహస్రంబు లనుబుద్ధి నుద్ధరించుధరణీధరపరంపరలం బుట్టించుచు బిట్టుగా నిరంతర గుభులుగుభులుధ్వానంబు లుప్పతిల్ల గుప్పిగుప్పి చుట్టు నడుగు గానంబడ నతిగంభీరారంభంబున నష్టదిక్కూలం జెదరి మూలజంబాలంబు లంబరంబున కెగయం జేయు నద్రిదేవనాకశరంబులును గ్రమ్ముకొని యింక నెక్కడికడలి భాగీరథి బట్టబయిటం బడియెఁగదా! గౌతమికి గతి యెయ్యది ? కాళింది యెందుఁ జేరుఁ ? దక్క పెక్కనదులకు దిక్కెక్కడనో ? యనిపించె నయ్యవసరంబున. 111

క. వే తనివిసనక చేతని, శాతబ్రహ్మాస్త్ర మంది సంధించుతఱిన్
సీతాపతిఁ జేరి సుమిత్రాతనయుఁ డహో! మహాత్మ! తాళంగదవే. 112

ఉ. నీకడకంటిసత్కరుణ నేఁ డటు జానకిఁ జూడఁబోయెనో
కాక శమింప కింత యలుగం దగునే యొకయుప్పుకాల్వపై ?
లోకము తల్లడిల్లు నిఁక లోఁగొనవే రఘువీర! నాకుఁగా
నీకడలి న్నినుం గొలువ నిప్పుడ వచ్చునటంచుఁ బల్కఁగన్. 113

సముద్రుఁడు శ్రీరాముని శరణంబు వేఁడుట.

క. ఆలోయధి తనఱొమ్మున, నాతలి కీతలికి వెడలినమ్ములతో గం
గాతుంగభద్రలపయిం, జేతులు వైచుకొని రాముఁ జేరఁగ వచ్చెన్. 114

తే. వచ్చి శ్రీరామునడుగుల వ్రాలె నబ్ధి, కేలుగవ పట్టి నిజసతుల్ వ్రాల వంప
నవని నురమాన వీఁపున నమ్ములెక్క, బొసుకుబొసుమనఁ గ్రొన్నెత్తురొలుకనపుడు. 115

వ. ఇ ట్లెఱింగునఁ బ్రణామం బాచరించి యొట్టకేలకు నొక్కవెరవున లేచి సాంజలియై యి ట్లనియె. 116

ఉ. ఉదయమానపౌరుష ! రఘూత్తమ ! నేనపరాధినైన నీ
పాదమునన్ జనింపఁ దొలుబాములనోములు పెక్కునోచు గం
గాదిమహానదుల్ త్రిభువనైకపవిత్రలు వారికైన ము
త్తైదువపోడుముల్ వలయు నల్గకు నే దయ కర్హుఁడం గదే !. 117

చ. తరణికులావతీర్ణ ! పరతత్త్వమ ! నాయిలువేల్ప ! యన్నయో
కరుణఁ గనుంగొనంగఁ దగుఁగాక తెగం దగునయ్య నాగుణం
బరసినయప్పుడే పలచ నయ్యెదఁ దప్పులు పట్ట నేటికిన్
నరవర ! యెంతయైనఁదగునా తెగ నాజ్ఞకు నాశ్రితుం డిలన్ ?. 118

ఆ. తప్పుఁ జూడఁదగునె ? ముప్పున కయ్యెద, ననుచు నాదికాలమునని నమ్మి
నిన్ను నింట నిలిపి నే నీకు నాబిడ్డఁ, బెండ్లి చేసినాఁడ బెద్దవాఁడ. 119

మ. నలునిం బంచి నగంబులం బరపుగా నామీఁద కట్టించవే
వెలయన్ సేతువు లంక కాతెరువునన్ వేంచేయవే నీవిరో
ధులు నాబంధువులే ? జగత్త్రయహితా ! తుంపంగదే రావణున్
వల దన్నన్ మఱి నాపయిం గినియవే వారింపవే ? కోపమున్. 120

తే. తొడిగినట్టితూపు దొనలోన వైచిన, దనుక డిందుపడదు మనసు నాకు
నటుల కానినాఁటి కనఘ ! నాలోనున్న, మరుకిరాతకోటి మడియ నేయు. 121

వ. అనవుడు నారామభద్రుండు సముద్రుఁడు విన్నవించినతెఱం గాచరించి యతని నెప్పటియట్ల యుండు మని యనిచి నలుం బిలిచి నీవు వానరవీరులు దెచ్చి యందిచ్చుగట్టి గుట్టలం గట్టగట్టిన వారధికట్టువడుం బ్రారంభించు మని నియమించి దండెల్లం గొండలు పెకలించి తెచ్చునది యని చాటించె నంత. 122

నలుఁడు సముద్రముపై సేతువుఁ గట్టుట.

క. హరివీరు లఖిలదిశలకుఁ, బరమోత్సాహముల నరిగి పరువులుఁ బంతా
లురు గర్జలు నై శిఖరో, పరిపరిరంభణవిభక్తపర్వతు లగుచున్. 123

శా. ఆక్రాంతాచల మెత్తఁగా నొరు నొరుం డాసింప నుత్పాటనో
పక్రాంతిం గొనదాఁకఁ దోఁకనదుమన్ బంధించియుం గూట ఘో
ణీక్రీడన్ మొసలంటఁ ద్రవ్వియును బూన్కిం గౌగిటం బెట్టియున్
సక్రూరగ్రహణంబుగా ఝురులఁ గ్రిందం జింది బిట్టూఁచుచున్. 124

క. వదిగాదివాట్లు చుట్టుం, బదఘాతంబులును నమపుపటవియు లావుల్
ముదలించి బంధసంధులు, విడలించి పెకల్చి రపుడు వానరు లద్రుల్. 125

ఉ. కొండలు ద్రవ్వినట్టిపెనుగుంటలవెంటనె నిర్గమించి మా
ర్తాండమరీచులం దఱిమి తాఁకినమాత్రమె కాదు రయ్యతి
స్మండలముం గరాగ్రగిరిమండలిచేఁ గపులాచి దాఁచ నీ
రెండలు గాచెఁ బైకొని ఫణీశఫణామణిదీప్తు లిమ్మహిన్. 126

సీ. కూలు సైరిభములు కొలపగ్తలపోసి, రవిరథ్యములు పొట్ట లవియఁ దన్నఁ
గలిగెఁ బో గట్టిపగ్గము లంచు నరుణుండు, పణకుల దిగజాలుఘణులఁ బట్టఁ
దప్పునే భవితవ్య మెప్పాట నను దిశా, కరులపై నడిఁ దాఁకి హరులు పడఁగ
మగుడంగ ఱెక్కలు చిగిరించెనో యంచు, జంభారిదంభోళి సంభరింప
ఆ. గగనభాగ మెంత గల దంతట నగంబు, లాఁపఁ జొచ్చెఁ దెచ్చునపుడు గపులు
వరుస నెగర నెగర వైవఁగా గిలగిలఁ, గటకకాననములు గ్రక్కదలఁగ. 127

ఉ. ఈగతిఁ దెచ్చి తెచ్చి కపు లెల్లరు నుబ్బునఁ దారతార ద
త్సాగరమధ్యవీథి రభసంబున వైవఁ దొడంగి రగ్గిరుల్
సాగిల నెత్తిఁ బెట్టియును సందిటఁ బట్టియుఁ దోఁకఁ జుట్టియున్
వేగము నేలఁ ద్రొక్కియును వెన్కకు నిక్కియు నింగి కెక్కియున్. 128

క. హెచ్చినరాఃనునిశరముల, నొచ్చినతరువాత గిరులు నూఱార్లు వడిన్
వచ్చునె జలచరములపై, వచ్చుం బైపైన పెద్దవారికిఁ జేటుల్. 129

క. ఇది యొకటె చాలుఁ దుదయున్, మొదలున్ వేలానువేలముల మిగులఁగనీ
యుదధిపయిఁ బఱచి యానలికిఁ, గదలుట కని తెచ్చినవియ కలగిరు లెల్లన్. 130

క. కపు లింద అనియు నొక్కొక, కపి తెచ్చినకొండ లిన్నిగల వనియుం గ్ష
త్తి పఱుపరా దని మునిఁగెం, గపటకిటిస్వామి గొరిజఁ గాఁడినబొఱియన్. 131

ఉ. కచ్ఛపరాజు వెన్నుముక ఖంగునఁ దాఁకనిగట్టు లేదుగా
తచ్ఛరధిం బ్లవంగసముదాయము వైచినదాన నీదృశ
స్వేచ్ఛల వైవకొండుమల యేనియుఁ దేలుట యెక్క నొక్కడం
తచ్ఛదదంశమన్నలుఁడు దాకొని కట్టినఁ దేలె నన్నియున్. 132

తే. కపులు కాషేయ ముడిగి కైంకర్యమునకుఁ, జాలుటయు నీటిలో ఱాలుదేలుటయును
జాలదే రావణాదినాశప్రశంసి, దుర్నిమిత్తంబు లేక నేమిదోఁచవలయు?. 133

శ్రీరామాదులు లంకకుఁ బయన మగుట.

వ. అనంతరంబ కౌసల్యానందనుండు పరమానందభరితుం డై సుగ్రీవవిభీషణులం బిలిపించి యేమీ కదలుదమే? యని యానతిచ్చిన మోడ్పుఁ గేలెత్తి దేవా! మహానుభావ! సిద్ధసంకల్ప! వేంచేయుము శత్రుక్షయంబుఁ జేయుము నావుడు విభుండు సుగ్రీవునిముందఱ

సేనల నడిపించు మనియు విభీషణుని వెంటఁబాయక రమ్మనియు నియోగించిన వారు నట్లనయాచరించిరి తానుందమ్ముండును హనుమంతుని నంగదుని వాహనంబులు గావించు కొని వనరాశితరంగభవాభంగురధ్వానంబులు మంగళతూర్యనినాదంబుగా నంగీకరించి నలనిబద్ధసేతుమార్గంబున విజయంచేసి రయ్యవసరంబున. 134

క. చల్లనికమ్మదనంబులఁ, జల్లెడు ననుకూలపవనసంతతు లెసఁగన్
మొల్లమి గని యష్టమది, గ్వల్లభు నాఁబోతు అంకె వైచె న్నింటన్. 135

ఆ. మునుపుతారువైన మునిఁగినకొండల, నెమకి తేరఁ బన్నిదములువైచి
జలధి నుతికి యుతికి గెలిచినకపు లెల్ల, నచ్చి మ్రొక్క నగుచు వల్లభుండు. 136

వ. ఇత్తెఱంగునఁ బ్లవంగజలంబుల చేష్టలు గనుంగొనం గనుంగొనుచుం జనుదెంచి. 137

ఉ. సాలతమాలపాటలరసాలపలాశపటీరభూరుహ
త్తాలము మారుతోల్లలదతాంతలతాంతనితాంతవాసనా
ఖేలదలీనజాలము శుకీకలకంఠవధూనినాదవా
చాలముఁ గాంచె నంత రఘుచంద్రుఁడు వేలసువేలశైలమున్. 138

వ. కాంచి యయ్యఖిలదిక్కూలంకషోదగ్రగ్రావాగ్ర విశాలోన్నతగుణమాహాత్మ్యంబునకు నచ్చెరువడి రఘువీరుండు మరుత్కుమారుం గనుంగొని తత్ప్రకారంబు తెలియనడిగిన నయ్యచలంబు దనకు బూర్వపరిచితంబు గావున నగ్గిరీంద్రగౌరవం బెఱింగింపందొడం గె నిత్తెఱంగున. 139

ఉ. రావణు నంగరత్ను యసురప్రభునాపదకైన విందు లం
కావిభుఁజేపగట్టి దశకంఠునిపెన్నిధు లున్నచెంకి వ
క్షోవరురాజ్యలక్ష్మి మనుచోటు నురాంతకుభాగ్యరత్నపుం
గోవ యనం దనర్చినత్రికూటమును మ్మిది లక్ష్మణాగ్రజా !. 140

క. మత్తానుదివంశము చెడు, నిత్తఱి నిజ మని యుపరికరీంద్రధ్వనిచే
మత్తాలబాహువై యిపు, డెత్తునఁ జాటుక్రియఁ దోఁచె నిగ్గిరి కంటే ?. 141

తే. కంటివే గైరికస్థానకములుదీని, తటము లంగంబు లగుచు నంతటను వెలుఁగఁ
గదిసి యందర్కహయఖురక్షతము లొరపు, గఱపుదిక్కాంతలకు నఖక్షతము లగుచు.

మ. మృగగర్భంబులు చించి తద్రుధిరముల్ మేలై నమధ్యం బుద
గ్రగతిం గ్రోలి మదించి నిర్భరభుజాకండూతి వాయన్ శిలల్
వగులం దాఁకుచుఁ బెమ్పు రేఁగి నిజవప్రక్షోభముం జేయుద్ద
త్యగణంబుల్ భరియించు నిగ్గిరికి సామ్యం బెద్దియుం గల్గునే ?. 143

క. చెఱఁ బెట్టెను దశముఖుఁ డే, త్తెఱ నిచ్చటఁ జందమామ దేవేరుల నం

దఱి ననఁ గను మిగ్గిరితన, చఱులఁ దగుల్పడినముక్కుచాలునఁ బొల్చున్. 144

చ. ఇతరనగంబు లెత్తువడియెం గపివీరులచేత నెన్నఁడున్
ధృతిఁ దను దేవదానవులు దీకొనలే రని యున్నగర్వసం
గతినొ గుహాముఖస్ఫటికకాంతిమిషంబున నవ్వుచున్నద
ప్రతిహత మైనతెంపున నృపా! కనుఁగొంటివె యిన్నగేంద్రమున్?. 145

క. హిమశిశిరమధుతపాబ్దా, గమశారదసమయసార్వకాలికభోగ
క్షమముఁ డై యిగ్గిరికాంతా, రములం గ్రీడించుఁ జుమ్ము రావణుఁ డధిపా!. 146

తే. కదలి యావాలమై మించఁగాఁ ద్రికూట, నగము నగమట్ల పొలుచు నన్నదుమఁ గంటె
వివిధరత్నమరీచిపల్లవిత మగుచు, నతులదిగ్దంతిరదకోరకితము నగుచు. 147

ఉ. కంజవిరోధియందులది గా దది కందు దశాస్యుచేతిభీ
తిం జరియింపుచున్ బెదరి దిక్కు మొగంబులువోలె నేతద
ద్రిం జెఱ నున్నదిక్పతిసతీజనపంక్తులపక్ష్మలాక్షికో
ణాంజనబాష్పపాతముల నైనకళంకము గాని రాఘవా!. 148

మ. హరిదంతద్విరదేంద్రదంతిహతిచాయల్ చూప నీయద్రిగ
హ్వరమార్గంబులు చొచ్చి కొంత చని యయ్యర్కాంశుపంక్తుల్ తదం
తరగాఢాంధతమంబు పాయుపగ గానన్ లేక వీఁగున్ సుదు
స్తరవృత్తిన్ బహిరంధకారమె యడంచం జాలి వీక్షించితే?. 149

క. అని హనుమంతుఁడు దెలిపిన, వినుచున్ గిరిచెంత విభుఁడు విడిసెన్ దోడ్తో
డనె సరిగా నొకసరిగా, వనచరసైన్యములు ముంచె వడి నన్నగమున్. 150

వ. అప్పుడు. 151

చ. పెళపెళ నార్చి మల్లడిగఁ జేర్చి జవంబునఁ జెట్టుచెట్టునన్
శిలశిలఁ బ్రాఁకి పూఁబొదలు చించి హళాహళిగా ఫలావళుల్
జలజల రాల్చి వప్రమణిజాలము లూడ్చుచు వానరుల్ దిగం
చలములు మ్రోయ రాయిడులు సల్పఁగ మారుతి పల్కు రామునిన్. 152

తే. దేవ! సురసిద్ధసాధ్యసాధ్వీజనంబు, చెఱలు విడిపించి పుణ్యంబుఁ జేర్చికొనుట
రాజధర్మంబునకు శేఖరం బటన్న, నలరి విభుఁ డట్ల కావింపు మనిన నతఁడు. 153

చ. చెఱ జవరాండ్ర నెల్లఁ గపిసింహ మహో! విడిపించి పంచినన్
వెఱచి పరిగ్రహింప కలవేల్పులు రావణబాధ యొంచి యం
దఱు వినువీథినుండి తమవారుల కువ్విళులూర దైత్యుఁ డి
త్తఱిఁ బడు రాయిచే పలదు లిచ్చయ మంచు వచింప నయ్యెడన్. 154

సీ. ఊరిఁబడి వెడలి క్రేళ్లుఱుకంగఁ జూచుచు, బెదరుచుఁ జనుశేటికోదము లనఁగ
భీమజాంగలికపేటీమోచనము గాంచి, తలఁకుచుఁ జనుపాప చెలువ లనఁగ
సముదీర్ణపంజరస్థానంబు వెలువడి, యఱుకుచుఁ జనుముద్దుచిలుక లనఁగ
వలలకుఁ జిక్కి వెల్వడి లేచి ఱెక్కలుఁ, జాడించి చనుపంచచాన లనఁగఁ
తే. శైలల విడివడి రామ జేజే యటంచుఁ, దవిలి మ్రొక్కుచుఁ దమయథాస్థానములకుఁ
జనిరి తడయక నలుగడల్ గనుచు దివిజ, గరుడ గంధర్వ కిన్నర కంజముఖులు. 155

హనుమంతుఁడు రామునకు రావణువిహారస్థలంబులఁ దెల్పుట.

వ. తదనంతరంబున హనుమంతుం డవ్వసుంధరాధరాధిత్యకాతటంబులం గలపంక్తికంధ
రవిహారస్థలవిశేషంబు లెఱింగింపం దొడంగె నివ్విధంబున. 156

సీ. ఇవి వేల్పు జనరాంద్ర నీడ్చి మానము దూల, వుచ్చు సంకేతంపుఁబువ్వుటిరవు
లివి గుజ్జుపుమొగంబు చివురాకుఁబోఁడులఁ, దెగి చెట్టఁ గట్టినతెంకిపట్టు
లివి సిద్ధసాధ్యమానవతీవితానంబుఁ, గలఁచుకానాగృహకందరంబు
లివి చిల్వచెల్వల ప్రేంభంగ మొనరింపఁ, జలపట్టుసెలయేటిచఱులజాడ
తే. లివి కనుంగొను మెడనెడ ధవునిఁ గూడి, క్రీడ గావించునుందోదరీపురంధ్రి
చరణపంకజలాక్షాంకసాక్షు లైన, నెలచలువ వెన్నెలబయళ్లు నృపవరేణ్య!. 157

క. అని హనుమంతుఁడు రఘురా, మునిక గ్గిరిఁ గలవిశేషములు దెలుపు నెడం
గనఁబడియె వారి కీగతి, నొనరఁగ దశకంఠనాశకోత్పాతంబుల్. 158

మ. తవిలెన్ రావణదాహసూచకగతిం దావాగ్ని దిక్పాళి రా
ఘవబాణార్చులు రాలు నింక నవ లంకాగోపురోత్తుంగశృం
గవిటంకంబులఁ జొకళించె నవు డుల్కల్ దైత్యవక్షంబు లి
ట్లివిగో వ్రీలు నన న్భిదేళిమము లయ్యెం గండపాషాణముల్. 159 [1]

ఉ. అంబరవీథి దార్కొని దశాస్యలయావహధూమకేతుభా
వంబునఁ దోఁచి యంతట నవాచి నుదీచిఁ బ్రదీచిఁ బ్రాచి లే
చెంబొగ యప్పు డప్పుడమి చెల్వయుఁ గంపము నొందెఁ గూఁకు సీ
తం బొగిలించుపంక్తిముఖదైత్యు భరింపఁగ లేమినిం బలెన్. 160

శ్రీరాముఁడు వ్యూహముం బన్నుట.

వ. తదనంతరంబునం గాకుత్స్థవీరుం డేకముత్తంబుగా నేర్పఱించి నిఖిలవానరసేనా
వ్యూహంబునకుం బార్శ్వంబున ఋషభగంధమాదననీలాంగదదుర్జయులం దద్వక్షం
బున దివసమణితనయుం బశ్చాద్భాగంబున భల్లూకపల్లవభుసుషేణహర్యక్షులం గుక్షి

ప్రదేశంబున గవయగవాక్షశరభశతబలిముఖవలీముఖాధ్యక్షుల నునిచి యుత్తమాంగంబున దాను నిలిచి పంక్తివదనువృత్తాంతం బరయం దగినగూఢచారులం బనిచి యుండు నవసరంబున. 161

శుకుఁడు రావణునకు రామవృత్తాంతము నెఱిఁగించుట.

చ. శుకుఁ డనుదూత పంక్తిముఖచోదితుఁడై చనుదెంచి కీశసై
నికనికరంబు పెంపు ధరణీవరుతెంపును జూడ వానివా
లక మొకవీరవానరలలాముఁడు గన్గొని పట్టితెచ్చి కా
నుక యిడ రాఘవుండు కృప నూల్కొనఁగా విడిపించి పంచినన్. 162

క. చని వాఁడు కీశవీరులు, వననిధి బంధించి దాఁటి వచ్చుటయును రా
మునియప్రతీపమహిమయు, వినిపించి నిశాటవిభుని వెండియుఁ బలికెన్. 163

ఉ. ఒక్కొకవానరుండె విను మొక్కట సప్తసముద్రతోయముల్
పుక్కిటఁ బట్ట భానుహుతభుక్కులఁ జిక్కులఁ బెట్ట మృత్యువుం
జెక్కిలి గొట్ట నంతకుని జెట్టులఁ గట్టఁగఁజాలు లెక్కకుం
జుక్కల కెక్కు డట్టిబలుజోదుల నేలినరాము నే మనన్?. 164

క. కావున రాముఁ డజేయుఁడు, రావణ పనిలేదు మచ్చరం బిఁక సీతా
దేవి నిపు డిచ్చి ప్రాణము, గావలసిన శరణ మొందఁగాఁ దగు ననియెన్. 165

వ. అనిన నద్దశకంధరుండు బంధురతరరక్తలోచనుం డై భృకుటినటీరంగస్థలాయమాన నిటలభాగుం డై కల్పాంతదహనకల్పానల్పరోషంబున నిట్లనియె. 166

ఉ. అంబుజసంభవుండును బలాంతకుఁడున్ మొద లైనదేవసం
ఘంబులు వచ్చి నాకొలువు గాంచఁగఁ గోరి యొకళ్లొకళ్లు ని
త్యంబును వాకిటం గవియ దండధరుల్ ప్రసారింపఁగాఁ గిరీ
టంబులు దుల్ల సందడిఁ బడన్ నరవానరు లింక లక్ష్యమే?. 167

ఉ. కించదనంబులేక వలకేల నొకించుక యుప్పళింత గా
వించినఁ బండ్లువీడు భయవిహ్వలసిద్ధవధూకరస్థల
త్కాంచనవల్లకీచయము గా నలబంగరుగట్టు నెట్టు ని
స్సంచలనాస్మదీయభుజచండిమకుం బ్రతిగల్గ నేర్చునే. 168

క. దనుజకులపుంగవాకృతి, విను ముప్పదిమూఁడుకోట్లవేల్పులఁ దలమో
చినకైలాసము నే చి, వ్వన మూపున నెత్తఁ గకుదమై తగు నాకున్. 169

తే. వెండియును నెత్తనామీఁద వెండికొండ, మించి సెలయేటినీటఁ దోఁగించఁ దొడఁగు
నపుడు వీరాభిషేక ప్రతార్థ మొందవు, పూర్ణకుంభంబు పొల్పఁ దెల్పుచుఁ జెలంగు.

ఉ. అంకుశభిన్నమై కుపితమై ననుఁ దాఁకి యురంబు దూర్చి వ
జ్రాంకునిదంతిదంతము లుదగ్రగతిం బెకలింప రాక యా
తంకము నొందఁగా విఱిగి తచ్ఛకలంబులు మోసు లెత్తఁ గీ
ర్త్యంకురలీల దాల్తు నిఁక నవ్వల నా కెదు రెవ్వ రెయ్యెడన్ ?. 171

ఉ. ఏమును శంక డెందమున నించుక యేనియు లేక త్రుంతు సు
త్రామమదాంధసింధురమదం బొకసింహముమాడ్కి నింక లం
కామృగయావనాంతరము కందువ నొండొకచింత మాని యా
రామమృగంబు సత్త్వ మనురజ్జువునం దుది గట్టివేయనే?. 172

ఉ. చంచలనేత్ర సీత విడఁ జాలునె శుక ! యేమిగా నిరీ
క్షించితి నన్ను సృష్టియుటఁ జీఁకటిఁ జేసెదఁ జూడు మంచు రా
త్రించరపుంగవుం డలుక దిక్కులు మ్రోయఁ బ్రయాణభేరి వే
యించె సమస్తరాక్షసుల కింపొదవన్ బవరంపుఁ దెంపునన్. 173

క. తద్భేరీభాంకృతి విని, యుద్భటు లవ్వీరవానరోత్తములు సర
స్వద్భంగార్భటి యనఁగ హ,రద్భిత్తులు పగుల నార్చిరి రణోన్ముఖులై. 174

రాముఁడు సువేల మెక్కి లంకం జూచుట.

తే. అపుడు రఘువీరుఁ డచలశృంగాగ్ర మెక్కి, చూచె గృహరత్నదీప్తిరింఖోళి గప్పి
యసురనాశంబు సూచించునదియపోలె, రూపు గనరాక యున్నలంకాపురంబు. 175

ఉ. లంక నగాగ్రలగ్న నకలంకమణీమయఁ గాంచి యాత్మది
క్పంకరుహాక్షు లంజనము పట్టఁగఁ గంచము నిల్పి మీఁద వి
స్పంకువలంకునన్ వెలుఁగఁ బెట్టినదీపిక గాఁ దలంచి ని
శ్శంకుఁడు రాఘవేశ్వరుఁడు సంతస మందఁ దొడంగె నయ్యెడన్. 176

తే. లంకతోఁ గూడ నిజశృంగ మిుఁక నిటకుఁ, దెండు వేగమె యని యప్పసిండికొండ
యాత్మజాతుల నంపెనో యనఁగఁ గాంచ, నాభమూర్తులు గపు లెక్కి రప్నగంబు.

తే. తనదుప్రాణేశ్వరికి మహీతనయ కేడ, యానిహిల్లెనొ దురవస్థ ? యనుచుఁ గాక
చుఱుకుఁజూపుల రఘుపతిఁ జూచినపుడ, లంక యాహుతిఁ గొనఁడె నిశ్శంకమహిమ.

వ. అయ్యెడ. 179

చ. ఉదిరి పసిండిచాయ గలయొప్పులకుప్పలు వేఁడివేలుపుం
గొదములు దానవావనిక్షుల్లు చిచ్చఱకంటినెచ్చెలుల్
తుదజము వేఁడుముల్ పిడుగుతున్కలు వానరవీరు లొక్కటన్
బొదవిరి లంకచుట్టునను భూగగనంబులు నిండ నార్చుచున్. 180

వ. అంత దశకంధరుండు. 181

రావణుఁడు వానరసైన్యముకడకు శుకసారణుల నంపుట.

క. శుకుచేత మున్ను రఘునా, యకుమహిమము వినియు మఱియు నాతని నమరాం
తకుఁ డనిచెం గార్యవిచా,రకృతిన్ సారణుని గూర్చి రణతత్పరుఁడై. 182

వ. ఇట్లు రావణాదేశంబున శుకసారణు లిరువురు నరుగుదెంచి. 183

క. రెండవసముద్రముంబలెఁ, జండతరార్భటిఁ బ్లవంగసైన్యంబు సము
ద్దండగతి రామచంద్రున, ఖండాభ్యుదయమున కలరఁ గాంచిరి మఱియున్. 184

ఉ. కొందఱు లంక చుట్టియును గొందఱు వారిధికట్ట మెట్టియున్
గొందఱు దాఁటినచ్చియుఁ ద్రికూటశిఖాతలశాఖిశాఖలన్
గొందఱు వ్రాలియున్ బ్లవగకోటు లజాండము లీనుపిల్లల
ట్లందఱు భూనభోంతరము నల్లుకొనం గని చారు లిర్వురున్. 185

తే. అదిరిపడిపొంచిపొంచి యందంద యరసి, తిరుగునాదైత్యచారులతెఱఁగెఱింగి
సమ్మదంబున రఘువీరుసమ్ముఖమునఁ, బెట్టెఁ గొనిపోయి వేగ విభీషణుండు. 186

వ. అప్పు డద్దనుజచారులం గనుంగొని రఘువీరుండు కరుణాపరుండు గావున నిట్లను విభీ
షణా! మనయపారవీరవానరసేనావ్యూహసన్నాహంబుగలయం దెలియఁ జూపి దశా
ననునకు నెఱింగింపఁ గావలయు విడిచి పుచ్చు మనిన నతం డయ్యిరువురకుం వేర్వేర
సకలసైన్యంబుల నాయాచమూపతులయతులసన్నాహసంరంభసామగ్రియుం జూపి
మీయేలికఫాలికిం జని బలసద్విరోధంబు వలవదు రాఘవామోఘశిలీముఖప్రహారం
బులం దూలిచనక మునుగలుగ జనకతనయం దెచ్చి యిచ్చి యయ్యార్తరక్షాపరాయణుం
గని మని తిరుగుమని యనుండు పొండని యనుప ననుపమప్రమోదంబున నరిగి నిర్భ
యంబుగ నాచారద్వయంబు రావణుని కిట్లనియె. 187

శుకసారణులు రామసేనావిశేషములం దెల్పుట.

ఉ. దృక్త్రితయంబునం బొలుచుదేవుని కేని నజేయు లవ్విభుల్
వక్త్రియె వాణియుం బొగడ వారలదీప్తి కపీంద్రులం జతు
ర్వక్త్రుఁడు నేర్చునే భుజగవర్యువశంబె గణింప? నింక నీ
విక్రమపూర్వసంచితతపఃఫల మెట్లగునో? దశాననా!. 188

ఉ. చూడవు గాని రాక్షసమరుజోదులఁ బోల్పఁగరానికయ్యపుం
బ్రోడల భానుకోటిరుచిఁ బొల్చిన బల్విలుకాండ్రఁ జుక్కరా
జోడుమొగంబువారల యశోధనులన్ బగదాయచూడ్కికిన్
వేడుకఁగొల్పరే వినిన వీనులవిందులు గావె తత్కథల్!. 189

క. ఇల నరులఁ దినెడుమనకుం, గలిగిరిగద యిప్పు డసురఘస్మరు లిఁక వా
నల నరవానరు లని మఱి, దలఁపకు మొకయప్పుడేని దనుజాధీశా!. 190

✣ శుకసారణులు వానరవీరుల నేర్పఱించి దెల్పుట. ✣

క. అని శుకసారణు లాడిన, విని విస్మయ మంది వారివీరాకృతు లేఁ
గనుఁగొందుఁగాక యనివే, చని రావణుఁ డెక్కె నొక్కసౌధాగ్రమునన్. 191

తే. నిలిచి చారుల రావించి యిలయు దివియు, ముంచుకపివీరసేనల మించు గాంచి
వీరిలో ముఖ్యు లెవ్వార లేరి ? రాముఁ, డతని యనుజన్ముఁ డెట్టివాఁ? డనుచుఁ బలుక.

సీ. కలితసుగ్రీవయై కడుఁ బ్రశస్తి వహించి, కుముదాప్తముఖవికాసమునఁ బొలిచి
ప్రకటరంభోరువై ఘనమునఁ బాటిల్లి, కేసరిమధ్య యై కీర్తి గాంచి
స్ఫురితలీలాంగదభూషిత యై మించి, తగుగజగామిని యగుచు నలరి
ఘనచక్రజఘనయై ఖరిజాడ రంజిల్లి, కార్ముకభ్రూవిభంగిఁ గరము మెఱసి

తే. కంటె దశకంఠ ! యలరు నిక్ష్వాకువంశ, నృపునిముందర సాక్షాత్కరించువిజయ
లక్ష్మియనుబోలె భువనభూలంకషోగ్ర, విక్రమోదార వానరవీరసేన. 193

చ. గవయుఁడు వాఁడు వానివెనుకన్ గజుఁ డాకడ గంధమాదనుం
డవల నలుండు నీలుఁ డితఁ డాతఁడు వాత సుషేణ భల్లుక
ప్రవరులు వారు వారియిరుపక్కియలన్ శరభాదియోధపుం
గవు లతఁ డంగదుం డఖిలగణ్యుఁడు వాలిసుతుండు రావణా !. 194

క. ప్రతిలేనియట్టియప్రతి, హతిమల్లులఁ జుట్టియున్నయగచరసైన్యం
బతిలోక మపారమద, భ్రతర మవాఙ్మనసగోచరము దనుజేంద్రా !. 195

క. ఏవంవిధకపికోటికి, జీవాతువు సూర్యసుతుఁడు సీతాపతిసే
నావల్లభుఁ డతనిం గుల, పావను సుగ్రీవుఁ జూడు పంక్తిగ్రీవా !. 196

క. అతులజయశాలి నాహవ, దక్షుని లంకాపురీదిదక్షాదీక్షా
రూక్షప్రతాపుఁ గంటే, సాక్షాల్లయసమయపవనసఖు సామీరిన్ ?. 197

ఉ. ఇందుశతంబు నేలుమొగ మిక్షుశరాసనకోటి నినుచ
క్కందనమున్ దనర్చు చోలుకారుమొగుల్ జిగిమేనివాఁడు లం
కం దెరలించుమాడ్కిఁ గినుకం దనుజాన్వయ మొక్కగ్రుక్కమిం
గం దమకించుమించువిలుకాఁ డలరాముఁడు చూడు రావణా !. 198

మ. మును గాచెం గ్రతు వంఘ్రిధూళి శిలఁ గంబుగ్రీవఁ గావించె శం
భునివిల్ ద్రుంచె వరించె సీత భృగురాముం గెల్చె గూల్చెన్ ఖరున్
మునిమెన్ మాయమెకంబు నేలె రవిపుత్త్రున్ వాలిఁ దూలించె న
వ్వనధిం గట్టె విభీషణున్ నిలిపె నిక్ష్వాకుండు సామాన్యుఁడే ?. 199

తే. చిఱుతప్రాయంబువాఁడు పసిండిచాయ, మేనుగలవాఁడు విలుకాండ్రమేటివాఁడు
వీరరస మిట్టిరూపమై వెలయువాఁడు, రాముతమ్ముఁడయా వాఁడు రాక్షసేంద్ర !. 200

మ. కనుఁగొన్నంతనె యాదరించి తను లంకారాజ్యపట్టాభిషి
క్తుని గావింపఁగ మాట యిచ్చి కృపఁ గాకుత్స్థుండు మన్నింపఁగా
మను నీమర్మము వీరిధర్మకులకర్మంబుల్ నిరూపించునీ
యనుజుంగంటె విభీషణుం దివురు నీయాపద్దశల్ గన్గొనన్. 201

ఉ. హస్త్యసురారి సత్కృతవరావధి యయ్యెనొ! కాక వీర నీ
వస్త్యము వంశమున్ జెఱుప వచ్చినవానిగ వీరు లేల పౌ
లస్త్య! వృథావిరోధి? మకళంక నిలాసుతి నిచ్చి రాఘవో
పాస్త్యభిలాష పూని నిరపాయసుఖస్థితి నుండఁ జెల్లదే!. 202

శా. స్వర్ఘంటాపథసీమ నిల్చి యమరుల్ సంతోష మందన్ మహా
నిర్ఘాతోగ్రరఘూత్తమాస్త్రనిహతి న్నీ కేటికిన్ గీడ్వడన్?
దీర్ఘక్రోధము మాని మానిని ధరిత్రీపుత్రి నిమ్మా భవ
ద్దోర్ఘోరక్రమవిక్రమంబులు వృథా ఘూలంబు లౌఁ జెప్పితిన్. 203

ఉ. కంటున రాఘవేశుఁ డలుగన్ నలుమోములవేల్పు నోడు ము
క్కంటికి నింతబంటి నన కైదువుపోటరిఁ గన్నచుట్టు వా
లంటినయట్టియొక్కటియు నాతఁడు నొక్కటి యవ్విభుం డనిన్
బంటుతనంపుఁదెంపు నెఱపన్ నిలువం గలరే భవాదృశుల్?. 204

వ. అనిన రావణుండు రోషించి. 205

క. చారులుగాఁ దగుదురె కువి, చారులు మద్రిపుహితప్రచారులు దుష్టా
చారులు పతిగర్హితసం, చారులు మీ రన్యాయాపచారులు దలపన్. 206

మ. అని యాఘూర్ణితనేత్రుఁ డై దశముఖుం డల్కన్ శుకున్ సారణున్
గని వారిన్ గటుకద్వదాభిముఖుఁ డై గద్దించి వధ్యుల్ గదా
యని యుత్తుంగనగావతీర్ణ మగుకాలాభ్రంబుచందంబునన్
దనుజాధీశుఁడు మేడ డిగ్గి యతిచింతాక్రాంతచిత్తంబునన్. 207

క. కుందుచుఁ జారుల మఱియుం, గొందఱ వీడ్కొల్పి భానుకులవీరుల పెం
పుం దెంపును గపివీరుల, చందంబును దెలిసి తాల్మిఁ జని యలసుండై. 208

రావణునానతి విద్యుజ్జిహ్వుఁడు రాముశిరము సీతకుఁ జూపుట.

క. కలఁగుచు విద్యుజ్జిహ్వునిఁ, బిలిచి మహీపుత్రి యాత్మ బెగ్గిల మాయా
బలమున రామునివిల్లుం, దలయును నిర్మించి చూపఁ దగు నని పలికెన్. 209

వ. వాఁడును దత్ప్రకారంబునం గావించి తెచ్చిన మెచ్చి యశోకవనికిం జేర్చిన. 210

సీత రాముశిరము జూచి దుఃఖించుట.

ఉ. ఆతఁ డపు డట్లు చేసి జనకాత్మజముందఱఁ దెచ్చి వైవ సా

సతియును భీతి గాంచి రఘుచంద్రు నిధన్యధనుశ్శిరంబు లీ
గతి నిటు లయ్యెనే? యని వగ౯ బడి మూర్ఛిలి వ్రాలి యంతలో
దితిజునిమాయరో! యనుచుఁ దెప్పిరి ముప్పిరిగొన్నఖిన్నతన్. 211

చ. భ్రామగవసోయుగంబు శ్రుతిభూషణలీలఁ జెలంగు నబ్జమి
త్రము లగుదీర్ఘనేత్రము లరాళతరాలకజాలకాంతిమం
జిమమును నవ్వుకెంబెదవి చెక్కులఁ జిందము లాడుచాకచ
క్యములును జూచి రాఘవముఖం బని సందియ మంది యాత్మలోన్. 212

చ. తలకొని యవ్వసిష్ఠపదతామరసంబులతావి గ్రోలి భూ
తలనుతకీర్తిసంపదకుఁ దాఁ దలకట్టును నైన భానుమ
త్కులమున కెల్ల బెద్దతల గోత్రభిదాదుల పూజ గాంచి యా
తల మఱి సాటి లేనిదిగదా ధవ! నీతల యందు వేమఱున్. 213

ఉ. అంకతలంబుఁ జేర్చుకొని హా! యనుచుం దలవడ్డచోనె కా
ళ్లింక సహింతునే? యని యొకించుక యూహ యొనర్చి యాజి నా
తంకము నొందునే దశరథక్షితిపాలునిముద్దుపట్టి ని
శ్శంక భుజాబలుండు ఖరసంహరుఁ? డంచుఁ దలంచుండఁగన్. 214

ఉ. కంటివె మత్ప్రతాపము జగంబులు మువ్వురసం గలంతు నేఁ
గం టొసరించినం దృణము గాదె మనుష్యుఁడు రాముఁ! డింక లేఁ
డంట యెఱుంగుకొంటె యిఁక నైనను వేఱొకచింత మాని చే
కొంట తగు౯ మదిం దలఁచుకొమ్మని పంక్తిముఖుండు వల్కినన్. 215

~ సరమ రాక్షసమాయఁ దెలిపి సీతాదుఃఖముఁ దీర్చుట. ~

వ. అప్పు డప్పురుషవాక్యంబులు సైరింపలేక యాకంబుకంఠి కాకుత్స్థవదనారవిందసందర్శనంబు గలిగె నిప్పుడ మజ్జీవితం బుజ్జగింతు మాఁయన్న! పంక్తికంఠ! నీయకుంఠక్రూరఖడ్గధార నన్ను విదారించి పుణ్యంబుఁ జేర్చుకొమ్మని పలుకుసమయంబున నొక్కదౌవారికుండు పాఱుతెంచి దేవ! వేగ వేఁ గరసి వచ్చి ప్రహస్తుం డొక్కవృత్తాంతం బేకాంతంబున విన్నవింతు నని వాఁడె వాకిట వసించినాఁ డేఁగుదం డని వాక్రువ్వఁ దడవ దిగులువడి తుందుడుకుచెందుడెందంబున దనుజనాయకుండు నిర్గమించె నంత మాయాశిరశ్శరాసనంబు లదృశ్యంబు లై చనియె నవ్విధంబుఁ గని జనకనందనయు శోకించుక యూఱడిల్లు నంతటం బరమపుణ్య సరమ సరకుగొనక జనకజం గూడి భయనివారణంబు చేయుచు వినుము పుడమికన్నియ! యిన్నియు నిన్నీచదైత్యు మాయాకృతంబు లింకఁ దలంకకుము రామునకు సేమంబ యగు నమ్మ మిదే దశముఖుని యమపురంభిదుఁ డాఁకేసి రాక్షసక్షయం బొనర్చి నిన్నుం జేకొని యతం

డయోధ్యానగరసింహాసనస్థుఁడై రాజ్యం బేలు బేలదనం బుడుగు మని యాదరింపు
చుండు నంత నిక్కడ. 216

క. దుస్సహగతి రావణ రణ, నిస్సాణనిరర్గళోగ్రనిస్స్వనము లు
చ్చైస్సరణి మోఁగెసె లంకకున్, నిస్సంశయవృత్తి మేదినీసుత చెలఁగన్. 217

తే. అపుడు కార్యవిచార మయ్యసురనాథుఁ, డాప్తమంత్రులతోఁ జేసె నందు వృద్ధ
మంత్రి మాతామహుం డైనమాల్యవంతుఁ, డఖిలనయశాస్త్రకోవిదు డనియె నిట్లు. 218

క. రా మాల్యవంత! యిటు మా, తామహుఁడవె కావుగద పితామహుఁడవు? ప్ర
జ్ఞామహిమ బుద్ధి యెయ్యది?, యేమాడ్కి ఘటిల్లుఁ దెలుపవే కార్యగతుల్. 219

వ. అనిన విని. 220

మాల్యవంతుఁడు రావణునకు నీతి బోధించుట.

క. నయశాస్త్రము లాదిగ న, న్నియు నెఱిఁగిన ప్రోఢ వీవు నేఁ జెప్పెడిదే
మి? యభిజ్ఞతిలక! 'పౌల, స్త్య! యతో ధర్మ స్తతో జయ' యనఁగ వినవే?. 221

తే. నీ వఖిలవేది వౌ దైన నే నెఱింగి, నంత వినిపింతు నావాక్య మాదరింపు
మాచిమనుపర్వుఁడవు పులస్త్యాన్వవాయ!, ధన్యమూర్తివి కీర్తిప్రతాపనిధివి. 222

క కులశీలసత్యనిధి ని, శ్చలధర్ముఁడు దైవమానుపబలాఢ్యుఁడు కే
వలుఁడే రాముఁడు? నీకుఁగ, బలవద్వైరంబు చను నె పంక్తిగ్రీవా?. 223

క. మీఁ దెఱుఁగవైతి రాగా, చ్ఛాదనమునఁ బ్రాణహరణశస్త్రి పరస్త్రీ
గాదె? పరస్త్రీమాత్రమె?, యాదేవి త్రిలోకమాత యసురాధీశా!. 224

క. ఆదేవిఁ జూచి పోవుచుఁ, గాదా నిన్నెదిరి యొక్క కపి మును మనలం
కాదీప్రవప్రసుప్రా, సాదంబులు వాలవహ్నిఁ జవి గొనిపించెన్?. 225

క. అటువంటివీరవానర, భటసింహు లపారబాహుబలసాహసవి
స్ఫుటతరరంహు లనంహులు, పటుకీర్తులు రామభద్రపరిసరవర్తుల్. 226

క. తెగఁ దగదు విచారింపక. పగరబలం బాత్మబలము బహుళము నల్పం
బగు నేని వైర ముడుగఁగ, నగుఁ గావున సీత నిచ్చు టర్హం బింకన్. 227

తే. బిట్టుగా వేల్పువెలయాలి తిట్టుగుడుచు, టొండు మును వెండిమల యెత్తి ఖండపరశు
నువిద నుడికించుపాతకం బొండుఁ గాక, సీత నీపాలిమృత్యువుఁ జెనయఁ దగునె?. 228

చ. ఇపుడు దలంపు విశ్వజనయిత్రిని జానకి నాదిలక్ష్మిఁ గా
నృపతివిలాసశార్ఙ్గి యని నిక్క మెఱుంగుము రాఘవేశ్వరున్
గపిమిషభీషణాశనులఁ గా వివరింపు తదీయశౌర్యవ
ద్విపులచమూసమూహముల నేటిలోకభావము మాని రావణా!. 229

వ. అనిన విని దశముఖుండు రోషారుణముఖుం డై యతని కిట్లనియె. 230

రావణుఁడు మాల్యవంతుఁ గోపించి వీడ్కొల్పుట.

ఉ. కింముఁదనంబుతో నొకనృకీటముఁ జెప్ప బ్రతాపదీపితా
శాంచలుఁ డంచు శాత్రవజయావహబాహుపరాక్రమోదయుం
డంచు రమాంగనారమణునట్టిడ యంచుఁ బొరింబొరిం బ్రతి
ష్ఠించెదు నన్ను నిం బ్రతిఘటింపఁగ నేర్తురె దేవదానవుల్?. 231

క. దేవాసురభీకర మగు, నావిక్రమ మెఱుఁగ వీవు నను లీలావి
ర్భావవిధూతమదాంధ్రు, రావణు రావణు నెఱుంగరా యెవ్వారున్?. 232

ఉ. ధర్మము ధర్మ మంచు రిపుధర్మమె పేర్కొనె దీవు రాముఁ డే
ధర్మి వధూవధం బెపుడు ధర్మమె? స్త్రీముఖరూపవిక్రియా
కర్మము ధర్మమే? గగళకంధరజీర్ణధనుర్విభేద మే
ధర్మము? వాలివంచననిధానవిహారము నొక్కధర్మమే?. 233

శా. రంభాశాపము నాకు లక్ష్యమె? కపివ్రాతంబు మచ్ఛండదో
స్తంభస్ఫూర్తికి సడ్డమే? యకట! సీతాశోకమే తన్మహీ
శుంభద్రాజ్యసుఖంబు మాన్పనది? యిచ్చో స్వర్గపాతాళలో
కాంభోజాక్షులఁ బట్టనే బలిమి! నాహా! సేగి సంధిల్లనే!. 234

ఉ. సంశయ మేల? యిట్టియెలజవ్వనిచక్కఁదనంబులోనఁ గో
ట్యంశము తేదు ముజ్జగములందు లతాంగులకుం బరాక్రమ
భ్రంశము నొంది నే విడువఁ బాడియె సీత? నిఁకన్ మదీయని
స్త్రింశముఖంబున న్నిలుతురే నరవానరమాత్రు లక్కటా! 235

క. అని కనలి మాల్యవంతునిఁ, జని జాణఁడ వౌదు నీతిశాస్త్రములకు నీ
కును నెంతమార మనుచున్, దనుజేంద్రుఁడు వీడుకొల్పి దర్పోద్ధతుఁడై. 236

తే. దక్షిణద్వారమున మహోదరమహోగ్ర, తరమహాపార్శ్వులను దా నుదగ్ధరిత్రిఁ
బశ్చిమప్రాక్కుద్ద్వారపదవి నింద్ర, జిత్ప్రహస్తులఁ గట్టడ చేసి నిలిపి. 237

రావణుఁడు సౌధాగ్రమునఁ గొలువుదీరుట.

వ. అంత నంతగపురంబునకుం జని రఘువీరోదారవీరవానరసేనాదిదృక్షాధీనమానసుఁ డై
యొక్కగోపురాగ్రభాగంబున నాప్తపరివారన్వృతుం డై యుండు నాలోన. 238

క. శ్రీరాముఁ డఖిలవానర, వీరానీకములతో సువేలగ్రావా
గ్రారూఢుం డై ఘోరా, కారం బగుదనుజపురముఁ గని విస్మితుఁ డై. 239

చ. భవదతులప్రతాపపటుభానునిచేతికి నన్ను నిచ్చి నై
రవిహృతి మాని కూడుకొనర మ్మనుమీ యని విన్నవింపఁ జే

రున కరుడెందమునట్టిరవిరూపున రత్నమయాతపత్ర మొ
ప్పు వెనుప గోపురాగ్రమున భూరివిభూతిఁ దనర్చురావణున్. 240

వ. మణిపీఠిన్ సమాసీనుండై యున్నవానిం జూచి సుగ్రీవుండు. 241

సుగ్రీవుఁ డెగసి రావణుకిరీటంబులు నేలఁ బడఁ దన్నుట.

క. వీఁడా తేవకయుండెడు, వాఁ డిక్కడ రాముఁ డున్నవాఁ డని వినియున్
నేఁ డీరక్కసుపోడిమి, మాడుతు నని యాడుకలచి మచ్చర మెచ్చన్. 242

క. ఉడువీథి కొండశిలపై, పిడు గెగసినవడువు దోఁప బిట్టెగసి పడిన్
బెడతల గుప్పునఁ దన్నినఁ, బడియెం దొడదొడలు గాఁగఁ బదిమకుటంబుల్. 243

తే. మణియుఁ దొడసి యమ్మేటిమానికములు, నట్టనడుమనే జాతిపో బిట్టు దన్ని
బిగువుబాసికపెట్టుతోఁ బెద్దయసుర, గోపురముమీఁదఁ జదికిలఁ గూలఁబడఁగ. 244

క. పడినం బడు మని యప్పుడ, గొడుగు న్వ్రేచించి యోరి! కుటిలాత్మక! యి
క్కడకు విభీషణుఁ డొడయఁడు, విడురా యమర విఁక నీకు విభుచిహ్నంబుల్. 245

చ. అని మరలంగఁ జూచుతఱి నద్దశకంఠుఁడు చండభానునం
దనుకడకాలికై యొడియఁ దక్కపినాథుఁడు చాలదయ్యెనో
మనుపటితన్ను కొమ్మనుచు మోములపై నొకతాపు తాచినన్
గినిసి యతండు పై కుఱికెఁ గేసరి కేసరిమీదికిం బలెన్. 246

వ. ఇత్తెఱంగున నుఱికి యదలించి. 247

సుగ్రీవరావణ మల్లయుద్ధము.

క. పిడికి ఖ్యోకకడఁ బడియున్, నడుమొమ్మునఁ బడఁగ విసరినం గదలక బి
ట్టొడిసి యవి యొక్కసందిట, నిడి మగుడం దివియఁ బెనఁగె నినజుఁడు బలిమిన్.

ఆ. పెనఁగ నవలివంక పిడికిళ్ల బిరుసుగా, నసుర తలకు విసర నవియు నొడిసి
సరియు కాఁగ రెండుసందిళ్లఁ గొని లాగి, విసరి క్రేళ్లు దగుల వ్రేయుటయును. 249

ఉ. వ్రేసినవేటునం బడక వేగమ దాఁటి పిఱింది కట్టె బా
హాసముదాయమధ్యమున నక్కతిసూభవునిం దగుల్పడం
జేసికొనంగఁ జేర్చి కడుఁ జిక్కఁగఁ బట్టి సురారి నేలకున్
వ్రేసినవెంటనే యెగసి వ్రేసెఁ దటాలునఁ జెంప లాఁతఁడున్. 250

ఆ. అడవిమీఁదఁ బడినవడువుఁ గాలవ్యాళి, జాల మాఁగికొనినపోలికయును
దోఁచ నతనిచండదోర్దండవింశతి, పైఁ బడంగఁ గలఁగఁబడక పోరి. 251

క. చేయం గలపనిఁ జేసితి, నీయూడల మత్తితోడి దిది నా కేలా
మాయావు లసుర లని కపి, నాయకుఁడు సువేలనగమునకు డిగి యంతన్. 252

క. ఏలికచరణంబులపై, వ్రాలిన నతఁ డెత్తికొని వివస్వత్తనయా!
యీలాగునఁ జనఁ దగునే?, నీలోకమె నాకు ననుచు నే నుంటిఁ జుమీ!. 253

కపులు లంకను ముట్టడించుట.

వ. అని యాదరించి రాఘవుండు రవితనయున కిట్లనియె. 254

క. పెట్టుము వాకిట వాకిటఁ, గట్టడఁ గాఁ గోటికోటికపులను వేగన్
ముట్టడి దాఁకన్ లంకా, పట్టణమున కనినఁ బెట్టె బలిమిగ నతఁడున్. 255

అంగదురాయబారము.

ఉ. అంతట భానువంశకరుఁ డంపఁగ నంగదుఁ డద్దశానన
ప్రాంతము చేరఁగా నరిగి పల్కెఁ బురందరశత్రువా! పరా
కింతయు లేక నావచన మించుక నేర్పున డాలకించు వి
న్వింతు ఖరాంతకుం డురక నీ కొకమా టిటు చెప్పి రమ్మనెన్. 256

వ. నీ వెవ్వఁ డంటేని. 257

చ. నినుఁ దనచంక వైచుకొని నీరనిధానచతుష్టయంబునన్
జని చని సాంధ్యకృత్యములు సల్పెడునంతకుఁ ద్రిప్పి తెచ్చి పెం
పున నట వైచి కొంకరలు పోయిననీమెయి చక్కనొక్కి పో
ననిచినవాలినందనుఁడ నంగదుఁడన్ దశకంఠ! వింటివే?. 258

తే. బ్రహ్మసంతతివాఁడవై పట్టణంబు, లంక గా నుండి కేలఁ గైలాస మెత్తి
ప్రబలితివి నీకులస్థానపౌరుషముల, కొంచెముగ నేల చొచ్చితి పిచ్చిపనికి?. 259

తే. ఎదఁ దగుల్పక కంఠంబు తుదఁ దగిల్చి, తప్పఁ దగిలించెఁగా తొల్లి ధర్మగుణము
కరసహస్రంబు గలిగియుఁ గార్తవీర్యుఁ, డేమిచేయును నీపుణ్య మిట్టుల నుండ?. 260

క. కాళ్లుం జేతులుఁ బిసపిస, నోళ్ళుం బెక్కులగలిగెనో? యని నీకా
రళ్లుగ బలిగృహవనితలు, సళ్ళించిరో వెళ్లఁ బిసికి సత్త్వం జెల్లన్. 261

తే. ఇంక నైనను జానకి నిచ్చి శరణు, చొచ్చితేని యయోధ్య నీ కిచ్చు విభుఁడు
గాఁడె లంక విభీషణునకు నొసంగి, నాఁడు నేఁ డింక నీ కది వేఁడరాదు. 262

ఆ. అర్జునుండు గాఁడ యాల్లెఁ గట్టి విడంగఁ, గాఁడు వాలి కేలఁ గట్టి విడువ
జానకీవిభుండు సత్యపరాక్రముం, డెటేఁగి నడువు ప్రాణ మిష్టమేని. 263

వ. అని పలుకం బంక్తిముఖుండు కట్టలుక మిట్టిపడి పట్టుకొం డనిన బలవంతు లగుపలల
భుజులు నలువురు బలువిడిం బయింబడిన నడిచిపడక నగుచుం దేటిచూచి. 264

అంగదుఁడు రాక్షసుల నురు మాడుట.

ఉ. అంగదుఁ డద్దురాత్ముల రయంబున నీడిచికొంచు నింగికిన్
జెంగున దాఁటి నల్వురను జట్టలు చీఱి నభఃప్రపంచపా

రంగతసౌధశృంగము గరంబున నొక్కటి ద్రుంచి తెచ్చి యు
త్తుంగశిరఃకిరీటములతోడి దశాననువైచెఁ గూలఁగన్. 265

ఆ. ఇట్లు వైచి దాన నిలమీఁద దనుజుండు, దిమ్మదిరిగిపడుటఁ దేఱి చూచి
యనుభవింపు చేసి నంతయు నని పాఱె, మునుకు మరలి విభునిఁ గని భజించె. 266

క. దేవా! విను మన నొల్లఁడు, రావణుఁ డని పలుకుటయును రాముఁ డతిక్రో
ధావిలుఁడై కార్ముకమౌ, ర్వీవిస్ఫారముల దిశలు విఱుగం బెట్టెన్. 267

రావణుఁడు సకలసేనల నాయత్తపఱిచి రణభేరి వేయించుట.

ఉ. అప్పుడు రావణాసురుఁడు నాప్తులఁ జేరఁగఁ బిల్చి వింటిరే
చప్పుడు వింటి నిప్పుడదె చప్పటగాఁ జఱచెన్ గనుప్పులన్
విప్పు నెలుంగులుం గనవె వెల్వడి నేఁ దనతోడ మార్కొనన్
జెప్పినవాఁడు గావలయు సీతమగం డిది నిక్కమింతయున్. 268

ఆ. పగరు మెట్టిపట్టి పఱగడ నుండంగ, నెవ్వఁ డుండు మూల నేను దక్క
నాయుధోపజీవి కర్హమే యీకూడు, గుడువ జగడమునకు వెడలువాఁడ. 269

చ. అన విని దేవ నీవు చనునంతకు వచ్చెనె యేము చాలకుం
డినఁగద యింత గావలయు నిల్వుము రాముఁ డనంగ నెంత వి
ల్లన నది యెంత యేమహిమ నందె నతం డిపు డొక్కమాఱెఁతమున్
వినఁబడెనే యటంచుఁ బరివేష్టకు లింద్రజిదాదిదానవుల్. 270

క. అతనియనుజ్ఞను భేరీ, శతములు రణయాత్రఁ దెలుపఁ జఱపించిరి త
ద్వితతావితధారవ మ, ద్భుతకరమై మ్రోసె భూనభోవ్యాపకమై. 271

సీ. కల్పాంతవాతూలకర్మనిర్మర్యాద, శరధినిర్ఘోషంబు శరణు చొచ్చె
సంవర్తశిఖిశిఖాచర్వ్యమాణోర్వీధ, రాలఘుధ్వానంబు కేలుమొగిచెఁ
బ్రళయాంతకగభీరగళబిలావిర్భవ, త్కఠినహాసరవంబు కసవుగఱచెఁ
గాలాభ్రగణగర్భగోళనిర్యద్భ్రము, భిదురనాదము బిడ్డపేరుపెట్టె

తే. నిమ్మహానిస్వనమునకు నిదియ తప్ప, దన్నియును దీనివెనుకనే యని సమస్త
లోకవాసులు నిశ్చేష్టులై కలంగఁ, బంక్తికంఠునిపురి మ్రోసెఁ బటహశతము. 272

వ. అంత. 273

రామరావణసేనలు యుద్ధసన్నద్ధము లగుట.

సీ. అనికి మేడలు తోడు చనుదెంచునో వీరి, కనఁ బొల్పు నున్నతస్యందనములు
ఖురధూళిశరధి నూఁడ్కొన నోపునో యనఁ, దగు సేతుబంధంబు లగుగుఱాలు
నవసరం బైనప్పు డంభోధి నావఁ జాఁ, దనుపుకొండ లనంగఁ దనరుకరులు
నాలంకలో నున్నకాళరాత్రికిఁ గల, కొడుకులు నాఁ దోఁచు ఘోరభటులుఁ

ఆ. గలిగి యరుగుదేరఁ గాహళరావంబు, భటులరవము శంఖపటహనినద
మెనసి బలియ వెడలి యింద్రజిత్ప్రముఖులు, పోఁజు దీర్చి రొక్క బయల నపుడు.

ఆ. ఉగ్రభానుసుతుఁడు నగ్రభాగంబున, బలిముఖాధిపతులు పన్ని నడుమ
వెనుకఁ దాను గదలె వెన్నుబలంబయి, నూఱుకోట్లకపుల నగ్గలలమ. 275

క. ఇవ్వీఁకను నిరువాఁగును, జివ్వకుఁ దలపడియె నడిమిచిదు గిదియే లం
చవ్వనధిభాగయుగళము, చివ్వన నాలంక ముంచఁ జేరె ననంగన్. 276

వ. అంత. 277

క. ఒకయెడఁ దెలు పొకయెడ నలు, పొకయెడ నళిదివగయొరపు నొకయెడ నెఱుపున్
బ్రకటింపుచు సకలాశా, నికురుంబంబునను మేదినీరజ మెగసెన్. 278

సీ. సమరవిక్రమనాట్యసంవిధానాగ్రనై, పథ్యమై కనుపట్టె భటుల మ్రోలఁ
దనబిడ్డఁ జెఱ నిడ్డదనుజు మ్రింగఁగ నుర్వి, యాఁచెనో యనఁ దోఁచె లంకమీఁదఁ
బై మద్దవాటుగాఁ బడఁ జొచ్చె మిన్నేట, సిక్తమై యలశిలాసేతువీథి
దైత్యక్షయోద్యుక్తమృత్యుయాత్రాబహిః, పటకుటీరం బయ్యె బలసి మింట
తే. నవపతాకాలతాకాననస్ఫురత్ప్ర, రాగము నిజాంగరాగంబు రథచమూస
ముద్రశైవాలమును రామభద్రనికట, ధూపధూమంబు నైనట్టు దుమ్ము రేఁగి. 279

వ. ఆసమయంబున. 280

క. రక్షోబల మపు డార్చిన, వృక్షాయుధ మైనఁ బ్లవగవీరబలంబున్
దాక్షాయణీధవాలిక, వీక్షాక్షేపక్షమాక్షివీక్షల నిగిడెన్. 281

క. రథికులపైఁ దరు లాహవ, పథికులు కపు లెత్తఁ బుష్పఫలములం రాలెన్
బ్రథనాధిదేవతకు నవి, ప్రథమసపర్యలు నయించెఁ బార్థివుఁ డనఁగన్. 282

ఆ. దనుజవీరభటులు దాఁకి పైఁ గురిసినఁ, దోమరాసిరాశి తోఁచెఁ గలనఁ
గపులు నపుడు దన్ముఖంబుల నేలతోఁ, దోమ రాశిరాశి దోఁగిపోయె. 283

క. అందునఁ గనలి హయంబులఁ, గ్రందుగఁ బటిమియును గరులఁ గాలాడియు మీఁ
దం దేరులు వఱపియు శర, బృందార్చులఁ జేర్చి రొక్కటఁ బిరునున నసురల్. 284

సీ. అవి లెక్కగొనక దైత్యబలంబు నటు గొంత, యొగిరి యాఁడఁగ నిచ్చి తెగువఁ జొచ్చి
పెద్దగా భూదేవి పెంచి యిచ్చిన యాయి, ధంబులకలిమి దర్పంబు పెరిగి
పైఁ బడినగుఱ్ఱాలఁ బాదపంబుల మోఁది, గండోపలములచేఁ గరులఁ జదిపి
గిరులచే రథములఁ గెడపి తత్తద్వ్యూహ, నముల వారికిఁ గాలినడలు దెచ్చి
ఆ. కాలినడలు లంకపాలికిఁ దెచ్చిన, మేటిఁ గూడి యుక్కు మిగిలి తగిలి
ముంచి పంచి దంచి చించి నొంచి కలంచి, కఱచి విఱచి చఱచి నుఱచి రటులు 285

క. మునుమును మొన రిత్తయినన్, వెనుకం బన్నినబలంబు విచ్చె న్వచ్చెన్

గని రావణిచకితవయూ, థినికి న్విలు చూపి వెరవు దెలిపె న్నిలిపెన్. 286

వ. తోడన కూడుకొని యరదంబులు దోలుకొని బలసి ప్రజంఘప్రముఖరథికు లధికరభ
సంబుగాఁ ద్రోచిరా దవుదవ్వులం జూచి. 287

సీ. అంగదుం డింద్రజిత్తుం గోరికొనియె సం, పాతి ప్రఘాజనుఁ బంచికొనియె
మరుదాత్మజుఁడు జంబుమాలిఁ బంచికొనె గ, జుండు ప్రతాపునిఁ జూచికొనియె
మైందుండు వజ్రముష్టిం దిగిచికొనియెఁ, గుముదుఁ డకంపనుఁ గుదురుకొనియెఁ
గేసరి ధూమ్రాక్షు గిలుబాడుకొనె వాన, రేశ్వరుండు ప్రహస్తు నేతికొనియె

తే. ద్వివిదుఁ డశనిప్రభునివగఁ దెమ్పుకొనియె సు,షేణుఁడు మహోదరునివిభజించుకొనియెఁ
బనసుఁడునరాంతకునిగుటిపఱచుకొనియె, జాంబవంతుఁడు మకరాక్షుఁజరుముకొనియె.

తే. యజ్ఞకోపుని సుప్తఘ్ను నగ్నికేతు, రశ్మికేతుని దాఁకె శ్రీరాఘవుండు
లక్ష్మణుండు విరూపాక్షు నలఁచె నవ్వి, భీషణుండును మిత్రఘ్నుఁ బిలిచె ననికి. 289

ఆశ్వాసాంతము.

మ. నరనాథాగ్రణి! నారసింహపదచింతాలోల! నిస్తంద్రవీ
రరసాధీశ్వర! నీతికోవిదనుతిప్రారంభ! నూత్నాకృతి
స్మర! నేత్రస్థిరపద్మ! నైర్జర మహీజఖ్యాతదాతృత్వమా
నరుచిశ్రీగర! సౌగతారినృప! నందన్మిత్ర! నర్మోత్థితా!. 290

క. సతతసపాదబరీదా, చితురుష్కాధిపశరణ్యదివ్యాంఘ్రి సము
న్నతకర్ణాటస్థాపన, చతురాళియరామరాజజామాతృమణీ!. 291

ఉత్సాహ. అధ్వరావనప్రతిక్రియా! ప్రచండదాన! వి
ద్యాధ్వనీన! ధీనిధాన! యష్టదిక్ప్రపాలహృ
త్సాధ్వసప్రదప్రతాప! చాపనైపుణీఖనీ!
సాధ్వనీకహృద్యపద్యసత్యవాగ్విచక్షణా!. 292

గద్యము. ఇది శ్రీమదొంటిమెట్టరఘువీరశతకనిర్మాణకర్మఠజగదేకఖ్యాతిధుర్యాయ్యలరాజు
తిప్పయామనీషిపర్వతాభిధానపౌత్త్రాక్కయార్యపుత్త్రపరిశీలితసమిద్ధరామానుజమతసిద్ధాం
తమర్మ ముమ్మడివరదాచార్యకటాక్షవీక్షాపాత్రహృదయపద్మాధిష్ఠిత శ్రీరామభద్రరామ
భద్రకవిప్రణీతం బైనరామాభ్యుదయమహాప్రబంధంబునందు సప్తమాశ్వాసము.

శ్రీ రస్తు

రామాభ్యుదయము

అష్టమాశ్వాసము.

శిష్టనిజాగార! చతు
ష్షష్టికళానిపుణ! సూక్తిసందర్భజిత
స్రష్టా! గుణసంతుష్టవి
శిష్టా! గొబ్బూరినారసింహనృపాలా!. 1

వ. అవధరింపుము తదనంతరకథావిధం బెట్టి దనిన. 2

వానరరాక్షసుల ద్వంద్వయుద్ధము.

క. ఇక్కరణి జోదులేర్పడి, పెక్కుడలం బోరఁ బెరుగు పెనుచివ్వలు మి
న్నెక్కి కలహాళి కన్నులఁ, దెక్కొట్టిన విడక కఱవు దీఱ న్మెక్కెన్. 3

మ. పటహధ్వానములన్ ధనుర్గుణకరవిస్ఫారంబులన్ శంఖవి
స్ఫుటనాదంబుల నట్టహాసముల నేర్పుల్ దప్పి వీలంగ న
ట్టిటు వో నొత్తె దిశావితానములఁ బక్ష్యౌఘేచరప్రాణసం
కటకృత్యత్వరితప్రసారితశరౌఘంబుల్ నిరాఘాటముల్. 4

క. దానవఘోరాశుగములఁ, వానరవీరాననములు వడి దూఱి చనం
గా నెత్తు రగుట దెలియం, గాన రవి మునుపును నెఱుపుగను కెవ్వారున్. 5

ఆ. నృపుల కపుల సమరనిష్ఠురత్వంబుల, నొచ్చి చరమదిశకు వచ్చి దనుజు
లెపుడు ప్రొద్దుగ్రుంకు నెపుడు మా కెచ్చెర్లఁ, గలుగు ననుచుఁ బోరు సలుపుచుండ.

చ. తనకుల ముద్ధరించఁ గలధన్యుఁడు రాముఁ డికన్ వృథావ్యథన్
మునిఁగెడుఁ జూడలే నని యినుం డపరాద్రిచటిం బడెం గదా
యన రవి గ్రుంకె సంజ యెఱుంగు పండె సువర్ణుఁడు వచ్చి యందుఁ గా
ల్కొనియెనొ మీఁద రాఘవులకున్ ఫణిబంధము లూడ్వఁ గానన్. 7

వ. అంత. 8

ఇంద్రజిత్తు రామలక్ష్మణుల నాగపాశబద్ధులఁ జేయుట.

తే. పోల నొకనుతి తనహోమశాలఁ జొచ్చి, రాక కాదని యింద్రజిద్రాత్రిచరుండు
నరిగి యొకవేల్మి వ్రేల్చి కుండాంతరుదిత, దివ్యసన్నద్ధరథ మెక్కి తిరిగి వచ్చి. 9

వ. తఱుక్కనం బొడకట్టి రామసౌమిత్రిసుగ్రీవప్రముఖులు వెఱఁగంద నదృశ్యుం డై గగనంబున మాయామేఘంబులు పన్నఁ జుక్కలవెలుంగు దోఁచదయ్యె నయ్యెడ రక్కసు లుక్కు మిగిలి యక్కటికిఁ చీఁకటిం గనుచూపి యినుమడించి తూర్యనినదంబులు నట్టహాసంబులుఁ జెలంగం దఱిమి తాఁకిరి కపులును లోచేవ కలిమినీడం బోవక కూడం దఱిమిరి రఘుపుంగవుండును దివ్యశరజ్వాలామాలికలచే రాకాసిమూఁకలతోడనకూడం జీకటితిట్టల నెరియంబెట్టఁ దొడంగినం గలంగంబడి తద్దానవానీకంబు సైరింపలేక చని గవని చొచ్చిన మచ్చరంబు పెచ్చుపెరిఁగి శాంబరీకాదంబినీతిరోహితుం డయినరావణసుతుండు. 10

క. శరములు గురియఁ దొడంగిన, నరనాథులు ప్లవగయూథనాథులుఁ గడు న
చ్చెరువొంది యిపుడు వోయెఁ, బఱఁబడ నరిబలము వ్రాలఁ బొడగన మేదిన్. 11

వ. పయినుండి ఘోరనారాచంబులు పడుచున్నయవి రావణానుమతిం గాలమేఘంబులు గురియు నిడువాలుం బిడుగులు గావు గదా యనుటయు విభీషణుండు. 12

క. మొదలఁ బొడకట్టి పోవఁడె, యదృశ్యుఁ డై యొక్కరథికుఁ డతఁ డగ్నివరో
న్మదుఁ డై వచ్చినరావణి, యిదె యిప్పుడు మింట డాఁగి యేయం జొచ్చెన్. 13

చ. అన విని రాఘవుండు నిశితాస్త్రము లంబరవీథి కేయఁ దొ
ట్టినకుహనాపయోదముల టెక్కునఁ దాఁకి పడం దొడంగె నం
దున వెఱఁ గంది యేఁ డతనితూపులు ద్రుంచుచు నుండె వాఁడునుం
జునిఁగి జునింగి తూ పడరుచోఁ టెలుఁగంబడనీక మాయలన్. 14

వ. గగనంబున నెల్లెడలం దాసై గర్జిల్లుచుం గఠినబాణంబులు గుప్పుచుం గపులకుం గాలంబు వచ్చె ననిపించుచుం దెంపుచేసి. 15

సీ. మెడకు మీఁగాలికిఁ బుడమికిఁ గొనసేయఁ, బోగడదండలతోన పొలియువారు
నలువుర సేవురఁ దల లంటఁ గొనసేయఁ, దిక్కట్లతోడన తిరుగువారు
తొడలు వత్తుంబులు దూరంగఁ గొనసేయ, మూఁటిలెక్కలమాడ్కి మ్రొగ్గువారు
పైకళేబరములు బరులునోఁ గొనసేయ, నెడకువతోడన మడియువారు

ఆ. నగుచుఁ దచ్ఛరముల నగచరప్రశయంబు, పుట్టె 'ననఁ బ్రసిద్ధపూజ్యుఁ డైన
యూథనాథుఁ డనక యొంటరికాఁ డన, కాకసమున కసువు లప్పగింప. 16

వ. కనుంగొనుచుం గౌసల్యానందనుండు సేయునదిలేక వింటికొప్పున దా కేలుసై చుకొని యయ్యంధకారంబులో నిలువంబడి వా రెవ్వరు విభీషణా! నీవా! సుగ్రీవా! నీవా?

నిన్నెన్ని దాఁకెన్? జాంబవంతుం డున్నాఁడా? యంగదుండా! హనుమంతుండు పడఁడుగదా? యనుచు డగ్గుత్తికవెట్టి పలుకుచున్నం జూచి లక్ష్మణుండు 'దేవా! తాళిసంబనియెత్తి పోవుచున్నయది యరాక్షసం బయ్యెడుం గాక జగం బని ప్రయోగింతునే బ్రహ్మాస్త్రం? భీతులువయు వందులోనివాఁడై పోయెడు నటు గాదేని మనకై వచ్చి యనేకదూరదేశవాసు లివ్వానరవీరు లాకసంబునకుఁ బ్రాణంబు లప్పగింపుచున్నా రిది చూచినం గడుపు దరికొనియెడు నన విని యవ్విభుం డతనిమొగంబై యేమి చేయువార మొకనిపైఁ గినిసి పెక్కండ్ర నయుద్ధసన్నద్ధులం జంపరాదుగదా యని వారించె నప్పు డమ్మేఘనాదుం డయ్యిరువురన్నదమ్ములమీఁదనుం బన్నగప్రదర ప్రయోగంబు గావించె నంత. 17

క. కలయఁ డిగి కీలుకీళ్ళను, జిలువలు దగులుకొని పడగ చెఱఁగులకుం దోఁ
కలు ముళ్ళుగొని బిగించెన్, నిలిచిన నిలువునని వారు నేలన్ వ్రాలన్. 18

వ. అంత. 19

చ. బిసరుహబంధునందన! విభీషణు లుమ్మలికంబుతోడ వె
క్కసముగ బాష్పధార లొలుకం గని వీరవినోదచాతురీ
రసికుల రామలక్ష్మణుల రాజకుమారుల మోసపుచ్చె నే
డుసికిలి డాఁగిపోయి యొకతుచ్ఛుఁడు నేఁ డని చింత నొందుచున్. 20

ఆ. ఉండి కొంతవడికి నుపశాంతసంతాపు, లైనవెనుక రావణానుజుండు
దండు గలయ నరయుచుండెఁ ద న్నింద్రజి,ద్దృష్టిఁ జూచి కపులఁ దెలిసికొనుచు. 21

వ. అంత. 22

క. అచ్చిలువకాట్లచేత, నొచ్చిపడినరాఘవులఁ గనుంగొని తనచేఁ
జచ్చి రనునిశ్చయంబునఁ, జెచ్చెరఁ దండ్రికడ కింద్రజిత్తుఁడు చనియెన్. 23

క. చని మ్రొక్కి రామలక్ష్మణు, లనియెడువా రన్నదమ్ము లయ్యిరువురు నా
యనిమొనఁ జచ్చిరి చచ్చిరి, వనచరులుం బఱికపాలు వసుధం జిక్కన్. 24

తే. అనిన నందనుఁ గౌఁగిట నలమి యెత్తి, గజముపై గంట వేయించి కలయవీటఁ
జాటఁ గాఁ బంచెనతఁడు రాక్షసులకెల్లఁ, గ్రోఁతిమాంసముగ్గవయయ్యెఁగొనుఁడటంచు.

వ. ఇట్లు రావణుండు పరమానందంబునం బొంది జానకిం దలంచి. 26

క. జలజానన యిఁక నేనియుఁ, గలయునొకో నన్ను నన్నుఁ గదరించుటకున్
వలఁతు లగుచెలులు చెనకులఁ, బలుకులఁ దేలింప ననుచుఁ బాతకి యంతన్. 27

క. అక్కాంతఁ బుష్పకముపై, నెక్కించుకొని చని చూపి యిదె రాఘవులన్
మక్కించె మేఘనాదుం, డొక్కఁడ యని యతనియాస యుడుపుఁ డటంచున్. 28

రాక్షసస్త్రీలు సీతకు దాశరథులఁ జూపుట.

వ. తన కూడికంబు సేయూరక్కసి మగువలం బనిచినం బోయి వార లత్తలోదరిం బుష్ప

కంబునం బెట్టుకొని చని పాలికలనిలోనం బడియున్నపిన్ననుం బెద్దనుం జూపి వీరిరువురు నీమఱందియు మగండునుంగద! చచ్చిరి కనువిచ్చి చూడుము మన నల్లతాతన్వియుల్లంబు ఝల్లనం ద్రెళ్ళి యొల్లంబోయి యల్లన యొట్టకేలకుం దెలిసి లేచి తేరి కొనంజూచి. 29

నాగపాశబద్ధు లగుదాశరథులం జూచి సీత శోకించుట.

క. హా! రాఘవ! నీవయానము, లారక్తాంతములు మొగిచె నని యేమియొకో!
నే రాఁగానో? దాసుల, నేరము లెంచనివయాంబునిధి కిటు దగునే? 30

క. తపతపఁ బెట్టితిఁగా నినుఁ, గుహనామృగవాంఛ ఫలము గుడిచితిఁ గా నీ
సహజన్ముఁడె యన్వలిదోర?, మహాత్మ! సౌమిత్రి! నీవు మాటాడఁగదే. 31

చ. అని విలపించుచున్నఁ ద్రిజటాసురి యల్లలితాంగిఁ జూచి యో
వనజదళాక్షి! నీహృదయవల్లభుఁ డాయువుపేతుఁ డౌటనుజ
నిను భరియించు పుష్పకము నిక్కము దెల్పెడుదివ్యయానముం
గని విధవజ భరింప దటు గానఁ జలింపకు! మమ్మ! నెమ్మదిన్. 32

ఆ. మేనికాంతి కందమిని నీమఱందియు, బ్రతికి యున్నవాఁడు పతివిహీన
మైన బలము నిలుచునా వారికడ దొర, లున్నవారు చూడు మూగడిలుము. 33

క. అని తెలిపి క్రమ్మఱం దో, కొని చనిరి యశోకవనికిఁ గోమలి నసురాం
గన లంత నిచట శోకం,బున మునుఁగుచు భానుసుతుఁడు మొదలగువారల్. 34

వ. రఘుకులరాజన్యులం బరివేష్టించి మీఁ దెట్లొకో యని చింతించుచున్నం గనుంగొని ఖేదంబునం గ్రోధంబు వెరిగి హనుమంతుండు. 35

హనుమంతుఁడు విజృంభించుట.

చ. నమలెడ నేతజాదిభువనంబులు మంథనగాదు లైనజా
లుమిసెదఁ బంటిసంధిఁ బడియుండఁగనీక యజాండ గుంతయుఙ
జిమిడిచెదం బ్రతాపశిఖినేతఁ బ్రపంచముచేసి వాతనిఙ
నిమకెదఁ బట్టెదం బిదప నే నతఁ డేలెడుపట్టు మేలెదన్. 36

క. అప్పటికి రాముఁ డించుక, తెప్పిరి తనదండ మూర్ఛఁ దెలియనియనుజుం
దప్పక కనుఁగొని యిఁక నీ, వెప్పుడు కనుదెఱచి చూచెదే సౌమిత్రీ ?. 37

చ. అరులకుఁ గోరువెట్టితిగదా నినుఁ దమ్ముఁడ! వైరిఁ జంపి యె
వ్వరివలమూపుమీఁద విలు వైతు నయోధ్యకు నెట్లు పోవుదుఙ
మరలి సుమిత్ర న న్నడిగినం దలవంచుట యుత్తరంబె? నీ
నరిగెడుచోటికే పయన మైతి విభీషణు నప్పు బొంకితిన్. 38

చ. అని విలపింప నారదమహాముని వచ్చి నృపాలుచేత వా
చనికనమస్కృతుల్ వడసి సంస్తుతితో వలచుట్టి దేవ ! నీ
కనుఁగొనినన్ బసాపడినకయ్యము నీరయిపోయెఁ గంటికిన్
జనునె యిటుండ నీకుఁ ? దలఁచన్ వలదయ్య సుపర్ణు నిత్తఱిన్ ?. 39

క. ఈతుట్టెపురుగు లేమగు, నీతేజీ వచ్చినపుడు ? నిఖిలేశ్వర ! నీ
వేతెలివి దెచ్చుకొమ్మని, యాతఁడు దీవించి చనియె నధిపుఁడు నాత్మన్. 40

గరుడఁడు వచ్చి నాగపాశముల వదల్చుట.

వ. వైనతేయుం దలంచిన 41

ఉ. ఎక్కడ వచ్చెనో యమృత మిమ్మని క్రమ్మఱ ? నంచు వేలుపుల్
బొక్కులు దూఱఁగా నెగసి భూరుహకోటులు బారువెంబడిం
ద్రొక్క మహానినాదములతో వలిఱెక్క వెలుంగు దిక్కులం
బిక్కటిలన్ బిలేశయవిభేది నభోగతి వచ్చుచుండఁగన్. 42

క. మెదలెన్ మొదల నొకించుక, వదలెన్ ముడిగొన్నముళ్లు వడిఁ బుడమిఁ బడన్
బ్రిదిలెం బిదపం బద మని, కదలెన్ రాఘవులఁ బొదివి కట్టినపాముల్. 43

దాశరథులు మూర్ఛఁ దేరుట.

సీ. అంత నాగాంతకుం డరుదెంచి గరుదంచ, లామృతశీకరవ్యాప్తి వెనుప
మును పాజిభూమిఁ జచ్చినవానరులు లేచి, వచ్చిరి చా నున్నవారు బ్రతికి
రినవంశమణి తమ్ముఁడును దాను బవలికల్, దేఱి కూర్చుండిరి తిమ్ముఁబడియె
బలమెల్లఁ దల్లడంబులు మాని యావేళ, భువనంబులకు మహోత్సవము దోఁచెఁ

తే. బతి యతనిఁ బిల్చి రమ్ము సుపర్ణ ! నీవు, దశరథునిమాఱు మాయాపదలు దలంగె
నీవలన నన్న దేవ ! నే నీకు బంటు, నంత వల దని సేవించి యరిగె నతఁడు. 44

ధూమ్రాక్షుఁ డంగదునిచే నీల్గుట.

క. రవిలోచఁ బ్రాచిఁ నలుగడ, గవములకుం బ్రాఁకి వీరకపు లార్చిరి యా
రవము విని రావణుం డిది, సవిశేషముగా నెఱింగెఁ జారులవలనన్. 45

వ ఎఱింగి యీయాపద గడచివచ్చినప్పుడ రాఘవు లజేయులు కపు లాడినవి యాటలని
విచారించుచున్న ధూమ్రాక్షుండు. 46

క. తలఁ కేల నీకు రాక్షస, కులనాయక ! కపుల నృపులఁ గూల్చెద ననుచున్
వెలవంపి వచ్చె బహువిధ, బలములు గొలువంగఁ బటహభాంకృతు లెసఁగన్. 47

ఆ. ఇట్లు గవని వెడలి యేతెంచి తాఁకినఁ, గపులు చెట్టు లెత్తి గట్టు లెత్తి
వైచివైచి తురగవారణస్యందన, భటులఁ బిలుకుమార్చి పయికిఁ గవియ. 48

శా. ఆధూమ్రాక్షుఁడు ఘోరసింహముఖవాహవ్యూహసన్నాహలీ
లాధారేయరథత్వరోద్ధతుఁడు గోలాంగూలభిక్షాబుభు

ఘాఘావద్విశిఖుండు వచ్చె నడుమం జచ్చెన్ మరుత్పుత్రబా
హాధాత్రీధర మూదలం బడిన రథ్యస్యందనోపేతుఁడై. 49

క. ఆవార్త విన్నయప్పుడ, రావణుఁ డతిరోషభీకరభ్రుకుటిముఖుం
డై వజ్రదంష్ట్రుఁ బంచిన, వే వచ్చె నతండపార వివిధబలములతోన్. 50

వ. ఇత్తెఱంగునం బురద్వారంబు నిర్గమించి మృత్యుముఖంబున వెడలివచ్చు చిచ్చుచందంబునం దోఁచి యవ్వజ్రదంష్ట్రుండు నిజబలంబులం గూర్చుకొని కపులం జుట్టుముట్టి చతురంగంబులం బట్టి సపరశ్వధప్రాసపాశకృపాణాదుల ముంచినం గొంచించక యదలించి వానరవరులు శిలాపాదపాదులం జెండాడి గండడంచిన దానవసేనలు కనుకనిం బఱచిన నపుడు గఱచి తరుచరవ్యూహంబు దెరలించికొని చొరంబడి వజ్రదంష్ట్రుండు యూథాధినాథుల కుఱికి వెంపర నంపరం బఱపి వెంపరలాడుచుం జంపుచున్నం గని యంగదుం డెదిరి యతనియరదంబుఁ గరంబులం బట్టి నేలంగొట్టినం బుట్టచెండుకరణి నెగసి ధరణికి లంఘించి యాదైత్యుండు. 51

తే. ఉగ్రకరఖడ్గ మెత్తి పై కుఱుక నంగ, దుండు వాఁ డెత్తుకైదువు శోడికేలు
పెనఁగిపట్టి మోచేతిపట్టునకు విఱిచి. నడుము తెగవ్రైచె వాని నాయడిదమునన. 52

క. అంత నకంపనుఁ డనువాఁ, డంతకనిభుఁ డసురవిభుని యనుమతి గని య
త్యంతరభసమున సేనా, సంతానము గొలువఁ బటహశంఖము లులియన్. 53

క. వెలికిఁ జనుదెంచె నపుడ, ప్పలభుక్కుల కన్యవన్యఫలభుక్కులకున్
గలనయ్యె నందుఁ బైకొని, గెలుపునఁ గపివీరు లొడ్డగిల దొరకొనినన్. 54

అకంపనుఁ డాంజనేయునిచేఁ జచ్చుట.

పంచచామరము. అకంపనుండు తేరిపై శరానలంబు గ్రాలఁగా
లకంతదోఁగపినాకలీలలం గరంబు గ్రాల సా
యకప్రకాండకృత్తవానరాంగుఁడై వెలుంగఁగా
డున్వకూర్మి పట్టి ముట్టి వానిపుట్టి ముంచె గట్టులన్. 55

ప్రహస్తాదులు వానరవీరులతో ఘోరముగఁ బోరి దోరుట.

వ. అంత. 56

క. అభయము పతి కొసఁగి వెసన్, ద్రిభాగసేనాధిపతి యతిస్ఫురితబలుం
డుభయబలభయదభూరి, ప్రభతోడఁ బ్రహస్తుఁ డాత్మ బలములు గొలువన్. 57

వ. నిర్యాణనిస్సాణధ్వానంబులు మిన్ను చించుకొని చనం దనవెంటం గుంభహనుండును మహానాదుండును నరాంతకుండునుం జనుదేర నుత్పాతంబులకు భీతిల్లక తనధాటకు నచ్చెరువంది రాఘవులు విభీషణుం బిలిచి యితండు రావణుండే యని యడుగునట్లుగాఁ ద్రోచి నడచినం దదీయసేనలుం గోపులు ముంచి వచ్చెం బ్లవంగ

బలంబులు చలంబులం జొచ్చి వియచ్చరులు పిచ్చలింప శిఖరమణిగణఘృణికదంబంబులు చదలం జెదర భుజాగ్రంబుల గిరులు ద్రిప్పుచు నాయోధనాధిదేవతలకు నీరాజనంబు లిచ్చు పోల్కి దెల్పినవారై కరిహరిశతాంగభటాంగంబులు నుగ్గు గావించి రప్పుడు నరాంతకుండు శరధారాసంపాతకంపితాఖిలవనచరుండై వచ్చిన ద్వివిదుండు వానింబట్టి ఖరనఖరధారలం జీరి నొప్పించినంత మహానాదుండు మార్కొనిన వానిం జాంబవంతుం డంతకరాజధాని కనిచెఁ గుంభహనుండు విజృంభించిన నీలుండు సంరంభించి యొక్కయెత్తుటాయి నెత్తి వైచి వాని వధించె నంత. 58

ఉ. మ్రోల సహాయబంధువులు మువ్వురుఁ గూలుట చూచి కార్ముకో
చ్చాలనభీముఁడై రథము సారథిఁ దోలఁగఁ బంచి సాయక
జ్వాలలఁ జుట్టుపట్ల కపిసంఘము నేర్చుచు రాఁ బ్రహస్తునిన్
నీలుఁ డెదిర్చి చంపె నవనీధరశృంగనిపాతనంబునన్. 59

మ. పలభుక్కుల్ హతశేషు లెల్లఁ జని చెప్పం జచ్చెనె లంకలన్
గలసేనాధిపుఁ డింద్రవహ్నిముఖదిక్పాలప్రధాహారి క్రోఁ
తులచే ? నంచుఁ బ్రహస్తు నెంచి దనుజేంద్రుం డాత్మఁ జింతించి కో
ల్తల నేఁ జేసి జయింతు వైరి నని యాత్రాభేరి వేయించినన్. 60

రావణుఁడు యుద్ధమునకు వెడలుట.

ఉ. కూలఁబడెం దిశల్ కుధరకూటము లుర్వికి రాలె నేల పా
తాళము దాఁక వీలె జలదప్రకరోదరముల్ చిరింగె దం
భోళితటిల్లతాశకలపుంజము నల్గడఁ గుప్పగూలె వి
క్పాలురగుండియల్ గరఁగి కాలె విభిన్నహృదంతవీథులన్. 61

వ అయ్యవసరంబున. 62

ఉ. ఎండలఁ జుట్టుముట్టుకొని యేర్చుచు భూరిభుజాసిదీధితుల్
మండఁగ భానుమండలము మాడిన నిప్పటిపోలె నుండ ను
ద్దండహలాహలార్చుల గదా జగదాహుతి కప్పళించున
ట్లొండొరుమీఱుచున్ వెలిఁగి రుగ్రపలాశిపదాతు లెల్లెడన్. 63

క. నడచి హుటాహుటిఁ బూడిచి, విడిచె మహాబిలము నొక్కవిఘుటికలోనన్
బుడమిపొడిగొరిజచెంగుల, వెడలంగా రేఁచి దనుజవీరహయంబుల్. 64

క. దిగనేకపములగుండెలు, పగిలి పడెన్ బ్రథమపటహభాంకృతి ననుచున్
జగతీస్వయంవరమునకు, మగలై వెడలుగతి వెసలె మత్తేభంబుల్. 65

క. పాదవులకు నింగిచాలని, కడఁకంబలెఁ బుడమికిం దిగంబడి నెమ్ముల్
విడువుల్ ద్రవ్వఁగ వెడలెన్, దిడిమిడి డిమ్ములు చెలంగఁ దేరులబారుల్. 66

సీ. కంఠీరవధ్వజాంకవిభాసి రథ మెక్కి, మేఘనాదుఁడు విజృంభించి నడచెఁ
దనతేరు దిగియ వాహనసహస్రము చాలు, టరుదుగా నతికాయుఁ డరుగుదెంచె
సింగపుఁగొదమతేజీరావురవద్రొక్కఁ, బాగ రెక్కి త్రిశిఖుండు దగిలి వెడలె
నెఱుఁగులఁ బులులఁ గారెనుపోతులను బూచు, బండిపై దేహాంతకుండుగదలె
తే. నచ్చరల కభ్రమునఁ బ్రహస్తాదివీర, పరిణయము గర్గఁ దద్వధూవరులమీఁద
సొలయ వీనుల బలధూళి సుంకుచెరుగ, నుగ్రకరిఁ దోలి యూపాక్షుఁ డురవడించె. 67

క. సంభృతపరిఘచ్ఛవిపరి, రంభుఁ డగునికుంభుఁ డుగ్రరథరారజ్య
త్కుంభీనసఘనకేతు, స్తంభుఁడు కుంభుండు మఱియుఁ దక్కినదొరలున్. 68

ఉ. సైరిభవారిభద్విరదశాసనఖడ్గఖరాధిరూఢులై
తారలు బూరగొమ్ములును దప్పెటలున్ బడహంబులున్ బదుల్
నూఱులు వేలు మ్రోయ గవనుల్ వడి వెల్వడి హత్తి యుత్తర
ద్వారమువంకఁ దార యిరువంకలఁ బౌఁజులు దీర్చి రయ్యెడన్. 69

సీ. పంచముఖున కిన్మడించి తోఁచిన దేవ!, మ్రొక్కు లెక్కటిగొను మొదలివేల్ప!
యనరణ్యరాజభోజనపిచండిలబాహ!, కలధౌతశిఖరిలాఘవవదాన్య!
యలకాధిపతివిపజ్జలధిజైవాతృక!, కాలదండకథాసికాభుజంగ!
వరుణకృకాటికావలమానకాలాహి!, వజ్రిలోచనవారివర్ధమాన!
తే. రావణేశ్వర! యని మ్రోల రాజనంది, బిరుదభీషణచాటువుల్ బెట్టు చదువ
మేరుశిఖరంబుఁ దొలిచి నిర్మించినట్లు, తనరునపరంజితే రెక్కి దశముఖుండు. 70

వ. ఇత్తెఱంగున రథారూఢుం డై. 71

శా. క్రాలం దద్దశకంఠు నెట్టయెదురన్ రాకాసు లవ్వేళ హె
గ్గాళుల్ వట్టిరి యూర్పు గాడుపులబుగ్గల్ వొంగి గండోపల
స్థూలాభీలము లై తనర్పఁగఁ దదుద్భూతధ్వనుల్ దాఁకిలో
కాలోకాద్రిగుహల్ ప్రతిధ్వను లొసంగం బోయి ప్రయ్యంబడన్. 72

క. చిందములు పట్టి రింగున, నందున కుడివడి హయంబు లంబుజబంధు
స్యందనము వైచి పడఁగా, నందుకొని పురస్థ మొక్కహర్మ్యము నిలిపెన్. 73

సీ. వనచరేంద్రులకు దిమ్మనఁ దలల్ దిరుగంగ, నిలువున మూర్ఛలు నివ్వటిల్లెఁ
గణతిలెల్లను గాతు కలఁగి దిక్కరులకుఁ, బొటఁబొటఁ గన్నీటిబొట్లు వడియె
బ్రహ్మలోకంబువారలకు వీనులలోన, ఘానించి మొరయించినట్లు యుండె
లచ్చితో నుద్దులెల్లను మాని వైకుంఠ, పతికిఁ బేరెలుఁగెత్తి పలుకవలసె
తే. నమ్ముఖరశంఖపటుకాహళాదికాధి, కారవము విశ్వ మంతయు నాక్రమింప
సేమి ప్రాకువ్వఁగావచ్చు నిత్తరంబు, వాఁడిమి ప్రకాశముగ దైత్యవల్లభుఁడు. 74

క. తనదొరలుఁ పన్ని నిలిచిన, వెనువాకిట నిర్గమించి పృతనాభారం
బున మేదిని నలినలిగాఁ, జనుఁదేరఁగఁ జూచి రామచంద్రుం డంతన్. 75
వ. విభీషణుం బిలిచి. 76

రాముఁడు రావణసైన్యముఁ గని యచ్చెరువడి విభీషణు నడుగుట.

శా. ఊర్ధ్వాజాండకటాహ ముచ్చి చన భూమోభూయరుద్యన్నిజాం
తర్ధ్వానంబులు విస్మయంబు వెనుపన్ మధ్యాహ్నమార్తాండరో
చిర్ధ్వంసం బొనరించుకొంచు నదె ప్రాచిం దోఁచె నక్కోటపై
దుర్ధ్వాంతం బిది యేమొకో యనినఁ జేతుల్ మోడ్చి యాధన్వికిన్. 77
తే. రావణానుజుఁ డనియె నోరఘువరేణ్య !, యాపలుపు దానవేంద్రునిసేన సుమ్ము !
కారు క్రమ్ముమ రోఁజుచుఁ గదలి వచ్చె, నీలధూళినిచోళయై నింగి మోచి. 78

విభీషణుఁడు రామునకు రావణు సామర్థ్యం బెఱింగించుట.

కవిరాజవిరాజితము.—
తెలిసినవాఁడు హుయల్ విలువిద్యను దిక్పరిపాలురదీవులకున్
వెలసినవాఁడు ప్రహస్తుఁడు మానవినీతుఁడు సైతనరాణువకున్
గలిగినమంత్రి తదీయభుజాబలగర్వకథల్ మననీలునిచే
వెలిసిన నన్నగు లాత్మ సహింపక వెల్వడెఁ బంక్తిముంఖుం డనికిన్. 79
వ. అవ్వీరుం డవార్యశౌర్యుం డయిన తెఱం గెఱింగింతు నవధరింపుము. 80
శా. ఆదిం బన్నగరాట్పవిభంజనులలో నన్యోన్యసామర్థ్యసం
వాదం బొక్కటి పుట్టి చిల్వదొర దేవగ్రావముం జుట్ట వి
చ్ఛేదింపంగఁ బ్రతిజ్ఞ వల్కుకొని వీచెన్ గాడ్పు దానన్ దిశల్
దూదుల్ దూలినయట్ల తూలుటయు నింద్రుం డాదిగా దిక్పతుల్. 81
సీ. కంపించి శేషునికడ కేఁగి యోభోగి, కులనాథ ! యీయద్రికూట మొకటి
వైవవే యీమహావాతూలవరువాత, వరువాత నినుఁ బ్రతివాసరంబు
తలఁచి యేము భుజించెదము గాని యంతట, గానిపోఁడీభూతఘాతుకుండు
నావుడు నతఁ డొకింతఫణాగ్ర మెత్తిన, విఱుగ విసరి యిందు వేసెగాడ్పు
ఆ. లంక యయ్యెఁ దదకళంకభూధరశృంగ, భంగ మంతనుండి బలిగృహంబు
విడిచి వచ్చి విడిసి రిదరి మాలి సుమాలి, మాల్యవంతు లిచట మనుజనాథ!. 82
ఆ. విష్ణుదేవుచేత వెస మాలి పస మాలి, కడును మాలి యొడలి తొడుసు మాలి
పొలియ బలిని జేరెఁ బూర్వస్థితికి మున్ను, లేమి మాల్యవంతుఁ డోమహాత్మ!. 83

ఉ. రక్కసు లుక్కడంగి చన రాజయి రాజ్యము చేసి రాజరా
జిక్కడ వచ్చి నాఁటిమొద లిప్పటి నంతఁ బులస్త్యపుత్త్రకుం
డక్కడ మాల్యవత్తనయయందుఁ గనెన్ మము మువ్వురన్ దిశల్.
పొక్కఁగఁ జేసి యుగ్రతపముల్ దశకంఠుఁడుఁ గుంభకర్ణుఁడున్. 84

సీ. జలజసూతిమదగ్రజులకుఁ బ్రసన్నుఁడై, యడుగుఁ డిష్టవరంబు లని వచింప
నిద్ర వేఁడుకొనియె నిర్దయత్వము వేఁడి, కొనఁ బోయి వాతప్పి కుంభకర్ణుఁ
డీరావణుఁడు మర్త్యు లేలెక్క? యని తక్కు, వారిచేఁ జాకుండ వరము వడసి
యేఁగుదెంచి కుబేరు నియ్యూరు వెడలంగఁ, గొట్టి తాఁ బట్టము గట్టుకొనియె
తే. నతనిపుష్పక ముపదఁ గా నందుకొనియె, వాసవాదులఁ గమతులఁ జేసికొనియె
నిరువది యినుపకంబాలయెత్తుమేడ, నినయ బాహులఁ గైలాస మెత్తిపట్టె. 85

తే. ఇతఁడు మూఁడుకోట్లు నేఁబదిలక్షలు, వత్సరములు హరునివరమువలన
నుండువాఁడ కాఁడె యొకవృద్ధవిప్రుఁడై, వచ్చి శౌరి మోసపుచ్చెఁ గాక. 86

క. కోఁతి యని తెగడె వలిమల, కూఁతున్ నందిమొగ మందికొని యిట్టిదివో
క్రోఁతి యని నవ్వెఁ గడపటఁ, గోఁతియుఁ గ్రోతియును జేటగుట గనిపించెన్. 87

క. పాటించి నారదాదుల, పాటలపైఁ జూపఁ డితఁడు బందీదివిష
త్పాటలగంధులకొందల, పాటునఁ బలవించురొదలపైఁ గల ప్రేమల్. 88

వ. అని యిత్తెఱంగున విభీషణుండు నిజాగ్రజుం డయినరజనీచరరాజు సామర్థ్యంబు
నౌద్ధత్యంబు నభివర్ణించిన విని విభుండు విస్మితుండై వీక్షింపుచుండె నయ్యవసరంబున.

సీ. పెరికి కుత్తుకలకు విరివిబల్లాఁకులు, గదలుగాఁ గొని మ్రోలఁ గదలువారు
ముఖరఖురీవారిమో చేతులకు జాఱఁ, గరముల గిరులెత్తి కదలువారు
నేనుంగు తేరు తేజీ నిల్చునే? యంచుఁ, బిడికిళ్లతో వార్చి పిలుచువారు
నావచ్చు రిపులవాహనములే సమరసా, ధనములు తమ కంచుఁ దాఁకువారు
తే. నేరుపు నాల్గుపాఁజులై యెప్పు డెప్వ, డుర దురం బనుచున్నవానరులఁ జూచి
లినదొరలతోడ నొక్కించితటవు నన్నుఁ, జూడుఁడీ యని దశకంఠుఁ డాడె నపుడు.

సుగ్రీవుఁడు రావణు నెదిర్చి మూర్ఛిల్లుట.

ఉ. పైఁడిరథంబుతోఁ బ్రళయపావకపట్టము నేఁడు కట్టుకో
న్నాఁడో యితం డనం గనలునం గనుగ్రుడ్లు గవల్చి కాయుక్రొ
వ్వేఁడిమిచే దిగంతములు వెచ్చపడన్ బలభేదిమీఁదిమా
ట్కేఁ డతఁ డొక్కఁడున్ గడువడిన్ గదియం[illegible]పిరా జుదగ్రుఁడై. 91

క. ఒకపాదపంబు కేలం, బెకలిచికొని యెదుర భిదురభీకరబాణం
బొకటి యాతఁ డేయ నగ్గా, టికి నినజుఁడు పడియెఁ జెట్టు లేచెం బయికిన్. 92

వ. ఇత్తెఱంగున సుగ్రీవుండు మూర్ఛిల్లిన నుల్లంబుల శోకక్రోధంబులు గ్రమ్మం జిమ్మరేఁగి.

రావణుఁడు గజాదివానరవీరులను మూర్ఛ నొందించుట.

క. గజగవయగవాక్షాదులు, గజిబిజియగ నలుఁపులు చెలఁగఁ గదిసి గురుగిరి
ప్రజములు గురియఁ గనుంగొని, రజనీచరరాజు రౌద్రరసవివశుం డై. 94

చ. శరశతకోటులం దొరఁగు శైలములం జూఱునుగ్గుచేసి వా
నరు లపు డెంద తేర్పడి రణం బొనరించిరి వారి నందఱన్
బరిఘపరశ్వధాదుల సబాలుగ మూర్ఛ మునుంగఁ గ్రమ్మి మ
చ్చరములుఁ మాని యుండుఁ డీఁకఁ జచ్చినయట్లని నవ్వి యార్చినన్. 95

క. పట్టినగట్లుం జెట్లుం, గట్టెదురన్ వైచి మరలి గట్లుం జెట్లున్
బట్టఁ బ్లవంగానీకము, లట్టిట్టయి కలఁగఁబడి భయభ్రాంతములై. 96

వ. అప్పుడు. 97

చ. బలములపాటు దాయ తలపాటును జూచి పుడద్దపాటుకో
ల్తల కోడ బాటు లెస్స యని లక్ష్మణుఁ డన్న యనుజ్ఞఁ గాంచి న
ల్కాలములఁ గాసె గట్టి జడలన్ సికవేసి వెడందవిల్లు న
మ్ములపాదిదోయి దాల్చి విలు మ్రోయఁగఁ జేయుచుఁ బోరఁ బోవఁగన్. 98

హనుమంతునిచే రావణుఁడు మూర్ఛిల్లుట.

ఆ. తలకడచి సమీరతనయుఁ డుద్దశకంఠుఁ, దారసిల్లి యేమి దనుజనాథ!
క్రొత్తయిండ్లు గట్టుకొంటివే? నేఁ జూమీ, నాఁటివాఁడ మఱచినాఁడ వేమొ? 99

ఉ. ఎక్కటిఁ గానకేకొక బిగియించితివేమి? సహాయసేన న
ల్లక్కడఁ బెట్టి నీయొకనియాగడ మిందఱిగోడు నైన నేఁ
డక్కటికంబు పుట్టెనో? మహాగుణమే యిది? నిక్కమైన నీ
మిక్కిలి మూఁకనెల్లఁ గునిమించక చావవుగాని రావణా! 100

వ. అనవుడు నద్దశకంఠుండు హనుమంతుం జూచి. 101

తే. ఏమతినవేళఁ గాఁ జూచి యెలుక యొకటి, దిగదిగన వచ్చి ప్రమిదలో దీపకళిక
కఱచికొనిపోయి ముంజూరు కాలఁ బెట్టి, నట్ల యైనది యైన నేమయ్యె నోరి? 102

ఉ. మీదొర మేదురాగ్రహసమేతుఁడు సూర్యసుతుండు దేవతా
సూదనబాణవేగమున సొమ్మసిలెం జెవిలోన సొంటికో
మ్మూఁదినవాఁడ వైతివె? యయో! యిటువంటివె భృత్యకృత్యముల్?
గా దనిపించుకోఁ దడవు గాదుర వానర! యెందు నావుడున్. 103

క. నిను వరియింపఁగ నున్నది, యినతనయునిమూర్ఛ వచ్చి యిపు డనుడు నతే
మును నీసత్త్వ మెల్లం, గొనని న్నొకపెట్టుఁ జూచుకొనియెద ననినన్. 104

క. బంటికలు దన్ని పైఁబడి, గుండె లగలఁ బవనసుతుఁడు గుద్దిన బాహా
దండములు పాఱఁ జాచి య,త్తండు వడిం బోరగిల రథంబ ద్రువంగన్. 105

క. పడి మూర్ఛిలి యొక్కించుక, తడవునకున్ లేచి మఱియుఁ దల తిరిగిపడన్
బడఁబోయి నిలిచి పవనజుఁ, బిడికిట మూర్ఛిల్లఁ బొడిచి పిలిచె న్నీలున్. 106

నీలుఁడు రావణుతోఁ బోరుట.

వ. అంతం దశాని మార్కొనినయ నంత హనుమంతుండు మూర్ఛదేఱి తనకన్న మున్న తెలిసి సేదలు దీర్చుకొని జగడంబునకుం దివురురవితనయప్రముఖులం గూడుకొనియె నప్పటికి నీలుండు కయ్య మందుకొని పెనంగు చునికిం దమకుం దఱియ నుఱికి దొమ్మి సేయం దగవు గా దని చూచుచుండి రయ్యెడ రావణుండు. 107

క. అబ్బురపుటంపబోనన, నిబ్బరపుంగడఁక యుడిపి నిలిపెన్ వలచే
గుబ్బలితో బొబ్బలతో, బెబ్బులివలె వచ్చునీలు భిదురాభీలున్. 108

ఉ. ఇట్టటు మెట్టనీక యసురేశ్వరుఁ డీగతి నడ్డపెట్టినం
బట్టిన గట్టువైచి యతిమాత్రతనూకృతగాత్రుఁడై తనుం
జుట్టినయంపపెండె మొకచొప్పున వెల్వడి మేను వెంచి క
న్పట్టి ప్రభంజనప్రియునిపట్టి దిశల్ నడఁ గూఁక వెట్టుమున్. 109

వ. గుప్పునం గకుప్పతి భయంకరుపైఁ గుప్పించి. 110

క. పిడ మెక్కఁ గొడుగు నొక్కన్, మెడ ద్రొక్కం గ్రింద నక్క మీఁద న్నిక్కన్
జడిముడి ముడివడు నొడువుల, దడపెట్టుం బలలు మెట్టు దవడలు గొట్టున్. 111

క. ఆలో నాలోకించిన, వేలుపు లయ్యసుర చెవికి వినరా నౌరా !
నీలా నీలా వెంతయు, మే లని యచ్చెరువుపడుచు మెచ్చిరి యతనిన్. 112

తే. అప్పు డమరారి మదిఁ గోప ముప్పతిల్ల, గిరిశర మేసెఁ గాలిపా కాలు మనుచు
నస్త్రశిఖినీలునకు విమోహంబ యొసఁగెఁ, బగరపనుపునఁ గొడుకుపైఁ దెగునె తండ్రి?.

క. ఈలీల న్నీలుఁడు మూ, ర్ఛాలసుఁడై వ్రాలి లేచునంతటిలో వీ
రాలాపముఖుఁడై రాఁ, గా లక్ష్మణుఁ డద్దశాస్యుఁ గని మార్కొనుచున్. 114

ఆ. అపుడు మించి మించ నాడినమాటల, కెన్ని యక్షరంబు లన్నిశరము
లసురనోళ్ల గ్రుచ్చె నతఁడు నయ్యమ్ములఁ, గొఱికి యుమిసి పెక్కుకోల లేసె. 115

వ. వెండియు నయ్యిరువురుం బరస్పరజయాభిలాషంబున. 116

క. మోఁగుచుఁ దూపులు తూపుల, నాఁగుచు దుస్తరశరక్షతారుణవారిం
దోఁగుచు మూర్ఛాదశలం, దూఁగుచు రేఁగుచుఁ బెనంగ దొరకొని రాజిన్. 117

రావణుశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట.

ఉ. ఆత్తఱి లక్ష్మణుం డొకమహావిశిఖంబునఁ దూపుతోడ వాఁ
డెత్తినవిల్లు ద్రుంచిన బళీ! యని విశ్వవిధాయిదేవతా
దత్తమహోగ్రశక్తి తనదక్షిణపాణి నతండు పూని యీ
మిత్తికిఁ గూడుగాఁ గనెఁ జుమీ నిను నీజనయిత్రి లక్ష్మణా! 118

చ. అని యటు చెప్పి త్రిప్పి వెస నార్చుచు వేసిన నయ్యసాధ్యసా
ధనము నినాదనిష్ఠురము తాపధురీణము నిర్భరప్రభం
జనభరితంబు దివ్యశరజాలనిరోధనిరాసకంబు దో
ర్ధనురమితప్రహారకుపితంబును నై తనుఁ జేరి గ్రుక్కినన్. 119

తే. ఱొమ్ము గాఁడిన సౌమిత్రి దిమ్మ దిరిగి, పుట మెగసి కేలివిలుజాఱి బోర మోవఁ
బడఁగ శేషాంశ మైనయాభవ్యశీలు, ధరణి తలఁ దాల్చె మేలు కృతజ్ఞురాలు. 120

వ. ఇట్లు మూర్ఛావివశుం డై నేల వ్రాలియున్న యన్నరనాథకుమారుం గొనిపోవువాఁ డై
వాసవారి తేరు డిగి యెత్తం బోయి తత్సద్రక్షకంబై విష్ణుతేజం బున్నకతంబునఁ గద
లింపలేక వితాకుం డై తనలోన. 121

క. మును వెండికొండ తూఁచిన, తునుకోలగవా మదీయదోర్దండ మితం
డన నెంత యిన్నిచేతులు, వెనువెనుకకె వచ్చె నెత్త వెక్కసపడుచున్. 122

ఉత్సాహము. అంచు నెంచుకొంచు నుండ ననిలజుఁడు తటాన నే
తెంచి తల తలంగ రోరి దిట్టకూళ! యంచు గ
ద్దించి గ్రుద్ది యద్దురాత్ముఁ డ్రెళ్లఁ ద్రోచి లక్ష్మణుం
గొంచు నరిగి డించె భానుకులవరేణ్యు చెంగటన్. 123

క. నక్తంచరుఁడును రఘుపతి, భక్తుని గుద్దున ధరిత్రిపైఁ బడి పిదపన్
రక్తంబు గ్రక్కికొనియు వి, రక్తుఁడు గాకపుడు లేచి రథ మెక్కి వెసన్. 124

వ. బవరంబునకుం దివురు చుండె నట సుమిత్రాపుత్త్రునురంబు దూఱినశక్తియు నతండు
వైవశ్యమగ్నుండై యుండంజేసి తిరిగి పోయి రావణుం జేరె నప్పుడు. 125

రామరావణయుద్ధము.

ఉ. తాదృగవస్థ నున్న తనతమ్మునిఁ జూచుచు దాయఁ జూచి యరా
రా! దనుజాధమాధమ! దురాగతముల్ కొన కెక్కె నంచు నీ
తాదయితుండు కట్టలుకఁ దమ్మికనుంగవ యెఱ్ఱఁ జేసి బ్ర
హ్మాదులఁ జొచ్చినన్ విడుతునా? యిఁక నీని వధింతుఁగా కనిన్. 126

తే. అని పలికిన వీరసన్నాహ మలవరించి, హనుమదంసాధిరూఢుఁ డై యనికిఁ గదలె
రక్కసుల ఱేఁడు నెదురుగా రథము దోలె, నాగలువాహనకపిలోకల్ వగులఁ దాఁక.

వ. ఇత్తెఱంగున నొత్తరంబై జగత్తు లుత్తలపడ నొత్తి వచ్చిన యత్తేరిమ్రోలఁ గోస
లేశ్వరకుమారుండు. 128

క. అభ్రంకషరథకపి చిత్ర భ్రమణంబుల వెలింగెఁ బ్రళయాంతక ఫా
లభ్రాజిష్ణుభ్రుకుటీ, విభ్రమ ధౌరేయ మైనవిల్లుం దానున్. 129

మానిని. రావణుఁడేసె శరంబుల ఘోరతరంబుల నేరి తరంబులునుం
గా నవి తాఁకినఁ దాళుకొనం బెనఁగం బవికల్పము లల్పములం
బోవనిపాటివి పావనిచిల్లులువోవఁ జలింపఁ డతండును గ్రొం
బూవులతోఁ బొడవైతగుఁదాసనపుంబొడచందమునం బొలిచెన్. 130

సీ. దశరథాత్మజుఁడును దనదిట్టతత్తడి, నెత్తుట జొత్తిల్లి నెఱకుగాఁడ
నేయుట కలిగి కట్టెఱ్ఱచూపులఁ జూచి, యొడుపీఁథియురుల విల్లుఱుమఁబెట్టి
విశిఖంబు లేయ విద్వ్యపదిష్టత్రుటనంబు, లవి యమేయజ్వాల లలమఁ బొదివి
పగ భస్మ మయ్యె గట్టిగ నిప్పు డన సవా, హనసారథికముగా నరద మెరియఁ
తే. జేయ బూడిదప్రోవులై చిన్నవోయి, కానఁబడెఁ గంటె నిశ్శేషగళితతప్త
దశమకుటకాంచనద్రవధార లున్న, తనువుతో రిత్తతలలతో దనుజరాజు. 131

క. ఇలు కాలి కూల నిట్టక, నిలిచిన నిట్రాడువోలె నిజరథ మటులం
బొలియ న్నిలఁబడి రాకా, సుల ఱేఁ డుండుటకు నగుమఁ జూచిరి వేల్పుల్. 132

వ. కౌసల్యాకుమారుండునుం బంక్తిముఖుని వీక్షించి. 133

రాముఁడు యుద్ధశ్రాంతుఁ డగురావణుని లంకకుఁ బుచ్చుట.

క. ఎఱకలు నఱికినఁ గొమ్ములు, వెఱికినఁ బోలేనిగిరిని బెగడినకరి ని
త్తఱిఁ దలఁపించెదు తేజం, బఱి యింత యవస్థ వచ్చెనా నీ ? కకటా !. 134

చ. అధియునుఁ గాక గంధకరియాకృతి రేపటిఁ బట్టి యెక్కటిం
గద కపిరాట్సుమాకదళికావనవాటిఁ బెకల్చి యాడి తిం
తదడవుదాఁక దూఁపటిలినాఁడవు కయ్యముసేయ నెల్లి వ
చ్చెద విపు డేమి దప్పె ? నిలుచేరి సుఖంబున నుండు నేఁటికిన్. 135

లక్ష్మణుఁడు మూర్ఛఁదేరుట.

వ. పుత్త్రమిత్త్రకళత్త్రాదులతో విభవానుభవంబున నున్న నిన్ను నీయధర్మంబె దరిద్రొక్కెం
చెంగదాయని యానతిచ్చి తద్దయానిధియతనిం బొమ్మని యనిచి హనుమదంసావతరణం
బొనర్చి వేంచేసి యనుజునిం దేర్చినఁ బౌలస్త్యుండును నచట నుండక చనుచో వన
చరులు తన్ను వెన్నుదగిలి దుమ్ముతోలించి చల్లువారును జప్పట్లఁ జఱచువారును నడ్డం
బరిగి వెక్కిరించువారును నై చేరిచేరి కేరికేరి నవ్వ నందఱం జేవిసరులం జెదరం జేయు
చుం బరాభవఖిన్నుండును దయాపన్నుండును నై వేఱొక్కతేరెక్కి పురంబు
చొరంబఱచి తననగరివాకిట నరదంబు డిగ్గి యాప్తపరివృతుండై పోయి యేకాంత

మంటపంబునం గూర్చుండి కొండొకసేపు చింతించి కుంభకర్ణుం డుండఁ గుఱుకుర విచారణంబులేల? యని యతని లేపికొని తెండని యనిచిన ననేకులు యూపాక్షాదులు భక్ష్యభోజ్యాదులు పట్టించుకొని చని దివ్యమణిమరీచిస్ఫారితతటిద్వారం బైనతదీయ శయనగుహాద్వారంబుఁ జొచ్చి పోవంబోవ. 136

రాక్షసులు కుంభకర్ణుని నిద్ర లేపుట.

సీ. తాత్కాలికతదీయపూత్కారమారుతం, బెత్తి వైచినఁ దూలి యెల్లవారు
వచ్చి వాఁకిటఁ బడి వక్షంబు పగిలిన, వాఁడుఁ గేలిలికిన వాఁడుఁ గాలి
కీలువోలంగ మొగ్గినవాఁడు మొనముక్కు, చెక్కుఁబోయినవాఁడుఁ బ్రక్కయెముక
మురిసినవాఁడును మొగము దోఁగినవాఁడు, నై నొచ్చి యల్లన నలపు దేటి
తే. గవ్వారముఁ గ్రమ్మఱఁగఁ జొచ్చి కడలఁ దప్పఁ, దెరువు లిడికొని తలయంపిదెసకుఁ జేరి
యనిఁ గపులఁ దారుజూవ నేట్లాడునంత, లేసి ఱాలెత్తి వ్రేసియు లేపలేక. 137
ఆ. ముక్కుఁ జెవులు నోరు ముష్వవు రసురల, నూర్పు వెడలకుండ నెత్తిపట్టఁ
బనిచి కడుపుమీఁద బండులు దోలించి, రిటులు దోలఁగా నొకింత దెలిసి. 138
వ. కనువిచ్చి చూచి లేచిన వానికిం బొట్టనిండఁ దిండివెట్టి వేయికడవల కారనుపోతుల నల్లకలిపినకల్లు దప్పికి నిచ్చి తృప్తునిం జేసిన నతం డతిమాత్రవిపులవృత్తారుణతారకంబులు ఘూర్ణమానంబులుగాఁ గదలి గవి గ్రక్కదల హుంకరింపుచుం దనులేపిన పని తెఱింగు యూపాక్షాదులచే విని వెడలి విపణివీథి నేతేర నాతని పొడవు కోటలోపలి బలీముఖులు గనుంగొని కనుకనిం బఱవం దొడంగి రిట్లు కుంభకర్ణుం డన్నకొలువునకు వచ్చి యతనికిం బ్రణమిల్లి దేవా! నన్నుఁ దెలివితెమ్పుట యెందులకు నానతిమ్ము. 139

కుంభకర్ణుఁడు రావణానుజ్ఞాతుఁ డై యుద్ధమునకు వెడలుట.

క. నాకముఁ గూల్చుటకో ? భూ, లోకముఁ గాల్చుటకో ? యురగలోకము నీఱుం
గైకొల్పుటకో ? నాకు న్వ్యాకొల్పెడుకోఁతిపోరు వాక్రువ్వకుమీ. 140
వ. అనవుడు మనఃఖేదంబు మఱచి మందోదరీమనోరథుండు. 141
క. నాచేసికొనిన నేరమి, నీచేతుల మఱుఁగుఁ జొచ్చి నీఁగెదఁ గృపనా
రాచానలకృతవేదనఁ, బాచె న్భవదీయవచనభంగులు నాకున్. 142
వ. మకుటంబులును మరల మస్తకంబులకు వచ్చినయవియు మత్కృతంబులెల్లఁ జెల్లించెదవుగాక నీవేమి విభీషణుండవే విడిచిపోవుటకు? నని యంతయు సూచించిన విని యతండు కటకటంబడి పాకశాసనప్రముఖప్రతీక్ష్యసేవావసరుండ వై యుండు నీకా యీకాతియ? రావణేశ్వరా! నానిదురగదా యింతకుం దెచ్చెఁ దెచ్చుం గాక తజ్జా

ద్యంబు భవత్ప్రేషితులచేతం గొంత దీఱెఁ గడమఁ గపులు దీర్చెదరు తదీయ భుజా
పర్వతపాదపాదిపాతంబులచే లెస్స మేలు కాంచినపుడు నీకు నిర్బంధాపాది యైన
పగ మామకజఠరానలంబున జీర్ణం బయ్యె నని నమ్ము ముష్టికంబు విడువు మని
పలికి యగ్రజానుజ్ఞాతుండై కదలి పురంబు వెడలివచ్చు వానిం జూచి రఘువీరుండు
విభీషణుం బిలిచి వీఁ డెవ్వండు వియద్వలయపటకుటీరంబునకుం జాలినయొంటి
కంబంబు వలె నున్నవాఁ డని పల్కిన దేవా! యితండు కుంభకర్ణుండు దశముఖుని
దాసినవాఁడు దీర్ఘదేహుండు పుట్టినప్పుడ పొట్టచిచ్చునకునై జగదఖిలజంతుక్షయం
బొనర్ప నేర్పడిన నెదుర్పడి పురుహూతుండు చేతివజ్రాయుధంబున వైవ నది
బొమ్మున నొడ్డి వమ్ముపోవం జేసి చౌదంతికొమ్ములు గురుసులకు విఱిచి దానం గొని
వైచి యవ్వాసవుం దఱిమెఁ బ్రపంచపరితాపం బొనరించి బ్రహ్మశాపంబు గాంచె
దానం జేసి యితండు నిద్రించుట కాఱు నెల లాహారవిహారంబులు గాంచుటకు
దినద్వయంబును నై యుండు నిన్నిద్రాళువు మితినిండక మేల్కన్నం జెడు ననియుం
బరమేష్ఠియై పలికినాఁడు నేఁడు బలాత్కారంబున లేపి పంచినం జనుదెంచినాఁడని
విభీషణుండు విన్నవింప విభుండు వెఱఁగంది చూచుచుండె నంత. 143

కుంభకర్ణయుద్ధము.

సీ. కదియ ముట్టినకుంభకర్ణునిపైఁ గపుల్, సంఫుల్లభూరిభూజములు వైవ
నతనివక్షఃగపీఠి నవి చూర్ణమై మరం, దరసంబు జిగటమై విరులు నిలిచి
పూవుగట్టున గందవొడివోలెఁ బరిమళ, భరితమై నెఱయ వా రరిది యనుచు
గట్టెత్తి వైవ మోఁకాళ్ల మోఁచేతులఁ, దుమురుగాఁ దట్టుచు దూఱి యతఁడు
ఆ. వైచుకొనఁగఁ జొచ్చె వదనబిలంబులో, నరక యొడిసి యొడిసి యూథపతులఁ
గాయభీరువులు దదీయకర్ణఘ్రాణ, వివరమార్గములను వెడల వెడల. 144

వ. ఇది గాదని యయ్యఖిలభీకరుండు దండుమీఁదం బడి పది నూఱు వేయి మొదలైన
లెక్కలతో నెక్కువతక్కువం జిక్కినకొలంది కపులం గరంబులం జమిరి పిసికి ముద్దలు
చేసి సవ్యాపసవ్యంబుల వైచుకొని మ్రింగం దొడంగిన ముంగలిమూఁకలు వెఱచఱిచి
పఱచినం గని కనలి యనిలతనయాంగదగవయద్వివిదశరభశతబలిగజగవాక్షాదివృక్ష
చరశ్రేష్ఠులు భూయిష్ఠమాత్సర్యంబులం బైకి లంఘించిన జంఘాజానుజఘనభాగంబు
లను వీఁపుల మూపులం జాఁపుచేతులం జెవులం జెక్కుల ముక్కుమీఁదనుం గలయఁ
బ్రాఁకిన నతండు గొండొకవడి నిండువనంబు తోడికొండవోలి 'పవంపడి యొడలు
జాలించి తూలించినం జాలించక ముంచుకొని ముందఱం బిఱిందిపంకను పలపలం దాప
లం బోనీక పొదివిన నుఱికి పిడికిటం బొడిచియుం దిరిగి మోచేతులం గ్రుమ్మియు నొరగి
యూరతన్నులు తన్నియు నఱచేతం బఱచియుఁ బెడచేత నడిచియు నంపఱం దూఁగి

యాడం జేసినం గని యోసరింపక వానరరాజకుమారుండు మాఱుకొని యొకటిం గొని నం గినిసి నిశీథినీచరుం డద్దండిదోరయురంబు శూలంబునం బొడిచి వెల్లకిలం ద్రోచినం బోయెఁబోయెం దీఱెఁదీఱెం బని యని వనచరసేన దీనాననయై పెదవులు దడుపుచు నుండె రక్కసుం డక్కపిరాజు చచ్చెనే యని తమకేనికిం గానుక వట్టువాఁడై కొని పురంబునకుం బోవుచు నుండె నాంజనేయుం డాచకితకపులతోఁ బతి మూర్ఛితుం డింతియ తేటి యస్మదోన్మత్తునువ్వెత్తున మోసపుచ్చి వచ్చుం జూచు చుండుండు వేఱొండు గారా దటులైన వీనిం గొట్టి విడిపించుకొనం జాలనే? విభుం డభిమాని తానే విడిపడుంగాక యని యొప్పం జెప్పుచుండె నంత. 145

ఆ. కోటలోనఁ బోవుకుంభకర్ణునిమూపు, మీఁదివాఁడు దేటి మిహిరసుతుఁడు
లంక యిది వియత్తలం బిది నడుమ నా,యునికి యెందుమీఁద నొక్కొ యెఱుఁగ.

క. కయ్యంపువేళ గాదని, యయ్యెడఁ దలపోసి తెలిసి యైనర్థ మెట్లో
యయ్యో నగుంగా కిపుడీ, దయ్యమునకు బుద్ధి చెప్పి దాఁటెద ననుచున్. 147

ఆ. అసురభటులయార్పు లడుగువట్టి చనంగ, నతని చెవులు గూబ లంటఁ బెటికి
ముక్కు గొఱికికొని దుముక్కునఁ దనసేన, సరస కుటికి రామచంద్రుఁ గాంచె. 148

ఆ. దశముఖానుజుండు దనకర్ణఘోణల, వ్రేల్గఁ గుమ్మరించు మఁదురు నెత్తు
రెల్లపొడవుఁ గడప నెఱసంజఁ బడమటి, మిన్ను వెలిఁగినట్లు మేను వెలుఁగ. 149

వ. గిరుక్కున మరలి వీడు వెడలి తనబ్రతుకుమీఁద నుమియుతెఱంగుదోఁప విలూనఘ్రాణ గళితంబై వాతెఱను వచ్చు నెత్తురు తుప్వతుప్వన నుమియుచు పక్షోవీరపరివృతుండై కవిసినం గని కపులు తెంపుచేసి తనగుంపుమీఁదం బడిన నతం డాసందడికయ్యంబులోనఁ దనవారు వారివా రనక దొరికినవారి నెల్లం దునుకలు చేసి బొక్కుచుం ద్రొక్కుచు నెక్కడ నున్నవాఁడు విరాధవిరోధి? యనుచు వలకేల ముద్గరంబును డాకేల నొక్కతిరువునుం గైకొని డీకొని సౌమిత్రియేయు నేటులు దనునాటిన గీటుగొనినపాటి గాక పోకకు నిక్కక్కం బోక రాకాసిం దునుముతూపు కల్గునొకో! యని వేల్పులు వెక్కసపడి చూడం జేరువాడుచుం జేరంబోయి రఘువీరునితో ని ట్లనియె. 150

రాముఁడు కుంభకర్ణుఁ జంపుట.

క. కలతూపు లేవి యేయుము, పలుగుట్టుం బుడక లివియె పార్థివ! నాకుం
బలుక్రోఁతులు దంష్ట్రాంతర, ములలోఁ జిక్కుకొని యూడిపో విదె యెపుడున్.

వ. అని పలుకునంత. 152

క. తరుముద్గరభరితతదు, ద్ధురతరసవ్యాపసవ్యదోర్దండములన్
ధరఁ గూల్చె రఘువరేణ్యుఁడు, మరున్మఘవదేవతాకమహితాస్త్రములన్. 153

వ. అక్కలుంగవప్రక్కం జిక్కి మక్కినమర్కటులు రక్కసులు పెక్కండ్రు గల రది
యట్లుండె సందిళ్లకొలందులకుం దెగినయమ్మోళ్లు రెండు నతం డార్చియెత్తినం జిల్లునం
జిమ్మనగ్రోవులం బారుతీరున నెగయురుధిరధార లూర్ధ్వలోకంబులం దడిపికొనుచుం
బోయె నప్పు డప్పుడమి ఱేఁడు వైడందవాఁడితూపుల నతనికాళ్లు కత్తిరించి య
య్యుత్తరము నొత్తరముం గుఱుచపఱిచిన నవుడుగఱచి హుంకరణభయంకరుం డై
మ్రింగ నప్పళించు నద్దానవుండు. 154

క. తొంటినడ గుంటువడినం, బంటుతనము గుంటుపడక పరుషధ్వనితో
మింటికి నిమ్ముగ నంగిటి, గుంటదనుక నోరుదెఱచికొని యున్ముఖుఁడై. 155

వ. జరిగి జరిగి గిరి గదలివచ్చుగతి వచ్చునో నచ్చెరువంది పరేతరాజశర మరింబోసి యారా
కాసి కేలినిగళంబునకుం బూన్చి తెగనిండఁ దిగిచి జగతీవల్లభుం డేసె నంత. 156

మహాస్రగ్ధర. తెగి తన్మస్తంబు దంష్ట్రాధిధిగతధగధగద్దీప్తలిప్తాభ్రమై వ
క్రగుహాగర్జావశేషోద్గగనచలితగంధర్వవిద్యాధరం బై
నగరప్రాకారకేళీనగశిఖరసరత్నస్ఫురచ్చంద్రశాలల్
పగులంగాఁ దాఁగి కొంచుం బలువడిఁ జని తత్ప్రాంతపాథోధిఁ గూలెన్.

క నడుమొండె మదియు నతనిది, కడలికి సగము పడి యొకసగం బిలఁ బడ నం
దడవులుఁ గొండలుఁ గ్రోఁతుల, తుడుములుఁ బెక్కుపరియె తుత్తుము రయ్యెన్.

వ. అత్తఱిం బరమానందభరితు లై దివ్యులు దుందుభులు మొరయింపుచుం బుష్పవర్షం
బులు గురియించి జయజయశబ్దంబులతో రఘువీరుం బ్రశంసించిరి తప్పిపోకకుం దప్పి
నిలిచినతరుచరులు తలలు పట్టి చూచుకొనిరి యంత నచ్చట రావణుండు నిజానుజవధ
ప్రకారంబు హతశేషనిశాచరులు దెలుపక తొలుతనె యతనితల వీటికిం దాఁటిపోవుట
చేత నెఱింగికొనియె. 159

రావణుఁడు కుంభకర్ణమరణమునకు శోకించుట.

క. వినమిన్ విచికిత్సాయుత, మనస్కుఁడై యుండి యుండి మఱి వెనుకం దా
వినియున్ విచికిత్సాయుత, మనస్కుఁడై యుండె నురక మ్రాన్పాటొదవన్. 160

వ. వెండియు నతండు తమ్మునిం దలంచి తలంచి యెలుంగెత్తి పిలుచుచుం దజ్జయంబు
లుగ్గడింపుచు హా! యనుచు నేలం బుడుకుచుఁ బొరలుచుఁ బెక్కువగలం బలవించు
చుఁ దనతోడంగూడఁ బుత్రమిత్రకళత్రాదు లడలి యడలి తమంతన తాలిమిఁ దెచ్చు
కొని తనుం దెలుపం జొచ్చినం దేఱ నేరక యూరక పొగులుచు విభీషణునీతివినక చెడితిం
గా యనియుం బుద్ధిచెప్పినప్రహస్తుని ప్రాణంబులు గొంటింగా యనియుఁ గడపట
నీలావు నమ్మితిఁ గా తమ్ముఁడా! యనియుఁ వాపోవుచున్నం జేర వచ్చి త్రిశిరుండు దేవ!

నీవంటిమానధనున కిది పాటియే ? యొప్పనివారు నవ్వని న్వెతలు తలపోసికొనం
బాడియె ? నీ కెదు రెవ్వండు ?. 161

సీ. విధివితీర్ణం బైన విశిఖంబు విఱిగెనే, దొనఁ దొంగి చూడుమా దనుజనాథ !
విశ్వంబు నేఁడు నీవింటికి వెఱనదే ?, రాముఁ డెక్కడివాఁడు రాక్షసేంద్ర ?
కుంభకర్ణునితోడఁ గులమెల్లఁ గ్రుంగెనే ?, యరుల కేమోపమే యసురరాజ !
యతికాయదేవనరాంతకుల్, చిఱుతలే ?, యంపుమా నాకుఁ దో డాసురేశ !
ఆ. యనిన వారు నట్ల యగు మాకు సెలవిమ్ము, దేవ! యనిన సమ్మతించి యతఁడు
చనుఁడు మీకు సమరమున మహోదరమహా, పార్శ్వ లెట్టుఁ దోడుపడెదువారు. 162

మహోదరాదులు హనుమదాదులచేఁ జచ్చుట.

చ. అని యనుపన్ మహోదరుఁడు హస్తిహయంబు నరాంతకుండున
న్న నలువురుం బ్రభావపరిణద్ధరథంబుల నెక్కి సేనలం
గొని బహుతూర్యముల్ మొరయఁ గొల్లఁగొనం జనువైఖరిం జనన్
వనచరు లాజిఁ బీనుఁగుల వ్రట్టుగఁ జంపిరి తద్బలంబులన్. 163
ఆ. అంతఁ ద్రిశిరోతికాయన, రాంతక దేవాంతకులు మహాపార్శ్వుఁడు దు
ర్దాంతుఁ డగుమహోదరుఁడు ది, గంతప్రకటాట్టహాసులై పైఁ బడినన్. 164
సీ. అరదాలతోఁ గూల్చె నిరుగాలఁ దన్ని దే, వాంతకత్రిశిరుల ననిలసుతుఁడు
తత్తడితో నెత్తి తలక్రిందుగా వైచి, యని నరాంతకుఁ దీర్చె నంగదుండు
కరటితో సరిపెట్టెఁ గటికి కౌఁగిట నుగ్గ, నదిమి మహోదరు నగ్నిసుతుఁడు
సారథితో వ్రేసి చంపె మహాపార్శ్వ, దానవు వృషభాఖ్యవానరుండు
తే. నప్పు డతికాయుఁ డౌరౌర! యద్రిచరులు, జమిలి చంపులు చంపి రిచ్చట నటంచుఁ
దచ్చమూమధ్యమునకు రథంబు దూఱి, నూకి పాపట పుచ్చి లో నుసలఁ జొచ్చి. 165

లక్ష్మణుఁ డతికాయుం జంపుట.

క. ఇరుఁగెలఁకుల కపులుం దన, శరములనో దెలుపడంగఁ జనియెన్ సమరో
ద్ధురుఁ డట యేఁడీ రఘువరుఁ?, డరుదేరఁడు చూడుఁ డేయుఁ డనుచుం బెలుచన్.
క. ఇటులఁ జనఁ దత్పరాక్రమ, పటుత్వ మీక్షించి రామభద్రుఁడు విల్లం
దుటయును లక్ష్మణుఁ డాయన, నటు నిలు మని మ్రొక్కి వాని కడ్డము దాఁకెన్.
ఉ. తాఁకినఁ జూచి వాఁ డతనిఁ దారసిలంగ రథంబు వోలి నీ
యాఁకకు నిల్వ దీయరద మన్నఁ బిఱిందికిఁ బోవఁగా నొగల్
దాఁకెడుదేవదంతిఁ బడఁదాఁకె దురంబునఁ దొల్లి నావుడున్
వ్రేఁకపునారసంబుల హరించె నతండు శతాంగవేగమున్. 168

వ. అప్పు డతికాయుండు. 169

చ. సునిశితనిష్ఠురం బయినసోనధనుర్జనితంబుగా నొన
ర్చిన నది ముంచె ముంచులయు సీతమఱింది సమీరసాయకం
బున నెడలించి యట్టిశరము ల్విగిడించినఁ దుగ్రించుమం గనం
గనగనమున్విధాతృవిశిఖంబునఁ ద్రెంచెఁ దదీయమస్తమున్. 170

ఇంద్రజిత్తుమాయాయుద్ధమున వానర వీరులు మూర్ఛిల్లుట.

క. తద్వార్తాకర్ణన మపు, డుద్వేగము వెనుప విచ్చ నూర్చి నముచిభి
ద్విద్వేషి యనికిఁ ద్రిదివా, పద్వర్ధను మేఘనాదుఁ బయనముచేసెన్. 171

వ. అంత. 172

శా. దిక్కుల్ పుక్కిటఁ బట్టఁగాఁ బ్రబలహాదిత్రధ్వనుల్ సైన్యముల్
పెక్కుల్ గొల్వఁ గదాశకంఠి బిరుదుం జేర్వాడుమం బోయి తాఁ
దక్కం దక్కినమూఁక నెల్లఁ గపియుద్ధక్షోణిఁ గోల్పోయి యా
చక్కి న్నిల్వక మిన్ను చొచ్చికొని గర్జాఘూర్ణితాజాండుఁడై. 173

అమ్ములు బ్రహ్మమంత్రాభిమంత్రితములు, మిను గ్రక్క ననిపించి మునుఁగఁ గురియ
గజ గంధమాదన గవయ గవాక్ష కే, సరి నీల శతబలి శరభ రంభు
లాదిగా యూథపు లర్వదియేడుకోటులు దేవతాసంభవులు బలంబు
తోఁ జచ్చి రినజాంగదులు గతాసువు లైరి, రామలక్ష్మణులు మూర్ఛల మునింగి
తే. రంత రవి గ్రుంకె మరలె మాయావి బ్రహ్మ, జపముచే హనుమద్విభీషణులు దేఱి
విపదపాయంబు దలఁగింప వెరవెఱుంగ, కజసుతుని జాంబవంతుని నడుగఁ జనిరి. 174

హనుమంతుఁడు సంజీవకరణిచే నందఱఁ బ్రతికించుట.

తే. అతఁడు గొఱ ప్రాణముననుండి హరువుదెరువు, లావటిలదెల్పఁ జనివాయుదేవసుతుడు
క్షీరవారాకరోత్తరతీరభూమి, నుండు దివ్యౌషధంబులఁ గొండఁ దెచ్చె. 175

సీ. తెచ్చినప్పుడ దాన దీపించుసోషధీ, లతలగాడ్పులు సోఁక హతజనంబు
లగ్నశల్యము లూడి భగ్నసంధులు గూడి, మిసమిస పస లెచ్చి యసుఱువచ్చి
దొరలెల్ల దాశరథులతోడనే లేవ, గట్టుతం డచటనె పెట్టివచ్చె
సూర్యోదయం బయ్యె సురలాదిగా నెల్ల, వారుఁ జేరొక్కనిరి సామీరిమహిమ
తే. తిరుగ రేరాకఁ గోరుచుండిరి ప్లవంగ, వీరు లంతట రవి గ్రుంకె వెలిఁగెఁ దార
లిరులు నిండె సురారిపీ డెరియఁబెట్టి, రయ్యనర్గళభుజశౌర్యు లార్చి చొచ్చి. 176

తే. ఇట్టివానరపరివార మేసరేఁగి, వైచుచిచ్చుల లంక యేవంకఁ గనిన
గోడమన్నింటికొయ్యఁ గోటకొయి, మొనలుగా గాలనది పంక్తిముఖుఁడు చూచి,

⊹ సుగ్రీవహనుమంతులచేఁ గుంభనికుంభులు చచ్చుట. ⊹

మ. అనిచెన్ గుంభనికుంభులం గపులతో నాలంబు సేయం బ్రజం
ఘుని యూపాక్షుని శోణితాక్షు మకరాక్షుం గంపనుం గూర్చి వా
రును దూర్యంబులు మోఱియ సైన్యములుఁ దారుం దాఁకి యంతఁ బ్రవి
ష్టనటద్వానరసేన వెల్వఱిచి వెంటం బెట్టి బెట్టార్చినన్. 178

వ. సుగ్రీవాంగదాంజనేయమైందద్వివిదులు వివిధవీరాలాపవిజ్ఞాపితనిజాభిధానులై యుద్ధంబు సొచ్చి రంతఁ గుంభుండు జంభారిసుతసోదరుం దాఁకి వీఁకల బెనంగి పెనంగి యతని పిడికిలి పిడుగుపడినం గణుత పగిలి వచ్చె నికుంభుం డంభోరాశిలంఘనవిక్రమజంఘాలుం గదిసి తదసిప్రాయనఖరముఖవిదారితవక్షఃకుక్షి యై నేలం గూలె నకంపనప్రజంఘు లంగదుంగని మార్కొని యతనియంఘ్రిప్రహారంబున కుపహారంబులైరి యూపాక్షశోణితాక్షులు మైందద్వివిదులకు లివ యుడంగుపాటిగాఁ బోరి వారికిం బేరలుక దెచ్చి తచ్చపేటంబులకుఁ బాఱణంబు లిచ్చి రంత నత్యంతకోపాటోపంబున వచ్చి మకరాక్షుం డక్షీణబాణపరంపరాపరాభూతవానరవీరుం డై మాఱులేక యొక్కఁడుఁ జూచినం దాన యై యున్నం గనుంగొని ఖరవిరోధి వానిపురోవీథి న్నిలువక తన వెనుకకు వచ్చు యూథనాథుల కభయం బిచ్చి విలు పుచ్చుకొని టంకారంబున నద్దనుజవీరుం జేరం జీరి సమీరసఖసాయకంబునం దేరుతోడన నీఱు గావించె నంత సూర్యోదయం బయ్యె నయ్యవసరంబున. 179

⊹ ఇంద్రజిత్తు నికుంభిలాహోమము సేయుట. ⊹

సీ. వెండియు మేఘనాదుండు తండ్రికి నేఁడ, పగ దీర్తు నని పెక్కుబాస లిచ్చి
సన్నద్ధుఁడై వచ్చి సకలయూథపులను, నృపులను బాడకట్టి నిమిషమునను
మినుదూఁటి తేరితోడ నదృశ్యుఁడై యేయఁ, జొచ్చి రాముని కల్కుఁ దెచ్చి యతని
దివ్యాస్త్రముల మాయ తెగి యాకసము సెంకి, యరద మందఱుఁ జూడ నవనిఁ బడిన
తే. వెఱచి పరువఁ గపులు వెన్నాడఁ నుహనామ, హీజ నోర్తు వారియెదుటఁ జంపి
శోకమగ్నమానసులఁ జేసి వ్రేల్మికి, నతఁడు చనె నికుంభిలాటవికిని. 180

వ. పావనిముఖు లగువలీముఖు లద్దాశముఖి యెటుపోవుటయు నెఱుంగక జానకిం జంపెనే యనుచు నడలుచుం జని విన్నవించినఁ బలవించు కాకుత్స్థులం గనుంగొని విభీషణుం డిది మేఘనాదుని మాయ వాఁడు మాయారణహోమంబునకుఁ జనినవాఁ డిది నిక్కువం బది విఘ్నంబు చేసి యిప్పు డప్పగతుం బరిమార్చుట నీతి యనినం దేఱి జానకీవిభుండును నవ్విభీషణహనుమజ్జాంబవదాదులం గూర్చి వానిమీఁదికి సౌమిత్రిం బనిచె నంత. 181

౼ లక్ష్మణుఁ డింద్రజిత్తు వధించుట. ౼

మ. అతఁడుం బోయి నికుంభిలాటవినిశాటానీకినీరక్షుఁడై
హుతభుక్సన్నిధి ముక్కుపట్టుకొని కూర్చున్నట్టి యయ్యింద్రజి
ద్దితిజుం బోరికిఁ జీరి చంపి మరలెన్ దేవేంద్రుఁ డుప్పొంగ న
స్కృత లెల్ల న్నవి పంక్తికంఠుఁ డడలల్కం బెంచె నుద్వేలుఁడై. 182

౼ రావణుఁడు మరల యుద్ధమున కేతెంచుట. ౼

చ. వెనుక నృపాలురం గపులవేలముచొచ్చి వధింతు మున్న యా
జ్జనకజఁ ద్రుంతుఁ గా కదియె చంపె ననేకుల నం చశోకకా
ననమునకై కఠోరగమనంబునఁ బోవ సుపార్శ్వుఁ డాదిగా
ననుఁ గులు మాన్పగా మరలి యాజికి వెల్వడెఁ బెక్కుటీవులన్. 183

తే. వెడలి యసురాధినాథుండు కొడుకుతోన, తెగనొకో దీమసం బనఁ దేరు డిగ్గి
యెల్లపరివారమునకుఁ జేయెత్తి మ్రొక్కి, నడుపుఁ డీవేళ యిది సుండి నాకు మీరు.

మ. అనిన న్మంత్రులు నాప్తులున్ దొరలు దేవా! మ్రాకులన్ రాలఁ దే
రని యెంతే నలనడ్డయానిమితకాంద్రన్ భానుపుత్త్రాదులన్
వినుమీ చంపక పట్టి తెచ్చి దినము న్నీయింటి కామాటి పుం
బనికిం జొచ్చెద మన్న దాఁక నిదె చెంపల్ వ్రేతు మత్యుద్ధతిన్. 185

వ. మీరు తేరెక్కి యిటు విచ్చేసి కనుంగొనుం డనవుడు నుత్సాహంబుతో నతం డట్ల
యాచరించె నద్దానవవీరులును భీకరాకారులై తేరులు వారణంబులు వారువంబులు
ఘోరమృగంబులుం దమకు వాహనంబులు గాఁ గొని నానావిధతూర్యంబులు మ్రో
యఁదలకడచి నడచినం గపిసేనలుం గలియఁబడియె నప్పుడు. 186

చ. శిలలను గుప్పుచప్పుడును జేతుల హేతులు త్రిప్పుచప్పుడున్
దెలుపుడు దెల్పువప్పుడును దేరులు నూరెల రొప్పుచప్పుడుం
బలములఁ ద్రిప్పుచప్పుడులు బర్వఁగ నజ్జగడంబు మజ్జగం
బులు వినియెన్ నిశాచరచమూజితు లైరి ప్లవంగసైనికుల్. 187

క. విఱిగినకపులం గనుఁగొని, వెఱవకుఁ డని విల్లు పూని విభుఁ డిది యనికిన్
దఱి యని గంధర్వాస్త్రం, బఱిముఱి నరిఁబోసి యేసె నసురులమీఁదన్. 188

వ. ఏసిన నద్దివ్యాస్త్రమహిమంబున. 189

సీ. ముంగల వెనుకవంకం గెలంకుల నిండి, తొడిగినమ్ములతోన కడిఁదివిండ్లు
తెగలు నిండారంగఁ దిగిచి ప్రత్యాలీఢ, పాదులై తముఁ జుట్టు వాఱుకొనుచు
రాము లనేకు లారణవీథిఁ దోఁచిన, దితిజవీరులు వారిఁ దేఱిచూడ
నళికిమీఁదులు చూడ నందు నొదలలను, విశిఖంబు లానించి విడువఁ జూచు

తే. రాఘవసహస్రములఁ జూచి రాఘవేంద్ర!, కావవే? యంచు ఱెప్పలు గదియమూయ
నుల్లములలోనఁ బొడకట్టె భల్లభరిత, గురుధనుర్భాసి కాకుత్స్థకోటు లపుడు. 190

క. ముంగల వెనుకఁ గెలంకుల, నుం గనఁబడురాములం గనుంగొన వెఱపై
నింగిఁ గన నందు నెత్తుల, నుం గోలలు వంచు రామకోటులు తోఁచన్. 191

వ. ఇక్కరణి రక్కసులం గక్కసవెట్టి యక్కాకుత్స్థుం డొక్కఘటికాచతుష్టయం
బున ధనుష్టంకారఘోరంబుగా శరాసారంబు నిగిడించిన. 192

క. పదివేలు పసిఁడితేరులు, పదునాలుగువేల్గుఱ్ఱాలు భద్రగజంబుల్
పదునెనిమిదివేలున్ మే, లుదొరల్ పండ్రెండు లక్షలుం బొడియైనన్. 193

మ. కని పౌలస్త్యుఁడు వాహినీపతనశోకక్రుద్ధుఁడై హవ్యవా
హనకుండంబులుబోలె విష్వగను డోలాభీలకీలస్ఫులిం
గనికాయంబులు గ్రాయ బోరన శతాంగంబుం జొరం దోలి రా
మునికిం దూఱ విభీషణుండు గదచే ముంచెన్ హరుల్ గూలఁగన్. 194

వ. ఇత్తెఱంగున. 195

ఆ. తేరు గుంటుపఱిచి దిగ్గన వెనుకకు, దాఁటె దాఁటు తమ్ము దాయఁ జూచి
దశముఖుండు క్రోధదందహ్యమానమా, నసము వేఁడి వెలికి పిసరఁ బలికె. 196

మ. తులువా! నన్నెదిరించ వచ్చితివె శత్రుం డేఁడి నీకంటె ? నా
కలమర్మంబులు వీఁటిఁ బుచ్చి తడియుంగా కయ్యరాతిన్ నికుం
భిలకుం దోకొని పోయితే కొడుకుఁ జంపింపంగ నవ్వేల్మిలోఁ ?
జల మీడేఱెనె యెంతచేసితివి ? వంశద్రోహి ! ని నోర్తునే ?. 197

సీ. అని పల్కి యొకశక్తిఁ గొని యభిమంత్రించి, వ్రేయ విభీషణువెనుక కొత్తి
తా దాని కభిముఖుండై దీప్తబాణంబు, లేసె సౌమిత్రి యయ్యిషుపరంప
రల లెక్కగొనక కక్కరాళశక్తి వెలింగి, గగనభస్మము రేఁగఁ గలయమలయ
పరుషకీలలతోడఁ బఱతెంచి యురమాన, గిర గిరఁ గను గ్రుడ్లు దిరుగ నతఁడు
తే. వ్రాలి మూర్ఛిలె హాహావిరావ మొదవెఁ, గపులలోఁ దమ్మునియవస్థగనియు విభుఁడు
ధైర్యధుర్యత విలుపూని దాయమీఁద, నడిచి నోనేసి వానిఁ బో నడఁచి వచ్చె. 198

తే. వచ్చి తనచేతివిల్లటు వైచి నేలఁ, జదికిలంబడి యొండినపెదవు లంట
వాడునాలుకఁ ద్రిప్పుచు వనరువిభుని, జేరి యూఱార్పఁ దలఁచి సుషేణుఁ డనియె.

వ. స్వామీ! సౌమిత్రి కేమియు భయంబు గారాదు మనకు మారుతి గలండు తేఁగలండు
సూర్యాస్తమయంబు గావచ్చె నింక నోషధులు వలెంగి కఱుపట్టు నని పల్కు
పల్కులు కడనుండి విని యాంజనేయుండు. 200

క. ఇనుఁ డస్తమింపఁ జయ్యనఁ, జని యోషధనగముఁ దెచ్చి సౌమిత్రి సజీ
వుని జేసి కొండ మును పుం, డినచోట నిడించి వచ్చె నృపుఁడున్ మెచ్చెన్. 201

ఉ. కోమలధాముఁడై పొడుపుఁగొండ కినుండు కిరీట మయ్యె ను
త్రాముఁడు పెట్టిపంచినరథంబున రాముఁడు దేజరిల్లె సం
గ్రామము గోరి సన్నహనగర్వముతోఁ బురి నిర్గమించె భే
రీముఖతూర్యఘోషబధిరీభవదాశుఁడు రాక్షసేశుఁడున్. 202

రామ రావణ యుద్ధము.

వ. అప్పుడు సంగరదిదృక్షం జనుదెంచి యంబరంబునం బట్టు చాలక తొట్టియున్నకిన్నర కింపురుష గంధర్వ సిద్ధ విద్యాధర చారణ సుర గరుడ సందోహంబు సన్నాహ సాహసముత్సాహాభిరామభీముం డై రాము నెదుర్కొనంబోవురావణుం గలహాశనమునికిం గరంబులం జూపి. 203

భుజంగప్రయాతము. త్రిలోకీవనీసంచరిష్ణుం ద్రికూటా
ద్రిలంకాగుహాకేసరిన్ వీనిఁ జంపన్
వెలుంగొందె మున్నీటివేడెంబులోనన్
బళీ! రాముఁ డంచుం బ్రభావంబు లెంచున్. 204

ఉ. ఆదశకంఠుఁడుం దెలివి నంతట సారథిఁ జూచి కుంభక
ర్ణాదులు దోడులేమి కెటు లయ్యెడునో యనుచింత మానుమీ
యేదొర తోడువట్టి యెదురత్తఁగ నెత్తితి వెండికొండ నా
కీదుర మెంత? నీవెరవు లేమఱి కెక్కు మటంచుఁ జేరఁగన్. 205

చ. మనుకులసార్వభౌమునకు మాతలి చేతులు మోడ్చి దేవ! యి
ద్దనుజునివింటిచేయి బెడిదంబుసుమీ జతసంబు సూరలం
గనుఁగొనుమయ్య! వానరులఁ గాల్చుచు వచ్చె శరంబు లొక్కరుం
డన వల దెంద ఱెంద ఱగు రందఱకున్ బరు వీతఁ డాజులన్. 206

తే. పెక్కుడలఁ జూచి యెఱుఁగుదు నిక్క మనిస, నగవుమొలకమొగంబున నిగుడుదేర
మాతలికిఁ బ్రత్యయకరంబు నాతనికి దు, రత్యయతరంబుఁ గాఁ గార్ముకారవంబు. 207

వ. రఘువీరుండు. 208

క. ఇషువర్షద్విషభద్రం, కషగర్వాగమనమునకుఁ గనలు గదిరి దు
ర్విషహవిషానలభీషణ, పృషత్కముఖములకు సెలవు పెట్టుచు నేసెన్. 209

చ. అవి నిజబాణదాహకము లైనపుడాననుఁ డెల్గి యుగ్గిలూ
పు వెలుఁగఁ జేసెఁ జేసిన నభోవపురుగ్రలలాటదృష్టి ఆ

ప్ప వినుఁగఁ ద్రోచి లేచె నన బాణముమంట మొగుళ్ల ముట్టి గ
ర్భవిషము దీర్చి యేర్చి పయి భస్మము రాల్పుచు నేన నంటఁగన్. 210

శా. పర్జన్యాస్త్రము రాముఁ డేయుటయుఁ బైపైఁ బట్టి మబ్బుల్ గడున్
గర్జిల్లెన్ దనుజాస్త్రవహ్నిఁ దటిదంతర్భూతముం జేసి వి
స్ఫూర్జద్దుర్భరిజటు న్నటుం గఠినహాసున్ భైరవుంబోలు మే
ఘార్జించెన్ బిడుగుల్ పడెన్ బిదపఁ దోయంబుం బ్రవర్షింపఁగన్. 211

వ. అంత. 212

క. కిలికిర మాఱిపోయినఁ, గాలోరగశరము పంక్తికంఠుఁడు వఱపెన్
వ్యాళమయ మగుచు మినుగ్రై, వ్రాలెన్ బ్రాణములమీఁద వచ్చెన్ విధికిన్. 213

తే. నల్లత్రాఁచులు మేనుల నెల్లనిండఁ, బగిలికొని వానరులసోఁక మొగులుఁ దీవ
లలమిన సుమేరుశృంగంబు లట్లయుండి, లేసె సౌపర్ణబాణంబు రాసుతుండు. 214

వ. అప్పుడు. 215

క. అట్టియెడ నెన్నియేనిన్, బుట్టెన్ వెన్నునిగుటాలు భూమియు నభమున్
ముట్టెన్ దొట్టెన్ గడకన్, బట్టెన్ ఘూతాఁకరఘోరఫణభృద్గణమున్. 216

క. ఒకకడఁ బులుగులదొరయెఱు, వొకకడఁ బెనుపాపనలువు నొదవిన నడుమి
థికిఁ బగ లొకకడనున్ రే, యొకకడనుంగలసురాద్రి యొరవు లభించెన్. 217

వ. వెండియుఁ బ్రచండపక్షవిక్షేపవాతోద్ధూతవారాకరతరంగం బగునవ్విహంగపుంగవ గణంబు తత్ఫణాఘరనికరంబుమీఁదం గదిసి ఱెక్కలు విసరిన బొక్కలు దూఱి పాతాళంబు పట్టి చన నడుచు నెడం జెదరి తదీయశిరోరత్నంబులు రఘువరునిరుకెలంకులం దొరుఁగు తనవిభునియస్త్రవిద్యాపరిపాటికిం గనుచాటు దాఁకకుండ నీరాజనం బిచ్చి కడలవైచుదీపకళికల పోలుపు దాల్చె నంత. 218

క. వలచుట్టి వీడుకొనుచుం, బులుఁగుదొరల్ విభునిఁ బొగడి పోవ నసుర గ
ర్జిలి యేసెఁ దామసాస్త్రము, నెల లవిసె ననంగఁ గప్పి చీఁకటు లెసఁగన్. 219

సీ. తరుచరుల్ కరగృహీతమహీరుహంబులు, మహియూఁదుకొని యొడల్ మఱచినిలుపు
నిదురలతోఁ దూఁగ నెదుటఁ గనుంగొని, రాచూలి సౌరశరంబు వఱపి
యఖిలాంధకారంబు నడఁచి యాశ్రితుల స, మ్మోహబంధంబులు మురియఁ బాపి
వాసరంబు వెలుంగఁ జేసి శూలమున ద్రే, సిన నైంద్రశక్తిచేఁ దునిమె నదియు

తే. సిట్లు పోరి రయ్యిరువురు నేరిజయము, నెఱుకి కెక్క దయ్యాశ్చర్య మేమి చెప్ప?
విలయవాత్యలఁ దాఁకుచుఁ దలఁకుచుండు, కొండకవవోలెఁ దేరులు రెండు మెలఁగె.

వ. మఱియు నయ్యిరదంబులు చలితకేతనపటాంశుకంబులపేరం బుట్టి పక్షంబులు జళిపించియు వితంకఘటితఘంటానాదవ్యాజంబున వీరవాదంబు లుగ్గడించియు వలభిముఖవిలంబిచామరచ్ఛవిచ్ఛలంబున నట్టహాసంబులు నెఱపియుఁ దూపులు దూఱఁగాఁడిన నంగంబులం గలయంగనుపట్టుగఱులమిషంబున నుత్సాహపులకాంకురంబులు దాల్చియు బశ్చాదాకృష్టపురఃసారితత్వచ్ఛద్మంబునం దప్పుదాఁటితెలపాటు లలవఱిచికొనియు నొండొంటితోడం బోరాడుజాడలం జూడ వేడుకలు పుట్టించె నయ్యవసరంబున.

ఆ. వారి తేటుఁగాడ వాలమ్ము లిల యుచ్చి, చనియుఁ బైఁకి నెగసి తునిసిపడియు
నువ్వగింజ త్రేయనుం జోటు లేకుండ, ముసుగునడఁగ నిండె ముజ్జగముల. 222

శ్రీరాముఁడు రావణుం ద్రుంచుట.

వ. పోరి పోరి యలుక దెచ్చుకొని రఘునాయకుండు రాక్షసరాజు నీక్షించి. 223

క. పుడమిసుతఁ దేరఁ దోడసె, యిడుగెత్తెద ననుచు నింగి నరుదెంచితి వ
ప్పుడఁతిక్ ముచ్చిలి తెచ్చుట, గడదాఁకఁగఁ బిడుగుపడియెఁ గా పై నోరీ!. 224

వ. అని యదలించి. 225

ఆ. దేవమునివరోపదిష్టంబు రవిహృద, యముఁ బఠించి రాముఁ డమరవైరి
తలలు దెంచెఁ దెంచె మొలతెంచె మొలతెంచె, దులిచె దులిచెమఱియు మొలిచె మొలిచె.

తే. అట్టిపోరాటలోపల నస్తమయము, లేదుగడచెను నుదయంబు లేదుదోఁచె
దాశరథి యంతమీఁద వైధాత్రశరము, విహితమంత్రంబుచే లేపి వింటఁ దొడిగి. 227

శా. మీఁదం జూచి విరోధినేయుటయు నుల్కీలన్ముఖజ్వాలలన్
మీఁదుం గ్రిందును బోయెఁ బోయెఁ దియగ న్నిర్త్రింశసామగ్రులెం
దేదేదో పడియెన్ విధాత కనఁగా నిల్లేఁగి తీర్వర్షం
గాఁ దద్దివ్యశరంబు రావణునివక్షం బుచ్చి యత్యుద్ధతిన్. 228

క. చని నేలఁగాఁడి క్రమ్మఱ, మనుకులమణి దొనకు వచ్చె మఘవాహితుఁడున్
దనపాటునఁ దేరొరగఁగఁ, బెనుగుబ్బలి పడినగతి గుభేలునఁ బడియెన్. 229

క. గతజీవుఁడు ద్రేఁ గనియెడు, కఱియది మునిఁ యయ్యెఁ బంక్తికంఠునియెడఁ దా
నతఁడు మును బ్రతికి వేఁగై, బతిమాలిచె జగముఁ జప్పి భారము వాపెన్. 230

ఆ. అతని యూర్పు శాంత మగుటయుఁ జల్లనై, విసరె మారుతములు వెఱపులేక
యతనిముఖవికాసమడఁగఁగా దిశలకుఁ, దేటవచ్చె నినుఁడుఁ దేజరిల్లె. 231

వ. తిక్కినగ్రహగణంబులు వెలుంగొందె బృందారకులు దుందుభిధ్వనిపూర్వకంబుగా శ్రీరామునిమీఁదం బువ్వులవానలు గురిసిరి గంధర్వగానంబులు బయలు మెఱసె విఎవచ్చె నంత. 232

మందోదరీవిలాపము.

సీ. తనప్రాణవిభుఁడు పోయినపోక మందోద, రీదేవి విని నేలఁ ద్రెళ్ళి సఖులు
తెలుపఁగా నొక్కింత తెలిసి హా ! దశకంఠ !, యని మోముచే మోదుకొనుచు లేచి
యవరోధసతులుఁ బౌరవినీలవేణులు, వెంట నంటఁగ వీడు వెడలివచ్చి
కటిబంటి నెత్తురుకాలువల్ వలువలు, నడియు నేడ్చుచుఁ జొచ్చి దాఁటి దాఁటి
తే. కొండునఁగుట్టలపీనుఁగుల్ కుంభకర్ణు, మొండెమును బంధుతనుఖండములును బడిన
పోలికలనిలోన మూర్ఛలు వోవుకొనుచు, వచ్చి నిజనాథుపై వ్రాలి వనరి చనియె. 233
వ. విభీషణుండును రామచంద్రునియనుజ్ఞం జని తనయన్నలకుం జాల వగచి తదీయతనయు
లకుం బలవించి యందఱకు నుచితవిధినగ్నిసంస్కారాదు లాచరించి యరుదెంచె నంత.

విభీషణుని లంకాపట్టాభిషేకము.

క. ఆమ్రేడితకరుణారస, కమ్రమనోవాక్క్రియాపకాశుఁడు లంకా
సామ్రాజ్య మొసఁగె రఘుపతి, నమ్రునకు విభీషణునకు నయగుణనిధికిన్. 235

సీతారాములు పుష్పకారూఢులై యందఱితో నయోధ్య కేతెంచుట.

సీ. సొదచొచ్చి మైఁజల్లపడను దెచ్చిన సీతఁ, గెంగేలఁ దాపమాఱంగ నంటి
సొగడ వచ్చినవేలుపులదీవనల హత, ప్లవగుల బ్రతికించి పొఁజుచేసి
త్రిదివానతీర్ణుఁ దండ్రి భజించి లెక్క, దప్పము భవత్కృప నంచుఁ బలికి యనిచి
చండభానుజవిభీషణులతో దేవితో, సౌమిత్రితోడఁ బుష్పకము నెక్కి
తే. తేరు దేవేంద్రునకు నిచ్చి తిరుగఁ బనిచి, జనకజకు లంకలోవింత లునికి చూపి
పైఁజనుచు సేతుగచన లుపన్యసించి, గగనయానంబు కిష్కింధకడను నిలిపె. 236
క. నిలిపినఫలాదివన్యము, లులుపాపట్టించె నినజుఁ డొడయని కవ్విం
దులవెనుకఁ గపుల సుటుం, బులఁగా నెక్కించుకొనియెఁ బుష్పకమునఁ దుణ్. 237
వ. అనంతరంబ యచ్చోటువాసి చనుచో మనుతిలకుండు జనకజం గనుంగొని. 238
సీ. హనుమదాలోచనావని పంప యిది సుమీ, యదిసుమీ శబరిఁ గన్నట్టిపట్టు
ప్రతిబంధక కబంధమృతిదేశ మిది సుమీ, యదిసుమీ ఖరదూషణాజిధరణి
గోదావరియగస్త్యమేదిని యిది సుమీ, యదిసుమీ మాయలేడ డఁగుచోటు
బుధనిరోధివిరాధవధభూమి యిదిసుమీ, యదిసుమీ ప్రథమోటజాజిరంబు
తే. చెలువ ! కనుగొంటివే ? యంచుఁ జిత్రకూట, మునకు డిగ్గి భరద్వాజమునివనంబు
కడ విమానావతరణంబు నడపి యున్న, హర్షి భజియించి యాతిథ్య మపుడు గాంచి.

వ. అందు నొక్కయెడ విశ్రమించి హనుమంతుని భరతుకడకు నిజాగమనవార్త వినిపిం
చం బంచిన నతండును నందిగ్రామంబునకుం బోయి శ్రీరామపాదుకారాధనతత్పరుం
డైన యారాజన్యఋషికి నాపతుం డై తన్నుం దాను దెచ్చినవార్తయు నెఱింగించిన
నాలింగనం బొనరించి యాక్షణంబ యయోధ్యకు శత్రుఘ్ను ననిచిన నతండు చని
హజారంబున నుండి మంత్రులం బిలిచి రాజు వచ్చెం బురంబు శృంగారింపం బరిచార
కులం బనిచి మీరును బైనంబులై రండు లెండు పొం డెదురుకొనంబోవలయు ననిన
విని వారునుం బరమానందభరితులై యట్లన యాచరించి రప్పుడు. 240

క. బంగారుమిసిమి గులికెడు, ముంగలకుఱుజులును ధూపసురభులు సౌధా
లిం గడచె రాజధానిన్, శృంగారముసకలదృగ్వశీకృతిఁ బొలిచెన్. 241

మ. పయనం బై చతురంగసేన యెదుటం బన్నం బ్రధానుల్ జగ
జ్జయలాభం బొదఁగూడె నేఁ డని మహోత్సాహంబునం దేర లె
క్కయనేకంబులు తూర్యముల్ దిశల నంకెల్ ప్రేయఁజేయన్ సమ
గ్రయశుల్ వచ్చిరి కొంచుఁ బట్టపుఁగరిన్ రాజెక్కుసామ్రాణులన్. 242

సీ. శత్రుఘ్నుఁ డపుడు కౌసల్యాదిజనయిత్రు, లను దెచ్చెఁ బసిఁడిపాలకులలోన
వారిఁ దోకొని పన్ని వచ్చినమంత్రులు, వివిధసేనలు గొల్వ వెంటఁ దవిలి
సాకేత మంతయుఁ జనుదేరఁగఁ బరాశ, రమునీంద్రుతోఁ బురస్కరించి
కొనుచు నందిగ్రామమునఁ జేరుచో భర, ద్వాజు వీడ్కొని రఘువరుఁడు వచ్చి
తే. భూమిజయు లక్ష్మణుఁడుఁ దానుఁ బుష్పకంబు, నచట డిగ్గి నిజాంఘ్రిపద్మానతులను
భరతశత్రుఘ్నులఁ బ్రసన్నకరుణఁ జూచి, వంశగురునకు మ్రొక్కి దీవనలు గాంచి.

క. కౌసల్యం గైక సుమి, త్రాసాధ్విఁ బ్రణామములపరంపర లెసఁగం
గా సేవించి తదాశీ, ర్వ్యాసితముని జయజయేతివచనప్రియు లై. 244

⊸ శ్రీరాముల పట్టాభిషేకము. ⊸

వ. సంతసంబునం బొదలిరి తదనంతరంబు. 245

సీ. గురుజనానుమతి రఘుస్వామి లక్ష్మణ, భరతుల కభినవాభ్యంగవిధులు
సాగించి మంగళస్నానక్రియానంత, రమున శత్రుఘ్నుఁడు విమలవసన
గంధమాల్యామూల్యకమనీయభూషణ, ప్రతతి నన్నల నలంకృతులఁ జేసె
కూర్మికోడలిఁ దోడికోడండ్రతోఁ గూడి, యొడలోమి కౌసల్య యుపచరించె
తే. రాముఁడు తలంచినప్పుడ రమ్మటంచుఁ, బలికి ధనదునికడకుఁ బుష్పకము ననిచి
యినసుత విభీషణాంగదహనుమదాదు, లకు నలంకారవాహనాదికము లొసఁగి. 246

క. తారాదిసతులకును మణి, హారాదివిభూషణమ్ము లమ్మలచేఁ జే
ర్వారు వరుస నిప్పించియుఁ, బౌరుల హితమంత్రులం గృపం గనుఁగొనియున్. 247

శా. శ్రీమన్మంగళవైభవంబులఁ బ్రవేశించెం బురంబున్ మునుల్
ప్రామిన్కుల్ పఠియింపఁగాఁ గ్రమమునన్ భద్రాసనం బెక్కి మీ
ర్క్ష్మిమీరాజ్యము ఏలుఁ డం చనిచె సుగ్రీవాదులం బెంపుమై
సౌముఖ్యంబునఁ బ్రోచు చుండె రఘువంశస్వామి లోకంబులన్. 248

ఆశ్వాసాంతము.

శా. భూపాలాగ్రణి ! సత్యసంధ ! కలశాంభోరాశిగాంభీర్య ! యో
షాపంచాస్త్ర ! కృపానిధీ ! యుభయవంశశ్రేష్ఠ సాహిత్యగో
ష్ఠీపాండిత్యధురీణ ! నిత్యజయలక్ష్మీవైభవా ! దానవి
ద్యాపారీణ ! భుజాబలార్జితసమస్తప్రాజ్యరాజ్యోదయా ! 249

ఉత్సాహ. ఆర్యవర్య ! పూజ్యధీరతాభిభూతనిర్జరా
హార్య ! శౌర్యరాశి ! భూసురాశ్రితానసైకతా
త్పర్య ! పర్యటద్యశోవితాన ! వైరిభూవరా
వార్యకార్యవేది ! సూర్యవంశవార్ధికౌస్తుభా ! 250

క. గండరగండ ! హరిద్వే, దండమలాచలకిటీంద్రదర్వీకరరా
డ్దండనపాండిత్యసము, ద్దండమహీమండలాస్పదభుజాదండా ! 251

గద్యము. ఇది శ్రీమదొంటిమెట్టరఘువీరశతకనిర్మాణకర్మఠజగదేకఖ్యాతిగుర్వయ్యలరాజు
తిప్పయమనీషిపర్వతాభిధానపౌత్త్రాక్కయార్యపుత్త్రపరిశీలితసమిద్ధరామానుజమతసిద్ధాంత
మర్మ ముమ్మడివరదాచార్యకటాక్షవీక్షాపాత్రహృదయపద్మాధిష్ఠిత శ్రీరామభద్ర
రామభద్రకవిప్రణీతం బైనరామాభ్యుదయమహాప్రబంధంబునందు సర్వంబును
అష్టమాశ్వాసము.

రామాభ్యుదయము సంపూర్ణము.

చెన్నపురి : వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రితము.—1917.

ఆంధ్ర గ్రంథములు.

		ప్రతి 1-కి రు.	అ.
ఆంధ్రభారతము—			
ఆది, సభాపర్వములు గల సంపుటము	...	1	12
ఆరణ్యపర్వముగల సంపుటము	...	1	12
విరాటోద్యోగపర్వములు గల సంపుటము	...	1	12
శాంతిపర్వము ,,	...	1	12
ఆనుశాసనిక అశ్వమేధ ఆశ్రమవాస మౌసల మహాప్రస్థానిక స్వర్గారోహణపర్వములుగల సంపుటము	...	1	12
ఆదిపంచకము, ఒకటే సంపుటము	...	5	0
తక్కిన యుద్ధపంచకము రెండుసంపుటములు అచ్చగుచున్నవి.			
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము	...	0	10
ఆంధ్రభారతవిమర్శనము, శ్రీమల్లాది. సూర్యనారాయణశాస్త్రిగారిది	...	0	8
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు. లక్ష్మణకవికృతము		1	4
కృష్ణరాయవిజయము, కుమార. ధూర్జటికృతము, చక్కనికూర్పు	...	0	8
భాస్కరరామాయణము, చక్కనికూర్పు	...	2	8
నిర్వచనోత్తరరామాయణము, మేలుప్రతి	...	1	4
ఉత్తరరామాయణము, కంకంటి. పాపరాజప్రణీతము, చక్కనికూర్పు		1	8
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనిక్రొత్తకూర్పు	...	3	8
గోపీనాథరామాయణము, శ్రీమద్రామాయణమునకు సరియైన పద్యకావ్యము		4	8
మొల్లరామాయణము, చిన్నసైజును పెద్దక్షరములతో చక్కగ ముద్రితము		0	8
అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి	...	1	4
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది, మేలుప్రతి	...	4	0
డిటో ,, అత్యుత్తమప్రతి, 2 సంపుటములు	...	5	8
వీరభద్రవిజయము, బమ్మెర. పోతనామాత్యప్రణీతము	...	0	12

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి. ఈ.

ఆంధ్రగ్రంథములు.

		ప్రతి 1-కి రూ.	అ.
మనుచరిత్ర, సటీక, చిన్నసైజు	...	1	8
వసుచరిత్రవిమర్శనము, శ్రీచినసీతారామస్వామిశాస్త్రికృతము	...	1	0
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, దళసరికాకితములు, చక్కనికూర్పు	...	2	8
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలు కాగితములమీఁద చక్కఁగ మరల ముద్రించియున్నారము	...	3	0
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు	...	0	8
కళాపూర్ణోదయము, దళసరికాకితములు	...	1	8
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు	...	1	8
కవికర్ణరసాయనము, (మాంధాతచరిత్ర)	...	1	8
శృంగారనైషధము, శ్రీనాథకవిది	...	0	14
హరవిలాసము ,,	...	0	10
కాశీఖండము, క్రొత్తకూర్పు ,,	...	1	8
నరసభూపాలీయము, అట్టబైండు	...	0	8
విజయవిలాసము, చేమకూర. వేంకటకవికృతము	...	0	4
సారంగధరచరిత్ర ,,	...	0	8
బిల్హణీయము, చక్కనికూర్పు	...	0	8
వైజయంతీవిలాసము ,,	...	0	2
రంగరాయచరిత్ర, దిట్టకవి. నారాయణకవిప్రణీతము	...	0	8
రామాభ్యుదయము, అయ్యలరాజు. రామభద్రకవికృతము	...	1	4
నీలాసుందరీపరిణయము, కూచిమంచి. తిమ్మకవికృతము	...	0	4
రసికజనమనోభిరామము, శుద్ధప్రతి ,,	...	0	8
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి	...	0	6
రాజశేఖరవిలాసము ,,	...	0	8
పారిజాతాపహరణము ,,	...	0	6
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము	...	0	8
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్యప్రణీతము	...	0	8
విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము	...	1	4
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము	...	0	6
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండ. వెంకమ్మప్రణీతము	...	0	14
రాజయోగసారము, ద్విపద ,,	...	0	4

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి. ఈ.

ఆంధ్రగ్రంథములు.

		ప్రతి 1-కి రూ.	అ.
బసవపురాణము, పిడుపర్తి. సోమనాథప్రణీతము	...	1	12
చెన్నబసవపురాణము, పాపకవికృతము	...	1	0
శ్రీనాథునివీథినాటకము	...	0	2
పంచతంత్రము, నారాయణకవికృతము	..	0	12
జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కనికూర్పు	.	0	12
ఉత్తరహరివంశము, నాచన. సోమనాథకృతము		1	4
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రెగ్గడ, క్రొత్తకూర్పు	...	0	12
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము	...	0	8
సులక్షణసారము, సటీక	...	0	8
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు— టీకానుక్రమణికా సహితము, కాలిన్బ్రౌండు	...	0	12
అప్పకవీయము, చక్కనికూర్పు	...	1	10
ఆంధ్రభాషాభూషణము	...	0	2
ఆంధ్రభాషార్ణవము	...	0	12
ఆంధ్రశబ్దచింతామణి, సటీక		0	3
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	0	8
వేమనపద్యములు, చక్కనికూర్పు	...	0	4
డిటో బ్రౌనుదొరగారు ఇంగ్లీషుతో	...	1	0
భాగవతసప్తమస్కంధము, సాధారణప్రతి	...	0	4
సప్తమస్కంధము, సటీక, చిన్నసైజు	...	1	0
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతములోనిది)	...	0	4
డిటో ,, గట్టుప్రభువుకృతము	...	0	6
గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు	...	0	6
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి	...	0	6
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	4
నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు	...	0	6
నలచరిత్ర, ద్విపద, క్రొత్తకూర్పు	...	0	14
హంసవింశతి, మేలుప్రతి	...	1	0
తారాశశాంకవిజయము	...	0	14

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు,

నెం 192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.